
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
ఒంగోలు, fb.com/vaartha
Published from Ongole, Guntur, Vijayawada, Hyderabad, Visakhapatnam, Rajahmundry, Nizamabad, Warangal, Tirupathi, Kadapa, Kurnool, Anantapur, Karimnagar, Mahabubnagar, Khammam, Nellore, Nalgonda, Tadepalligudem, Srikakulam
5-11-2024 మంగళవారం సంపుటి: 30 సంచిక: 277 పేజీలు: 12 వెల: 6.50

మహారాష్ట్ర డిజిపిని బదలీ చేసిన ఇసి 9లో
నలుగురిని బలితీసుకున్న ఫ్లెక్సీ వివాదం 10

# క్రీడల్లో నం.1కు చేరుతాం

## దేశంలో ఉత్తమమైనదిగా కొత్త క్రీడా పాలసీ
## నాలుగు లక్ష్యాలతో రూపకల్పన
## ఉద్యోగాల్లో స్పోర్ట్స్ కోటా 3 శాతానికి పెంపు
## ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధిస్తే ఇక రూ. 7 కోట్లు నజరానా
## కొత్త క్రీడాపాలసీకి సిఎం చంద్రబాబు ఆమోదం



**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** క్రీడారంగంలో ఎపిని ప్రపంచ స్థాయిలో నిలబడేతామని సిఎం చంద్రబాబు నాయుడు అన్నారు. ఇప్పటికే విశ్వవిఖ్యాత క్రీడాకారులను ప్రపంచానికి అందించిన ఘనత మనదన్నారు.తమ ప్రభుత్వ హయంలో గతంలో క్రీడాకారుల కోసం ఎన్నో ప్రోత్స హకాలను అందించామన్నారు.ఇప్పుడు క్రీడా విధానంలో పలు సంస్కరణలను తీసుకుని వస్తున్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నేతనంగా తీసుకువస్తోన్న స్పోర్ట్స్ పాలసీపై ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు సచివాలయంలో సమీక్ష నిర్వహించారు. అన్ని రాష్ట్రాల కంటే మిన్నగా ఎపి స్పోర్ట్స్ నూతన పాలసి ఉంటుందని సిఎం అన్నారు. అందరికీ క్రీడలు అనే విధానంతో తీసుకువచ్చిన పాలసీపై అధికారులతో సిఎం చర్చించారు. రాష్ట్రాన్ని క్రీడా కేంద్రంగా మార్చేందుకు నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌తో పాలసీని సిద్ధం చేశారు.

స్పోర్ట్స్ ఫర్ ఆల్, నర్చర్ టాలెంట్, స్పోర్ట్స్ ఎకో సిస్టం గ్లోబల్ విజిబిలిటీ అనే అంశాల ప్రాతిపదికగా పాలసీని రూపొందించారు. ఈ నాలుగు మిషన్ ఆబ్జెక్ట్స్‌లో అందరికీ ఆటలు, టాలెంట్ గుర్తింపు, ప్రపంచ స్థాయి శిక్షణ, ప్రోత్సా హకాలు, క్రీడాకారులకు మద్దతు, ఉద్యోగ భద్రత, ప్రపంచ స్థాయి సౌకర్యాలు క్రీడా సంఘాలతో సమన్వయం టెక్నాలజీ వాడకం, ప్రైవేటు రంగంతో కలిసి పనిచేయడం, జాతీయ, అంతర్జాతీయ స్థాయి ఈవెంట్స్ నిర్వహణ, స్పోర్ట్స్ టూరిజం వంటి అంశాలకు ప్రాధాన్యతనిచ్చారు. ఇతర రాష్ట్రాల్లో ఉన్న పాలసీలకంటే మెరుగైన అంశాలను చేర్చారు. గ్రామస్థాయి నుంచి క్రీడల ప్రోత్సా హకానికి అవసరమైన ప్రణాళికను పొందుపరిచారు. ఇందులో భాగంగా పలు ప్రతిపాదనలకు ముఖ్యమంత్రి ఆమోదం తెలిపారు. ఇప్పటివరకు ఉద్యోగాల్లో ఉన్న క్రీడా కోటా రిజర్వేషన్‌ను 2 శాతం నుంచి 3 శాతానికి పెంచుతూ నిర్ణయంతీసుకున్నారు.

యూనిఫాం సర్వీసెస్‌లో 3శాతం రిజర్వేషన్ ఇవ్వాలని పాలసీలో ప్రతిపాదించారు. శాప్‌లో గ్రేడ్ 3 కోచ్‌ల కోసం ఇంటర్నేషనల్ మెడల్స్ సాధించిన వారికి 50 శాతం రిజర్వేషన్ కల్పించనున్నారు. ఒలింపిక్స్ ఏషియన్ గేమ్స్ వరల్డ్ చాంపియన్ నేషనల్ గేమ్స్, ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్‌గేమ్స్‌లో పతకాలు పొందినవారికి ఇచ్చే ప్రోత్సాహకాన్ని భారీగా పెంచుతూ >>2



# 'అగ్ర'పోరు నేడే

**●పోలింగ్‌కు అమెరికన్లు సిద్ధం ●కమలాహ్యారిస్, ట్రంప్ మధ్య హోరాహోరీ ●న్యూయార్క్‌లో బెంగాలీలోనూ బ్యాలట్ ● ముందే ఓటు వేసిన 7 కోట్ల మంది ●'స్వింగ్ స్టేట్స్'లో మారుతున్న అంచనాలు ● కొన్ని చోట్ల ట్రంప్, మరికొన్ని చోట్ల కమలవైపు ఓటర్లు మొగ్గు**

**న్యూయార్క్, నవంబరు 4:** అమెరికా అధ్యక్ష ఎన్నికలను ప్రపంచ దేశాలు ఆసక్తిగా గమనిస్తున్నాయి. ఇప్పటికే ముందస్తు ఓటింగ్ మొదలుకాగా.. 5న(మంగళవారం) పోలింగ్‌జరగనుంది. ఓటర్లకు సౌలభ్యంగా ఉండేందుకు ఆయా రాష్ట్రాలు వివిధ భాషల్లోన బ్యాలట్లను అందుబాటులో ఉంచుతున్నాయి. ఈ క్రమంలో న్యూయార్క్ రాష్ట్రం ఇంగ్లిష్‌కు అదనంగా మరో ఐదు భాషల్లో వీటిని ముద్రించగా.. అందులో భారతీయ భాష 'బెంగాలీ' ఉండటం విశేషం.'ఎన్నికల ప్రక్రియలో ఇంగ్లిష్ కాకుండా మరో నాలుగు భాషలకు చోటు కల్పించాం. చైనీస్, స్పానిష్, కొరియన్, బెంగాలీ భాషల్లో బ్యాలట్ అందుబాటులో ఉంది' >>2

## ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఉప ఎన్నిక షెడ్యూలు

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో తూర్పుగోదావరి - పశ్చిమ గోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీ స్థానంలో ఉప ఎన్నికకు రంగం సిద్ధమైంది.ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం (ఇసిఐ) సోమవారం మధ్యాహ్నం షెడ్యూల్ విడుదల చేసింది. తూర్పుగోదావరి - పశ్చిమగోదావరి ఉపాధ్యాయ ఎమ్మెల్సీగా ఉన్న షేక్ సాబ్జీ రోడ్డు ప్రమాదంలో మరణించడంతో ఇక్కడ ఉప ఎన్నికల అనివార్యమైంది. ఇక్కడ ఉప ఎన్నిక కోసం ఈ నెల 11న నోటిఫికేషన్ విడుదల చేయనున్నట్లు ఇసి తెలిపింది, నవంబర్ 18 వరకు నామినేషన్లు స్వీకరిస్తారు.19న నామినేషన్లు పరిశీలన చేపడతారు.నామినేషన్లు ఉప సంహరణకు తుది గడువు నవంబరు 21గా పేర్కొన్నారు. డిసెంబరు 5న ఉదయం 8గంటల నుంచి సాయంత్రం 4గంటల వరకు పోలింగ్ నిర్వహిస్తారు.డిసెంబరు9న ఓట్లు చెల్లింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు ఇసిఐ తెలిపింది.

# అమరావతి ఒఆర్‌ఆర్ ఖర్చంతా కేంద్రానిదే



సోమవారం ఒఆర్‌ఆర్ అలైన్‌మెంట్ తదితర అంశాలపై సమీక్ష నిర్వహిస్తున్న సిఎం చంద్రబాబు

**అలైన్‌మెంట్ ఖరారుతోపాటు డిపిఆర్ తయారు చేస్తున్నాం కేంద్రం పూర్తి చేయూతకు అంగీకారం: సిఎం చంద్రబాబు**

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** అమరావతి ఔటర్ రింగ్ రోడు నిర్మాణ పనులను కేంద్ర ప్రభుత్వ సహకారంతో వేగవంతం చేస్తున్నట్లు సిఎం చంద్రబాబు నాయుడు తెలిపారు. అమరావతి రాజధాని నగర నిర్మాణం, అభివృద్ధిలో అంతర్భాగంగా ఈ పనులు చేపడుతున్నామన్నారు. ఒఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్ ఖరారుతో పాటు, సమగ్ర పథక నివేదిక (డిపిఆర్) సిద్ధమవుతున్నాయని తెలిపారు. కేంద్రం ఈ అంశంపై రాష్ట్ర ప్రభుత్వం చేసిన అభ్యర్ధన మేరకు భూసేకరణ సహా ఖర్చంతా భరించేందుకు కేంద్ర ముందుకొచ్చింది .ఇందులో భాగంగా తుది ఎన్‌లైన్‌మెంట్ ఖరారు చేయాలని డిపిఆర్ సిద్ధం చేయాలంటూ ఇక్కడి జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ(ఎన్‌హెచ్‌ఏఐ) అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు వివరించారు.దీనికి ఆర్వీ అసోసియేట్స్‌తో కలిసి పనులు ఆరంభించారు. అమరావతి ఔటర్ రింగ్‌రోడ్డు-ఒఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్ తదితర అంశాలపై సిఎం చంద్రబాబు అధికారులతో సమీక్షను నిర్వహించారు.

ఔటర్ రింగ్‌రోడ్డు, ఒఆర్‌ఆర్ ఎలైనమెంట్‌లకు సంబంధిత సర్వేలు పూర్తి చేస్తామన్నారు. ఏడాదిలో డిపిఆర్ రూప కల్పన పూర్తి చేయాలనే లక్ష్యంగా పెట్టుకున్నారని వివరించారు.మొత్తం 189 కిమీ ఉన్న ఒఆర్‌ఆర్ ఎలైన్‌మెంట్ను 2018 రూపొందించారు. ఇప్పటికే ఆరేళ్లు కావడంతో ఎలైన్‌మెంట్ను మరోసారి పరిశీలించేందుకు డ్రోన్ వీడియోలు తీస్తున్నారన్నారు.పాత ఎలైన్‌మెంట్లోకి కొత్తగా ఏవైనా నిర్మాణాలు వచ్చాయా, రోడ్లు వేసారా, ఒఆర్‌ఆర్ మీదుగా హైటెన్షన్ విద్యుత్తు లైన్లు ఎన్ని ఉన్నాయనే వివరాలన్ని డ్రోన్ వీడియోలతో పరిశీలిస్తున్నారు.పరిశీలన పూర్తయ్యాక, రాష్ట్ర ప్రభుత్వంతో ఎన్‌హెచ్ఎఐ అధికారులు చర్చిస్తారు. తుది ఎలైన్‌మెంట్ను కేంద్రానికి పంపి,ఆమోదం తీసుకుంటారు. ఒఆర్‌ఆర్ నిర్మాణం పూర్తయితే దానిపై సగటున ఎన్ని వాహనాలు తిరుగుతాయనే అంచనాకు సర్వేలు చేస్తున్నారు.వివిధ జాతీయ రహదారులు, ఒఆర్‌ఆర్ పరిధిలో ఉన్న రాష్ట్ర రహదారుల్లో, ప్రస్తుతమున్న ట్రాఫిక్ ఎంత అనేది అంచనా వేసి, వాటిలో ఎన్ని వాహనాలు ఒఆర్‌ఆర్ మీదుగా వెళ్తాయనేది ట్రాఫిక్ కౌంట్ సర్వే చేస్తున్నారు. హైదారాబాద్, చెన్నయి, కోల్‌కత్తా, మచిలీపట్టణం, అనంతపురం తదితర మార్గాల వైపు నుంచి వచ్చే వాహనాలు, ఒఆర్‌ఆర్‌లో ఎక్కడ ప్రవేశించి, ఎంత దూరంవెళ్లి, ఇతర మార్గాల్లోకి మళ్లే అవకాశాలు ఉన్నాయనేందుకు ఆరిజన్ అండ్ డెస్టినేషన్ సర్వే చేస్తున్నారు. ఎన్ని యాక్సిల్స్,ఎంత లోడుతో వాహనాల వెళ్తున్నాయి, వాటిలో ఒఆర్‌ఆర్ మీదుగా వెళ్లేవి ఎన్ననేదానిపై యాక్సిల్‌లోడ్ సర్వే చేస్తున్నారు. >>2

## పలువురు ఐఎఎస్ అధికారుల బదలీ

**ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా లక్ష్మీశ, వైఎస్సార్ జిల్లాకు చెరుకూరి శ్రీధర్**

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో పలువురు ఐఎఎస్ అధికారులు బదిలీ అయ్యారు.ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్‌గా జి.లక్ష్మిశ, వైఎస్సార్ జిల్లా కలెక్టర్‌గా చెరుకూరి శ్రీధర్‌ను నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది. ఈ రెండు జిల్లాల కలెక్టర్లుగా పనిచేసిన సృజన శివశంకర్ డిఒపిటి ఆదేశాల మేరకు ఇటీవల తెలంగాణకు వెళ్లారు.

దీంతో కొత్త కలెక్టర్లను నియమించారు. అలాగే ఎపిఐఐసి ఎండి ఎం.అభిషిక్త్ కిషోర్‌కు పరిశ్రమల శాఖ డైరెక్టర్‌గా పూర్తి అదనపు బాధ్యతలు అప్పగించారు. వైద్యసేవలు, మౌలిక వసతుల అభివృద్ధి సంస్థ విసిఎండీగా ఇన్‌ఛార్జిని నియమించే ఏర్పాట్లు చేయాలని ఆరోగ్య , కుటుంబ సంక్షేమ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శిని ఆదేశించింది.



## విజయవాడ-శ్రీశైలం మధ్య 'సీ ప్లేన్'

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పర్యాటక రంగంలో ఇది మరో అద్భుతం. ఈ నెల 9న విజయవాడ - శ్రీశైలం మధ్య సీ ప్లేన్ ప్రయోగానికి ప్రభుత్వం శ్రీకారం చుడుతోంది. 14 సీట్లున్న ఈ సీప్లేన్‌ను డీ మవిల్లాండ్ ఎయిర్‌క్రాఫ్ట్ సంస్థ రూపొందించింది. ముఖ్యమంత్రినారా చంద్రబాబు నాయుడు పున్నమిఘాట్‌లో దీనినిప్రారంభిస్తారు. విజయవాడ- శ్రీశైలం మధ్య నడపాలని యోచిస్తున్నారు. ఈ ప్రయోగం విజయవంతమైతే రెగ్యులర్ సర్వీసులు అందుబాటులోకి వస్తాయి. సీప్లేన్ ప్రయోగం నేపథ్యంలో కృష్ణానది లోని పున్నమి మిఘాట్ వద్ద ఏర్పాటు >>2

## నార్కోటిక్ డ్రగ్స్ గంజాయి నియంత్రణకు మంత్రుల కమిటీ

**విజయవాడ,నవంబర్4,ప్రభాతవార్తప్రతినిధి:** రాష్ట్రంలో నార్కోటిక్ డ్రగ్స్ నియంత్రణ, నిర్మూలన, అక్రమ మద్యం నివారణ,డ్రగ్స్,మద్యం బాధితుల పునరావాసంపై మంత్రులు కమిటీని ఏర్పాటు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది.హోమ్,మానవవనరుల,ఎక్సైజ్, గిరిజన సంక్షేమం, వైద్యారోగ్యశాఖ మంత్రులతో కూడిన కమిటీ ఉంటుంది. నార్కోటక్ డ్రగ్స్,గంజాయి. మద్యానికి బానిసైన వారికి డీ ఆడిక్షన్ సెంటర్ల ఏర్పాటు తదితర అంశాలను పరిశీలించాలని ప్రభుత్వం ఆదేశించింది. వీటన్నింటిపై అధ్యయనం చేసి నివేదిక ఇవ్వాలని ఆదేశాలు జారీ అయ్యాయి. నివేదికను అందించే >>2



## ఉత్తరాఖండ్‌లో ఘోర ప్రమాదం బస్సు లోయలో పడి 36 మంది దుర్మరణం

**ప్రధాని మోడీ దిగ్భ్రాంతి**

**మృతుల కుటుంబాలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు రూ. 6 లక్షల పరిహారం**

**డెహ్రాడూన్, నవంబరు 4:** ఉత్తరాఖండ్‌లో ఘోర బస్సు ప్రమాదం జరిగింది. అల్మోరా సరిహద్దు వద్ద రామ్‌నగర్‌లోని కుపి సమీపంలో సోమవారం ఈ ప్రమాదంచోటుచేసుకుంది. 36 మంది మరణించినట్లు సమాచారం. మృతుల సంఖ్య పెరిగే అవకాశంఉంది. బస్సు అదుపు తప్పి లోయలో పడిపోయిందని స్థానికులు పోలీసులకు సమాచారం అందచేశారు. సమాచారం తెలియడంతో వెంటనే సంఘటన స్థలానికి చేరుకుని ఎస్‌డిఆర్‌ఎఫ్, పోలీసులు సహాయక చర్యలు చేపట్టారు. క్షతగాత్రులను బస్సులో నుంచి బయటకు తీసుకురావడానికి ప్రయత్నిస్తున్నారు. ఘటనా స్థలికి అంబులెన్స్ కూడాచేరుకుంది. గర్వాల్‌మోటార్ సంస్థకు చెందిన బస్సుగా అధికారులు తేల్చారు. >>2

# ప్రపంచంలోని 5 కీలక నగరాల్లో అమరావతి

**సిఆర్‌డిఎ సమావేశంలో పలు అంశాలు చర్చించిన సిఎం చంద్రబాబు**

**పాత టెండర్లు మూసివేస్తున్నామని వెల్లడి**

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రపంచంలోని అయిదు ముఖ్యమైన నగరాల్లో ఒక్కటిగా ఎపి రాజధాని అమరావతి ఆవతరించనున్నదని సిఎం చంద్రబాబునాయుడు తెలిపారు. అమరావతి నిర్మాణానికి ఉన్న అడ్డంకులన్ని తొలిగిపోయినట్లు ఆయన స్పష్టం చేసారు. రానున్న మూడేళ్లలో అభివృద్ధి పనులు పూర్తి చేస్తామన్నారు. సచివాలయంలో సిఎం చంద్రబాబు అధ్యక్షతన సిఆర్డీఎ 39వ అథారిటీ సమావేశం జరిగింది. రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధి శాఖా మంత్రి పొంగూరు నారాయణ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్‌కుమార్ ప్రసాద్,ఇతర అధికారులు ఈ సమావేశంలో నిలిచిపోయిన అమరావతి రాజధాని నిర్మాణాలపై ఏర్పాటైన టెక్నికల్ కమిటీ ఇచ్చిన నివేదికను సిఎం చంద్రబాబుకు అందించారు.ఈ నివేదికలో అనేక అంశాలను ప్రస్తావిస్తూ సిఎం చంద్రబాబు వారితో చర్చించారు.

రాజధాని నిర్మాణానికి టెండర్లు పొందిన సంస్థలతో వివాదాలు పరిష్కరించేందుకు మళ్లీ పనులు ప్రారంభించేందుకు తీసుకోవాల్సి న చర్యలపై కమిటీ పలు సూచనల చేసింది. కమిటీ సూచనలు అదనపు ఆర్థిక భారం వంటి అంశాలపై సిఆర్డీఎ సమావేశంలో చర్చించారు. రాజధాని అమరావతిలో ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారుల కోసం నిర్మిస్తున్న అపార్ట్‌మెంట్ టవర్లలో పెండింగ్ పనుల పూర్తికి రూ.524.70 కోట్లతో సిఆర్డీఎ అంచనాలు సిద్ధంచేసింది. ఇందుకోసం కొత్తగా టెండర్లను పిలిచేందుకు సిఆర్డీఎ నుంచి అనుమతి పొందింది. ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, అఖిల భారత సర్వీసుల అధికారులకు రాజధాని పరిపాలన నగరంలో సీడ్ యాక్సెస్ రహదారికి పక్కనే సిల్ట్ ఆపైన 12 అంతస్తులతో 18 టవర్లు నిర్మిస్తున్నారు. 432 అపార్ట్‌మెంట్ యూనిట్‌లు సిద్ధం చేస్తున్నారు. టెండర్లు పిలిచి, పనులు అప్పగించినప్పటి నుంచి తొమ్మిదినెలల్లోగా టవర్లను అందుబాటులోకి తేవాలని కూటమి ప్రభుత్వం లక్ష్యంగా పెట్టుకుంది. ఈ టవర్లపై ఇపపటి వరకు సిఆర్డీఎ రూ.444.05 కోట్లు వెచ్చించింది. వైకాపా ప్రభుత్వం అమరావతిపై కక్షగట్టి పనులు నిలిపేసింది. ఐదేళ్ల విరామం తర్వాత ఇప్పుటు వాటిని మళ్లీ చేపట్టి పూర్తి చేయాలంటే అంచనా వ్యయం గణనీయంగా పెరుగుతోంది. 18 టవర్ల నిర్మాణాన్ని 2017లో రూ.700కోట్ల అంచనావ్యయంతో ప్రారంభించారు. 2019లో వైకాపా అధికారంలోకి వచ్చేనాటికి 18టవర్ల సివిల్ స్ట్రక్చర్ నిర్మాణం దాదాపుగా పూర్తయింది. 2014-19 మధ్య వాటి నిర్మాణానికి సీఆర్‌డీఏ రూ.395.65 >>2

# ఎపి టెట్‌లో 50.79% ఉత్తీర్ణత

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష(ఎపిటెట్2024) ఫలితాలు విడుదలయ్యాయి,ఈ ఫలితాలను విద్యామంత్రి మంత్రి నారా లోకేష్ సోమవారం విడుదల చేసారు. రాష్ట్ర వ్యాప్తంగా టెట్ పరీక్షలకు 4,27,300మంది దరఖాస్తు చేసుకున్నారు. 3,86,661 (88.28% మంది హాజరయ్యారు. పరీక్షలో 1,87,256(50.79%) మంది ఉత్తీర్ణత (అర్హత) సాధించారు. అక్టోబరు 3 నుంచి 21వ తేది వరకు టెట్ పరీక్షలు జరిగాయి.ఈ పరీక్షలకు సంబంధించి ఇటీవల ప్రాథమిక కీ, రెస్పాన్స్ షీటులను విడుదల చేసారు.ఆపై అభ్యంతరాలను స్వీకరించారు. అనంతరం తుది కీని అక్టోబరు 29న విడుదల చేసారు.నేడు ఫలితాలు విడుదల చేసారు.టెట్‌లో ఉత్తీర్ణులైన వారికి విద్యామంత్రి నారా లోకేష్ శుభాకాంక్షలు తెలిపారు, అభ్యర్థులకు ఎలాంటి సందేహాలుఉన్నా హెల్ప్ డెస్క్ నంబర్లు 938810958, >>2



సోమవారం గొల్లప్రోలు బహిరంగ సభలో మాట్లాడుతున్న డి.సిఎం పవన్

# నేనే హోంమంత్రినైతే కఠిన చర్యలు తప్పవు

**అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత కఠిన చర్యలు తీసుకోవాలి: డి.సిఎం పవన్ సంచలన వ్యాఖ్యలు**

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబర్ 4, ప్రభాతవార్త:** నేనే.. హోంమంత్రి బాధ్యతలు చేపడితే క్రిమినల్స్ గుండెల్లో రైళ్లు పరుగెత్తించి వారికి సింహ స్వప్నం అయ్యేవాడినని రాష్ట్రంలో జరుగుతున్న అత్యాచార ఘటనలపై హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలు చేశారు. గొల్లప్రోలులోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో సోమవారం ఏర్పాటు చేసిన బహిరంగ సభలో పవన్ కల్యాణ్ మాట్లాడారు. రాష్ట్రంలో జరుగుతున్న అత్యా >>2

5-11pg2exHMNWJQE.qxd:5-11pg2exHMNWJQE.qxd 01/01/01 9:14 AM Page 1





సోమవారం జార్ఖండ్‌లోని గర్వ జిల్లాలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ప్రధాని మోడీ

# 'అగ్ర'పోరు నేడే

>> అని న్యూయార్క్ రాష్ట్ర ఎన్నికల ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మైఖేల్ జె రియాన్ పేర్కొన్నారు. అయితే భారత్‌లో అనేక భాషలున్నప్పటికీ గతంలో కోర్టులో వేసిన ఓ దావా వల్ల ఎన్నికల ప్రక్రియలో బెంగాలీకి చోటు లభించింది.

**పుంజుకొంటున్న రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి ట్రంప్**

ఎన్నికలకు కొన్ని గంటల ముందు కీలకమైన స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్ పార్టీ అభ్యర్థి డొనాల్డ్ ట్రంప్ పుంజుకొన్నట్లు సర్వేలు వెల్లడించాయి. ఈ మేరకు అట్లాస్ ఇంటెల్ తాజా పోల్స్ గణాంకాలు చెబుతున్నాయి. మొత్తం మీద 48 శాతం మంది ట్రంప్‌కు అనుకూలంగా ఉన్నారని.. ఇది కమలాహారిస్‌కు లభించిన మద్దతు కంటే 1.8 శాతం అధికమని సర్వేలో తెలిపింది. మరోవైపు ట్రంప్ కూడా కీలకమైన స్వింగ్ స్టేట్స్, బ్యాటిల్ గ్రౌండ్ స్టేట్స్‌లోనే తన చివరిదశ పోలింగ్ ప్రచారాన్ని నిర్వహించారు. అమెరికా అధ్యక్ష ఎన్నికల ఫలితాలను ఇవే ప్రభావితం చేయనున్నాయి. అరిజోనా, జార్జియా, మిషిగన్, నెవడా, నార్త్ కరోలినా, పెన్సిల్వేనియా, విస్కాన్సిన్‌లలో ట్రంప్ హవానే ఉన్నట్లు సర్వే పేర్కొంది. అరిజోనాలో 51.9 శాతం, నెవడాలో 51.4, నార్త్ కరోలినాలో 50.4 శాతం ట్రంప్‌నకు మద్దతు పలికినట్లు వెల్లడించింది.

ఇక 1992 నుంచి డెమోక్రాట్ల పక్షాన నిలిచిన వాటిని బ్లూ స్టేట్స్‌గా అభివర్ణిస్తారు. వీటిలోలన ఫలితాలు ఎప్పుడూ అంచనాలకు అనుకూలంగానే ఉంటాయి. ఇక స్వింగ్ స్టేట్స్‌లో రిపబ్లికన్, డెమోక్రటిక్ పార్టీలమధ్య గెలుపోటములు దోబూచులాడుతుంటాయి. ఎవరు విజయం సాధించినా ఇక్కడ స్వల్ప మెజారిటీతోనే గట్టెక్కుతారు. 2020 ఎన్నికల్లో కీలకమైన అరిజోనాలో బైడెన్ కేవలం 10,000 మెజారిటీతో విజయం సాధించారు. ఇదే రాష్ట్రాల్లో అక్టోబరు 29న రాయిటర్స్-ఇప్సాస్ సర్వేలో డెమోక్రాట్లు ముందంజలో ఉన్నట్లు తేలింది.

**కమలాహారిస్-ట్రంప్ మధ్య హోరాహోరీ**

అమెరికాలో ప్రముఖ ఎన్నికల వ్యూహకర్త నేట్ సిల్వర్ తాజా తన అంచనాలను వెల్లడించారు. ట్రంప్-హారిస్‌ల మధ్య హోరాహోరీ పోరు తప్పదన్నారు.

అయితే కొంచెం మొగ్గు మాత్రం రిపబ్లికన్ల వైపే ఉందని చెప్పారు ఈ మేరకు న్యూయార్క్ పోస్టు కథనం ప్రచురించింది. కాగా ఎలక్టోరల్ కాలేజ్‌లో హారిస్ వైపు 48.1 శాతం మంది మొగ్గు చూపుతున్నారన్నారు. నేట్ సిల్వర్ మాట్లాడుతూ.. 'న్యూయార్క్ టైమ్స్ సింగ్ స్టేట్స్ పోల్స్ హారిస్‌కు సానుకూలంగా ఉన్నా.. అద్భుతంగా మాత్రం లేవు. ఇది పూర్తిగా హోరాహోరీ పోరే అని సిల్వర్ విశ్లేషించారు.

**ముందస్తు ఓటింగ్‌లో 6.8 కోట్ల మంది భాగస్వామ్యం**

అమెరికా ఓటర్లలో ఉత్సాహం ఉరకలేస్తోంది. ఈ నెల 5న పోలింగ్ జరగనుండగా ఇప్పటికే కోట్ల మంది అమెరికన్లు అంటే దాదాపు 6.8 కోట్ల మంది ఓటేశారు. మరోవైపు అధ్యక్ష అభ్యర్థులు డొనాల్డ్ ట్రంప్, కమలా హారిస్ తమ ప్రచార చివరి అంకంలో ఓటర్లను ఆకర్షించేందుకు ప్రయత్నాలు చేస్తున్నారు.

ముందస్తు ఓటింగ్‌కు ఓటర్లు వెల్లువెత్తుతుండటంతో గతంలో కంటే ఈసారి పోలింగ్ కేంద్రాలను పెంచాల్సి వచ్చింది. న్యూయార్క్‌లోని 42 బ్రాడ్‌వేలో ఉన్న బోర్డు ఆఫ్ ఎలక్షన్స్ కార్యాలయం ఈ ఏర్పాట్లలో బిజీగా ఉంది. ముందస్తు ఓటింగ్‌లో ఇప్పటికే న్యూయార్క్ రికార్డు సృష్టించిందని, అది ఇంకా కొనసాగుతోంది. ఒక్క న్యూయార్కే కాదు.. అమెరికా అంతటా ఇదే ట్రెండ్ కొనసాగుతోంది. ఇప్పటికే 6.8 కోట్ల మంది అమెరికన్లు ఓటేశారు. కమలా హారిస్ కూడా శనివారం నార్త్ కరోలినాలోని ఛార్లెట్‌లో ప్రచారం చేశారు. శుక్రవారానికల్లా నార్త్‌కరోలినాలోని 78 లక్షల మంది ఓటేశారు ఇది మొత్తం ఓటర్లలో దాదాపు సగం. పత్రికలకు వ్యాసాలు రాయడంతోపాటు టెలివిజన్ షోలలో హారిస్ పాల్గొంటున్నారు.

ఎలక్టోరల్ కాలేజి ఎన్నిక అనంతరం తుది ఫలితం తేలేసరికి మరో రెండు నెలలు పడుతుంది. జనవరిలోనే కొత్త అధయక్షుడు బాధ్యతలు స్వీకరిస్తారు.

# నం.1కు చేరుతాం

>> నిర్ణయంతీసుకున్నారు. ఇప్పటివరకు ఈ ప్రోత్సాహకాల్లో హర్యానా రాష్ట్రం ముందుండగా ముఖ్యమంత్రి సూచనలతో కొత్త పాలసీలో అన్ని రాష్ట్రాల కంటే ఎక్కువ ప్రోత్సాహకాలు ప్రతిపాదించారు. పతకాలు సాధించేవారికి మంచి ప్రోత్సాహకాలు అందిస్తే క్రీడల పట్ల అందరికీ ఆసక్తి పెరుగుతుందని సిఎం అభిప్రాయపడ్డారు. ఆటలు ఆడేవాళ్లకు గుర్తింపు, గౌరవం ఇవ్వాలని సిఎం అన్నారు. ఒలింపిక్స్‌లో బంగారు పతకం సాధించినవారికి ఇప్పటి వరకు రూ.75 లక్షలు ఇస్తుండగా దీన్ని ఇకపై రూ.7 కోట్లుఇవ్వాలని నిర్ణయించారు. అలాగే రజత పతకం సాధించిన వారికి రూ.50 లక్షలు ఇస్తుండగా ఇకపై రూ. 5 కోట్లు , కాంస్య పతకం సాధించివారికి ఇకపై రూ.3 కోట్లు ఇవ్వాలని ముఖ్యమంత్రి సూచించారు. అలాగే ఒలింపిక్స్ లో పాల్గొన్న వారికి రూ.50 లక్షల చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని సిఎం సూచించారు. అదే విధంగా ఏషియన్ గేమ్స్‌లో బంగారు పతకం సాదించినవారికి రూ.4 కోట్లు, రజత పతకం సాధించినవారికి రూ2 కోట్లు, కాంస్య పతకం సాధించినవారికి రూ.1 కోటి చొప్పున ప్రోత్సాహకం ఇవ్వాలని అభిప్రాయపడ్డారు. ఏషియన్ గేమ్స్‌లోపాల్గొన్న వారికి రూ.10 లక్షల ఇవ్వాలని సూచించారు. వరల్డ్ ఛాంపియన్ షిప్ వరల్డ్ కప్ పోటీల్లో బంగారు పతకం సాధించినవారికి రూ.50 లక్షలు రజతం సాధించివారికి రూ.35 లక్షలు, కాంస్యం సాధించినవారికి రూ.25 లక్షలు ఇవ్వనున్నారు. నేషనల్ గేమ్స్‌లో బంగారు పథకం సాధించివారికి రూ.10 లక్షలు, రజతం సాధించినవారికి రూ.5 లక్షలు కాంస్యంపతకం సాధించివారికి రూ.3లక్షలు ప్రోత్సాహం ఇవ్వాలని ప్రతిపాదనలు చేశారు. ఖేలో ఇండియా గేమ్స్ నేషనల్ స్కూల్స్ గేమ్స్‌లో బంగారు పతకం సాధించినవారికి రూ.2.50 లక్షలు, రజత పథకం సాధించినవారికి 2 లక్షలు, కాంస్యం పతకం సాధించినవారికి 1 లక్ష చొప్పున ప్రోత్సాహం ఇవ్వాలని ముఖ్యమంత్రి అధికారులకు సూచించారు. ఒలింపిక్ ఏషియన్ గేమ్స్‌లో పతకాలు సాధించివారికి గ్రూప్-1 ఉద్యోగులుగా నియమిస్తామని తెలిపారు. అదేవిధంగా స్పోర్ట్స్ సిటీగా అమరావతిని రూపొందించడంతో పాటు తిరుపతి వైజాగ్, అమరావతిలో ఒంటిగ్రేటెడ్ స్పోర్ట్స్ కంప్లెక్స్‌లు ఏర్పాటు చేయాలన్నారు. కడప, విజయవాడ, విజయనగరం క్రీడా పాఠశాలలు ఏర్పాటు చేయాలన్నారు. ఇందులో విజయనగరం క్రీడాపాఠశాల గిరిజనులకోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేయాలన్నారు. మండల, నియోజకవర్గ స్థాయిలో క్రీడా వికాస కేంద్రలు గ్రామ పంచాయతీల్లో క్రీడా మైదానాలు ఏర్పాటు చేయాలన్నారు. గ్రామాల్లో సాంప్రదాయ క్రీడలను ప్రోత్సహించాలన్నారు. ప్రస్తుతం దేశంలో అత్యంత పాపులర్ అయిన స్పోర్ట్స్ లీగ్స్‌లో ఎపి నుండి జట్టు ప్రాతినిధ్యం వహించేలా చూడాలన్నారు. ఎపికి వరంగా సముద్ర తీరం కొండలు అడవుల ఉన్నాయని మౌంటెయిన్ బైకింగ్ వాటర్ స్పోర్ట్, నేచర్‌ఫోటోగ్రఫీ, ట్రెక్కింగ్ వంటి వాటిని ఏర్పాటు చేయాలన్నారు. ఆటలు అంటే క్రికెట్ ఒక్కటే కాదని అన్ని ఆటలను ప్రోత్సహించాలని సిఎం అన్నారు. ఆటలను తమ గోల్‌గా ఎంచుకునేవారికి ఉద్యోగ భద్రత కల్పిస్తే మంచి ఫలితాలు వాస్తాయని, ఎక్కువ మంది ఆ వైపు ప్రయాణం చేస్తారని సిఎం అన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తీసుకువచ్చిన విధానాల కారణంగా అనేక మంది క్రీడాకారులు తయారయ్యారని వారు ఒలింపిక్స్‌లోకూడా సత్తాచాటారని సిఎం అన్నారు. పిపిపి విధానంతో పాటు స్వచ్ఛందంగా ఆసక్తి చూపేవ్యక్తులు, సంస్థల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పనకు కృషి చేయాలని అన్నారు. ఈ సూచనల ప్రకారం మార్పులుచేసి కేబినెట్‌లో నూతన పాలసి తీసుకురావాలని సిఎం అధికారులను ఆదేశించారు. సమీక్షలో మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి , శాప్ చైర్మన్ అనిమిని రవి నాయుడు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కఠిన చర్యలు తప్పవు

>> చార ఘటనలపై ఆందోళన వ్యక్తం చేశారు. మహిళలు, చిన్నారులపై లైంగిక దాడులకు పాల్పడుతున్న వారిని కఠినంగా శిక్షించాల్సిన పోలీసులు, ప్రజా ప్రతినిధులు నిందితుల కులాన్ని పరిగణలోకి తీసుకుని ఉదాసీనంగా వ్యవహరిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిందితులకు కుల, మతం ఉండదని పోలీసులు ఎన్నిసార్లు చెప్పినా ప్రయోజనం లేదన్నారు. కులాన్ని బట్టి అత్యాచార నిందితులపై చర్యలు చేపట్టడం రాజ్యాంగంలో ఉందా అని ప్రశ్నించారు. క్రిమినల్స్‌ను వదిలేయాలని ఏ చట్టమైన చెబుతుందా అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. మహిళలపై తరచూ జరుగుతున్న అత్యాచార ఘటనపై రాష్ట్ర హోంమంత్రి అనిత నైతిక బాధ్యత వహించాలన్నారు. తాను హోంమంత్రి బాధ్యతలు చేపట్టి నట్లైయితే ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తరహాలో నిందితులపై అత్యంత కఠిన చర్యలు ఉంటాయన్నారు. మహిళలపై అకృత్యాలకు పాల్పడే నిందితులపై ఇప్పటికైనా రాష్ట్ర డిజిపి కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. పవన్ కల్యాణ్ సంచలన వ్యాఖ్యలపై సర్వత్రా హర్షం వ్యక్తం చేస్తుండగా టిడిపి నేతలకు మింగుడు పడటం లేదని పలువురు బాహాటంగా చెబుతున్నారు.



సోమవారం న్యూఢిల్లీ పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ క్యాంపస్‌లోని వల్లభ్‌భాయ్ పటేల్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న ఉపరాష్ట్రపతి ధన్‌ఖడ్

# ఖర్చంతా కేంద్రానిదే

>> ఎలైన్‌మెంట్ ఖరారు తరువాత ఓ వైపు డిపిఆర్ సిద్ధమవుతున్నాయి. ఇదే సమయంలో భూసేకరణ, అన్ని అనుమతులు తీసుకోనున్నారు. ఒఆర్ఆర్‌పై రహదారులు దాటేచోట చేపట్టాల్సిన నిర్మాణాలు కృష్ణానదిపై రెండు భారీ వంతెనలు, రైల్వే క్రాసింగ్స్ వద్ద వంతెనలు, 2 సొరంగాలు కాల్వలు తదితర వివరాలన్ని డీపీఆర్‌లో సిద్దం చేయనున్నారు.189 కిమీ ఒఆర్ఆర్‌కు 5 జిల్లాల పరిధిలో దాదాపు 3వేల హెక్టార్లు భూసేకరణ చేయాలని అంచనా!. ఏడాదిలో డిపిఆర్ సిద్ధమయ్యే నాటికి 90% భూసేకరణ పూర్తయితే, వెంటనే టెండర్లు పిలిచి పనులు ఆరంభించేందుకు అవకాశం ఉంటుందని ఎన్‌హెచ్ఎఐ వర్గాలు చెబుతున్నాయి, ఒఆర్ఆర్ కొంత భాగం అటవీ ప్రాంతాల నుంచి వెళ్తుంది.దీనికి అటవీశాఖ అనుమతుల అవసరం ఉంది.కీలకంగా ఇది గ్రీన్‌ఫీల్డ్ కావడంతో పర్యావరణ అనుమతులు తప్పని సరిగా తీసుకోవాల్సి ఉంటుంది. డిపిఆర్ పూర్తయ్యేలోపు ఈ అనుమతులు పొందడంపై కార్యచరణ సిద్ధం చేస్తున్నారు,అమరావతి ఔటర్ రింగురోడ్డును నిర్దేశిత కాలవ్యవధిలో పూర్తి చేయడం జరుగుతుందన్నారు.

# 50.79% ఉత్తీర్ణత

>> 6281704160, 8121947387, 8125046997, 9398822554 హెల్ప్ లైను నెంబర్లుకు కాల్ చేసి సందేహ నివృత్తి చేసుకోవాల్సి ఉంది.

ఇక మరో రెండు,మూడు రోజుల్లో మెగా డీఎస్సీ విడుదలయ్యే అవకాశాలున్నాయి. మంత్రి నారా లోకేష్‌సైతం టెట్ ఫలితాలు విడుదలయిన నేపథ్యంలో త్వరలో డీఎస్సీ నిర్వహించనున్నట్లు స్పష్టం చేసారు.

16,347 టీచర్ల పోస్టులను భర్తీ చేస్తామని ఆయన ప్రకటించారు. డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేసిన రోజు నుంచే దరఖాస్తులు స్వీకరిస్తామన్నారు.ఒక నిర్దిష్ట ప్రణాళికతో ఈ పరీక్షలను నిర్వహించి, ఫలితాలను వెల్లడించి, పోస్టింగులు ఇస్తామన్నారు.

# 'సీ ప్లేన్'

>> చేసిన ఫ్లోటింగ్ జెట్టీకి అధికారులు మెరుగులు దిద్దుతున్నారు. పున్నమిఘాట్ వద్ద బయలుదేరే విమానం శ్రీశైలంలోని పాతాళగంగ బోటింగ్ పాయింట్ వద్ద ల్యాండ్ అవుతుంది. విజయవాడలోని దుర్గామల్లేశ్వరస్వామి ఆలయం, శ్రీశైల మల్లన్న ఆలయ సందర్శనకు వెళ్లే భక్తులకు సౌకర్యంగా ఉండేలా దీనిని రూపొందిస్తున్నారు. రెండో దశలో విశాఖ, నాగార్జునసాగర్, గోదావరి తదితర ప్రాంతాల్లోనూ సీ ప్లేన్లు ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది.

# మంత్రుల కమిటీ

>>క్రమంలో కమిటీ వివిధ ప్రాంతాల్లో పర్యటన,తమ కమిటీ పరిధిలోని కేసులను,ఇతర అంశాలను సమగ్రంగా అధ్యయనం చేస్తోంది, రాష్ట్రంలో మద్యం.మాదక ద్రవ్యాలకు సంబంధించి పలు కేసులు వెలుగులోకి వస్తున్న క్రమంలోను ప్రభుత్వం ఈ కీలక నిర్ణయం తీసుకుంది.

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/11/2024
M.R.P. ₹.2/-

THE GOVERNMENT OF BODOLAND
Results of 04/11/2024
M.R.P. ₹.2/-

FUTURE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 926022
2nd Prize Rs.7000/- 52222
3rd Prize Rs.3500/-
07778 24332 26577 26633 41633
68662 76511 84128 95141 96122
4th Prize Rs.200/-
1025 1264 2111 2220 2760
3705 5880 6591 7740 9813
5th Prize Rs.100/-
0473 0609 2814 3322 3917
5525 6516 6583 7000 7642
6th Prize Rs.50/-
0195 1916 3492 5144 6399 8057
0246 1979 3754 5292 6481 8183
0328 2209 3793 5511 6578 8288
0371 2214 3898 5645 6638 8476
0479 2269 4042 5705 6686 8823
0506 2362 4074 5743 6783 9017
0631 2412 4190 5941 6851 9304
0741 2529 4227 5949 6883 9323
0854 2589 4496 5995 6965 9497
0987 2805 4655 6053 7087 9638
1038 2847 4738 6086 7122 9711
1088 2908 4768 6148 7346 9775
1171 3037 4811 6189 7627 9791
1280 3166 4846 6259 7662 9834
1284 3191 4945 6263 7683 9948
1362 3210 5071 6313 7824
1593 3311 5113 6331 7976

SINGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 160378
2nd Prize Rs.7000/- 94161
3rd Prize Rs.3500/-
14680 26988 28309 38780 40467
47772 74174 75723 81030 82193
4th Prize Rs.200/-
0365 0396 0882 4724 4812
6297 6396 9107 9161 9292
5th Prize Rs.100/-
1503 2256 2287 2417 3302
5131 6241 7055 7069 9826
6th Prize Rs.50/-
0109 1278 3110 4612 7271 9057
0183 1306 3152 4771 7634 9137
0211 1408 3224 4782 7951 9318
0448 1497 3232 4872 7995 9352
0473 1584 3386 5354 7997 9392
0559 1590 3580 5719 8112 9465
0595 1953 3619 5765 8130 9471
0697 1976 3642 5908 8160 9517
0784 2009 4250 5982 8300 9558
0862 2108 4305 6075 8492 9564
0880 2416 4306 6310 8696 9652
0986 2438 4342 6407 8722 9789
1032 2799 4347 6573 8725 9793
1048 2817 4450 6852 8742 9856
1055 2862 4485 7118 8934 9977
1188 3001 4538 7132 9047
1204 3031 4592 7270 9049

DEAR SERIES Dr No:19
1st Prize Rs.100000/- 869745
2nd Prize Rs.7000/- 65694
3rd Prize Rs.3500/-
10088 12898 13392 16275 43691
56808 59229 63065 66794 71621
4th Prize Rs.200/-
0746 1816 3025 4183 5677
6023 6473 7673 9630 9740
5th Prize Rs.100/-
0765 2736 2802 5043 6415
7002 7228 8069 8073 9964
6th Prize Rs.50/-
0107 2256 3801 4932 6359 7842
0373 2434 3875 4949 6409 8218
0381 2446 3877 5125 6515 8333
0677 2561 3948 5138 6851 8596
0891 2567 3954 5256 6941 8611
0961 2665 3991 5301 7080 8945
1233 2832 4246 5340 7085 8981
1331 3186 4278 5484 7146 9119
1453 3253 4458 5558 7271 9178
1489 3336 4531 5741 7334 9312
1650 3362 4561 5805 7471 9384
1686 3419 4571 5806 7587 9409
1702 3447 4604 5807 7629 9652
1732 3466 4607 6061 7632 9780
1853 3606 4703 6185 7736 9930
1897 3746 4779 6308 7761
1898 3788 4854 6333 7830

THANGAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 139399
2nd Prize Rs.7000/- 72650
3rd Prize Rs.3500/-
28242 32588 32907 52633 55273
58224 72713 75906 77680 85381
4th Prize Rs.200/-
0269 0967 1422 1875 2343
6781 7287 7603 8262 8859
5th Prize Rs.100/-
1192 1965 2043 2612 3087
3734 5841 7461 8785 9599
6th Prize Rs.50/-
0038 1859 3637 4922 6249 8520
0234 2000 3858 5055 6602 8565
0313 2024 3871 5113 6770 8793
0419 2149 3955 5122 6876 8812
0492 2216 4068 5256 6962 9084
0542 2221 4271 5332 7019 9130
0756 2227 4356 5471 7046 9145
0817 2238 4376 5495 7087 9173
0909 2410 4406 5506 7214 9329
1201 2425 4414 5593 7303 9412
1210 2463 4447 5727 7519 9441
1225 2489 4498 5764 7656 9479
1244 2617 4540 5800 7662 9501
1588 3055 4565 5886 7745 9607
1625 3216 4636 5931 7775 9895
1635 3244 4666 6031 7778
1671 3449 4697 6213 8426

KUIL SERIES Dr No:19
1st Prize Rs.100000/- 770692
2nd Prize Rs.7000/- 86158
3rd Prize Rs.3500/-
02005 09722 10501 12825 13837
15160 29450 31369 57434 61436
4th Prize Rs.200/-
0875 1155 2117 3331 4384
5714 7330 7571 8269 9496
5th Prize Rs.100/-
0134 1491 1841 2885 3285
5835 6005 6796 8874 8950
6th Prize Rs.50/-
0115 1744 2552 4662 6741 8241
0257 1800 2705 4727 6742 8347
0287 1817 2712 4775 6824 8465
0311 1884 2741 4846 6830 8655
0408 1903 2765 4895 7027 8733
0528 1947 2800 5037 7086 8774
0599 2040 2865 5333 7141 9144
0882 2107 3141 5343 7274 9168
0950 2166 3518 5460 7307 9213
0986 2202 3775 5849 7502 9222
1057 2260 3869 5883 7563 9331
1115 2266 3938 5945 7613 9414
1314 2282 4080 6027 7626 9763
1410 2303 4189 6189 7713 9798
1458 2379 4345 6232 7766 9860
1576 2495 4573 6325 8010
1687 2533 4605 6385 8140

ROSA SERIES Dr No:19
1st Prize Rs.100000/- 478198
2nd Prize Rs.7000/- 75078
3rd Prize Rs.3500/-
32563 32636 34024 39038 42932
55990 59176 63223 73781 94835
4th Prize Rs.200/-
0554 1033 1502 2076 2545
2657 2957 6765 8513 8793
5th Prize Rs.100/-
1402 4225 5667 5897 6566
7477 7581 7639 7680 9508
6th Prize Rs.50/-
0037 1408 3887 5383 6885 8075
0078 1569 3892 5392 6924 8156
0120 1897 4031 5430 7026 8588
0143 2099 4196 5493 7123 8633
0151 2149 4226 5611 7248 8648
0170 2217 4550 5754 7279 8712
0473 2233 4576 5767 7364 8883
0503 2321 4580 5770 7450 8896
0540 2327 4739 5848 7537 9271
0655 2489 4784 5985 7617 9666
0721 2531 4909 6165 7671 9717
0828 2668 5045 6246 7719 9720
0834 2793 5114 6402 7768 9800
0908 3300 5120 6420 7863 9833
1067 3419 5367 6427 7880 9914
1129 3818 5374 6681 7905
1258 3853 5376 6777 7945

ABBLE SERIES Dr No:19
1st Prize Rs.100000/- 362851
2nd Prize Rs.7000/- 12547
3rd Prize Rs.3500/-
08485 11522 29135 33533 35761
49378 71652 89820 89954 97996
4th Prize Rs.200/-
0185 0364 1535 2220 4504
6319 7104 8139 8519 8670
5th Prize Rs.100/-
0163 1281 2140 3420 3518
4226 6666 7011 8071 8228
6th Prize Rs.50/-
0269 1407 3221 5391 7051 8925
0284 1788 3228 5507 7322 8987
0505 1846 3445 5675 7452 9024
0543 1854 3541 5811 7483 9146
0654 2016 4100 5876 7521 9249
0754 2141 4115 6099 7591 9264
0757 2218 4152 6155 7664 9277
0868 2228 4288 6166 7855 9522
0892 2265 4459 6199 7933 9535
0949 2366 4662 6292 8113 9679
0996 2461 4718 6565 8143 9700
1001 2704 4812 6566 8193 9723
1014 2839 4942 6650 8330 9781
1015 2952 5077 6854 8449 9796
1180 2973 5110 6894 8583 9912
1339 3006 5255 7017 8622
1356 3074 5385 7042 8748

NALLANERAM SERIES Dr No:19
1st Prize Rs.100000/- 946876
2nd Prize Rs.7000/- 34898
3rd Prize Rs.3500/-
01619 03266 04364 17000 22307
30732 32821 56379 57369 79122
4th Prize Rs.200/-
3122 4002 5296 5479 5518
5636 5751 7003 9358 9467
5th Prize Rs.100/-
0746 1200 4219 4593 5570
5772 7213 7566 7786 8560
6th Prize Rs.50/-
0010 2008 3837 5610 7056 8541
0095 2082 3974 5637 7146 8551
0319 2181 4150 5725 7152 8611
0351 2246 4167 5958 7292 8661
0645 2337 4176 6035 7367 8913
0708 2421 4304 6053 7486 8949
0811 2766 4435 6186 7511 9009
0875 2834 4580 6190 7531 9563
0948 2866 4809 6210 7593 9604
1050 3016 4922 6235 7769 9629
1122 3046 4985 6346 7840 9662
1235 3190 5224 6536 8007 9765
1393 3455 5416 6566 8101 9773
1469 3482 5433 6599 8320 9811
1903 3494 5482 6700 8379 9821
1936 3589 5525 6976 8392
1954 3679 5531 7050 8397

KUMARAN SERIES Dr No:19
1st Prize Rs.100000/- 228430
2nd Prize Rs.7000/- 34528
3rd Prize Rs.3500/-
15606 22247 29247 30641 32198
49072 60315 76529 89557 92373
4th Prize Rs.200/-
3499 3801 4687 4837 6070
6885 7223 7620 7665 9065
5th Prize Rs.100/-
0861 1466 1469 2928 3067
3584 5031 5404 9786 9960
6th Prize Rs.50/-
0003 2012 4041 5548 7069 8698
0101 2067 4056 5670 7142 8940
0127 2131 4267 5732 7187 9123
0227 2545 4713 5812 7193 9189
0240 2692 4753 5814 7195 9306
0588 2751 4785 5816 7237 9385
0789 2765 4927 5948 7439 9447
0936 2970 4936 6130 7523 9449
0971 3180 4989 6181 7559 9515
0980 3244 5085 6248 7612 9547
0989 3435 5144 6273 7641 9636
1142 3448 5222 6495 7821 9642
1220 3530 5245 6605 7927 9698
1369 3634 5252 6640 7981 9827
1495 3747 5301 6780 8378 9935
1878 3891 5398 6822 8402
1897 3971 5490 6926 8692

VISHNU SERIES Dr No:19
1st Prize Rs.100000/- 673287
2nd Prize Rs.7000/- 18874
3rd Prize Rs.3500/-
12823 18446 33123 53710 55943
67443 70781 80063 84795 87411
4th Prize Rs.200/-
2072 2306 2418 4103 4582
6183 7598 7984 8684 9905
5th Prize Rs.100/-
0446 1582 1825 2865 4278
7322 7622 8143 8403 9965
6th Prize Rs.50/-
0106 1728 3538 5266 6969 8767
0144 1757 3662 5517 7013 8771
0161 1760 3801 5579 7028 8805
0199 1809 3911 5582 7262 8942
0206 1830 4344 5661 7267 9013
0389 2112 4408 5794 7320 9075
0715 2144 4661 5849 7324 9163
0717 2202 4772 5898 7547 9171
0828 2404 4777 5964 7568 9484
0845 2747 4817 6041 7615 9529
1167 2755 4866 6095 7631 9659
1371 2836 4893 6191 7708 9672
1390 2847 4954 6195 7866 9742
1443 2887 5096 6446 8108 9835
1639 3124 5201 6654 8305 9935
1659 3177 5235 6754 8647
1664 3311 5263 6839 8722

SWARNALAXMI SERIES Dr No:19
1st Prize Rs.100000/- 735814
2nd Prize Rs.7000/- 55449
3rd Prize Rs.3500/-
16384 29806 38517 41184 52078
66345 72859 87493 91718 98456
4th Prize Rs.200/-
0298 1029 1154 3972 6557
6993 8340 8626 9930 9955
5th Prize Rs.100/-
0658 1045 2505 2761 3698
6492 7615 8514 8895 9437
6th Prize Rs.50/-
0085 1753 3753 4977 6859 8570
0089 1866 3818 5157 7009 8615
0103 1920 3821 5304 7201 8636
0425 2106 3896 5503 7235 8769
0539 2233 3915 5549 7246 8838
0613 2511 4032 5565 7301 9000
0629 2536 4055 5573 7454 9314
0849 2698 4214 5683 7456 9363
0906 2779 4234 5748 7596 9462
0928 2780 4285 5767 7704 9546
1017 2862 4311 5878 7804 9556
1077 3051 4401 5912 8061 9606
1216 3273 4500 6147 8150 9609
1243 3318 4643 6686 8302 9832
1248 3320 4673 6703 8310 9978
1426 3472 4789 6808 8370
1510 3640 4873 6840 8423

LION SERIES Dr No:19
1st Prize Rs.100000/- 523992
2nd Prize Rs.7000/- 49826
3rd Prize Rs.3500/-
14638 26850 37856 47809 57313
58164 62085 69799 71671 74654
4th Prize Rs.200/-
0189 0421 3134 4409 4828
6285 6646 8322 8663 9366
5th Prize Rs.100/-
0802 1663 4709 5443 6513
7340 7818 7945 8571 9203
6th Prize Rs.50/-
0112 1599 3331 5150 6873 8789
0159 1707 3476 5237 7038 8816
0184 1860 3478 5255 7082 8869
0191 2232 3507 5567 7446 8870
0306 2359 3685 5752 7477 8906
0393 2421 3817 5849 7585 9004
0477 2429 3908 5900 7596 9125
0503 2434 4011 5924 7798 9142
0531 2438 4083 6339 7887 9148
0566 2551 4234 6423 7991 9335
1010 2579 4622 6472 8000 9349
1112 2585 4787 6480 8088 9393
1122 2649 4853 6556 8209 9468
1155 2665 4926 6603 8220 9566
1250 2951 5029 6721 8438 9696
1332 2976 5106 6755 8637
1396 3059 5138 6781 8678

# నేడు రాహుల్ హైదరాబాద్ రాక
## కులగణనపై సమావేశం
## 400 మందితో సమాలోచనలు

**హైదరాబాద్, నవంబరు4,ప్రభాతవార్త:** సామాజిక న్యాయం సమానత్వంకు బాటలు వేసేందుకు తెలంగాణలో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న కులగణన సామాజికంగా ఉండే అన్ని రుగ్మతల నివారణ చేసేలా పకడ్బందిగా వ్యూహం రూపొందించేందుకు రాహుల్‌గాంధీ హైదరాబాద్‌కు మంగళవారం రానున్నారు. హైదరాబాద్‌లో సుమారు రెండున్నర గంటల వ్యవదిలో ఆయన పర్యటన ఉన్నప్పటికి కులగణనపై వివిధ వర్గాలు,వివిధరంగాలకు చెందిన వారితో కలిసి వారి మనోగతం స్వీకరిస్తారు. మంగళవారం సాయంత్రం 4:45కి బేగంపేట విమానశ్రయంకు రాహుల్ చేరుకుంటారు. రోడ్డు మార్గంలో బేగంపేట నుంచి బోయినపల్లికి రాహుల్ చేరుకుంటారు. సాయంత్రం5:30కు గాందీఐడియాలోజి సెంటర్‌లో రాహుల్ సమావేశం మొదలవుతుంది సమగ్ర కులగణపై అభిప్రాయలు ఆయన తీసుకొంటారు. రాత్రి 7:10కితిరిగి ఢిల్లీకి వెళ్లిపోతారు.సాయంత్రం ఐదున్నర నుంచి ఆరున్నర మధ్యలో సుమారు 400 మందితో ఇంటరాక్ట్ అవుతారు. దేశంలోనే మొదటి సారి కులగణన ఈనెల 6 నుంచి ప్రారంభం కాబోతుండటంతో మేధావులు, ఎస్సీ,ఎస్టీ,బీసి,మైనార్టీ సంఘాల నేతలతో భేటి అవుతారు.

# 5 కీలక నగరాల్లో అమరావతి

>> కోట్లు వెచ్చించింది. ప్రధానంగా పోడియం, క్లబ్‌హౌస్, వాటర్ పంప్ వంటి నిర్మాణాలు ఫ్లోర్‌లు ,ఫాల్ సీలింగ్ వంటి ఆర్కిటెక్చరల్ ఫినిషింగ్ పనులు, ఎలక్ట్రిక్, ప్లంబింగ్ వంటి పనులు రోడ్లు మురుగునీటి పారుదల వ్యవస్థలు. ఎలక్ట్రిక్ సబ్ స్టేషన్‌లు, ట్రాన్స్‌ఫార్మర్‌లు, చిల్లర్ యూనిట్‌ల ఏర్పాటు వంటిపనులు మిగిలాయి. వైకాపా ప్రభుత్వంహయాంలో ఈపనులకోసం రూ.80.38 కోట్లు వచ్చించినట్లుగా చూపించారు. ఈ ప్రాజెక్టుకు రుణం ఇచ్చిన హాడ్కోకు పనులు జరుగుతున్నట్లుగా చూపించేందుకు తూతూమంత్రంగా కొన్ని పనులు చేయించింది. కానీ ఒక్క టవరైనా అందుబాటులోకి రాలేదు. మొత్తం పనుల పూర్తికి పన్నులతో కలిపి రూ.524.70 కోట్లు ఖర్చవుతుందని సిఆర్డీఏ అంచనావేసింది. అంటే ఇప్పటికే ఖర్చు చేసి రూ.444.05 కోట్లు కలిపితే రూ.969.75 కోట్లు అవుతుంది.

వీటన్నింటిపై సుదీర్ఘ చర్చ తరువాత సిఎం చంద్రబాబు మాట్లాడుతూ సాంకేతిక కమిటీ నివేదికలోని 23 ప్రతిపాదనల ప్రకారం పాత టెండర్లు మూసివేస్తున్నట్లు ప్రకటించారు. అమరావతి నిర్మాణాల్లో హైకోర్టు,అసెంబ్లీ భవన నిర్మాణాలు మినహా మిగిలిన పనులకు డిసెంబరు 31లోపు నూతన టెండర్లు ఆహ్వానిస్తామ న్నారు. అమరావతి నగరం చుట్టూ బైపాస్ రహదారుల నిర్మాణం జరుగుతున్నప్పటికి గతంలో నిర్ణయించి నట్లు ఔటరు రింగు రోడ్డుతో పాటు ఇన్నర్ రింగ్ రోడ్డు నిర్మాణం జరుగుతుందన్నారు.

# 36 మంది దుర్మరణం

>> ప్రమాద సమయంలో బస్సులో 50 మంది ప్రయాణికులు ఉన్నారు. ఘటన స్థలంలో ఏడుగురు మృతిచెందారు. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేశారు. ఈ ఘటనకు సంబంధించి మరిన్ని వివరాలు తెలియాల్సి ఉంది. ఓవర్‌లోడ్ కారణంతోనే బస్సు లోయలో పడి ఉండవచ్చని పోలీసులు అనుమానం వ్యక్తం చేస్తున్నారు. సహాయక చర్యలు కొనసాగుతున్నాయని, క్షతగాత్రులను ఆసుపత్రికి తరలిస్తున్నామని వెల్లడించారు. ఈ ప్రమాదంలో మృతుల సంఖ్య పెరిగే అవకాశం ఉందని అధికారులు అంచనా వేస్తున్నారు. ఈ ఘటనపై ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి తీవ్ర దిగ్భ్రాంది వ్యక్తం చేశారు. వేగంగా సహాయ చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. తీవ్రంగా గాయపడిన ప్రయాణికులను వెంటనే ఆసుపత్రులకు తరలించి మెరుగైన వైద్యం అందించాలని సిఎం పుష్కర్‌సింగ్ ధామి అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. పౌరీ, అల్మోరా సంబంధిత ప్రాంతం ఆర్టీఓను సస్పెండ్ చేస్తూ ఆదేశాలు జారీ చేశారు. ఈ ప్రమాదంపై ప్రధానినరేంద్రమోడీ స్పందిస్తూ మృతుల కుటుంబాలకు ఒక్కొక్కరికి రూ.2లక్షలు, క్షతగాత్రు లకు రూ.50వేలుచొప్పున ప్రధానమంత్రి సహాయ నిధినుంచి ఆర్థికసాయం అందచేస్తామని ప్రకటించారు.

ఉత్తరాఖండ్ సిఎం పుష్కర్‌సింగ్ ధామి వేగంగా సహాయక చర్యలు చేపట్టాలని, తీవ్రంగా గాయ పడిన ప్రయాణికులను ఎయిర్‌లిఫ్ట్ చేయాలని సూచించారు. మృతుల కుటుంబాలకు రూ.4 లక్షలు, క్షతగాత్రులకు లక్ష రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేసియా అందించాలని సిఎం ఆదేశించారు. ఈ ఘటనపై న్యాయ విచారణ జరిపించాలని కమిషనర్ కుమాన్ డివిజన్‌కు ముఖ్యమంత్రి ఆదేశించారు.

## వారం - వర్జ్యం

తేది : 05-11-2024, మంగళవారం
శ్రీ క్రోధి నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, శుక్లపక్షం,
చవితి రా.12.17
జ్యేష్ఠ ఉ.9.44
వర్జ్యం సా.6.09-7.50
దు.ఉ.8.33-9.19, 2) రా.10.18-11.04
శుభసమయం : ఉ.7.00-8.00,
సా.4.30-5.30
రాహుకాలం - మ.3.00-4.30

## వార్తాఫలం

**మేషం:** వాహనాలు, స్థలాలు కొనుగోలు చేస్తారు. విందు, వినోదాలు, శుభ కార్యాలలో చురుకుగా పాల్గొంటారు.

**వృషభం :** గృహనిర్మాణ ఆలోచనలు కలిసి వస్తాయి. బంధువులు సహాయ సహకారాలు అందిస్తారు.

**మిథునం:** ఆర్థిక పరిస్థితి అంతంత మాత్రంగా వున్నా అవసరాలకు డబ్బు అందుతుంది. సోదరుల నుండి సాయం అందుతుంది.

**కర్కాటకం:** కుటుంబ సభ్యుల నుండి సహాయ సహకారాలు అందుతాయి. ముఖ్యమైన పనులు నిదానంగా పూర్తిచేస్తారు.

**సింహం:** సంగీత, సాహిత్యాలపై నిజంగా ఆసక్తి చూపుతారు. పట్టుదలతో ముందుకు సాగుతారు.

**కన్య :** శాస్త్ర సాంకేతిక రంగాలలోని వారికి కొంత ప్రోత్సాహకరంగా వుంటుంది. కొత్త కార్యక్రమాలు చేపడతారు.

**తుల :** ముఖ్యుల నుండి ఆహ్వానాలు అందుకొంటారు. కీలక నిర్ణయాలలో సొంత ఆలోచనలు శ్రేయస్కరం.

**వృశ్చికం:** బంధువుల నుండి కీలక సమాచారం అందుకొంటారు. వివాదాలకు, కోపతాపాలకు దూరంగా వుండండి.

**ధనుస్సు:** ఆరోగ్యపరంగా కాస్త మెలకువ అవసరం. సంగీత సాహిత్యాలపై ఆసక్తి చూపుతారు. ఆకస్మిక ప్రయాణాలు.

**మకరం:** పూర్వపు మిత్రులను కలిసి ఆనందంగా గడుపుతారు. సేవా కార్య క్రమాలలో చురుకుగా పాల్గొంటారు.

**కుంభం:** కొత్త కార్యక్రమాలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి. నూతన పెట్టుబడుల నిదానం అవసరం.

**మీనం:** భాగస్వామ్య వ్యాపారాలలో ఆటుపోటులు తప్పవు. గృహనిర్మాణ ఆలోచనలలో ఆటంకాలు ఎదురై చికాకులు పెడతాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

### రాజధాని అమరావతి వరద ముంపు నివారణకై

# ఏడు రిజర్వాయర్ల నిర్మాణం: మంత్రి నారాయణ

**సచివాలయం,నవంబరు 4,ప్రభాతవార్త:** గత ప్రభుత్వం రాజధాన్ని మూడు ముక్కలాట చేసిందని పురపాలకశాఖ మంత్రి నారాయణ తెలిపారు.సోమవారం సచివాలయం పబ్లిసిటీ సెల్లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ అమరావతి తిరిగి నిర్మిస్తామని ఈ ప్రభుత్వం వచ్చిన తర్వాత జూలై 29న ఇంజనీర్లతో సాంకేతిక కమిటీ ఏర్పాటు చేశాం. గతంలో నిలిచి పోయిన పనుల విషయంలో ఎలా ముందుకెళ్ళాలని దానిపై చీఫ్ ఇంజనీర్ల కమిటీ అక్టోబర్ 29న నివేదిక ఇచ్చింది. పాత టెండర్లు రద్దు చేసి కొత్తటెండర్లు ఎలా పిలవాలని 23 అంశాలతో నివేదిక ఇచ్చారు. కమిటీ ఇచ్చిన నివేదికను అథార్టీ ఆమోదించింది.కొత్తగా టెండర్లు పిలవాలని అథార్టీ నిర్ణయించింది. ఈ నిర్ణయంతో సిఆర్‌డిఏ కమిషనర్ ఏజేన్సీలతో



సోమవారం సచివాలయం మీడియా సమావేశం లో మాట్లాడుతున్న మంత్రి పి.నారాయణ

మాట్లాడి టెండర్లు రద్దుచేసి కొత్తగా టెండర్లు పిలుస్తారు. డిసెంబర్ నెలాఖరుకు టెండర్లు దాదాపు పూర్తిచేస్తాం.అసెంబ్లీ హైకోర్టు ఐకానిక్ భవనాలకు జనవరి నెలఖరులోగా టెండర్లు పూర్తి చేస్తాం, ప్రపంచ బ్యాంకు రూ.15వేల కోట్లు రుణం ఇచ్చేందుకు అంగీకరించింది.వరద పనులను త్వరితగతిన పూర్తిచేయాలని వరల్డ్ బ్యాంక్ సూచించింది. సీడ్ కెపిటల్‌లో 48కిమీ మేర కాల్వలు వస్తున్నాయి.కేపిటల్ సిటీ వెలుపల రెండోదశలో వరద నివారణ పనులు చేపట్టాలి. వరద నివారణ పనులకు నెదర్లాండ్స్ నివేదిక ఇచ్చింది,ఇందులో భాగంగా క్యాపిటల్ లోపల నాలుగు రిజర్వాయర్లు, క్యాపిటల్ బయట భాగంలో మూడు రిజర్వాయర్లు నిర్మిస్తామన్నారు. రెండో దశ వరద నివారణ పనులకు సమగ్ర నివేదిక తయారీకి అథార్టి ఆమోదం తెలిపింది. అమరావతి చుట్టూ బైపాస్‌రోడ్డు వచ్చినా ఔటర్, ఇన్నర్ రింగ్‌రోడ్లు ఉంటాయని మంత్రి వివరించారు.

# నూతన యాప్‌ను ప్రారంభించిన ఎన్నికల అధికారి సుధాకర్

### నూతన సాంకేతిక పరిజ్ఞానంతో ఓటర్ల పోలింగ్ కేంద్రాల తాజా సమాచారం



కొత్తగా రూపొందించిన ఓటర్ల వివరాల యాప్,వెబ్‌సైట్‌లను సోమవారం ప్రారంభిస్తున్న ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి సుధాకర్

**గుంతకల్లురైల్వే,నవంబరు 4,ప్రభాతవార్త:** రానున్న రైల్వే కార్మిక సంఘాల గుర్తింపు ఎన్నికలలో ఓటు హక్కును వినియోగించుకునే ఓటర్ల(రైల్వే కార్మికుల)సౌకర్యార్థం గుంతకల్లు డివిజన్ కొత్తగా ఆధునిక,సాంకేతిక పరిజ్ఞానంతో రూపొందించిన ప్రత్యేక యాప్,వెబ్‌సైట్‌లను డివిజనల్ ఎన్నికల ప్రిసైడింగ్ అధికారి/అదనపు డిఆర్ఎం సుధా కర్‌లు ప్రారంభించారు. స్థానిక డిఆర్ఎం కార్యాలయంలోని తన ఛాంబర్‌లో సోమవారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎన్నికల ఇంచార్జ అధికారి జయశంకర్ చౌహాన్‌తో కలిసి యాప్, వెబ్‌సైట్‌లను ప్రారంభించిన అనంతరం ఆయన మాట్లాడుతూ దేశవ్యాప్తంగా డిసెంబరు 4,5,6వ తేదీల్లో జరుగబోయే రహస్య బ్యాలెట్ ఎన్నికలు-03-2024లో ఓటు హక్కును వినియోగించుకోవాలను కునే ఔత్సాహికులైన ఓటర్లు తమ ఓటు,పోలింగ్ కేంద్రాల వివరాలను ఎలాంటి ఇబ్బందులు పడకుండ తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు ఈయాప్ చాలా ఉపయోగపడుతుం దన్నారు. ఓటర్ల సౌలభ్యం కోసం సీనియర్ డిపిఓ కార్యాలయం ఐటీ విభాగం సాంకేతిక సహాయకులు సం పత్‌కుమార్, సిబ్బంది ఈ యాప్,వెబ్‌సైట్‌లను రూపొందించారన్నారు. **ఓటర్లు తమ ఓటు వివరాలను యాప్‌లో ఎలా తెలుసుకోవాలి :** దక్షిణ మధ్య రైల్వే గుంతకల్లు డివిజన్‌లో పనిచేసిన/పనిచేస్తున్న అర్హులైన నాన్-గెజిటెడ్ సిబ్బంది "వేర్ ఈజ్ మై ఓట్" యాప్‌లోకి వెళ్లి తమ పిఎఫ్ నెంబర్ లేదా హెచ్ ఆర్ఎంఎస్ ఐడి ద్వారా సెర్చ్ చేయాలి. ఉద్యోగి పేరు,పిఎఫ్ నెంబర్,వృత్తి,పనిచేస్తున్న విభాగం పేరు,పనిచేస్తున్న స్టేషన్,ఓటు వినియోగించు కునే పోలింగ్ కేంద్రం పేరు,పోలింగ్ కేంద్రం/ బూత్ నెంబర్,బూత్‌లోని ఓటర్ల క్రమ సంఖ్య నెంబర్,డివిజన్ పరిధిలోని ఓటర్ల జాబితాలోని క్రమసంఖ్య నెంబర్ వంటి సమగ్ర సమాచారం వివరాలు ఉంటాయి. ఈ వివరాలతో కూడిన ప్రింట్ ఔట్‌ను తీసుకుని,పోలింగ్ కేంద్రానికి వెళ్లి ఎన్నికలఅధికారులకు చూపించి రైల్వే ఉద్యోగులు తమ ఓటుహక్కును వినియోగించుకోవచ్చని వారు వివరించారు.



# రాష్ట్రంలో త్వరలో స్మార్ట్ పోలీసింగ్

### ప్రతి జిల్లాలో సైబర్‌పోలీసు స్టేషన్లు: హోంమంత్రి అనిత

**తిరుపతి,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** అధునాతన సాంకేతిక పరిజ్ఞానాన్ని పోలీసుశాఖలో అందుబాటులోకి తీసుకువచ్చి, ఇనుమడింపజేసి స్మార్ట్‌పోలీసింగ్ విధానాన్ని అమలుచేస్తామని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. ఆడపిల్లల కేసుల విషయంలో చట్టప్రకారం కఠినంగా వ్యవహరించాలన్నారు. రాష్ట్రంలో ఎక్కడైనా ఎవరైనా తప్పుచేయాలంటే భయపడేలా పోలీసులు పనితీరు ఉండాలన్నారు. ఇప్పటికే ఉన్న పనితీరులో మార్పుకనబడాలని, నేరస్థులపట్ల మరింత కఠినంగా వ్యవహరించాలని ఆదేశించారు. సోషల్‌మీడియాపై నిఘా ఉంచేందుకు రాష్ట్రంలోని ప్రతి జిల్లాలో సైబర్ పోలీసుస్టేషన్‌లు ఏర్పాటుచేస్తున్నట్లు ఆమె ప్రకటించారు. తిరుపతిజిల్లాలో ఇటీవల జరిగిన చిన్నారి హత్యాచారం, హత్యఘటనపై ఆమె స్వయంగా వచ్చి బాధిత కుటుంబానికి ఓదార్పునిచ్చారు. అనంతరం ఐజి శ్రీకాంత్,డిఐజి షిమోషి బాజ్‌పేయి, తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, చిత్తూరుజిల్లా ఎస్పీ మణికంఠ చందోలు.అదనపు ఎస్పీలు, డిఎస్పీలు,సిఐలతో ఆమె ప్రత్యేకంగా సమావేశమయ్యారు.నేరస్తులకుపోలీసులు సింహస్వప్నంలా మారాలన్నారు.

## తిరుమల సమాచారం

# 28నుండి పద్మావతి అమ్మవారి బ్రహ్మోత్సవాలు

### 27న అంకురార్పణ, డిసెంబరు 2న గజవాహనం, 6న పంచమీతీర్థం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:**సాక్షాత్తు దేవదేవుడు ఏడుకొండల వేంకటేశ్వరస్వామికి జరిపించే బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరులో కొలువైన పట్టపురాణి శ్రీపద్మావతి అమ్మవారి వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 28వతేదీ నుండి డిసెంబరు 6వరకు తొమ్మిది రోజులు జరగనున్నాయి. ఈ బ్రహ్మోత్సవాల్లో ప్రధానంగా 27వతేదీ బుధవారం సాయంత్రం అంకురార్పణ, 28వతేదీ గురువారం ధ్వజారోహణం, డిసెంబర్ 2న సోమవారం గజవాహనం, 3న మంగళవారం స్వర్ణరథం,రాత్రికి గరుడవాహనం, చివరగా డిసెంబర్ 6వతేదీ శుక్రవారం అమ్మవారి పంచమీతీర్థం ఘట్టాలు నిర్వహిస్తారు. తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల తరహాలోనే తిరుచానూరు అమ్మవారి బ్రహ్మోత్సవాలు జరిపించేందుకు తిరుమల తిరుపతి దేవస్థానం ఇఒ జె.శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య



చౌదరి,జెఇఒ వీరబ్రహ్మం,డిప్యూటీ ఇఒ ప్రశాంతి ఏర్పాట్లు చేస్తున్నారు. అమ్మవారి వాహనసేవలు ఉదయం 8గంటల నుండి 10గంటలవరకు, రాత్రి 7గంటల నుండి 9గంటల వరకు నిర్వహిస్తారు. బ్రహ్మోత్సవాల్లో విశేషమైన పంచమీతీర్థానికి తిరుపతి చుట్టుపక్కల ప్రాంతాల నుండి లక్షలామంది భక్తులు విచ్చేసి పుణ్యస్నానాలు ఆచరిస్తారు. ఇందుకు భారీగా భద్రతా ఏర్పాట్లు, ఇతర సౌకర్యాలను కల్పిస్తున్నారు.

# సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు

### రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని వేడుకున్నా: తిరుమలలో హోంమంత్రి అనిత



**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** కూటమి ప్రభుత్వంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్‌కల్యాణ్ నాయకత్వంలో రాష్ట్రప్రభుత్వం సంక్షేమం, అభివృద్ధి దిశగా అడుగులు వేస్తోందని రాష్ట్రహోంమంత్రి వంగలపూడి అనిత తెలిపారు. కూటమి ప్రభుత్వ పాలనలో రాష్ట్రప్రజలు సుభిక్షంగా ఉండాలని స్వామివారిని వేడుకున్నట్లు ఆమె చెప్పారు. రెండురోజుల జిల్లాపర్యటనలో భాగంగా సోమవారం ఉదయం తిరుమలేశుని ఆలయంలోనికి చేరుకున్న హోంమంత్రి అనితకు తిరుపతి జిల్లా ఎస్పీ లంకెల సుబ్బరాయుడు, తిరుమల అదనపు ఎస్పీ రామకృష్ణ, డిఎస్పీ విజయశేఖర్, టిటిడి ఆలయ అధికారులు స్వాగతం పలికారు. ఉదయం విఐపి బ్రేక్‌లో శ్రీవారిని దర్శించుకున్నారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. ఆలయ అధికారులు శ్రీవారి తీర్థప్రసాదాలు అందజేశారు. స్వామివారి ఆశీస్సులు ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహిళలకు, చిన్నారులకు రక్షణ కల్పించేందుకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు.

**ఉపమాక ఆలయాన్ని అభివృద్ధి చేయండి:** పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలం ఉపమాక గ్రామంలో కొలువైన కల్కి వేంకటేశ్వరస్వామి ఆలయ అభివృద్ధిపై హోంమంత్రి అనిత టిటిడి ఇఒ జె.శ్యామలరావుతో చర్చించారు. శ్రీవారి దర్శనానంతరం ఆమె ఇఒను కలిశారు. 2015లో అప్పటి తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో టిటిడిలో ఆలయం భాగస్వామ్యమైందన్నారు. ఆలయానికి సంబంధించి గర్భగుడి, మూలవిరాట్‌ను పునరుద్ధరించాలని కోరారు. దశావతారాలలో చివరిదైన కల్కి వేంకటేశ్వరస్వామిగా దర్శనమిచ్చే ఆలయాలలో ఇది ఏకైక క్షేత్రమని ఆలయ చరిత్రను, ప్రాశస్త్యాన్ని వివరించారు. ఆలయంలో మిగిలిన అభివృద్ధి పనులు పూర్తిచేయాలని కోరారు. భక్తుల సౌకర్యార్థం పార్కింగ్ షెడ్డు, కల్యాణ మండపం, రోడ్లవిస్తరణ, అన్నదానభవనం, గోశాలవిస్తరణ, గోవుల పోషణ, పుష్కరిణిగా భావించే బంధుర సరస్సు.డార్మిటరీ, విశ్రాంతిగదులు,మంచినీటి వసతి ,పోటు నిర్మాణాలు చేపట్టాలని కోరారు. దీనిపై ఇఒ శ్యామలరావు సానుకూలంగా స్పందించారు.

# సమష్టి కృషితో ఆదర్శ జిల్లాగా తీర్చిదిద్దుదాం

### పేదల సంక్షేమమే లక్ష్యంగా పని చేయండి: జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి అనగాని సత్యప్రసాద్





సోమవారం జరిగిన సమీక్షా సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి సత్యప్రసాద్

**శ్రీసత్యసాయి జిల్లా, నవంబరు 4, ప్రభాతవార్త ప్రతినిధి:** కూటమినేతలు అధికార యంత్రాంగం సమిష్టిగా పనిచేసి రాష్ట్రంలోనే శ్రీసత్యసాయి జిల్లాను ఆదర్శంగా తీర్చిదిద్దడానికి శక్తివంచన లేకుండా కృషి చేయాలని జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి, రాష్ట్ర రెవెన్యూ, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ల శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్ పిలుపునిచ్చారు. సోమవారం మధ్యాహ్నం పుట్టపర్తిలోని కలెక్టరేట్ కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా అధికారులతో నిర్వహించిన సమీక్షా సమావేశంలో మంత్రి సత్యప్రసాద్ మాట్లాడుతూ, ప్రజల ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా అధికారులు అంకిత భావంతో పనిచేయాలని ఆదేశించారు. క్షేత్రస్థాయిలో ఆయాశాఖలపై అధికారులు పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని, కొన్ని శాఖల అధికారులు సమగ్ర సమాచారంతో హాజరు కాలేదని, భవిష్యత్తులో ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే చర్యలు తప్పవన్నారు. కరువు పీడిత జిల్లాగా పిలువ బడుతున్న ఈ ప్రాంతాన్ని అన్నిరకాలుగా సవాళ్ళు అధిగమించి ప్రగతి పథం దిశగా నడిపించేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తోందని, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు జిల్లా అభివృద్ధి కోసం పరితపిస్తున్నారన్నారు. ఆయన కృషికి జిల్లా యంత్రాంగం పూర్తి స్థాయిలో సహకరించాలన్నారు. సత్యసాయి జిల్లా ప్రపంచ వ్యాప్తంగా గొప్ప గుర్తింపును, గౌరవాన్ని కలిగి ఉందని, ఇక్కడి ప్రజాప్రతినిధులు కూడా ఎంతో అనుభవజ్ఞులన్నారు. ఆధ్యాత్మికతకు సేవకు నిలయమైనజిల్లాను సత్యసాయి ఆశీస్సులతో ముఖ్యమంత్రి చొరవతో సంక్షేమం, అభివృద్ధికి చిరునామాగా మార్చేందుకు ప్రతి ఒక్కరూ నిరంతరం శ్రమించాలన్నారు. జిల్లాను పారిశ్రామిక హబ్‌గా చేయాలన్నది ముఖ్యమంత్రి సంకల్పమన్నారు. జిల్లాలో అభివృద్ధికి అవస రమైన అన్ని రకాల వనరులు ఉన్నాయని, వాటిని సద్వినియోగం చేసుకొని సత్ఫలితాలను సాధించాలన్నారు. అన్ని రంగాల్లో జిల్లాను ప్రథమ స్థానంలో ఉంచడానికి ప్రజా ప్రతిని ధులు, అధికారులు సమైక్యంగా కృషి చేయాలని, జిల్లా అభివృద్ధి కోసం అన్నిఅంశాలపై దృష్టి సారిస్తామన్నారు. పెండింగ్ బిల్లులను ముఖ్య మంత్రి దృష్టికి తీసుకెళ్ళి విడుదల చేయించేందుకు తన వంతు కృషి చేస్తానని మంత్రి పేర్కొన్నారు. తన నియోజకవర్గ అభివృద్ధికి ప్రత్యేక శ్రద్ధ ఎలా తీసుకుంటానో అలాగే శ్రీసత్యసాయి జిల్లా అభివృద్ధికి చొరవ చూపుతానని మంత్రి హామీ ఇచ్చారు. ఈ సమీక్షా సమా వేశంలో వైద్యఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్, బిసి సంక్షేమ,చేనేత, జౌళి శాఖ మంత్రి సవిత, హిందూపురం ఎంపి బి.కె. పార్థసారథి, ఎమ్మెల్యేలు కందికుంట వెంకట ప్రసాద్, పల్లె సింధూర రెడ్డి, ఎం.ఎస్. రాజు, జిల్లా కలెక్టర్ టి.ఎస్.చేతన్, సంయుక్త కలెక్టర్ అభిషేక్‌కుమార్, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలయ నిబంధనలు ఉల్లంఘించిన అంబటి

### జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి శ్రీవారి దర్శనం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** హిందువుల పుణ్యక్షేత్రం తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ పవిత్రతను మరింత కాపాడుతామని అధికార కూటమి ప్రభుత్వం గట్టిగా ప్రకటించిన నేపథ్యంలో వైసిపి నేత, మాజీమంత్రి అంబటి రాంబాబు ఏకంగా జగన్ బొమ్మతో ఉన్న చొక్కాధరించి స్వామివారిని దర్శించుకోవడం విమర్శలకు తావిచ్చింది. ఆదివారం తిరుపతిలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న అంబటి రాంబాబు సోమవారం ఉదయం తిరుమలకు చేరుకుని విఐపి బ్రేక్‌లో స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలోపలకు సాధారణంగా రాజకీయ పార్టీల జెండాలు,చిహ్నాలు,స్టిక్కర్లతోఉన్న వారిని, వస్తువులను తిరుమలకు అనుమతించరు. ఆలయంలోనికి అస్సలు పంపరు. అలాంటిది వైసిపి నేత కావడంతో టిటిడి విజిలెన్స్‌సెక్యూరిటీ సిబ్బంది కూడా వైకుంఠమ్ 1 క్యూకాంప్లెక్స్‌లో ఈయన ధరించిన చొక్కాపై జగన్ బొమ్మ ఉన్నప్పటికీ అనుమతించారు. తిరుమలలో, టిటిడిలో ఇప్పటికీ గత ప్రభుత్వంతో అనుకూలంగా వ్యవహరించిన, వైసిపికి



అభిమానులుగా ఉన్న ఉద్యోగులు, అధికారులు విధుల్లో అదే హోదాల్లో కొనసాగుతున్నారు. అయినా టిడిపి ప్రభుత్వం పట్టించుకోలేదు. ఈ నేపథ్యంలో సోమవారం ఉదయం అంబటి రాంబాబు జగన్ స్టిక్కర్‌తో ఉన్న చొక్కాధరించి రావడంతో ఇప్పుడు సంచలనంగా మారింది. మరీ ఈ నిబంధనలు ఉల్లంఘించడంపై టిటిడి అధికారులు, ప్రభుత్వం ఎవరిపై వేటు వేస్తుందో చూడాల్సిందే. మరీ వైసిపి నేత వ్యవహారంపై భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# రాష్ట్రంలో మహిళలకు రక్షణ కరవు: మాజీ మంత్రి రోజా

**శ్రీకాళహస్తి,నవంబరు 4 ప్రభాతవార్త:** 'రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ప్రజావ్యతిరేక విధానాలతో పరిపాలన సాగిస్తున్నారని, మహిళలకు రక్షణ కరువైందని,ఎటు చూసినా మానభంగాలు, కాల్చివేయడాలతో శాంతి భద్రతలు పూర్తిగా మృగ్యమయ్యాయని మాజీ మంత్రి ఆర్‌కె రోజా ధ్వజమెత్తారు.కార్తీక సోమవారం శివయ్య దర్శనం కోసం వచ్చిన ఆమె మీడియాతో మాట్లాడుతూ డెప్యూటీ సిఎం కుంభకర్ణుని నిద్రలో ఉంటూ మెల్కోన్నట్లు సెటైర్లు వేస్తూ స్టెప్పులు వేసినట్లు వ్యవహరిస్తున్నారన్నారు.పవన్‌కళ్యాణ్ తన నియోజకవర్గం గొల్లప్రోలులో మాట్లాడుతూ పోలీసు వ్యవస్థ మారలేదని కొందరు అధికారులు తీరులో మార్పు రాలేదన్నారు.ఇదే పరిస్థితి



సోమవారం మీడియాతో మాట్లాడుతున్న రోజా

ఇలాగే ఉంటే హోంశాఖను తాను తీసుకోవాల్సి వస్తుందని వ్యాఖ్యానించారంటే రాష్ట్రంలో మహిళా మంత్రి హోం శాఖను నిర్వహించలేరనే కదా? అని రోజా విమర్శించారు.దీనిని బట్టి రాష్ట్రంలో ఏం జరుగుతుందో అర్థమౌతుందన్నారు.గతంలో జగన్ తీసుకొచ్చిన దిశ యాప్ కానీ మహిళా పోలీసు స్టేషన్లు తెస్తే వాటిని కూటమి ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. 125 రోజుల పాలనలో 100కు పైగా మహిళలపై దౌర్జన్యాలు జరగటం గమనించదగ్గ విషయం అని రోజా ధ్వజమెత్తారు.ప్రభుత్వం విఫలమని ఆ శాఖ మంత్రి చెప్పారు కాబట్టి హోం మంత్రి రాజీనామా చేయాలన్నారు. పరిపాలించాల్సింది మంత్రులు కాదు.అన్ని పగ్గాలు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతిలో ఉంది. చంద్ర బాబుఫేయిల్, పవన్ ఫేయిల్, హోంమంత్రి జీరో. ఐదేళ్ళ పాలనలో ఎప్పుడైనా మహిళలపై అత్యాచారాలు జరిగాయా? మీకు కావాల్సిన పోలీసులను వేసుకున్నది కూటమి ప్రభుత్వ అధికారులే కదా?మరి వారు పని చేయని వారితో ఎందుకు ప్రజల జీవితాలతో చెలగాటమాడుతున్నారు?అధికారుల చేత పని చేయించాల్సిన బాధ్యత వారు పని చేయకుంటే చర్యలు తీసుకునే సత్తాలేదా? అని రోజా ప్రశ్నించారు.జగన్‌ను పడగొట్టిన పవన్ కళ్యాణ్‌కు పీఠాపురం వరదల్లో మునిగిపోతే షూటింగ్‌లో తైతక్కాలాడారు తప్ప మూడు నెలల ముందు ఒఆడబిడ్డపై అత్యాచారం జరిగితే ఏం చేసారని ప్రశ్నించారు.అంతామంచి జరిగితే మా ఘనత,విపలమైతే ఎవరిమీదనో తోసేయటం పరిపాటి అయ్యిందని రోజా ధ్వజమెత్తారు.ఈ విలేకరులసమావేశంలో ఆమెతో పాటు మాజీ ధర్మ కర్తల మండలి చైర్మెన్ అంజూరు తారక శ్రీని వాసులు పాల్గొన్నారు.

# షార్‌లో అధికార భాష హిందీ డైమండ్ జూబ్లీ వేడుకలు

**శ్రీహరికోట (తడ), నవంబరు 4 ప్రభాతవార్త:** భారత అధికార భాష డైమండ్ జూబ్లీ ఇయర్‌గా జరుపుకుంటున్న నేపథ్యంలో అంతరిక్ష ప్రయోగ కేంద్రం శ్రీహరికోటలోను తొలి కార్యక్రమాలు చేపట్టారు. డైరెక్టర్ ఆర్ముగం రాజరాజన్ ఈ కార్యక్రమాలు ప్రారంభించి మాట్లాడారు. ఇప్పటిదాకా 1949 నుంచి ప్రతి సెప్టెంబర్ 14ను హిందీ దేగా జరుపుకుంటూ ఈ సంవత్సరానికి 75 సంవత్సరాలు పూర్తయ్యాయని ఈ సందర్భంగా చెప్పారు. సోమవారం డాక్టర్ బ్రహ్మప్రకాష్ హాల్లో జరిగిన కార్యక్రమంలో





సోమవారం శ్రీహరికోటలో హిందీ డే వేడుకల్లో ప్రజ్వల్-2024 సంచికను విడుదల చేస్తున్న దృశ్యం

అంతకుముందు నిర్వహించిన వివిధ పోటీల విజేతలకు షార్ డైరెక్టర్, ఇతర శాస్త్రవేత్తలు బహు మతులు అందజేశారు. హిందీ మాగజైన్ ప్రజ్వల్-2024 సంచికను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో అసోసియేట్ డైరెక్టర్ సయ్యద్ హమీద్, కంట్రోలర్ ఎం.శ్రీనివాసులురెడ్డి, పలువురు డిప్యూటీ డైరెక్టర్లు, ఇస్రో ఉద్యోగులు, స్టుడెంట్లు పాల్గొన్నారు.

# రాష్ట్రంలో కొత్త తరహా విష జ్వరాలు

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆంధ్రప్రదేశ్‌లో పల్లెల నుంచి నగరాల వరకు నూతన తరహా విష జ్వరాలు ప్రబలాయి. ఒక్క పట్టాన మందులకు మాట వినని ఈ జ్వరాల బారిన పడి రోగులు అవస్థలు పడుతున్నారు. పలు ప్రాంతాల్లో జీజీహెచ్. సీహెచ్‌సీలు జ్వర పీడితులతో కిటకిటలాడుతున్నాయి. పీహెచ్‌సీల్లో అదే పరిస్థితి ఉన్నా కొన్ని ఆస్పత్రుల్లో వైద్యులు అందుబాటులో ఉండటం లేదు, దగ్గు, జలుబుతో బాధితుల గొంతు కూడా మారుతోంది. ఎన్నడూ లేనివిధంగా కీళ్ల నొప్పులు వేధిస్తున్నాయి. విపరీతమైన తలనొప్పి, తగ్గినట్లే తగ్గి 102 డిగ్రీల నుంచి 104 వరకు శరీర ఉష్ణోగ్రత ఉంటుంది.ఈ పరిస్థితుల్లో రోగులు భయాందోళనలకు గురవుతున్నారు. వైద్యుల్లోనూ బాధితులు కనిపిస్తున్నారు. ఇంట్లో ఒకరికి ఈ జ్వరాలు వస్తే అందరికి శోకు తున్నాయి. సాధారణంగా విషజ్వరాలు మూడు రోజుల్లో తగ్గుముఖం పడతాయి.ఈ జ్వరాలు ప్రస్తుతం 7 నుంచి 10 రోజులు వేధిస్తోంది. ఇన్‌ఫెక్షన్ తీవ్రతను చూపే సీఆర్పీ త్వరగా పెరిగిపోతోంది. సాధారణంగా వైరల్‌జ్వరం నిర్ణీత కాలపరిమితిలో దానంతట అదే తగ్గుతుంది. వైరస్ చక్రం ముగింపునకు సమీ పిస్తున్న కొద్ది లక్షణాలు తగ్గుతాయి. ఈ సారి కాస్త భిన్న పరిస్థి తులు ఉన్నందున వ్యక్తిగత పరిశుభ్రత పాటిస్తూ, తాజా ఆహారం తీసుకుంటూ రోగ నిరోధకశక్తిని పెంచే మందులు వాడాల్సి ఉంటుం దని వైద్యులు సూచిస్తున్నారు. ఇతర అనారోగ్య సమస్యలు ఉన్నవారైతే అడుగు తీసి అడుగు వేసేందుకు అవస్థలు పడుతున్నారు. విజయవాడ, గుంటూరు,ఏలూరు, కాకినాడ, విశాఖ,రాజమహేంద్రవరం,కాకినాడ.నెల్లూరు తదితర నగరాలతోపాటు పల్లెల్లో జ్వరాలు అధికంగా ఉంటున్నాయి.ఈ జ్వరాల నివారణకు అత్యవసర వైద్య సహాయక చర్యలు తీసుకోవడంతో పాటు ప్రభుత్వాస్పత్రుల్లో వైద్యులను, మందులను అందుబాటులో ఉంచాలని ప్రజలు కోరుతున్నారు.

# ఐపిఎల్ తరహాలో ఎపిఎల్ నిర్వహిస్తాం: ఎంపి కేశినేని చిన్ని

**విజయవాడ నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** త్వరలోనే మూలపాడు క్రికెట్ స్టేడియంలోని రెండో గ్రౌండ్ అందుబాటులోకి వస్తుందని విజయవాడ ఎంపీ కేశినేని చిన్ని తెలిపారు. ఇక్కడి మైదానాన్ని సందర్శించిన అనంతరనం ఆయనా మాట్లాడారు. మూలపాడులో సెంటర్ ఫర్ ఎక్స్‌లెన్స్ నిర్మాణానికి ప్రణాళిక సిద్ధం చేశామన్నారు. 175 నియోజకవర్గాల్లో క్రికెట్ గ్రౌండ్లు ఏర్పాటు చేయడమే లక్ష్యమన్నారు. గ్రామీణ క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఐపీఎల్ తరహాలో ఏపీఎల్ నిర్వహిస్తామని పేర్కొన్నారు. ఏసీఏ తరపున మూలపాడులో ఏడాదిలోపు క్రికెట్ అకాడమీ వస్తుందని చెప్పారు. గ్రామీణ ప్రాంతాలోని క్రికెట్ క్రీడాకారుల వెలికితీతకు కృషి చేస్తున్నట్లు వివరించారు. మూలపాడుకు అన్నీ అనుకూలిస్తే గోల్ఫ్ కోర్స్ వచ్చే అవకాశం ఉందని పేర్కొన్నారు. రాజధాని ప్రాంతంలో మంగళగిరి, మూలపాడులో రెండు క్రికెట్ స్టేడియాలు ఏడాదిలోపు అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకు వస్తామని ఎంపీ కేశినేని చిన్ని స్పష్టం చేశారు.

# నేటి నుంచి తెలుగు రాష్ట్రాల రైల్వే పిసిపిఓగా మోహన్‌రాజాకు అదనపు బాధ్యతలు

**గుంతకల్లు రైల్వే,నవంబరు 4,ప్రభాతవార్త:** తెలుగు రాష్ట్రాల దక్షిణ మధ్య రైల్వే ప్రిన్సిపల్ చీఫ్ పర్సనల్ ఆఫీసర్(పిసిపిఓ)గా ఆర్ మోహన్‌రాజా అదనపు బాధ్యతలను చేపట్టాలని రైల్వే బోర్డు ఆదేశాలు జారీ చేసింది. గతంలో రాష్ట్రంలోని గుంటూరు డిఆర్ఎంగా పనిచేసి ప్రస్తుతం ఐసిఎఫ్ పిసిపిఓగా పనిచేస్తున్న మోహన్‌రాజాను ఈ నెల 5-11-2024 నుండి 20-12-2024వరకు దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా అదనపు విధులను/బాధ్యతలను అప్పగిస్తూ రైల్వే బోర్డు అండర్ కార్యదర్శి దివాకర్ డిరుదోల సోమవారం ఆదేశాలు జారీ చేశారు. దీంతో నేటి(మంగళవారం)నుంచి డిసెంబరు 20వరకు ఆయన దక్షిణ మధ్య రైల్వే పిసిపిఓగా విధులు నిర్వర్తించనున్నారు.

# వారాంతంలో సామాన్యభక్తుల దర్శనానికి ప్రాధాన్యత

### 1.72లక్షలమందికి సంతృప్తి దర్శనం

**తిరుమల,నవంబరు 4ప్రభాతవార్తప్రతినిధి:** వరుససెల వులు..వారాంతం కలసి వచ్చినా రెండురోజులు పూర్తి స్థాయిలో సామాన్యభక్తుల దర్శనాలకే టిటిడి ప్రాధా న్యతనిచ్చింది. ఇప్పటికే తిరుమలలో సామాన్యభక్తులకు సకల సౌకర్యాలు కల్పించడం, అవసరమైన కనీ సేవలందిస్తున్న టిటిడి ఇఒ శ్యామలరావు, అదనపు ఇఒ చిరుమామిళ్ళ వెంకయ్య చౌదరి ఆలయ అధికారులు భక్తులనుండి అభినందనలు అందుకుంటున్నారు. తాజాగా గత శని,ఆదివారాల్లో అత్యధికంగా తిరుమలకు భక్తులు వచ్చారు. వీరికి సర్వదర్శనంలో స్వామి వారిని సాఫీగా దర్శించుకునే వెసలుబాటు కల్పించారు. శనివారం 88,076మంది భక్తులు, ఆదివారం 84,489 మంది భక్తులు రెండు రోజులు 1,72,565 మంది స్వామి వారిని దర్శించుకునేలా టిటిడి చర్యలు చేపట్టింది. భక్తులు క్యూలైన్‌లో వేచి ఉండే సమయం తగ్గింది. శ్రీవారి సేవకుల సహాకారంతో క్యూలైన్లలో సకల సౌకర్యాలు కల్పించారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
పంచాయతీరాజ్ శాఖ
ఇ-ప్రొక్యూర్‌మెంట్ టెండరు ప్రకటన
నెం.01/2024-25, తేది: 01.11.2024
కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, మార్కాపురం పరిధిలోని 1 పనికి అంచనా మొత్తం రూ.10.00 లక్షలకు యం.పి.ల్యాడ్స్ గ్రాంటు క్రింద ఇ-ప్లాట్ ఫాం ద్వారా టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు లభ్యమగు తేది: 04.11.2024 మ.3గం. నుండి 16.11.2024, మ.3.00గం.వరకు. ఇతర వివరాలను ఇ-మార్కెట్ ప్లేస్ http://www.eprocurement.gov.in లో చూడగలరు.
సం/-. కార్యనిర్వాహక ఇంజనీరు, పంచాయతీరాజ్ డివిజన్, మార్కాపురం.
DIPR.NO. 14462/CL/ADVT/1/1/2022-23 తేది: 04.11.2024

CSB Bank
PUBLIC NOTICE ON AUCTION OF PLEDGED GOLD ORNAMENTS
The borrower/s in specific and interested bidders, in general, are hereby informed that on account of non-repayment of the Bank's dues by the borrowers as under despite the payment notice and recall/auction notice issued by the Bank the gold ornaments pledged with the bank as security by the respective borrowers for the loans availed by them will be sold in public auction on "as is where is" and "non-recourse" basis through e-auction portal http://csbgold.auctiontiger.net on 11th November 2024 at 10.30 AM The auction may be adjourned to any other later date at the discretion of the bank upon publication of the same in the Bank's notice board. The borrowers are hereby further informed that the gold ornaments will be disposed of by private sale if the public auction is not successful and if there is a further balance to be recovered thereafter, legal action will be initiated against the borrower/s for recovery of the balance amounts due to the bank. In case of diseased borrower, all conditions will be applicable to legal heirs."

| S. No | Account Name | Client ID | No. of Acc. | Bl. Outstanding as on date 01.11.2024 | Weight (Grams) |
|---|---|---|---|---|---|
| ONGOLE | | | | | |
| 1 | CHILAKALA KONDAREDDY | 7875968 | 5 | 1380427.4 | 266.6 |
| 2 | DEGALA ANIL | 7571648 | 2 | 391504.06 | 74 |
| 3 | JAGANNADHAM MURALI MOHAN | 7390927 | 3 | 705475.83 | 129.3 |
| 4 | KOLLURI SRINIVAS | 7655526 | 4 | 1542588.3 | 284.3 |
| 5 | MAHAMAD RIYAZ | 7765319 | 2 | 408102.92 | 77.3 |
| 6 | MEDABALIMI SUMIYON BABU | 4774233 | 1 | 38288.76 | 7.8 |
| 7 | MOHAMMED USMAN ALI | 7570130 | 1 | 336374.87 | 63.6 |
| 8 | NUKATHOTI ASHOK KUMAR | 7435022 | 2 | 139486.48 | 26.5 |
| 9 | PALLAPOLU VENUGOPAL REDDY | 7386094 | 3 | 7787393.1 | 1555.5 |
| 10 | PANDI SUNIL KUMAR | 7417660 | 2 | 657846.66 | 120.3 |
| 11 | RUDRAPATI KAMALAKAR | 7823571 | 4 | 311385.67 | 58.1 |
| 12 | SEELAM CHANDRA SEKHAR BABU | 7373306 | 3 | 1741526.8 | 335.2 |
| 13 | SHAIK USMAN BASHA | 7644267 | 3 | 608215.07 | 114.9 |
| 14 | SUDARSI PRASADARAO | 7434586 | 1 | 36982.94 | 7 |
| 15 | SWAMA SRI HARI | 7365187 | 1 | 53007.08 | 10 |
| 16 | YENDLURI KOMALI | 7905068 | 1 | 351473.93 | 66.4 |

For more details/account wise information borrowers/interested bidders may contact respective branches and for participating in the auction, please visit/login to the e-auction portal http://csbgold.auctiontiger.net
Authorised Officer
CSB Bank
ONGOLE (PRAKASAM) | 05 NOVEMBER 2024

వార్త

మిక్కిలి ధనం కాని, గొప్ప విద్య కాని, గొప్ప అధికారం కాని పొందినప్పటికీ గర్వం లేక ఏ వ్యక్తి ప్రవర్తిస్తాడో అతడే పండితుడు.

-ప్లినీ

# భూ సమస్యల తిప్పలు తప్పేదెప్పుడు?

భూ హక్కుల రికార్డును పక్కాగా నిర్వహించడం తోపాటు భూమి బదలాయింపు జరిగిన వెంటనే రికార్డుల్లో మార్పులు చేసి భూయజమానులకు హక్కుపత్రం ఇవ్వడానికి, భరోసా కల్పించడానికి తెలంగాణలో గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన రెవెన్యూ చట్టం ఇంకా బాలారిష్టాల నుంచి బయటపడలేకపోతున్నది. ఫలితంగా రాష్ట్రవ్యాప్తంగా ఇప్పటికీ ఎంతోమంది భూయజమానులు పడుతున్న ఇబ్బందులు అన్నీఇన్నీ కావు. కార్యాలయాల చుట్టూ నెలలకొద్దీ తిరుగుతున్నా సమస్యలకు పరిష్కారం ఎప్పుడు దొరుకుతుందో, ఎవరు పరిష్కరిస్తారు తెలియని మీమాంసలో కొట్టుమిట్టాడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత క్షేత్ర స్థాయిలో పరిస్థితులను పరిశీలించి ఈ చట్టం అమలులో ఉన్న లోపాలను సరిదిద్ది పరిష్కరించేవైపు అడుగులు వేస్తామని పాలక పెద్దలు హామీ ఇచ్చి, ఒక కమిటీనికూడా నియమించారు. అయినా అవి నేటికీ కార్యరూపం దాల్చలేదనే చెప్పొచ్చు. ప్రభుత్వం నిర్వహిస్తున్న ప్రజావాణిలో వస్తున్న దరఖాస్తుల్లో అధికశాతం ధరణికి సంబంధించినవే. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చేనాటికి దాదాపు రెండున్నర లక్షల దరఖాస్తులు పెండింగ్‌లో ఉండగా, మొన్నటి మార్చినెలలో చేపట్టిన స్పెషల్ డ్రైవ్‌తో ఒకటిన్నర లక్షకుపైగా దరఖాస్తులకు పరిష్కారం చేసినట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. లోక్‌సభ ఎన్నికల కోడ్ రావడంతో తాత్కాలికంగా కొంతకాలం బ్రేక్ పడింది. కానీ మళ్లీ కొత్తగా మరో లక్షకుపైగా దరఖాస్తులు ప్రభుత్వానికి అందినట్లు చెపుతున్నారు. ఇలా నెలలతరబడి భూసమస్యలు పెండింగ్‌లో పడిపోవడంతో దీనిని ఆసరాగా తీసుకొని కొందరు దళారులు, మరికొందరు అవినీతి అధికారులు వేలాది నుంచి లక్షలాది రూపాయల లంచాలు వసూలుచేసుకుంటున్నారు. వాస్తవంగారెవెన్యూ శాఖలో పేరుకుపోయిన అవినీతికి చెక్‌పెట్టి పారదర్శకతతో కార్యకలాపాలు నిర్వహించాలనే ఆశయంతో తలపెట్టిన ధరణిపోర్టల్ సమస్యల వలయంగా మారిపోయింది. గతంలోనే ఆనాటి ప్రభుత్వ దృష్టికి కూడా ఈ సమస్యలు వచ్చాయి. వాటిని పరిష్కరించేందుకు నాటి ప్రభుత్వం ఆదేశాలు ఇచ్చినా, ప్రభుత్వంలో కీలక బాధ్యత వహిస్తున్న ఉన్నతాధికారి ఒకరు మెకాలొడ్డడంతో ఎక్కడవేసిన గొంగళి అక్కడే అన్నట్లుగా తయారైంది. కాంగ్రెసు ప్రభుత్వం ఏర్పాటై దాదాపు యేడాది కావొస్తుంది. సమీక్షలు సమావేశాలకు అధ్యయనాలతో కాలం గడుపుతున్నారే తప్ప సమస్యల పరిష్కారంవైపు ఒక్కఅడుగు ముందుకు పడలేదనే చెప్పొచ్చు. ధరణిపోర్టల్ స్థానంలో సరికొత్త నూతన చట్టానికి శ్రీకారం చుట్టబోతున్నట్లు ప్రకటించారు. అది ఎప్పుడు తెస్తారో?ఎప్పటి నుండి అమలు చేస్తారో? తదితర ప్రశ్నలకు జవాబులు లభించడం లేదు. అసలు సంస్కరణలు, చట్టాలు ఏవితెచ్చినా అవి ప్రజలకు ఉపయోగ పడేలా ఉండాలి. కష్టనష్టాలను సమగ్రంగా అధ్యయనం చేసి ఆచరణసాధ్యమవుతుందా? అందుకు తగిన సిబ్బంది ఉందా?వారికి ఆమేరకు నైపుణ్యంఉందా? తదితర అంశాలను పరిగణనలోకి తీసుకొని చట్టాలు తేవాలి. అంతేకాదు ఈ నూతన చట్టాల వల్ల కొత్త సమస్యలు ఉత్పన్నమవుతాయా? అవి ఎవరు పరిష్కరిస్తారు? తదితర కోణాల్లో కూడా ఆలోచించి నిర్ణయాలు తీసుకోవాలి. కానీ ఈ చట్టం తెచ్చేముందు రాబోయే సమస్యల గూర్చి గత పాలకులు అంతగా పట్టించుకున్నట్లు కన్పించదు. రెవెన్యూ రికార్డుల విషయంలో ఆది నుంచి భూయజమానులు ఇబ్బందులు ఎదుర్కొంటూనే ఉన్నారు. ఇప్పుడే కాదు గతపాలకులు కూడా ఎన్నోచట్టాలుచేశారు. కానీ సమస్యలు పెరుగుతున్నాయే తప్ప తగ్గడంలేదు. దశాబ్దాల తరబడి వేలాది కేసులు న్యాయస్థానాల్లో కొనసాగుతూనే ఉన్నాయి. వాస్తవంగా భూముల విషయంలో నిజాంకాలం నుండి పటిష్టమైన చట్టాలులేవనే చెప్పొచ్చు. ఏకగవాక్ష ప్రధానంగా భూముల రిజిస్ట్రేషన్, మ్యూటేషన్, పట్టాల జారీ అన్నీ ఒకేరోజు, ఒకే కార్యాలయంలో జరిగేలా నిబంధనలను చట్టంలో పొందుపరిచారు.ఇది తప్పులు లేకుండా పొరపాట్లు జరగకుండా అమలైతే రైతులకు ఎంతో మేలు జరిగిఉండేది. కానీ క్షేత్రస్థాయిలో పరిస్థితులు అలా లేవు. ఆధార్‌కార్డులో ఒక నెంబర్ పొరపాటున పడినా, పేరులో ఒక అక్షరం పొరపాటున వచ్చినా నెలల తరబడి కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితులు ఉన్నాయి. కొందరు ఉద్యోగులు చేసిన పొరపాట్లకు ఆమాయకరైతులు భారీమూల్యం చెల్లించుకొంటున్నారు. గ్రామాల్లో ఉన్న రైతులకు అంతగా అవగాహన లేకపోవడంతో కొత్త దళారులు పుట్టుకువచ్చారు. గతంలో వందల్లో అయిపోయే పని ఇప్పుడు ఏకంగా వేలేకాదు, లక్షల రూపాయల చేతులు మారుతున్నాయి. ఫలితంగా అవినీతి ఏ మాత్రం తగ్గలేదు. రాష్ట్రంలో భూముల రిజిస్ట్రేషన్ కార్యాలయాల్లో జరుగుతున్న బాగోతం పరిశీలించినా అక్కడ దళారులు ఏ రూపంలో ఉన్నారనే విషయం ఆ ప్రాంత ప్రజలందరికి తెలిసిన బహిరంగ రహస్యమే. ఇప్పటికైనా పాలకులు ఈవిషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకొని క్షేత్రస్థాయిలో జరుగుతున్న వాస్తవాలను తమ చుట్టూ ఉన్న భజనపరులతో కాకుండా ఇతర ఏజెన్సీల ద్వారా తెప్పించుకోగలిగితే నిజాలు తెలుస్తాయి. గతంలో ఈ విషయంలో జోక్యంచేసుకున్న నేతలు చేతులే కాదు ఇళ్లు ఒళ్లుకాల్చుకొని ముఖ్యమంత్రి పదవిని కోల్పోయినవారు కూడా ఉన్నారు.అంతెందుకు మొన్న ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో వైఎస్‌ఆర్‌సిపి అవమానకర పరాజయం పాలు కావడానికి ప్రధాన కారణాల్లో ల్యాండ్ టైటిలింగ్ యాక్టు కూడా ఒకటి. అందుకే అక్కడ తెలుగు దేశం, జనసేన, బిజెపిల కూటమి అధికారంలోకి రాగానే చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రిగా బాధ్యతలు స్వీకరించగానే ఆ చట్టాన్ని రద్దుచేశారు. భూముల విషయంలో ఏనిర్ణయం తీసుకొన్నా గతంలో జరిగిన పొరపాట్లు వాటి వల్ల రైతులు పడిన ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని అన్ని కోణాల్లో ఆలో చించి కొత్తచట్టానికి శ్రీకారం చుట్టాలి.

పైపై ఆకారాలు చూసి మంచి చెడ్డలు నిర్ణయించకండి. అలా చేసేవారు కేవలం సంకుచిత స్వభావులు.



ఆస్కార్‌వైల్డ్

మన ప్రవర్తనలో ముందుగా మార్పు వస్తే, సహజంగానే ప్రపంచంలోనూ మార్పు వస్తుంది.



షేక్‌స్పియర్

# సునామీని నివారించలేం కానీ నష్టాన్ని నియంత్రించవచ్చు!

**సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. సునామీ సంసిద్ధకార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పనితీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. భారతదేశంలో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వశాఖ ద్వారా నేషనల్ సునామీ రెడీ బోర్డ్ ఏర్పాటు చేయబడింది.**

డి జయరాం

సునామీని నివారించడం సాధ్యం కాదు. అత్యవసర సంసిద్ధత, సమయానుకూల హెచ్చరికలు, సమర్థవంతమైన ప్రతిస్పందన, ప్రభుత్వ సహాయం ద్వారా దాని ప్రభావాన్ని తగ్గించవచ్చు. 26 డిసెంబర్ 2004 నాడు ఇండోనేషియాలోని ఉత్తర సుమత్రా పశ్చిమతీరంలో సిమెలుయూ ద్వీపానికి ఉత్తరాన హిందూ మహాసముద్రంలో 6.8 నుండి 9.1తీవ్రతతో సంభవించిన భూకంపం సునామీని సృష్టించి ఇండోనేషియా, శ్రీలంక, థాయ్‌లాండ్, దక్షిణ భారతదేశం టాంజానియా వరకు 18మీ (55.8 అడుగులు) ఎత్తు అలలతో విధ్వంసం చేసింది. 1964లో అలాస్కాలో 9.2 తీవ్రతతో సంభవించిన గుడ్‌ఫ్రైడే భూకంపం తర్వాత ఇది అతి పెద్ద భూకంపం. ఈ సంఘటన 21వ శతాబ్దంలో మొదటి పెద్ద ప్రపంచ విపత్తుగా చరిత్రలో అత్యంత ఘోరమైనదిగా మిగిలిపోయింది. 2015 డిసెంబరులో ఐక్యరాజ్యసమితి జనరల్ అసెంబ్లీ సునామీల పట్ల అవగాహన, ప్రమాదకర ప్రభావాలు, సంసిద్ధత,ముందస్తు హెచ్చరిక ప్రాముఖ్యత గురించి అవగాహన పెంచే లక్ష్యాలతో నవంబర్ 5 ను ప్రపంచ సునామీ అవగాహన దినంగా గుర్తించింది. అధికారిక లెక్కల ప్రకారం మనదేశంలో 10,136 మంది మరణించారు. అత్యధిక మరణాలు తమిళనాడులో నమోదయ్యాయి.సునామీ అవగాహన చాలాముఖ్యం. ఎందుకంటే1998 నుండి 2018 మధ్య సునామీల కారణంగా ప్రపంచవ్యాప్తంగా ఇరవై వేల కోట్లడాలర్ల నష్టం వాటిల్లింది. తీరప్రాంతాల్లో జనాభా పెరుగుదల, సముద్ర మట్టం పెరుగుదల ఉమ్మడి ప్రభావాల కారణంగా భవిష్యత్తులో సునామీ మరణాల సంఖ్య పెరిగే అవకాశంఉంది. ప్రపంచ సునామీ అవగాహన దినం జపాన్ మేధోమథనం. సునామీల ముప్పు ఉన్న దేశాలను తరలింపు మార్గాలను అప్డేట్ చేయాలని, కొత్త హెచ్చరిక వ్యవస్థలను ఏర్పాటు చేయాలని, పిల్లలు, యువతలో అవగాహన పెంచాలని వైపరీత్యాల ప్రమాదాలను తగ్గించే ఐక్యరాజ్యసమితి కార్యాలయం (యుఎన్డిడిఆర్ యునైటెడ్ నేషన్స్ ఆఫీస్ ఫర్ డిజాస్టర్ రిస్క్ రిడక్షన్ ) కోరుతోంది. 'సునామీ' అనే పదం జపనీస్ భాష నుండి వచ్చింది.'త్సు' అంటే నౌకాశ్రయం, 'నామి' అంటే తరంగం అని అర్థం. సునామీ అనేది సాధారణంగా సముద్రం క్రింద లేదా సమీపంలో సంభవించే భూకంపాలతో సంబంధం ఉన్న నీటి అడుగున అంతరాయం సృష్టించే భారీ తరంగాల శ్రేణి. మహాసముద్రాలలో నీటి స్థానభ్రంశం ద్వారా సునామీలు ఉత్పన్నమవుతాయి. భూకంపం సమయంలో సముద్రపు అడుగుభాగంలో ఉన్న టెక్టోనిక్ ప్లేట్ల కదలిక ద్వారా సాధారణంగా సృష్టించబడతాయి. కానీ అవి అగ్నిపర్వత విస్ఫోటనాలు, హిమనదీయ శిల్పాలు, ఉల్క ప్రభావాలు లేదా కొండచరియలు విరిగిపడటం వల్ల కూడా సంభవించవచ్చు.అన్ని భూకంపాలు సునామీలకు కారణం కావు. భూకంపం సునామీ సృష్టించడానికి నాలుగు షరతులు అవసరం. మొదట భూకంపం సముద్రం అడుగున సంభవించాలి. రెండు రిక్టర్ స్కేలుపై భూకంప తీవ్రత కనీసం 6.5గా నమోదవ్వాలి. మూడు భూకంపంతో భూమి ఉపరితలం చీలిపోవాలి. నాలుగు భూమి ఉపరితలం దిగువకు దూరం 70 కిమీ కంటే తక్కువగా ఉండాలి. 1883 ఆగస్టు 26న ఇండోనేషియాలోని క్రాకటౌ అగ్నిపర్వతం విస్ఫోటనం అత్యంత విధ్వంసకర సునామీని సృష్టించింది. ఈ పేలుడు కారణంగా 135 అడుగుల ఎత్తుకు అలలు ఎగిసిపడగా



జావా, సుమత్రా దీవుల్లోని సుందా జలసంధి వెంబడి తీర ప్రాంత పట్టణాలు, గ్రామాలు ధ్వంసమయ్యాయి. సుమారు 36,417 మంది మరణించారు. ఇటీవలి చరిత్రలో ఉల్కలు లేదా గ్రహశకల ప్రేరిత సునామీలు నమోదు కానప్పటికీ ఈ ఖగోళ వస్తువులు సముద్రాన్ని తాకితే నిస్సందేహంగా పెద్ద మొత్తంలో నీరు స్థానభ్రంశం చెంది సునామీని సృష్టిస్తుందని శాస్త్రవేత్తలు చెబుతున్నారు. తీరప్రాంతాల్లోని లోతట్టు ప్రాంతాలలో అధిక జనాభా కేంద్రీకృతమై ఉన్నారు. వీరు సునామీల ప్రమాదాలకు ఎక్కువగా గురవుతారు. వరల్డ్ హెల్త్ ఆర్గనైజేషన్ 2019 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా లోతట్టు తీరప్రాంతాలు, చిన్నద్వీపాలు, అభివృద్ధి చెందుతున్న దేశాలలో 70కోట్లకు పైగా ప్రజలు సునామీలతో సహా తీవ్రమైన సముద్రమట్ట సంఘటనలకు గురవుతున్నారు. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమేముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుందని యునెస్కో 2022 నివేదిక తెలిపింది. 2004 హిందూ మహాసముద్ర సునామీ దుర్ఘటన అనేది హిందూ మహాసముద్ర పరీవాహక ప్రాంతంలోని 27 దేశాలకు ప్రయోజనం చేకూర్చే సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థను సృష్టించడానికి దారితీసింది. ఇంటర్ గవర్నమెంటల్ ఓషనోగ్రాఫిక్ కమిషన్ (ఐఓసీ) యునెస్కో సమన్వయంతో రూపొందించిన గ్లోబల్ సునామీ వార్నింగ్ సిస్టం ప్రాణాలను కాపాడటంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఐఓసి యునెస్కో సునామీ కార్యక్రమం అనేది సునామీ సర్వీస్ ప్రొవైడర్లు, సునామీ సమాచార కేంద్రాల మద్దతుతో సునామీ ప్రమాదాన్ని అంచనా వేయడంలో,సునామీ ముందస్తు హెచ్చరిక వ్యవస్థలను (ఇడబ్ల్యుఎస్) అమలు చేయడంలో సంసిద్ధత చర్యల గురించి ప్రమాదంలో ఉన్న కమ్యూనిటీలకు అవగాహన కల్పించడంలో సభ్య దేశాలకు మద్దతు ఇస్తుంది. భారత ప్రభుత్వం భారత సునామీ ముందస్తు హెచ్చరిక కేంద్రం హైదరాబాద్‌లో అక్టోబర్ 2007 నుండి నిజ సమయ భూకంప పర్యవేక్షణ, సముద్రమట్టం టైడ్ గేజ్‌లు నెట్‌వర్క్‌ను కలిగి 24గంటలూ పనిచేసే విధంగా నెలకొల్పబడింది. సునామీ సంసిద్ద కార్యక్రమం అనేది ఒక బహుళ స్థాయి కార్యక్రమం. సముద్ర తీర ప్రాంతాలలో సునామీల నుండి ప్రాణాలను, జీవనోపాధిని,ఆస్తిని రక్షించే అవగాహన, సంసిద్ధత వ్యూహాల ద్వారా సమాజాలను నిర్మించడానికి ప్రయత్నిస్తుంది. సునామీ ప్రమాదం గురించి, అత్యవసర పరిస్థితుల్లో ఏమి చేయాలో ప్రజలకు తెలిసినప్పుడు మాత్రమే ముందస్తు హెచ్చరిక వ్యవస్థ ప్రభావవంతంగా ఉంటుంది. సునామీ సంసిద్ధత ప్రామాణిక స్థాయిని చేరుకోవడానికి సహకార ప్రయత్నం ద్వారా ఇది సాధించబడుతుంది. సునామీ సంసిద్ద కార్యక్రమం స్వచ్ఛందంగా ఆధారిత కమ్యూనిటీ పనితీరు గుర్తింపు కార్యక్రమంగా అమలు చేయబడుతుంది. ఇది జాతీయ, స్థానిక హెచ్చరిక, అత్యవసర నిర్వహణ సంస్థలు, ప్రభుత్వ అధికారులు, శాస్త్రవేత్తలు, కమ్యూనిటీ నాయకులు, ప్రజల మధ్య క్రియాశీల సహకారంగా సంసిద్ధత భావనను అర్థం చేసుకోవడాన్ని ప్రోత్సహిస్తుంది. జాతీయ స్థాయిలో ఈ కార్యక్రమానికి జాతీయ విధానం, యంత్రాంగం మద్దతు ఇవ్వాలి. భారతదేశంలో ఎర్త్ సైన్సెస్ మంత్రిత్వ శాఖ ద్వారా నేషనల్ సునామీ రెడీ బోర్డ్ ఏర్పాటు చేయబడింది. మనదేశంలో మొట్టమొదటి హిందూ మహాసముద్ర సునామీ రెడీ కమ్యూనిటీలు ఒడిషా రాష్ట్రంలోని వెంకట్రాయిపూర్, నోలియాసాహి గ్రామాలు ఉన్నాయి. హిందూ మహాసముద్ర ప్రాంతానికి మూడు సునామీ సర్వీస్ ప్రొవైడర్లలో భారతదేశం ఒకటిగా పనిచేస్తుంది. ●

# పేద పిల్లల భవితను తీర్చిదిద్దలేమా?

డా: చిట్యాల రవీందర్

భారతదేశం, ప్రపంచంలో అతిపెద్ద జనాభా కలిగిన దేశం, ఇంకా నిరక్షరాస్యత పేదరికం వంటి ప్రధాన సమస్యలతో పోరాడుతోంది. పేదరికం కారణంగా కోట్లాది మంది పిల్లలు వారి భవిష్యత్తు సాధించడంలో విఫలమవుతున్నారు. నిరక్షరాస్యత పేదరికం వల్ల ఈ పిల్లల భవిష్యత్తు ఆర్థిక ఇబ్బందులలో చిక్కుకుపోతుంది. ఈ సమస్యలపై దృష్టి పెట్టి, పేద పిల్లల భవితను తీర్చిదిద్దడానికి అవసరమైన మార్గాలను పరిశీలించాల్సిన ఆవశ్యకత ఉంది. భారతదేశంలో పేదరికం ప్రధాన సమస్యగా ఉంది, ఇది విద్యా అవకాశాలను తగ్గిస్తుంది. పేద కుటుంబాలు తమ పిల్లలను పాఠశాలకు పంపడం కంటే, ఉపాధి కోసం పని చేయడానికి బలవంతం చేస్తారు. పిల్లలు ఆర్థిక సహకారం కోసం చిన్న వయసులోనే పని చేయాల్సి వస్తుంది. శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రభావం చూపిస్తుంది. విద్యకు దూరమవడం వల్ల నిరక్షరాస్యత పెరుగుతుంది. ఇది భవిష్యత్తులో ఉద్యోగావకాశాలను తగ్గిస్తుంది. నిరక్షరాస్యత అనేది పిల్లల భవిష్యత్తును అణగదొక్కే ప్రధాన సమస్య. పేద పిల్లలు సరైన విద్యను పొందకపోవడం వల్ల వారు అనేక అంశాల్లో వెనుకబడి పోతున్నారు. మౌలిక విద్య లేకపోవడం వల్ల పిల్లలు అనుభవం, నైపుణ్యాలు లేకుండా పనుల కోసం పోటీ పడుతున్నారు. భవిష్యత్తులో ఆర్థిక స్వాతంత్ర్యం సాధించలేకపోవడం, ఇది తరతరాలుగా పేదరికం కొనసాగించడానికి కారణం అవుతుంది. భారతదేశంలో ప్రతి ముగ్గురు పిల్లల్లో ఒకరు నిరక్షరాస్యుడే. ఇది గ్రామీణ ప్రాంతాల్లో మరింత తీవ్రమైనదిగా ఉంది. విద్య పిల్లల జీవితాలను మార్చే కీలక అంశం. పేద పిల్లలకు సరైన విద్యా అవకాశాలను అందించడం ద్వారా వారి భవిష్యత్తు చక్కదిద్దవచ్చు. పిల్లలకు నాణ్యమైన విద్యఅందించడానికి ప్రభుత్వాలు, పలు సంస్థలు కృషి చేస్తున్నాయి. ఇది పేద పిల్లలకు ఉచిత, ప్రాథమిక విద్యను అందించడం కోసం ఉద్దేశించబడిన పథకం. దీన్ని లక్షలాది మంది పిల్లలు పాఠశాలలో చేరి చదువు పొందుతున్నారు. మధ్యాహ్న భోజన పథకం పేద పిల్లలను పాఠశాలకు ఆకర్షించడంలో ముఖ్యపాత్ర పోషిస్తుంది.పిల్లలకు పౌష్టికాహారం అందించడం ద్వారా వారి ఆరోగ్యస్థితి మెరుగుపడుతుంది. పేద పిల్లలు విద్య మాత్రమే కాకుండా, నైపుణ్య



శిక్షణ కూడా పొందడం ద్వారా తమ భవిష్యత్తును మెరుగుపరచుకోవచ్చు. ప్రభుత్వం పేద పిల్లల సాంకేతిక విద్య నైపుణ్యాల అభివృద్ధి కోసం పలు కార్యక్రమాలు ప్రారంభించింది. ప్రధాన్ మంత్రి కౌశల్ వికాస్ యోజన వంటి పథకాలు, పేద పిల్లలకు ఉద్యోగ నైపుణ్యాలు నేర్పించడంలో సహాయపడుతున్నాయి. మెకానికల్, ఎలక్ట్రికల్ వంటి పలు రంగాల్లో నైపుణ్య శిక్షణ పొందిన పిల్లలు, తమకు తగిన ఉద్యోగాలను పొందవచ్చు. ప్రభుత్వం పేదపిల్లల భవిష్యత్తు కోసం వివిధ పథకాలను ప్రవేశపెట్టింది, వీటి ప్రధాన లక్ష్యం పేదరికాన్ని తగ్గించడం విద్యా అవకాశాలను మెరుగుపరచడం. ఇది మాధ్యమిక విద్య అందించడానికి కీలకమైన పథకం. పేద పిల్లలు ఉన్నత విద్య పొందేలా సాయం చేస్తుంది. పేద పిల్లలకు ఆరోగ్య సేవలు, విద్యా సేవలు అందించడంలో ఈ పథకాలు కీలకంగా ఉంటాయి.పేదరికం నుండి పిల్లలను తీర్చిదిద్దడానికి కొన్ని పద్ధతులు సూచించవచ్చు.ప్రభుత్వాలు మరింత గుణాత్మకమైన విద్య అందించే విధానాలను ప్రవేశపెట్టాలి. విద్యను అందరికీ చేరువ చేయాలి. పేద పిల్లలకు ఆర్థిక సాయం అందించడం ద్వారా వారు చదువును కొనసాగించవచ్చు. పిల్లల శారీరక మానసిక ఆరోగ్యం కాపాడుకోవడం, వారు చిన్నవయసులోనే పని చేయడం అరికట్టడంలో ప్రభుత్వాలు మరింత కృషి చేయాలి. విబివీలు కూడా పేద పిల్లల భవిష్యత్తు కోసం ముఖ్య పాత్ర పోషిస్తున్నాయి. కొన్ని సంస్థలు సామాజిక బాధ్యతగా పేద పిల్లలకు ఉచిత విద్య, పుస్తకాలు,యూనిఫామ్స్ అందజేస్తున్నాయి. ఆకాష్ సంస్థ వంటి విద్యా సంస్థలు డిజిటల్ విద్య అందిస్తూ, పేద పిల్లలకు చదువులో ప్రోత్సాహం కలిగిస్తున్నాయి. సేవా ప్రథమ వంటి స్వచ్ఛంద సంస్థలు పేద పిల్లలకు పాఠశాలలు నిర్మించి, విద్యా సేవలను అందిస్తున్నాయి. భారతదేశం పేదరికం నిరక్షరాస్యత పై పోరాడుతూనే ఉంది. పేద పిల్లల భవిష్యత్తును చక్కదిద్దడానికి మార్పులు అవసరం. విద్యను ప్రాధాన్యంగా తీసుకుని, పిల్లలను నాణ్యమైన పాఠశాలల్లో చేరేలా చేయాలి.పర్యావరణం, ఆహార భద్రత వంటి అంశాలలో ప్రభుత్వాలు సంస్థలు మరింత చురుకుగా వ్యవహరించాలి. పేద పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దడం అంటే కేవలం వారికి విద్య అందించడం మాత్రమే కాదు, ఆర్థిక, సామాజిక, ఆరోగ్య పరిరక్షణలు కూడా అందించాలి.పేదరికం నిరక్షరాస్యత పై పోరాడుతూ, ఈ పిల్లలకు మంచి జీవన ప్రమాణాలు కల్పించడమే మన దౌత్యం. ప్రభుత్వం, ప్రైవేట్ రంగం, స్వచ్ఛంద సంస్థలు కలిసి పనిచేస్తేనే ఈ పేద పిల్లల భవిత మెరుగుపడుతుంది, వారు కూడా భారతదేశ ప్రగతికి కీలకంగా మారతారు. ●

# ప్రజావాక్కు



### చర్యలు తీసుకోవాలి

గత ప్రభుత్వం విశాఖ రుషికొండ పై 430 కోట్ల రూపాయలతో నిర్మించిన భవన నిర్మాణంలో అనేక అక్రమాలు చోటుచేసుకున్నాయని, తవ్వితే చాలామంది అధికారులు పోతారని ముఖ్యమంత్రి స్వయంగా చెప్పారు. అక్రమాలు జరిగాయనడంలో ఎటువంటి సందేహం లేదు.అప్పట్లో ఆకట్టడాన్ని చూడటానికి కూడాపాలకులు అనుమతి ఇవ్వలేదు. అసలు కట్టడమే అక్రమం, దండగమారి వ్యయం! ఆపైన కాంట్రాక్టుల్లో, కొనుగోళ్లలో భారీ అవకతవకలు చోటుచేసుకున్నాయి. వీటిపై పలువురు న్యాయస్థానాన్ని ఆశ్రయించడం,న్యాయస్థానం నివేదికకోరడం కూడా జరిగింది. ముఖ్యమంత్రి న్యాయస్థానం ఆదేశిస్తే చర్యలు తీసు కునే విధానం నుండి ప్రభుత్వ బాధ్యతగా అవకతవకలపై చర్యలు తీసుకోవాలి. తవ్వితే అనేది ముఖ్యమంత్రి ఇష్టాయిష్టాలపై జరిగే తంతుగా భావిస్తే అది కూడా తప్పిదమే అవుతుంది? పాలకులు ప్రజాధనానికి ధర్మకర్తలు.

-గరిమెళ్ల రామకృష్ణ, ఏలూరు, ఏలూరుజిల్లా

### పండ్ల తోటల పెంపకంపై దృష్టి

కేంద్రం ఇటీవల ప్రారంభించిన సమగ్ర పండ్ల పెంపకం కార్యక్రమాన్నితెలంగాణ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలి ఎందుకంటే తెలంగాణకు ఉండే భౌగోళిక నమూనా ఆధారంగా 47 శాతం భూములు ఎర్ర చెక్క నేలలు కాబట్టి ఈ ప్రాజెక్ట్ సక్సెస్ అవుతుంది. మామిడి దానిమ్మ కొబ్బరి వంటి పండ్ల పెంపకం చేపట్టడం ఉపాధి హామీకి మంచి ఆలంబన అవుతుంది. ఈ ప్రాజెక్ట్ చేపట్టడం వల్ల కూలీలకు పని దినాలు కల్పించడంతో పాటు పండ్లపెంపకం ద్వారా వచ్చే ఆదాయంతో పాటు అంతర పంటల సాగు కూడా చేసుకోవచ్చు.

-భారత అవినాష్, జనగామ

### జర భద్రం

కొందరు బాబాలు, స్వామీజీల ముసుగులో అమాయక ప్రజలను మోసగిస్తున్నారు.ఆకర్షణీయమైనరూపం, కట్టు, బొట్టు ,చూడగానే నిజంగా దైవ సమానులు అనిపించేలా భ్రమింపజేస్తూ,తమకు శక్తులున్నాయని, మీకోరికలు తీరుస్తామని అమాయక ప్రజలను మోసగిస్తున్నారు. వాళ్లని భయపెట్టి ఏవేవోపూజలు,శాంతులు,హోమాలు చెయ్యాలంటూ డబ్బులు గుంజుతున్నారు. కాబట్టి ప్రజలు అటువంటి వారి మాయమాటల వలలో చిక్కుకోకుడదు.

-నిమ్మగడ్డ కృష్ణ, హైదరాబాద్

### పెరుగుతున్న డిజిటల్ అరెస్టులు

డిజిటల్ అరెస్టుల పట్ల అప్రమత్తతనేడు దేశంలో చాలామందిని డిజిటల్ అరెస్టులుఅనేవి భయపెడుతున్నాయి. గుర్తు తెలియని వ్యక్తులు ఫోన్‌చేసి మీ పార్సెల్‌లో ఎదో ఉన్నాయనీ మీ పేరున ఎవరో పార్సెల్ పంపారని కస్టమ్స్ అధికారులమనీ రకరకాలుగా కాల్స్ చేస్తున్నారు. బ్యాంక్ నుండి అని పోలీస్ కమిషనర్ అనిక్రైమ్ బ్రాంచ్‌అని కాల్‌చేసి అమాయకులను బెదిరిస్తున్నారు. వారుఅడిగిన డబ్బు ఇవ్వకుంటే డిజిటల్ అరెస్ట్‌చేస్తామని భయపెడుతున్నారు. దీంతో చాలామంది అమాయకులు భయస్తులు వారు చెప్పింది నమ్మి మోసపోతున్నారు. వారు అడిగిన డబ్బు ఇస్తున్నారు. ఇలాంటి వారి పట్ల అప్రమత్తత అవసరం. అసలు ఏ కొత్త కాల్స్ వచ్చినా వాటిని అవసరమైతే మాట్లాడాలి. మీ వివరాలు ఏవీ చెప్పవద్దు. అ నెంబర్ బ్లాక్ చేయాలి.

-శ్రిష్టి శేషగిరి, సికింద్రాబాద్

### రోడ్ల మీద ధాన్యపు కుప్పలు

హన్మకొండ జిల్లా కమలాపూర్ మండలం శనిగరం గ్రామం నుండి పరకాలకి వెళ్ళే దారిలో ప్రధాన రహదారి మీద సుమారు అరకిలో మీటరు వరకు ధాన్యపుకుప్పలు ఒకవైపు ఉండడంతో నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయి. కుప్పల పక్కన పెద్ద పెద్ద బండ రాళ్లు కూడా పెడుతూ వున్నారు. గత ఏడాది ఇదే ప్రదేశంలో కారు ప్రమాదం జరిగి నలుగురు మృత్యు వాత పడ్డారు. రాత్రివేళ రోడ్డుమీద వున్నకుప్పలు కనిపించక మరిన్ని ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయి. పోలీసు శాఖ,ఆయా గ్రామ పంచాయతీ కార్యదర్శులు స్పందించి రోడ్డు మీద వున్న ధాన్యపు కుప్పలు తొలగించేలా చర్యలు తీసుకోవాలి.

-కామిడి సతీశ్ రెడ్డి, జయశంకర్, భూపాలపల్లి జిల్లా

### షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాలు

షెడ్యూల్డ్ ప్రాంతాల్లో ఉద్యోగాల్లో స్థానికులకు పెద్దపీట వెయ్యాల్సిన అవసరం ఉంది.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో 1986 నుండి అమలవుతూ అక్కడి ఉపాధ్యాయ నియామకాల్లో వంద శాతం స్థానికులకు కేటాయిస్తూ కొనసాగిన ఉత్తర్వులను సుప్రీం కోర్టు ఇటీవల కొట్టివేసింది.ఆ ఉత్తర్వులు యాభై శాతం రిజర్వేషన్ల పరిమితిని దాటినందున రాజ్యాంగ వ్యతిరేక ప్రయత్నంగా అభివర్ణించి, మళ్లీ అలాంటి ప్రయత్నం చేయరాదంటూ ఇరు తెలుగు రాష్ట్రప్రభుత్వాలను ఆదేశించింది.రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతంగా వ్యవహరించి ఆదివాసీలకు మేలు చేయాలి.

-డా.డి.వి.జి. శంకరరావు, కామాక్షినగర్, విజయనగరం

**ఎడిట్ పేజీకి..** ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail: editpage@vaartha.com

# యేడాదిలో ఎన్ని హామీలు అమలు చేయగలిగారు?



ఫిరోజ్ ఖాన్

మహారాష్ట్ర, జార్ఖండ్ ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఏఐసీసీ చీఫ్ మల్లికార్జున ఖర్గే చేసిన కామెంట్లు రాజకీయ వర్గాల్లో చర్చకు దారితీశాయి. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను దృష్టిలో ఉంచుకొని అమలు చేయగలిగే హామీలు,గ్యారంటీలు మాత్రమే ఇవ్వాలని, ప్రణాళిక లేని హామీలు బడ్జెట్‌పై భారం వేయడమే కాకుండా, పార్టీ విశ్వసనీయతను దెబ్బతీస్తాయని చెప్పడంపై ప్రధాని మోడీ రియాక్ట్‌అయ్యారు.కాంగ్రెస్ నిజస్వరూపం బయటపడిందని, ఆ పార్టీ ఎన్నికల్లో ఇచ్చే హామీలన్నీ ఆచరణ సాధ్యం కానివేనని పోస్ట్ చేశారు. దీనికి తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి కౌంటర్ ఇచ్చారు. బిజెపి కంటే కాంగ్రెస్ ఎంతో బెటర్ అని, మెల్లమెల్లగా గ్యారంటీలు, హామీలు అమలు చేస్తున్నామని చెప్పారు. అయితే రాష్ట్రంలో 2023 డిసెంబర్ ఏడో తేదీన కాంగ్రెస్ సర్కారు కొలువుదీరింది. మరో నెల రోజుల్లో ఈ ప్రభుత్వం ఏడాది పూర్తి చేసుకోనుంది. వారం రోజుల పాటు వేడుకలు నిర్వహించేందుకు సైతం కసరత్తు చేస్తున్నది. ఈ నేపథ్యంలో తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు, ఏడాదిలో అమలైన వాటిని పరిశీలిస్తే చెప్పిన వాటిలో పూర్తి చేసినవి చాలా కొన్ని మాత్రమేననే అభిప్రాయం వ్యక్తమవుతున్నది.కాంగ్రెస్ అధికారంలోకి రావడానికి ఆరు గ్యారంటీలు కీలక పాత్ర పోషించాయి. అయితే ఈ ఆరు గ్యారంటీల్లో గృహజ్యోతి ఒక్కటే పూర్తి స్థాయిలో కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేయగలిగింది.ఈ స్కీమ్ కింద అర్హులకు 200 యూనిట్ల ఫ్రీ కరెంట్ ఇస్తున్నది. మహాలక్ష్మీ గ్యారంటీ కింద మహిళలకు మూడు హామీలు ఇవ్వగా ఒక్క ఫ్రీబస్ జర్నీని మాత్రమే పూర్తిస్థాయిలో అమలు చేస్తున్నది. రూ.500కే గ్యాస్ సిలిండర్ ఇస్తున్నా అది అర్హులైన ప్రతి కుటుంబానికి అందడం లేదనే విమర్శలున్నాయి. మహిళలకు ఇస్తానన్న రూ. 2500 ఆర్థిక సాయం హామీ అసలు ప్రస్తావనలోనే లేకుండాపో యింది. రైతుభరోసా గ్యారంటీ కింద ఇచ్చిన ఏ ఒక్కహామీ కూడా అమలు కాలేదు. ధాన్యానికి రూ. 500బోనస్ ప్రకటనలకే పరిమితమైంది. రైతు బంధు పేరు మార్చి రైతు భరోసా కింద రూ. 15వేలు



ఇస్తామని చెప్పి ఉన్న రైతు బంధును ఎగ్గొట్టేశారని రైతులు వాపోతున్నారు. తమకు ఇస్తామన్న రూ.12వేల కోసం రైతు కూలీలు ఎదురుచూస్తూనే ఉన్నారు. యువ వికాసం గ్యారంటీ కింద విద్యా భరోసా కింద విద్యార్థులకు రూ.5లక్షలు, ప్రతి మండలానికి తెలంగాణ ఇంటర్నేషనల్ స్కూల్స్ హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు. ఏడాది పూర్తి కావస్తున్నా ఇందిరమ్మ ఇండ్ల గ్యారంటీ ఇంకా సమావేశాల్లో చర్చల దశలోనే ఉన్నది. చేయూత గ్యారంటీ కింద రెండు హామీలు ఇవ్వగా, ఇందులో ఆరోగ్యశ్రీ కింద ఇన్సూరెన్స్‌ను రూ.10లక్షలకు పెంచారు.వృద్ధులు, వికలాంగులు, ఇతర వర్గాలకు ఇస్తున్న పింఛన్లను రూ.4వేలకు పెంచుతామన్న హామీని పూర్తిస్థాయిలో మరిచిపోయినట్టు కనిపిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో ఆరు గ్యారంటీలే కాకుండా వివిధ డిక్లరేషన్ల పేరుతో కాంగ్రెస్ వందలాది హామీ ఇచ్చింది.వీటిలో అమలు చేసినవి వేళ్లలో లెక్కపెట్టొచ్చు. అర్హులైన ప్రతి ఒక్కరికీ రేషన్‌కార్డులు అందజేస్తా మని కాంగ్రెస్ చెప్పింది. అయితే ఈ అంశం సమావేశాలకే పరిమితమైంది. ఇంకా ప్రాసెస్ స్టార్ట్‌కాలేదు. ఏకకాలంలో రైతు రుణమాఫీని అమలు చేశామని చెబుతున్నా అనేక విమర్శలు వచ్చాయి. టెక్నికల్ సమస్యలున్నాయని ప్రభుత్వం చెబుతున్నా ఇంకా రుణమాఫీ కోసం లక్షలాది మంది రైతులు ఎదురుచూస్తున్నారు.నిరుద్యోగ యువతకు రూ.4వేల నిరుద్యోగ భృతిచెల్లిస్తామని యూత్ డిక్లరేషన్‌లో హామీ ఇచ్చినా అలాంటిదేమీ చెప్పలేదని ఇప్పుడు కాంగ్రెస్ నేతలు మాట మార్చేశారు.అమరవీరుల కుటుంబాలకు రూ.25వేల గౌరవ పెన్షన్, తెలంగాణ ఉద్యమకారులకు 250 చదరపు గజాల ఇంటి స్థలం హామీలు అసలు కాంగ్రెస్ ప్రభుత్వానికి గుర్తే లేకుండాపోయాయి. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్ షిప్ పెండింగ్ బకాయిలు విడుదల చేయకపోవడంతోవిద్యార్థులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.యువ మహిళా సాధికారత పేరుతో చదువుకునే ప్రతి యువతికి ఎలక్ట్రిక్ స్కూటర్లను అందజేస్తామని కాంగ్రెస్ చెప్పింది. ఎస్సీ,ఎస్టీ కుటుంబాలకు రూ.12 లక్షలవరకు ఆర్థికసాయం చేస్తామని ఎస్సీ ఎస్టీ డిక్లరేషన్‌లో పేర్కొన్నది. కల్యాణలక్ష్మీ కింద రూ. లక్ష నగదుతోపాటు తులంబంగారం ఇస్తామని హామీ ఇచ్చింది. ఉర్దూ మీడియం ఉపాధ్యాయుల నియామకానికి ప్రత్యేక డీఎస్సీ, విద్యార్థులకు ఫ్రీవైఫై సౌకర్యం, రూ. 3లక్షల వరకు వడ్డీ లేని పంట రుణాలు, అంగన్‌వాడీ టీచర్ల వేతనం రూ. 18వేలకు పెంపు, రవాణా వాహనాలకు సింగిల్ పర్మిట్ విధానం ఇలాంటి హామీల అమలుపై కనీసం ఎలాంటి చర్చా జరగడం లేదు. ●

## చీమకుర్తి హరిహర క్షేత్రంలో కార్తీక మాసంలో భాగంగా మాజీ మంత్రి శిద్దా దంపతులు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు

**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**

చీమకుర్తి హరిహర క్షేత్రంలో కార్తీక మాసం ప్రథమ సోమవారాన్ని పురస్కరించుకుని మాజీ మంత్రి శిద్దా రాఘవరావు- లక్ష్మీ పద్మావతి దంపతులచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉసిరిగ చెట్టు వద్ద పూజా కార్యక్రమాలను వీరు





చేపట్టారు. లక్ష దీపోత్సవం కార్యక్రమంలో మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, లక్ష్మీ పద్మావతి దంపతులు కూర్చున్నారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామి వారి సన్నిధిలో 109 మంది అయ్యప్ప మాలలు దీక్షలను, 13 మంది శివ మాలల దీక్షలను తీసుకున్నారు. వేద పండితులు ఆశీర్వచనాలను మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు తీసుకున్నారు. అనంతరం తీర్ధ ప్రసాదాలను పంపిణీ చేశారు.

## స్విమ్మింగ్ సెలక్షన్స్‌లో పాల్గొన్న విద్యార్థులు

**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**



ప్రకాశం జిల్లా ఎస్‌జిఎఫ్ఐ జిల్లా జిల్లా సెలక్షన్‌ను ప్రకాశం జిల్లా యస్‌జిఎఫ్ఐ జిల్లా సెక్రటరీ యస్‌కె హాజీరాబేగమ్ ఆధ్వర్యంలో టార్గెట్ త్రిల్ బేస్ క్యాంప్ నందు స్విమ్మింగ్ సెలక్షన్స్ సోమవారం నిర్వహించారు. ఈ సెలక్షన్‌లో ఎంపికైన క్రీడాకారులు అండర్ 14 బాలికలు ఉప్రాఫి మోనా, కొల్లం చక్కా సాత్వికా, కొల్లం ఆస్టన్ రాయిస్, అనీష్ పి, చక్కా శ్రీమంత్‌తో కోమరి లోకేష్, వెంకటనారాయణరెడ్డి పాటు గమళ్ళపాలెం, ఊళ్ళపాలెం, పందిళ్ళపల్లి విద్యార్ధి, విద్యార్ధులు తదితర పాల్గొన్నారు.

## రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన కేజీబీవీ విద్యార్ధినులు

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



అండర్-14 విభాగంలో నెట్ బాల్ విభాగంలో కేజీబీవీ విద్యార్ధినులు ఆర్.అంజలి, పి.మానస వీరు రాష్ట్రస్థాయికి ఎంపిక అయ్యారు. వీరు ఈనెల 8,9,10వ తేదీల్లో విశాఖపట్నం జిల్లా గాజువాకలో జరిగే టోర్నమెంట్‌లో పాల్గొంటారు. ఈ సందర్భంగా స్కూల్ ప్రిన్సిపాల్ అరుణ, పీఈటీ ఐ.ఆదిలక్ష్మి, సిబ్బంది అభినందించారు.

## భ్రమరాంబ మల్లిఖార్జునస్వామిని దర్శించుకున్న డాక్టర్ లక్ష్మీ దంపతులు

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీశైలం భ్రమరాంబ మల్లిఖార్జునస్వామి, పార్వతి పరమేశ్వర్లను దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌చార్జీ గొట్టిపాటి లక్ష్మి, డాక్టర్ కడియాల లలిత్ సాగర్ దంపతులు దర్శించుకున్నారు. ఈ సందర్భంగా దర్శి నియోజకవర్గ ప్రజానీకానికి కార్తీకమాసం శుభాకాంక్షలు తెలిపారు. ఈ ఏడాది ప్రజలకు అన్ని రంగాల్లో మంచి జరగాలని ఆకాంక్షిస్తూ సుఖసంతోషాలతో జీవించాలని ఆ మల్లిఖార్జున స్వామిని వేడుకున్నట్లు తెలిపారు.

## నేడు సమీక్షా సమావేశం

**ఒంగోలు, ప్రభాతవార్త**

నేడు ఒంగోలు వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో జిల్లా రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వర రావు, ఒంగోలు పార్లమెంట్ ఇన్‌ఛార్జీ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, నియోజకవర్గ ఇన్‌ఛార్జీలతో సమీక్షా సమావేశం జరుగుతుందని ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10గంటలకు జరుగుతుందన్నారు.

## రోడ్డుప్రమాదంలో ఒకరు మృతి - ఇద్దరికి తీవ్రగాయలు

**యర్రగొండపాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఎదురురెదురుగా వస్తున్న రెండు మోటారు బైక్‌లు ఢీకొన్న సంఘటనలో ఒకరు మృతి చెందగా మరో ఇద్దరికి తీవ్రంగా గాయాలైన సంఘటన త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి గ్రామానికి సమీపంలోని జాతీయ రహదారిపై జరిగింది. సోమవారం పెద్దారవీడు మండలంలోని ప్రగళ్లపాడు గ్రామానికి చెందిన నాగయ్య తాను నివాసం ఉంటున్న త్రిపురాంతకం మండలంలోని లాజరస్ కొష్టాల గ్రామానికి మోటారు బైక్‌పై వెళ్తున్న సమయంలో గొళ్లపల్లి గ్రామానికి చెందిన రాజు, సునీల్ తమ పనుల నిమిత్తం త్రిపురాంతకంకు వచ్చి తిరిగి వెళ్తున్నారు. ఈ రెండు బైకులు ఢీకొన్న సంఘటనలో నాగయ్య రోడ్డుపై పడి మృతి చెందాడు. రాజు, సునీల్ వెళ్లున్న మోటారు బైక్ ట్యాంక్ మూత ఊడిపోవడంతో ఆ బైక్‌కు మంటలు చెలరేగాయి. ఆ మంటల్లో వారిద్దరికి తీవ్రంగా గాయాలయ్యాయి. వెంటనే పల్నాడు జిల్లా వినుకొండ వైద్యశాలకు తరలించారు. రాజు పరిస్థితి ఆందోళనకరంగా ఉండటంతో మెరుగైన వైద్యంకోసం గుంటూరుకు తరలించారు. ఈ కేసును నమోదు చేసుకొని దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్సై బసవరాజు తెలిపారు.


## ఎస్సీ,ఎస్టీ, బీసీ కార్పొరేషన్లు పునరుద్దరించాలి - దారా అంజయ్య


**తాళ్లూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో హామీ ఇచ్చిన ఎస్సీ, ఎస్టీ,బీసీ కార్పొరేషన్లను పునరుద్దరించాలని మాల మహానాడు జిల్లా అధ్యక్షులు దారా అంజయ్య కోరారు. సోమవారం తాళ్లూరులో ఆయన మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీ అట్రాసిటి రిలీఫ్ ఫండ్ నిధులను వెంటనే విడుదల చేయాలన్నారు. ఎన్నికల్లో హామీ ఇచ్చినట్లుగా ఎస్సీ, ఎస్టీ కేసుల్లో పెండింగ్‌లో ఉన్నటువంటి బడ్జెట్‌ను వెంటనే రిలీజ్ చేయాలన్నారు. గత ఐదేళ్ల వైసీపీ పరిపాలనలో ఎస్సీ, ఎస్టీ, బీసీ , కార్పొరేషన్లకు ఒక్క రూపాయి కూడా నిధులు ఇవ్వకుండా దళిత సంక్షేమానికి పాతరేశారన్నారు. అలాగే కేంద్ర ప్రభుత్వం, రాష్ట్ర ప్రభుత్వం పూచికత్తుతో ఎస్సీ, ఎస్టీ, బీసీ నిరుద్యోగులకు ఇచ్చే ఎన్ఎస్‌కేఎఫ్‌డీసీ, ఎన్ఎస్ఈఎఫ్‌డీసీ, పథకాలు కూడా ప్రారంభించాలన్నారు. బ్యాంకులతో సంబంధం లేకుండా ఎస్సీ,ఎస్టీ,బీసీ నిరుద్యోగ యువతకు ఆర్ధికంగా అభివృద్ధి చెందడానికి అవసరమయ్యే రుణ పథకాలకు కేంద్రం నుంచి ఆమోదం తెప్పించాలన్నారు. ఎస్సీ,ఎస్టీ బ్యాక్ లాగ్ పోస్టులను రిలీజ్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బంటుపల్లి ప్రకాష్, జనుమాల వెంకటేశ్వర్లు, రమణయ్య, కే.శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసం ప్రథమ సోమవార ప్రత్యేకపూజలు







కార్తీక మాసం ప్రథమ సోమవారాన్ని పురస్కరించుకుని ఒంగోలు నగరంలోని వివిధ దేవాలయాల్లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. వేకువ జామునుండే భక్తులు దీపాలు వెలిగించి, ఉసిరిగ చెట్టు వద్ద పూజా కార్యక్రమాలను చేపట్టారు.



# ప్రకాశం



వార్త — తెలుగు జాతీయ దినపత్రిక

## టిఇటి ఫలితాల్లో శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ విద్యార్ధుల ప్రతిభ



**ఒంగోలుటౌన్, ప్రభాతవార్త**

అక్టోబర్-2024లో జరిగిన టిఇటి పరీక్షా ఫలితాల్లో ఒంగోలుకు చెందిన శ్రీవికాస్ కోచింగ్‌సెంటర్ విద్యార్ధులు ప్రతిభను చాటారు. ఈ సెంటర్‌కు చెందిన పి చందనశ్రీ జిల్లాస్థాయిలో అత్యధిక మార్కులు 150 గాను 140.73, ఇ మేరీరాణి 140.46, కె అంజమ్మ 136.95, ఐ మౌనిక 134.07, డి ప్రభావతి 134.00 మార్కులు, అదే విధంగా 130 పైగా మార్కులు సాధించిన వారు 20 మంది, 124పైగా మార్కులు 50కి పైగా సాధించారు. ఈ సందర్భంగా శ్రీవికాస్ కోచింగ్ సెంటర్ కరస్పాండెంట్ కె మోహనరావు, డైరెక్టర్ పి వీరయ్యలు మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్ధులను, శిక్షణ ఇచ్చిన అధ్యాపకులను అభినందించారు.

### జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు

# సమన్వయంతో పనిచేయాలి



- జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి
- జిల్లా సమీక్షసమావేశానికి హాజరైన మంత్రి డోలా, జడ్పీ‌చైర్మన్, కలెక్టర్, ఎంపి, ఎమ్మెల్యేలు తదితరులు

**ప్రభాతవార్తప్రతినిధి, ఒంగోలు**

ప్రకాశం జిల్లా సమగ్రాభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి, జిల్లా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టరేట్‌లో జిల్లా ఇంచార్జి మంత్రి అధ్యక్షతన జరిగిన జిల్లా సమీక్ష మండలి సమావేశంలో మంత్రి డోలా, జడ్పీచైర్మన్ బూచేపల్లి, కలెక్టర్, ఎంపి మాగుంట, ఎమ్మెల్యేలు పాల్గొని పలు అంశాలు, సమస్యలను మంత్రులు, కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. ఈ సందర్భంగా ఇంచార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పడిన తరువాత జరిగే తొలిజిల్లా సమీక్ష మండలి సమావేశంలో వ్యవసాయశాఖ దాని అనుబంధశాఖలు, ఇరిగేషన్, గోకులంలను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఆవు సంపదను వృద్ధిచెందేలా డ్వాక్రా మహిళలకు, రైతులకు ఎక్కువశాతం సబ్సిడీతో యూనిట్స్ మంజూరుకు చర్యలు తీసుకొనేలా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపాలన్నారు. ప్రకాశం జిల్లా ప్రాంతంవైపు తమిళనాడు మత్స్యకారులను రాకుండా చర్యలు తీసుకుని మత్స్యకారుల ప్రయోజనాలను కాపాడతామన్నారు. జిల్లాలో 890 దేవాలయాలు, 111 ధార్మిక సంస్థలు ఉన్నాయని వీటి అన్నింటికి కమిటీలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. దేవాదాయ భూములు లీజు ద్వారా జిల్లాకు 2023-24 సంవత్సరానికి 8.58 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చిందన్నారు. జిల్లాను అన్నీ రంగాల్లో




ఆర్అండ్‌బి ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై చర్చించారు. సమావేశంలో తీసుకున్న నిర్ణయాలను అమలు జరిగేలా చర్యలు తీసుకోవాలన్నారు. వెనుకబడిన ప్రకాశం జిల్లా అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. పూర్తిగా వ్యవసాయం ఆధారపడిన జిల్లాను అభివృద్ధి చెందాలంటే జిల్లాలోని వెలిగొండ, గుండ్లకమ్మ, రామతీర్థం ప్రాజెక్టులను పూర్తిసా ్థయిలో అందుబాటులోకి రావాలన్నారు. వెలుగొండ పూర్తిఅయితే ప్రకాశం, నెల్లూరు, కడప కలిపి మొత్తం 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, సుమారు 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందన్నారు. ఒంగోలు జాతి ఆవులు, ఎద్దులు వృద్ధిచెందేలా సమగ్ర ప్రణాళికలు రూపొందించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ప్రతి మండలంలో 50 గోకులంలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేయడం జరిగిందని, అందుకనుగుణంగా అభివృద్ధి పదంలో ముందు నిలిపేందుకు ప్రజాప్రతి నిధులు, అధికారులు సమిష్టిగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. రాష్ట్ర సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డోలా శ్రీబాలవీరాంజనేయస్వామి మాట్లాడుతూ జిల్లాను అభివృద్ధిని పథంలో నడిపించాల్సిన బాధ్యతమనందరిపై ఉందన్నారు. జిల్లాకు జీవనాడి వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణాన్ని త్వరగా పూర్తిచేసేలా ప్రణాళికా బద్ధంగా ముందుకు పోవడం జరుగుతుందన్నారు. గత నెలలో ఇరిగేషన్ శాఖమంత్రి స్వయంగా వచ్చి గెలిగొండ పనులను పరిశీలించారన్నారు. జిల్లాలో పల్లెపండుగ కార్యక్రమం కింద చేపట్టిన పనులన్నీ రానున్న రెండు నెలల్లో పూర్తి చేసేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో ప్రజాప్రతినిధులు చర్చించిన అంశాలను పూర్తిచేసేలా కృషిచేయడం జరుగుతుందని మంత్రి తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో స్వర్ణాంధ్ర 2047 విజన్ ప్రణాళికను రూపొందించడం జరిగిందని, ఇప్పుడు ఉన్న జిడిపి రేటు 50, 350 కోట్లను రానున్న 5 ఏళ్ళలో 15 శాతం వృద్ధితో ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. జిల్లాలో చేపట్టిన అనేక ప్రాజెక్టులకు భూసేకరణ ప్రక్రియ పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. ఉపాధి హామీ పథకం ద్వారా మెటీరియల్ కంపోనేంట్ కింద 120 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందన్నారు. ముఖ్యంగా ఎస్సీ,ఎస్టీ కాలనీల్లో సిసిరోడ్లు, సైడ్ కాలువలు నిర్మించేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. ఒంగోలు ఎంపి మాగుంట శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ వెలగొండ ప్రాజెక్టును త్వరగా పూర్తిచేస్తే సుమారు 4.50 లక్షల ఎకరాలకు సాగునీరు, 22 లక్షల మంది ప్రజలకు తాగునీరు అందుతుందని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పనిచేసి ఈ ప్రాజెక్టును సరిచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఏపి మారిటైమ్ బోర్డు ఛైర్మన్ దామచర్ల సత్య మాట్లాడుతూ జిల్లాలో అన్నీ ప్రభుత్వ అతిథి గృహాలు దెబ్బతిన్నాయని, వాటిని ఆధునీకించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రభుతకార్యాలయాలను కూడా ఆదునీకరించాలని కోరారు. ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ మాట్లాడుతూ నగరంలో పోతురాజు కాలువ ఆధునీకరణకు 2014లో 89 కోట్లకు ప్రతిపాదనలు పంపగా, 2019 గత ప్రభుత్వం రివర్స్‌టెండర్ పేరుతో 62కోట్లతో పనులు చేపట్టి 42 కోట్ల రూపాయలు డ్రాచేయడం జరిగిందని, దీనిపై సమగ్రవిచారణ చేపట్టాలన్నారు. టిడ్కో ఇళ్ళు దాదాపు 80 శాతం పనులు పూర్తి కావడం జరిగిందని, మిగిలిన పనులు త్వరగా పూర్తిచేసి లబ్ధిదారులకు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో ఎయిర్‌పోర్ట్ నిర్మాణం చేపట్టేలా చర్యలు తీసుకోవాలని, నగరలో తాగునీటి సమస్యలను పరిష్కరించాల్సిన అవసరం ఉందని, అండర్ డ్రైనేజీసిస్టంను ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని, రిమ్స్‌లో దంతవైద్య కళాశాల మంజూరుకు చర్యలు తీసుకోవాలని మంత్రిని కోరారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్సీ తూమాటి మాధవరావు, పర్యాటకాభివృద్ధి సంస్థ ఛైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, 20 సూత్రాల అమలు కమిటి ఛైర్మన్ లంక దినకర్, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, ముత్తుముల అశోక్‌రెడ్డి, డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి, టి చంద్రశేఖర్, బిఎన్ విజయకుమార్ తదితరులు పాల్గొని వారివారి ప్రాంతాల్లో సమస్యలను మంత్రుల దృష్టికి తీసుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా సా ్థయి వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# కూటమి సర్కార్ ఇమేజ్ పెరిగిందా లేక..?

**ఒంగోలు, ప్రభాతవార్త**

ఏపీలో కూటమి అధికారంలోకి వచ్చి ఈనెల 12నాటికి ఐదు నెలలు పూర్తవుతుంది. కూటమి ప్రభుత్వం మీద పాజిటివిటి ఎంత పెరిగింది. అలాగే వ్యతిరేకత ఏమైన ఏర్పడిందా.. అంటే చర్చ మాత్రం చాలా తమాషగా సాగుతుంది. ఏపీలో విశేష అనుభవం కలిగిన నాయకుడు చంద్రబాబు నాయుడు సీఎంగా ఉన్నారు. ఆయనతో పాటు ఇద్దరు యువనేతలు కూడా అటుఇటు ఉన్నారు. వారే ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, టీడీపీ భావినాయకుడు నారా లోకేష్. ఇలా బాబు పొలిటికల్ కెరియర్‌లో ఎన్నడూ లేని విధంగా మరో ఇద్దరు భాగస్వామ్యంతో కలిసి తన సర్కారు బండిని ముందుకు తీసుకొని వెళ్తున్నారు. అయితే టీడీపీ మీద ప్రజలకు విపరీతమైన ఆశలు ఉన్నాయి. దానికి ప్రజలు ఇటీవల జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే దానికి ఉదాహరణ. మరో వైపు చూస్తే కూటమి నాయకుడుగా చంద్రబాబు ఉన్నా కూటమి సర్కారు పవర్‌ఫుల్‌గా ప్రజల ముద్ర వేయలేకపోతుందో అన్న చర్చ ఉండనేఉంది. ఇక కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలు కూడా ఆలోచించేలా చేస్తున్నాయి. ప్రధానంగా ఇసుక, మద్యం వంటి విషయంలో ప్రభుత్వ పాలసీలే దెబ్బతీసేలా ఉన్నాయని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ఇసుక ఉచితమని చెప్తున్నా గ్రౌండ్ లెవల్లో ఆ పరిస్థితి అయితే లేదు. ఈ రోజుకి వినిపిస్తున్న మాట అదే. మరో వైపు చూస్తే మద్యం పాలసీ పేరుతో ప్రైవేటు వ్యక్తులకు షాపులను వేలం పాట ద్వారా దక్కించుకున్నారు. అయితే గతంలో మాదిరిగా మద్యం లైసెన్స్ షాపులను దాటేసి బయటకు వస్తుంది. అందరికి అందుబాటులోకి మద్యం అన్నట్లుగా బెల్టు షాపులకు తెరతీసే కార్యక్రమం సాగుతుందన్న విమర్శలు ఉన్నాయి. నులకమంచం మీద వీధుల్లో పెట్టి మరి మద్యం అమ్మకాలు చేస్తున్న సన్నివేశాలు ఇటీవల సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి. దాంతో మద్యం పాలసీ మందుబాబులకు ఎలా ఉందో కాని మహిళలకు మాత్రం ఇబ్బందికరంగామారుతుందన్న చర్చ సాగుతుంది. ఇక సర్కారు ఇమేజ్‌ని దెబ్బతీసేలా కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన దగ్గర నుంచి మహిళల మీద జరుగుతున్న వరుస సంఘటనలు, అఘాయిత్యాలు, ఘోరాలు, నేరాలు వీటిని అదుపుచేయలేక పోతుంది ప్రభుత్వం అన్నది ప్రజల్లోకి మెళ్ళగా వెళ్ళిపోతుందన్న ప్రచారం కూడా సాగుతుంది. ఈ విషయంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో చేస్తున్నామని చెప్తున్నా ఆ ప్రభావంతమైన చట్టం పనితీరు కనిపించడం లేదనే విమర్శలు చోటు చేసుకుంటున్నాయి. వైసీపీ నేతలు అయితే వందకు పైగా అఘాయిత్యాలు ఏపీలో చోటు చేసుకున్నాయని ఆరోపిస్తున్నారు. ఇసుక దందాలు, మద్యం విచ్చలవిడి



అమ్మకాలు, మహిళలపై దారుణాలు, వైసీపీకి పెద్దనోరు చేసేలా అవకాశం కల్పిస్తున్నాయి. కూటమి ప్రభుత్వం అభివృద్ధి వైపుగా ఫోకస్ పెడుతుంది. అలాగే సంక్షేమానికి కూడా మెల్లగా అవకాశం ఇస్తుంది. అయితే ఇవేమి జనాల్లోకి పోకుండా ఈ మూడు అంశాలే పెద్ద ఎత్తున చర్చకు తావిస్తున్నాయి. దీని మీద కూటమి ప్రభుత్వం పెద్దలు కూడా సీరియస్‌గానే ఉన్నారు. ఇటీవల విశాఖపర్యటనలో ఉన్న చంద్రబాబు అయితే మహిళల మీద అత్యాచారాలు చేసిన వారిని నడిరోడ్డు మీద ఉరితీయాలని కూడా గట్టిగా చెప్పారు. అంటే పరిస్థితి ఏపీలో ఇబ్బందికరంగా ఉందనే అంటున్నారు. అదే విధంగా చూస్తే బెల్టు షాపులు ఎవరైనా నిర్వహిస్తే కఠిన చర్యలు తీసుకుంటామని, రూ.5లక్షలు జరిమాన విధిస్తామని, వైన్ షాపు లైసెన్స్ కూడా రద్దు చేస్తామని చంద్రబాబు వార్నింగ్ కూడా ఇచ్చారు. ఇప్పటికైతే ఉచిత ఇసుక విషయంలో టీడీపీ కూటమి పెద్దలు చెప్పాల్సింది చెప్తున్నారు. ఏదీ ఏమైనా అనుకున్న స్థాయిలో ఇమేజ్ అయితే ఈ నాలుగైదు నెలల్లో కానరాలేదని పలువురు విశ్లేషకులు అంటున్నారు. ప్రభుత్వం తీరు బాగుందని పాజిటివ్ రావడంతో పాటు గ్రాఫ్ పెరగాలంటే దానికి ఏమి చేయాలన్నది కూటమి సర్కారు పెద్దలే ఆలోచించుకోవాల్సి ఉంటుందని పలువురు అంటున్నారు. లేకపోతే ఇబ్బంది తప్పదనే భావన ప్రజల్లో వ్యక్తమవుతుందని విశ్లేషకుల భావన.

### గుండ్లకమ్మ రిజర్వాయర్

# పూర్తిస్థాయి మరమ్మతులకు సన్నాహాలు

- మరమ్మతులు పూర్తయిన 12 గేట్లు
- మరోమూడు గేట్లు మరమ్మతులు





**నాగులుప్పలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ అధికారం చేపట్టిన నాటి నుండి ఇప్పటి వరకు గుండ్లకమ్మ రిజర్వాయర్ గేట్లు మరమ్మత్తులకు పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించింది. విద్యుత్ శాఖమంత్రి గొట్టిపాటి రవికుమార్ శాసనసభ్యులు విజయ్‌కుమార్ పూర్తి స్థాయిలో గుండ్లకమ్మ రిజర్వాయర్ మరమ్మత్తులకు నిధులు కేటాయించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు కోరారు. దీంతో ఇప్పటికే గత ప్రభుత్వంలో మంజూరైన రూ.9కోట్లు నిధులతో 12 గేంట్లు నిర్మాణాలు పూర్తి చేశారు. నెంబర్ 13,14, 15 గేట్లను తొలగించి రిజర్వాయర్ పూర్తి స్థాయిలో 15 గేట్లు మరమ్మతు పనులు ప్రారంభించారు. రిజర్వాయర్‌పై రాకపోకలను తాత్కాలికంగా నిలుపుదల చేశారు. రిజర్వాయర్‌కు చేరుతున్న నీరు సముద్రానికి విడుదల చేస్తున్న నీరును ఇంజనీరింగ్ అధికారులు పర్యవేక్షిస్తున్నారు.

**గుండ్లకమ్మ పూర్తి సామర్థ్యం 3.85 టీఎంసీలుః**

గుండ్లకమ్మ రిజర్వాయర్ నిర్మాణాన్ని 2004లో అప్పటి ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి శంకుస్థాపన చేశారు. 2008లో గుండ్లకమ్మ నిర్మాణం పూర్తి స్థాయిలో కాకపోయినా రాజశేఖర్‌రెడ్డి ప్రారంభించారు. అప్పటి నుండి కుడి, ఎడమ కాలువలు మైనర్ కాలువలు పూర్తి స్థాయిలో నిర్మాణాలు లేక దిగు ప్రాంతం రైతులు ఇబ్బందులు పడుతూనే ఉన్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి కాలువలు పూర్తి స్థాయిలో నిర్మాణం చేపడితే నాగులుప్పలపాడు, మద్దిపాడు, కొరిశపాడు, ఒంగోలు ఉమండలాల్లో రైతులకు వేలాది ఎకరాలకు సాగునీరు అందుతుంది. ఒంగోలు పట్టణంతో పాటు నాలుగు మండలాల్లో 120 గ్రామాలకు తాగునీరు ఇబ్బందులు తొలగినట్లే.

# భగవద్గీత పుస్తకాలు పంపిణీ



**అద్దంకి , నవంబరు 4 ,ప్రభాతవార్త**
పట్టణంలోని ఎన్టిఆర్ డిగ్రీ కళాశాల, ఆర్ గ్రేస్ హైస్కూల్లో చదువుతున్న విద్యార్థులకు తిరుమలతిరుపతి దేవస్థానం వారు మానవులందరికీ భగవద్గీత పుస్తకాలను టిటిడి కో ఆర్డినేటర్ చెన్నుపల్లి నాగేశ్వరరావు ఆధ్వర్యంలో చెరుపుకొమ్ముపాలెం గ్రామానికి చెందిన టిటిడి భజన మండలి నిర్వాహకులు కూకట్ల రమేష్ అందజేశారు. ఈ సందర్భంగా నాగేశ్వరరావు మాట్లాడుతూ ఈ పుస్తకం ప్రతి విద్యార్థికి ప్రతి వ్యక్తికి అమృతభాండాగారంలా వుంటుందని, ఈనాటి సమాజంలో ఏ విధంగా మెలగాలి, మంచి చెడులు గురించి తెలుసుకునే విధంగా అందరికీ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. అనంతరం ఎన్టిఆర్ డిగ్రీ కాలేజిలో కరస్పాండెంట్ మలాది రత్తయ్య, మలాది వెంకట రత్తయ్య, విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఆర్గ్రేస్ హైస్కూల్లో కరస్పాండెంట్ పొనకా కిరణ్ కుమార్ విద్యార్థులకు పుస్తకాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కాలేజి, హైస్కూల్ అధ్యాపకులు, రామిశెట్టి రవి, టిటిడి భజన మండలి సభ్యులు చెన్నుపల్లి పవన్, వెంకట సాయికిరణ్, గొల్లపూడి గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

## బాపట్ల జిల్లా ఎడిని కలిసిన ఏపి టైలర్స్ కో- ఆపరేటివ్ సొసైటీ కమిటీ

- పలు సమస్యలపై వినతి పత్రం అందజేసిన కమిటీ సభ్యులు



**అద్దంకి , నవంబరు 4 ,ప్రభాతవార్త**
బాపట్ల జిల్లా చేనేత మరియు జౌళి శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ నాగమల్లేశ్వరరావుని సోమవారం ఏపి టైలర్స్ కో-ఆపరేటివ్ సొసైటీల పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో బాపట్ల జిల్లా టైలర్స్ కోఆపరేటివ్ సొసైటీల వారు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించి, వినతి పత్రం అందజేశారు. ఏడిని కలిసినవారిలో బాపట్ల జిల్లా సొసైటీల కో ఆర్డినేటర్ వెంగలశెట్టి శ్రీనివాసరావు(నాయుడు) అద్దంకి, రాష్ట్ర కార్యనిర్వాహక సభ్యురాలు ఎస్కె ఆషా,రాష్ట్ర గౌరవ సలహాదారు(చీరాల)డి.బాబూరావు(అద్దంకి), డి వేణుగోపాల్ రాష్ట్రఉపాధ్యక్షులు (పేరాల),ఎస్.కె. కాజావలి (మార్టూరు) ఎస్కె కరిముల్లా (చిన్నగంజాం), అడ్డే తిరుపతిరావు (కొత్తపేట), రాష్ట్ర సహాయ కార్యదర్శి ఎస్.కె.ఖాసీంబడే లెజెండ్ (మార్టూరు), ఎస్కె బాజీ (మార్టూరు), ఎస్కె నసీబా (చీరాల) వున్నారు.

## నేడు నటరత్న బండారు రామారావు 47వ వర్ధంతి



**అద్దంకి , నవంబరు 4 ,ప్రభాతవార్త**
ప్రముఖ రంగస్థల నటుడు, సత్యహరిచంద్ర పాత్రధారి, కీశే. బండారు రామారావు 47వ వర్ధంతి మంగళవారం అద్దంకిలోని నంబూరిపాలెంలో, ఒంగోలులోని బండారు రామారావు విగ్రహం వద్ద వర్ధంతి కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు బండారు ఆనందరావు తెలిపారు. ఈ కార్యక్రమానికి రంగస్థల నటులు, కళాకారులు, ఆయన అభిమానులు, పాల్గొన్నాలని ఆయన తెలిపారు.

## హాస్టల్లో నాసిరకంతో మరుగుదొడ్ల నిర్మాణం

- స్వచ్ఛభారత్ పనులకు పర్యవేక్షణ కరువు









**పెద్దదోర్నాల, నవంబర్ 4, ప్రభాతవార్త**
స్వచ్ఛభారత్ మరుగుదొడ్ల నిర్మాణం పెద్దదోర్నాల బీసీహాస్టల్లో పనులు నాసిరకంగా సాగాయి. మట్టితో కూడిన ఎర్ర ఇసుక,నల్లటి డస్ట్ కంకర కలిపి స్వచ్ఛభారత్ మరుగుదొడ్లు మమ అనిపిస్తున్నారు. మరుగుదొడ్లు నిర్మిస్తున్నప్పుడు ఇంజనీర్లు గాని, అధికారులు లేదా కనీసం కాంట్రాక్టర్ పర్యవేక్షణ లేకుండానే నిర్మిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వ పనులు అంటే ఎంత అలుసో పెద్దదోర్నాల బీసీ హాస్టల్లో నిర్మాణం జరిగిన పనులను బట్టి తెలుస్తుంది. వసతి గృహాలు వెనకబడిన వర్గాలపిల్లల సంక్షేమానికి ప్రభుత్వం ఏర్పాటు చేసిన మందిరాలు. విద్యార్థులకు విద్యతో పాటు అన్ని సౌకర్యాలు కల్పించి వారి అభ్యున్నతికి కృషి చేయాల్సి ఉంది. బీసీ హాస్టల్లో స్వచ్ఛభారత్లో నిర్మించే మరుగుదొడ్లు చుట్టు రేకులతో రూపొందించిన ఫ్రేమ్తో నిర్మిస్తారు. కింద ప్లాట్ఫారం సిమెంటు కంకర ఇసుకతో మిశ్రమం చేసి పటిష్టంగా నిర్మించాలి. కానీ కంకరలో నల్లటి డస్ట్ కలిపి నాసిరకం ఇసుక కలిపి ప్లాట్ఫారం నిర్మించారు. ఆ ప్లాట్ఫారం అప్పుడే నెర్రలు పారాయి. ఈ పనులలో నాణ్యత ప్రమాణాలు ఎలా పాటిస్తున్నారో ఇట్టే అర్ధమవుతుంది. బీసీ హాస్టల్లో 12 మరుగుదొడ్లు నిర్మించారు. పక్కన ఎస్టీ పాఠశాలలో నాలుగు మరుగుదొడ్లు నిర్మించారు. నాణ్యత ప్రమాణాలు దేవుడికి ఎరుక. పనులు జరుగుతున్నప్పుడు సంబంధిత అధికారులు, కాంట్రాక్టర్ అందుబాటులో లేరు.

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన ఎంపీడీఓ



**బల్లికురవ, నవంబర్ 4, ప్రభాతవార్త**
మండలంలోని గుంటుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని ఎంపీడీఓ కుసుమకుమారి సోమవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా వైద్యాధికారి అహ్మద్ను అడిగి వైద్యశాలలో రోగులకు అందజేస్తున్న సేవల వివరాలను తెలుసుకున్నారు. వైద్యశాల పరంగా ఉన్నటువంటి సౌకర్యాలను ఆరా తీశారు. ఈ సందర్భంగా వైద్యశాల ఆవరణలో పిచ్చి మొక్కలను తొలగించాల్సిందిగా వైద్యాధికారి ఆమె దృష్టికి తీసుకుపోయారు. అదే విధంగా కస్తూరిబా గాంధీ బాలికల గురుకుల విద్యాలయాన్ని తనిఖీ చేశారు. విద్యార్థులను అడిగి వారికి అందుతున్న సౌకర్యాలను తెలుసుకున్నారు. అదే విధంగా పాఠశాల ఆవరణ, వంటశాల, మరుగుదొడ్లు, తదితర అంశాల గురించి విద్యార్థులను ఆరా తీశారు. శాఖాపరంగా సమస్యలను పరిష్కరించేందుకు తన వంతు కృషి చేస్తానని ఎంపీడీఓ కుసుమకుమారి వారికి హామీ ఇచ్చారు. ఆమె వెంట కస్తూరిబా ఏఎన్ఎం శాంతి, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

## తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత

- ఇక్కడ పని చేసే వారిని బదిలీ చేశారు
- కానీ కొత్త వారిని నియమించలేదు
- త్వరగా నియమించి ప్రజల అవసరాలు తీర్చాలని విన్నపం






**అర్ధవీడు, నవంబర్ 4, ప్రభాతవార్త**
మండలంలోని స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత తీవ్రంగాఉంది. కార్యాలయంలో ముఖ్యంగా ఉండవలసిన రెవెన్యూ ఇన్స్పెక్టర్, సీనియర్ సహాయకులు ఉద్యోగుల కొరత ఉంది. ఇటీవల జరిగిన సాధారణ బదిలీలో భాగంగా సీనియర్ సహాయకులుఎస్.కృష్ణ అర్ధవీడు తహశీల్దార్ కార్యాలయంలో పని చేస్తున్నప్పటికి అతనిని మార్కాపురం బదిలీ చేశారు. రెవెన్యూ ఇన్స్పెక్టర్ కార్యాలయంలో లేక సుమారు ఒక సంవత్సరం అవుతుందని వివిధ పనుల నిమిత్తం వచ్చిన రైతులు, విద్యార్థులు తెలిపారు. మండల సర్వేయర్గా పనిచేస్తున్నటువంటి శిలార్కొమరోలు మండలానికి బదిలీపై వెళ్లారు. అర్ధవీడు తహశీల్దార్ కార్యాలయంలో పనిచేస్తున్నటువంటి వీరందరిని బదిలీ చేశారు. కానీఇక్కడ నియమించడం అధికారులు మర్చిపోయారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు. తద్వారా ఎన్నో పనుల నిమిత్తం తహశీల్దార్ కార్యాలయానికి వస్తున్నటువంటి ప్రజలు సంబంధిత శాఖ వారు లేకపోవడంతో నిరాశగా వెనుతిరిగిపోతున్నారు. రీ సర్వేయర్లను ఇప్పటి వరకు అర్ధవీడు మండలానికి నియమించకపోవడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత శాఖ వారు స్పందించి ఉద్యోగుల కొరత ఉన్నటువంటి కార్యాలయాన్ని కొత్తవారిని నియమించి కార్యాలయానికి పూర్వ వైభవం తేవాలని ప్రజలు కోరుకుంటున్నారు.

# రాజకీయమే అడ్డుగోడ..!

- వెక్కిరిస్తున్న శిలాఫలకాలు
- అసంపూర్తి పనులకు మోక్షం ఎప్పుడు..?





**పెద్దదోర్నాల, నవంబర్ 4, ప్రభాతవార్త**
గ్రామాల అభివృద్ధికి అవసరమైన నిధులు తెప్పిస్తాం.. పురోగతి బాటలు వేస్తాం.. ఇది ఎన్నికలు వచ్చేసరికి ప్రతి నాయకుడు ప్రజలకు ఇచ్చిన అది సాధారణ హామీలు. ఆ తర్వాత ఆ మాటే మారుస్తారు. ఇది వరులో చేపట్టిన పనులను విస్మరిస్తున్నారు. మన నేతలు, ఆ పార్టీ హయాంలో మంజూరైన పనులకు తామెందుకు నిధులు వెచ్చిస్తామన్న ధోరణితో వ్యవహరిస్తున్నారు. ఫలితంగా ఎక్కడి శిలాఫలకాలు అక్కడే నిలిచిపోతున్నాయి. వైకాపా, టీడీపీ హయాంలో అప్పటి ప్రజాప్రతినిధులు పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టి అట్టహాసంగా శంకుస్థాపన చేశారు. శిలాఫలకాలు వేశారు. ప్రస్తుతం అవి వెక్కిరిస్తున్నాయి. వైకాపా ప్రభుత్వ పాలనలో 12-03-2021న కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి నుండి అయినముక్కల గ్రామంలో నూతనంగా నిర్మిసూత్తున్న సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వరకు రూ.76 లక్షలతో సిమెంటు రోడ్డు నిర్మించుటకు అప్పటి మంత్రి ఆదిమూలపు సురేష్, బాలినేని శ్రీనివాసరెడ్డి అట్టహాసంగా శంకుస్థాపన చేసి శిలాఫలకం వేశారు. అదే గ్రామంలో కేపీ కొండారెడ్డి కాలనీ వద్ద కర్నూలు- గుంటూరు జాతీయ రహదారి నుండి రాములవారి దేవాలయం వరకు రూ.40.21 లక్షలతో 9-01-2019 న అప్పటి ఎమ్మెల్యే పాలపర్తి డేవిడ్ స్థానిక నాయకులు అంగరంగ వైభవంగా శిలాఫకాలు వేసి శంకుస్థాపనలు చేశారు. ప్రస్తుతం ఆ శిలాఫలకాలు వెక్కిరిస్తున్నాయి. రోడ్డు పనులు అయితే ఎర్త్ వర్క్ పనులు జరిగి అంతటితో నిలిచిపోయాయి. ఇక సిమెంటు రోడ్డు వేయలేదు. అప్పటి నుండి ఇప్పటి వరకు రోడ్డు పనులు చేపట్టలేదు. అసంపూర్ణంగానే మిగిలిపోయాయి. ఈ తరహాలోనే కర్నూలు-గుంటూరు జాతీయ రహదారి నుండి హసనాబాద్ రోడ్డు, గంటవానిపల్లి రోడ్డు పనులకు కూడా శంకుస్థాపనలు జరిగి సిమెంటు రోడ్లకు నోచుకోలేదు. ఈ పనులు చేయడానికి రాజకీయం అడ్డయిందో లేదా నాయకులు పట్టించుకోవడం లేదో శిలాఫలకాలు అయితే మాత్రం వెక్కిరిస్తున్నాయి. కనీసం ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎన్ఆర్ఈజీఎస్ కింద చేపట్టిన రోడ్ల పనులలోనైనా శంకుస్థాపన చేసిన పనులకు మోక్షం లభింస్తుందేమో ఎదురు చూద్దాం.

## అక్రమంగా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదు




**గిద్దలూరు రూరల్, నవంబర్ 4 ,ప్రభాతవార్త**
అక్రమంగా ఎవరైనా బెల్ట్ షాపులు నిర్వహిస్తే సహించేది లేదని గిద్దలూరు అర్బన్ సిఐ సురేష్ అన్నారు. మండలంలోని పొదలకుంటపల్లి గ్రామంలో అక్రమంగా నిర్వహిస్తున్న బెల్ట్ షాపుపై ఆయన సోమవారం దాడులు జరిపారు. ఈ సందర్భంగా చేరెడ్డి రమణారెడ్డి అను వ్యక్తిని అరెష్టు చేసి అతని వద్ద నుండి 37మద్యం బాటిళ్ళను స్వాధీనం చేసుకున్నారు. అనంతరం సిఐ సురేష్ మాట్లాడుతూ బెల్ట్ షాపులు నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకొని కేసులు నమోదు చేసి కోర్టుకు హాజరుపరచడం జరుగుతుందని ఆయన హెచ్చరించారు. ఈ దాడులలో సిఐ సురేష్ వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## పొగాకుకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయాలి

- వ్యవసాయ అధికారిణి జెక్కం మెర్సీ



**బేస్తవారిపేట, నవంబర్ 4, ప్రభాతవార్త**
మండలంలోని రైతులు పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలను సాగు చేయాలని మండల వ్యవసాయ శాఖాధికారిణి జెక్కం మెర్సీ తెలిపారు. సోమవారం మండలంలోని జెబికె పురం రైతు సేవా కేంద్రం పరిధిలోని రైతులతో ఆమె సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. జిల్లాలో అధిక సంఖ్యలో పొగాకు సాగుచేయడం వలన దానికి ధర తగ్గే అవకాశం ఉందని కావున మండలంలోని రైతులు పొగాకు పంటకు బదులుగా కంది, మినుము, శనగవంటి పంటలు సాగుచేసుకోవాలని సూచించారు. ఈ సమావేశంలో గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ జుబేర్, గ్రామ సర్పంచ్ కె వెంకట లక్ష్మమ్మ, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

## రైతులు వ్యవసాయాధికారుల సూచనలు పాటించాలి



**గిద్దలూరు రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త**
మండలంలోని రైతులు పంటల సాగు విషయంలో వ్యవసాయ శాఖాధికారులు అందించే సూచనలు పాటించి అధిక దిగుబడులు పొందాలని మండల వ్యవసాయ శాఖాధికారి విజయభాస్కర్ రెడ్డి అన్నారు. మండలంలోని అంబవరం, వెల్లుపల్లి గ్రామాల్లో పొగాకు పంటకు బదులుగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయుటపై రైతులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత సంవత్సరం రైతులు ఎక్కువగా పొగాకు పంట సాగు చేస్తున్నారని దాని వలన రానున్న కాలంలో రైతులు, ప్రజలు అనేక రకాల ఇబ్బందులకు గురయ్యే అవకాశముందని అన్నారు. పొగాకు సాగు చేయడం ద్వారా గాలి, వాతావరణం కలుషితం అవ్వడం, నీరు కలుషితం, భూమి ఆరోగ్యం దెబ్బ తినడం, మానవవాళియొక్క ఆరోగ్యం దెబ్బతిని క్యాన్సర్, గుండెజబ్బులు, శ్వాసకోశ వ్యాధులు రావడం, జనాలు మత్తుకు బానిస అవ్వడం మొదలైన ఇబ్బందులు కలుగుతాయని తెలిపారు. పొగాకు పంటకు కూలీల ఖర్చులు ఎక్కువ మరియు మార్కెట్ ధరలు మారుతుండడం వలన ఒక్కోసారి రైతులు ఇబ్బందులు పడతారని రైతులకు తెలిపారు. ఈ ఇబ్బందులను రైతులు గుర్తించి రానున్న కాలంలో పొగాకు సాగుచేయడం తగ్గించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ విస్తరణ శాఖాధికారి శ్రీనివాసరెడ్డి, గ్రామ వ్యవసాయ మరియు ఉద్యాన సహాయకులు శేఖర్, మహమ్మద్ నూర్, రైతులు పాల్గొన్నారు.

## మినీ గోకులం షెడ్ల నిర్మాణానికి భూమి పూజ



**గుడ్లూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**
టీడీపీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక పాడి రైతుల సంక్షేమాభివృద్ధి కోసం చర్యలు చేపట్టింది. మినీ గోకులం షెడ్ల మంజూరుకు శ్రీకారం చుట్టిందని ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు పేర్కొన్నారు. గుడ్లూరు మండలంలో గుడ్లూరు అమ్మవారిపాలెం, పూరేటిపల్లి ఆర్సీ గ్రామాల్లో భూమి పూజ నిర్వహించారు. గ్రామాల్లో పశుపోషణ, కోళ్ళు, గొర్రెలు, మేకలు పెంపకానికి మెరుగైన వసతి కల్పిస్తూ పెంపకందార్లను ప్రోత్సహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టింది. పశువుల నివాసానికి కొద్దిపాటి స్థలం ఉంటే మినీ గోకులం పేరిట షెడ్లు నిర్మించేందుకు శ్రీకారం చుట్టింది. ఇటీవల పశుసంవర్ధకశాఖ అధికారులు గోకులం ఎంపిక ప్రక్రియకు చర్యలు చేపట్టడంతో పశుపోషకుల్లో ఆనందం వ్యక్తమవుతోంది. గుడ్లూరు మండలానికి 21 గోకులం యూనిట్లు మంజూరు వచ్చినట్లు ఎంపీడీఓ వై.వెంకటేశ్వరరావు తెలిపారు.2పశువులు యూనిట్ విలువ రూ.1,15,000, రాయితీ రూ.1,03,500, రైతు వాటా రూ.11,500, 4 పశువులు యూనిట్ విలువ రూ.1,85,000, రాయితీ రూ.1,66,500, రైతు వాటా రూ.18,500, 6కన్నా ఎక్కువ ఉంటే యూనిట్ విలువ రూ.2,30,00, రాయితీ రూ.,2,07,00, రైతు వాటా రూ.23,000,20 గొర్రెలు యూనిట్ విలువ రూ.1,30,000, రాయితీ రూ.91,000,రైతువాటా రూ.39వేలు,50 గొర్రెలు,మేకలుయూనిట్ విలువ రూ.2,30,000, రాయితీ రూ.1,61,000, రైతు వాటా రూ.69వేలు, 100 కోళ్లు యూనిట్ విలువ రూ.87వేలు, రాయితీ రూ.60,900, రైతు వాటా రూ.26,100, 200 కోళ్లు, యూనిట్ విలువ రూ.1,32,000, రాయితీ రూ.92,400, రైతు వాటా రూ.39,600లు. ఈ కార్యక్రమంలో ఏపీవో ఎస్కే అబ్దుల్లా, ఈసీయు విజయ్ కుమార్, గుడ్లూరు సర్పంచ్ శంకర్, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్సీ,ఎస్టీ రుణాలు పంపిణీ కార్యక్రమం



**చిన్నగంజాం, నవంబర్ 4, ప్రభాతవార్త**
చిన్నగంజాం మండలం వెలుగు డీఆర్డీఏ ఆధ్వర్యంలో ఎస్సీ,ఎస్టీ రుణాలు పంపిణీ కార్యక్రమం సోమవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా చిన్నగంజాం మండల అధ్యక్షులు పొద వీరయ్య, మాజీ జడ్పీటీసీ యార్లగడ్డ లక్ష్మీ, పర్చూరు నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు సంధ్యా, చిన్నగంజాం గ్రామ సర్పంచ్ ఆత్మారావు, చింతగుంపల సర్పంచ్ నారాయణరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పొద వీరయ్య మాట్లాడుతూ ఎస్సీ,ఎస్టీలకు రూ.60లక్షలు సబ్ప్లాన్ రుణాలు ఇవ్వడం జరుగుతుందన్నారు. తీసుకున్న రుణాలు సక్రమంగా చెలిలనంచాలని, యూనిట్ ఏర్పాటు చేసుకొని జీవనోపాధిని పెంచుకోవాలని చెప్పారు. ఏపీవో సుబ్బారావు మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ బాపట్ల జిల్లాలోని చిన్నగంజాం మండలంలోనే అత్యధికంగా రూ.60లక్షలు వడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో కొత్తపాలెం ఎంపీటీసీ రాంబాబురెడ్డి, సంతరావూరు నాగరాజు, సీసీలు వెంకటస్వామి, శ్రీలక్ష్మీ, మాధవిలు, అధ్యక్షులు, వీఓఏలు, లబ్దిదారులు పాల్గొన్నారు.

# మాకు చెప్పేది ఎవరు.. అంతా మా ఇష్టం..!

- అధికారులు చూసి చూడనట్లుగా వెళ్లాల్సిందే
- నాయకులు మాకు అండగా ఉన్నారు
- ఇక్కడ అధికారులకు.. తొలగించే ధైర్యం ఉందా..?
- జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాలను పాటించని మండల అధికారులు
- కొండపోరంబోకు ఆక్రమణ - గాడుల తవ్వకాలు
- గ్రామ, మండల స్థాయి అధికారులతో నేను గాడులు పూడవను అంటూ నిర్లక్ష్య సమాధానం





**మద్దిపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**
మండల పరిధిలోని లింగంగుంట గ్రామానికి చెందిన వ్యక్తి ఎన్నారై అని చెప్పుకుంటూ.. గత కొంత కాలం నుంచి మండల పరిధిలోని గుండ్లకమ్మ ప్రాజెక్టుకు కుడి వైపు దూకుడు వాగు సమీపంలో కొంత భూమిని కొనుగోలు చేసి వెంకటేశ్వరపురం పరిధిలోనే శ్రీవెంకటేశ్వరస్వామి కొండ పోరంబోకును ఆక్రమణ చేసుకుని రిసార్ట్స్ ను నిర్మాణం చేపడుతున్నాడు.ఈ కట్టడాలకు సంబంధించి వ్యవసాయ భూమి నుంచి కమర్షియల్ ల్యాండ్గా కన్వర్షన్ చేయకుండానే పంచాయతీ అప్రూవల్ లేకుండానే అక్రమ కట్టడాలు నిర్మాణం చేపట్టడం జరిగింది. గత కొద్ది నెల కిందట దూకుడు వాగు ఆక్రమణకు గురైన వాగులోని మట్టిని తోడుతున్నట్లు దీని వలన మండల పరిధిలో ఉన్న దొడ్డవరం పంచాయతీ సంబంధించిన వాటర్ స్కీంకు నీటిని పంపించే విధానంలో ఆటంకం కలిగినట్లుగా ఆ గ్రామానికి చెందిన కొందరు జిల్లా కలెక్టర్కు గ్రీవెన్స్ నందు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. ఈ వాగు ఆక్రమణ జరిగినట్లు దినపత్రికల్లో రావడంతో జిల్లా సర్వేలు ద్వారా సర్వే నిర్వహించడం జరిగింది. అదే క్రమంలో గతంలో కూడా మండల, గ్రామ సర్వేయర్లు ఆక్రమణకు గురైన వాగు పోరంబోకును, కొండపోరంబోకును ఆక్రమణకు గురి కాలేదని తప్పుడు నివేదికలు మామూళ్ల ముసుగులో ఇచ్చినట్లు సమాచారం. ఆర్టిఐ ద్వారా కొందరు వ్యక్తులు అడిగినా కూడా గతంలో మండల గ్రామ సర్వే చేసిన నివేదిక సంబంధించిన విషయాలు కార్యాలయంలో అందుబాటులో లేదని గతంలో పని చేసిన డిప్యూటీ తహశీల్దార్ చెప్పడం విడ్డూరంగా ఉంది. జిల్లా సర్వేలు చేపట్టిన సర్వేయర్ నివేదికను కూడా ఇప్పటికి రెవెన్యూ అధికారులు బయట పెట్టలేదు. వెంకటేశ్వరస్వామి దేవస్థానం ఆవరణ సమీపంలో బ్రాహ్మణ, ఆర్యవైశ్య సత్రాలు నిర్వహణ చేయడం జరిగింది. ప్రాజెక్టు నిర్మాణం చేపట్టిన క్రమంలో ఆ రెండు అన్నదాన సత్రాలు ముప్పుకు గురి కావడంతో కొండపోరంబోకు అయినటువంటి ప్రభుత్వ భూమిని ప్రభుత్వం వారికి కొంత శాతం చెల్లించి ఆ భూమి నందు ఇరువురి అన్నదాన సత్రాలు ఏర్పాటు చేయడం జరిగింద. గత కొద్ది రోజుల కింద వాగు, కొండపోరంబోకు ఆక్రమణ చేసినటువంటి వ్యక్తి ఈ సత్రాల మధ్య ఉన్నటువంటి కొండపోరంబోకు తనకు గవర్నమెంట్ వారు పట్టాలు ఇచ్చి ఉన్నారని అంటున్నారు. ఎన్నారైకి గవర్నమెంట్ డీకే పట్టా ఇవ్వడం ఏమిటని మండలంలోని ప్రజలు గుసగుసలాడుతున్నారు. కొంత భూమిని ఆక్రమణ చేసుకునే క్రమంలో గేటును ఏర్పాటు చేయడం జరిగింది. ఈ విషయంపై గతంలో ఆర్యవైశ్య సంఘం నాయకులు,ఒంగోలులో జరిగిన గ్రీవెన్స్ నందు జిల్లా కలెక్టర్కు వినతిపత్రాన్ని అందజేయడం, తరువాత మద్దిపాడు తహశీల్దార్కు వినతిపత్రాన్ని అందజేయడం జరిగింది. జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు నెల రోజుల కిందట తహశీల్దార్ ఆక్రమణ ప్రదేశాన్ని గుర్తించి ఇక్కడ ఏ విధమైనటువంటి కట్టడాలు గాని, నిర్మాణాలు గాని చేయవద్దని తెలియపరిచిన ఆ వ్యక్తి నాకు అధికార పార్టీ అండగా ఉందంటూ ముఖ్యమంత్రి తెలుసు, మంత్రి తెలుసు, ఎమ్మెల్యే తెలుసు అంటూ బహిరంగంగా మాట్లాడుతూ ఎవరు ఈ విషయంలో కలుగజేసుకోవద్దు, నేను చూసుకుంటాను అంటూ అధికారులను భయబ్రాంతులకు గురి చేసే విధంగా ప్రవర్తించడం జరిగింది. ఈ క్రమంలో ఇటీవల కాలంలో తహశీల్దార్ సుజన్ కుమార్ ఆదేశాల మేరకు వీఆర్వో ఆక్రమణకు గురైనటువంటి ప్రదేశంలో ఇసుక, కాంక్రీటు, నలరాళ్లలను తొలగించబోతే ఎన్నారై ముసుగులో అధికారపార్టీ నాయకుడుగా ఉన్నటువంటి వ్యక్తి అధికారులను ఇష్టమొచ్చినట్లుగా మాట్లాడుతూ అసభ్యపదజాలంతో దూషించినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికార పార్టీ నాయకులు పార్టీ ముసుగులో పరువు పోయే విధంగా ప్రవర్తించేటువంటి వ్యక్తులకు బుద్ధి చెప్పి,పార్టీ పరువు పోకుండా చూసుకోవాల్సిన బాధ్యత నాయకులపై ఉందని అదే క్రమంలో జిల్లా, మండల స్థాయి అధికారులు స్పందించి ఆక్రమణకు గురైనటువంటి వాగు, కొండ పోరంబోకు భూమిని కాపాడే క్రమంలో ఉద్యోగ ధర్మాన్ని నిర్వహిస్తారా లేదా కంచె చేను మేస్తే కాసేవారు ఎవరన్నట్లు వారు వ్యవహారిస్తారో వారి విధేయతకు వదిలేయాలని మండలంలోని ప్రజలు కోరుకుంటున్నారు.

## అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలు ప్రారంభం



**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**
సంతనూతలపాడులోని త్రిపురాంతక స్వామి ఆలయంలో సోమవారం నాడు దాతల ఆధ్వర్యంలో అయ్యప్పస్వాములుఅన్నదాన వేడుకలు ప్రారంభమైనవి. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో సంతనూతలపాడు గ్రామస్తులు తన్నీరు మోహన్రావు, ఎం.రామారావు, కే.నాగాంజనేయులు, ఉపసర్పంచ్ ఇన్నమూరి వెంకటసుబ్బయ్య తదితరులు పర్యవేక్షణలో దాతల ఆధ్వర్యంలో అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలను ప్రారంభించారు. డాక్టర్ కొత్తపల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గత 21 సంవత్సరాల నుండి దాతలు సహకారంతో అయ్యప్ప తదితర స్వాముల మాలలు ధరించిన భక్తులకు ప్రతి ఏటా కార్తీక మాసంలో అన్నదాన వేడుకలను నిర్వహిస్తున్నారు. 41 రోజులు పాటు అయ్యప్ప స్వాముల అన్నదాన వేడుకలకు సంతనూతలపాడు వడ్డెర పాలెంకు చెందిన తన్నీరు ఏడుకొండలు అలియాస్ చింతనిప్పు,పెరుగుదాతగా, 41 రోజులుపాటు కూరగాయాలుదాతగా సంతనూతలపాడుకు చెందిన గుంజి తిరుపాల్ వ్యవహారిస్తున్నారు. సోమవారం నాడు అయ్యప్ప, శివ, భవాని, శ్రీ వెంకటేశ్వరస్వామి, మాలలు ధరించిన సుమారు 100 మంది భక్తులు అన్నదాన వేడుకల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సంతనూతలపాడు జడ్పీటీసీ దుంపా రమణమ్మ, వైస్ ఎంపీపీ తన్నీరు రాగమ్మ, సంతనూతలపాడుసర్పంచ్ దర్శినాగమణి,రుద్రవరం సర్పంచ్ ఓ.బలరామిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న ఒంగోలులో జరిగే ఎమ్మార్పీఎస్ నేత మందకృష్ణ మాదిగ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి



**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**
చీమకుర్తి మండలంలో క్రిస్టియన్పాలెం కమిటీ హాల్లో సమావేశంలో ప్రెస్ మీట్ ఏర్పాటు చేయడం జరిగింది. మాదిగ జాతి లక్ష్యం ఎస్సీ వర్గీకరణ గత 30 సంవత్సరాలుగా అలుపెరగని పోరాటం చేసి ఆగష్టు ఒకటిన ఎస్సీ వర్గీకరణ సుప్రీంకోర్టు ద్వారా సాధించుకున్న సందర్భంగా నవంబర్ 11వ తేదీన మహాజన నేత మందకృష్ణ మాదిగ ఒంగోలు వస్తున్న సందర్భంగా చీమకుర్తి మండల ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎంఈఎఫ్, వీహెచ్పీఎస్, అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, ప్రజా స్వామ్యవాదులు, అభిమానులు, ఛలో ఒంగోలులో జరిగే సభకు తరలివచ్చి జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జాతీయ నాయకుడు బొంత ఏసుదాసు మాదిగ, ప్రకాశం జిల్లా నాయకులు కోటేశ్వరరావు మాదిగ, నాగేశ్వరరావు మాదిగ పత్రికను ఆవిష్కరణ చేశారు. అందరూ ఈ సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. చీమకుర్తి మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు జడ విజయ కుమార్ మాదిగ మాట్లాడుతూ మన చీమకుర్తి మండలం నుండి అన్ని గ్రామాల్లోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు, నాయకులు వెళ్లి ఒంగోలులో జరిగే ఎమ్మార్పీఎస్ ర్యాలీ, సభను జయప్రదం చేయాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ కార్యదర్శి బుట్టి సాల్మన్, తాతపూడి కొండయ్య, పాటిబండ్ల వంశీ, అత్యాల దావీదు, పాలెపోగు ఠాగూర్, చిరంజీవి, ఇంజపల్లి యోహాను, జక్రయ్య, కర్ణ ప్రసాద్, పాటిబండ్ల బిక్షాలు, బీరుదల లింగయ్య, కోటేశ్వరరావు, కర్ణ ప్రేమ్ కుమార్, సుగుణరావు, ఏసుదాసు, చిట్టిబాబు, పాటిబండ్ల చరణ్, ఎజ్రా, దావీదు, కర్ణ సామ్యేలు, పునీరు అదియ్య, అట్లూరి చింటూ, ప్రేమనాధం పాల్గొన్నారు.

## పంటల భీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోండి

- మండల వ్యవసాయాధికారి కేవీ రమణ



**హనుమంతునిపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**
రబీ సీజన్లో పండించే ముఖ్య పంటలు వరి, మొక్కజొన్న, మినుములు, శనగలు, ఎండు మిరప, జొన్న మొదలైన పంటలకు ప్రభుత్వం అందిస్తున్న పంటల భీమా పథకాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని మండల వ్యవసాయాధికారి కేవీ రమణ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రబీ సీజన్లో పండించే ప్రధాన పంటలైన వరి, మొక్కజొన్న, మినుములు, శనగలు, ఎండు మిరప, జొన్న మొదలైన పంటలకు తప్పనిసరిగా క్రాఫ్ ఇన్సూరెన్స్ చేయించుకోవాలని మొక్కజొన్న ఎకరానికి 105 రూపాయలని మినుము పంటకు ఎకరాకు రూ.103, శనగ పంటలకు ఎకరానికి రూ.368లని, ఎండుమిరప పంటకు ఎకరానికి రూ.525 రూపాయలని, జొన్న పంటకు ఎకరానికి రూ.60లని, ఇవి డిసెంబర్ నెల 15వ తేదీ లోపు చెల్లించాలని, అలాగే వరికి ఎకరాకి రూ.215లని ఇవి డిసెంబర్ నెల 31వ తేదీ లోపు చెల్లించాలని ఈ మొత్తాన్ని మీసేవ కేంద్రాల్లో చెల్లించి మీ పంటలను భీమా చేయించుకోవాలని తద్వారా ప్రకృతి వైపరీత్యాలు వలన వచ్చే నష్టాల్లో రైతు ఆర్థికంగా నష్టపోకుండా పంటల భీమా ద్వారా వచ్చే ఫలితాలను పొందాలని ఆయన మండలంలో గల రైతులను కోరారు.

# రీ సర్వే రెవెన్యూ గ్రామ సభలకు 45 అర్జీలు

**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



సంతనూతలపాడు మండలం రుద్రవరం, లక్ష్మీపురం గ్రామాల్లో సోమవారం జరిగిన రీ సర్వే రెవెన్యూ గ్రామ సభలకు రైతుల నుండి 45 అర్జీలు దాఖలు అయ్యాయి. జాయింట్ ఎల్పిఎంకు సంబంధించి అధికంగా రైతుల నుండి దరఖాస్తులు వచ్చాయి. 45 రోజుల్లో రైతులకు సంబంధించిన అర్జీలను పరిష్కరించనున్నట్లు సంతనూతలపాడు తహశీల్దార్ వేమూరి ఆదిలక్ష్మి పేర్కొన్నారు. రుద్రవరం గ్రామంలో జరిగిన గ్రామ సభను గ్రామాభివృద్ధి నాయకులు కూకట్ల శరత్‌బాబు పర్యవేక్షించారు. రుద్రవరం, లక్ష్మీపురం గ్రామాల్లో జరిగిన గ్రామ సభల్లో డిప్యూటీ తహశీల్దార్ ఎన్.మాబు సుభాని, ఆర్‌ఐ రామ్ తేజ, వీఆర్వో ఎం.శ్రీనివాసులు, గ్రామ సర్వేయర్ మాధవరావు, లక్ష్మీపురం సర్పంచ్ ఎం.రామానాయుడు, గ్రామాల నాయకులు మన్నం సుబ్బారావు, ఎస్.హరినాథ్, జి.ఆదిశేషు, వి.వెంకటేశ్వర్లు, టి.శేషారావు, కే.శేషయ్య, జి.వెంకటరావు పలువురు రైతులు పాల్గొన్నారు. సోమవారం నాటికి రీ సర్వే రెవెన్యూ గ్రామ సభలు సంతనూతలపాడు మండలంలో ముగిశాయి.

## వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ప్రధాన కార్యదర్శిగా వెంకటేష్ ఏకగ్రీవ ఎన్నిక

**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



అగ్రికల్చర్ డిప్లమో గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఎన్నికలను ఏకగ్రీవంగా జరపడం జరిగింది. ఈ ఎన్నికల సమావేశం పొదిలి పట్టణంలోని వీరిశెట్టి జూనియర్ మహిళా కాలేజీ నందు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ ఎన్నికలలో సంతనూతలపాడు మండలంలో పిడతల గుడిపాడు రైతు సేవా కేంద్రంలో పని చేయుచున్న గ్రామ వ్యవసాయ సహాయకులు చింత గింజల వెంకటేష్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ప్రధాన కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. మైనంపాడు రైతు సేవా కేంద్రంలో పని చేయుచున్న గ్రామ వ్యవసాయ సహాయకులు తన్నీరు చిరంజీవి, ఉమ్మడి ప్రకాశం జిల్లా ఈసీ మెంబర్‌గా ఎన్నికయ్యారు. పి.తక్కెళ్ళపాడు రైతు సేవా కేంద్రంలో పనిచేయుచున్న గ్రామ వ్యవసాయ సహాయకులు షేక్ అబ్దుల్ ఉమ్మడి ప్రకాశం జిల్లా ఈసీ మెంబరుగా ఎన్నికయ్యారు. సంఘ నాయకులు ఎన్నికైన నూతన కమిటీని ఘనంగా సత్కరించి అభినందించారు.

## జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రామ్ నారాయణరెడ్డిని సత్కరించిన టీడీపీ నేతలు

**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఒంగోలులోని ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులరెడ్డి కార్యాలయంలో సోమవారం నాడు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని మర్యాద పూర్వకంగా సంతనూతలపాడు నియోజకవర్గ టీడీపీనేతలుమర్యాదపూర్వకంగా కలిసి సత్కరించారు. సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు, రాష్ట్ర టూరిజం శాఖ చైర్మన్ నూకసాని బాలాజీ తదితరులు జిల్లా ఇన్‌ఛార్జ్ మంత్రి ఆనం రామనారాయణరెడ్డిని కలిసిన వారిలో ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారిని ఆశీర్వదించిన టీడీపీ నేతలు, జర్నలిస్టులు

**సంతనూతలపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



సంతనూతలపాడు గ్రామానికి చెందిన ఒంగోలు విశాలాంధ్ర రిపోర్టర్ గంగినేని నాగేశ్వరరావు కుమార్తె గంగినేని జాస్మి వెంకట సాయి పుష్పాలంకరణ వేడుకల కార్యక్రమానికి టీడీపీ నాయకులు, విశాలాంధ్ర బ్యూరో అలుగుల సురేష్ హాజరై అక్షింతలు వేసి ఆశీర్వదించారు. వారిలో సీపీఐ నాయకులు కరువాది సుబ్బారావు, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి అడకా స్వాములు, బాపట్ల పార్లమెంట్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ రావులపల్లి సురేష్, సుబ్బారావు విలేకర్లు కొంపల్లి వీరభద్రరావు, గుంటూరు శేషారావు, నల్లగట్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు. సంతనూతలపాడులో ఆవుల వారి బజార్ నందు జర్నలిస్టు గంగినేని నాగేశ్వరరావు కుమార్తె జాస్మి వెంకట సాయి ఓనీల వేడుకల్లో రాష్ట్ర టీడీపీ కార్యదర్శి అడకా స్వాములు సంతనూతలపాడు మండల టీడీపీ అధ్యక్షులు మద్దినేని హరిబాబు, మండల టీడీపీ బీసీ సెల్ అధ్యక్షులు రావులపల్లి వెంకట సురేష్‌బాబు, టీడీపీ నాయకులు నల్లగట్ల సుబ్బారావు, సీపీఐ నాయకులు కరువాది సుబ్బారావు తదితరులు చిన్నారిని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు గుంటూరు శేషారావు, కే.వీరభద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## హనుమంతపురం పంచాయతీలో టీడీపీ సభ్యత్వ నమోదు

**హనుమంతునిపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ఆదేశాల మేరకు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో మండల పరిధిలోని హనుమంతుపురం గ్రామంలో గ్రామ పంచాయతీ కమిటీ అధ్యక్షులు నాగిరి కొటయ్యతో శెట్టి మురళి కలిసి టీడీపీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు నూతన, రెన్యువల్ సభ్యత్వాలు చేశారు. అంతే కాకుండా టీడీపీ సభ్యత్వం నమోదు చేసుకోవడం వల్ల కలిగే ప్రయోజనం, ప్రమాద బీమా వర్తింపుపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు యూనిఫారంలపై కుట్టు శిక్షణ ప్రారంభం

**మార్కాపురం, నవంబర్ 4, ప్రభాతవార్త**



రోటరీ క్లబ్ మార్కాపురం వారి సహకారంతో స్థానిక అమ్మ ఆశ్రమంలో స్కూల్ యూనిఫారంలపై మహిళలకు 20 రోజుల కుట్టు శిక్షణ శిబిరాన్ని మార్కాపురం మండల టైలర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పఠాన్ ఖాదర్ వలి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టైలరింగ్ చేసే వృత్తిదారులు తగ్గుతున్నారని, ఈ సమయంలో మహిళలు ఈ శిక్షణ పొందడం వల్ల గవర్నమెంట్ స్కూల్ ప్రైవేటు కాన్వెంట్ యూనిఫారాలు కుట్టడం ద్వారా మీ ఆదాయ పరిస్థితులు మెరుగుపరుచుకోవచ్చని స్కూల్ యాజమాన్యంతో మాట్లాడి యూనిఫారాలు మీకు ఇప్పించుట్టుగా నా వంతు సహాయం చేస్తానని, మీరు భాగా శిక్షణ పొంది అభివృద్ధి పథంలో పయనించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఖాదర్‌వలికి, ఈ కార్యక్రమానికి సహాయం అందిస్తున్న రోటరీ క్లబ్ వారికి ఆశ్రమ అధ్యక్షులు గుంటుపల్లి చందు ధన్యవాదాలు తెలియజేశారు. ఈ శిక్షణ కార్యక్రమానికి 20 మంది మహిళలు హాజరయ్యారు.

# నేడు ఉదయం విద్యుత్ నిలిపివేత

**రాచర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త**



నేడు ఉదయం 6.30గంటల నుండి 8.30 గంటల వరకు మండలంలోని అనుములవీడు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని రాచర్ల, అనుములవీడు, ఆకవీడు, జెపి చెరువు గ్రామాల పరిధిలోని విద్యుత్ సబ్‌స్టేషన్లలో విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని రాచర్ల విద్యుత్ శాఖ ఏఈ కె బాలగురవయ్య సోమవారం తెలిపారు. సబ్‌స్టేషన్‌లో 133కెవి లైన్స్ సంబంధించి మరమ్మతుల కారణంగా నేడు మంగళవారం ఉదయం 6.30 నుండి 8.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని కాబట్టి ప్రజలు సహకరించాలని ఆయన కోరారు.

# ఉచిత వైద్యశిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**– ఎమ్మెల్యే సోదరుడు కృష్ణకిశోర్ రెడ్డి**

**కంభం రూరల్, నవంబర్ 4, ప్రభాతవార్త**



గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు మెరుగైన వైద్యసేవలందించాలనే ఉద్దేశ్యంతో ఏర్పాటు చేసిన ఉచిత వైద్యశిబిరాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని గిద్దలూరు శాసనసభ్యులు ముత్తుముల అశోక్‌రెడ్డి సోదరుడు ముత్తుముల కృష్ణకిశోర్ రెడ్డి అన్నారు. సోమవారం కంభం మండలంలోని చిన్నకంభం గ్రామంలో టిడిపి యువనాయకులు జలపాటి వెంకట లోకేష్ ఆధ్వర్యంలో నంద్యాల శాంతిరామ్ వైద్యశాల వైద్యులు ఏర్పాటు చేసిన వైద్యశిబిరాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్యశిబిరంలో వృద్ధులకు ఉచితంగా షుగర్, కంటి పరీక్షలు నిర్వహించి ఉచితంగా కళ్ళజోడులను అందజేశారు. కంటిలో శుక్లాలు, పొరలు ఉన్న వారికి నంద్యాల శాంతిరామ్ వైద్యశాలలో ఉచితంగా ఆపరేషన్ చేయడం జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షులు తోట వెంకట శ్రీనివాసరావు, గ్రామ పార్టీ అధ్యక్షులు అలవాల ప్రసాద్, మండల నాయకులు, స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# అంకిత పొదుపు గ్రూపు మూసివేత అక్రమమే

**– బాధ్యులపై చర్యలకు ఉన్నతాధికారులకు సిఫారసు చేస్తాం**


**– స్త్రీనిధి ఆసరా అధిక వడ్డీల్లో పలు అక్రమాలు బయటపడ్డాయి**


**మిగిలిన వాటిపై విచారణ జరుపుతున్నాం : వెలుగు ఏపిఎం రమేష్ బాబు**

**రాచర్ల, నవంబర్ 4, ప్రభాతవార్త**







మండలంలోని అనుముల వీడు గ్రామంలో అంకిత పొదుపు గ్రూప్ మూసివేసిన విధానం అక్రమమేనని అక్రమానికి పాల్పడ్డ వివోఏ దండు భాగ్యలక్ష్మిని విధుల నుంచి తొలగించామని ఆమెకు సహకరించి తన బాధ్యత మరచి ఈ అక్రమంలో పాలు పంచుకున్న వెలుగు కార్యాలయం సిసి షేక్ నాయబ్ రసూల్‌కు మెమో జారీ చేశామని వెలుగు ఏపిఎం రమేష్ బాబు తెలిపారు. స్త్రీనిధి ఆసరా అధిక వడ్డీల్లో అక్రమాలు జరిగినట్లు విచారణలో బయటపడ్డాయని ప్రస్తుతం కొన్ని గ్రూపుల్లో మాత్రమే విచారించామని విచారణ చేయవలసిన గ్రూపులు కూడా ఉన్నాయని ఆ గ్రూపుల్లో కూడా పూర్తిస్థాయిలో విచారణ జరపాల్సి ఉందని అన్నారు. ఇక అంకిత గ్రూపు విషయానికి వస్తే మొదటి లీడర్ టి స్నేహలత రెండవ లీడర్ పి శారదగా గ్రూపు పరిగణలో ఉందని అయితే ఈ గ్రూపు ఇద్దరి సభ్యులతోనే కొనసాగుతూ అంతో ఇంతోపొదుపు కట్టుకుంటూ వస్తూ మధ్యలో ఆగిపోయిందన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం ఈ గ్రూపుకు రూ.27వేల పైచిలుకు పసుపు కుంకుమ కింత నిధులు ఆ గ్రూపుకు జమ చేసిందని ప్రస్తుతం పసుపు కుంకుమ డబ్బులు గ్రూపులో సభ్యులు కట్టుకున్న అంతో ఇంతో సొమ్ము వాటికి సంబంధించి వచ్చిన వడ్డీ అంతా కలిపి రూ.53వేలు గ్రూపులో నిలువ ఉన్నాయని తెలిపారు. ఈ విషయం గ్రూపు సభ్యులకు కానీ, గ్రూపులీడర్లకు కూడా తెలియదన్నారు. అయితే భాగ్యలక్ష్మి ఈ గ్రూపును క్లోజ్ చేయాలని లేకపోతే అందులో ఉన్న డబ్బులు వెనక్కి వెళ్తాయని మేనేజర్ చెప్పాడని వెలుగు సిసి షేక్ నాయబ్ రసూల్‌కు చెప్పి అత్యవసరంగా తీర్మానం చేసి దానిపై సంతకాలు పెట్టి ఆ తీర్మానాన్ని బ్యాంకు మేనేజర్‌కు చూపించి అందులోని రూ.53వేల నగదు డ్రా చేయించారు. ఈ విషయంపై సోషల్ మీడియా దినపత్రికల్లో వార్తలు ప్రచురితం కావడంతో తమ క్లస్టర్ ఏసి లక్ష్మీరెడ్డి ప్రాథమిక విచారణ జరిపారని తెలిపారు. వివోఏ భాగ్యలక్ష్మి మొదటి లీడర్ లేకుండా గ్రూపు సభ్యులు లేకుండా డ్రా చేయించడం చట్టరిత్యా నేరం కావడంతో ఆమెను గ్రూపు సభ్యుల తీర్మాణంతో విధుల నుండి తొలగించామని అదేవిధంగా బాధ్యతగల వృత్తిలో ఉంటూ కనీసం విచారించుకోకుండా తీర్మానంపై సంతకం చేసిన వెలుగు కార్యాలయ సిసి షేక్ నాయబ్ రసూల్‌కు మెమో ఇవ్వడం జరిగిందని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు అతనిపై త్వరలో తదుపరి చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు. మొత్తానికి అంకిత గ్రూపు క్లోజ్ విషయంలో ఆసరా అధిక వడ్డీ స్త్రీ నిధి తదితర విషయాల్లో కూడా అక్రమాలు జరిగినట్లు తేలిందని తదుపరి చట్టరిత్యా చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

# రసూల్‌రెడ్డి మృతి పార్టీకి తీరని లోటు

**– దద్దాల నారాయణ**

**సీఎస్‌పురం, నవంబర్ 4, ప్రభాతవార్త**



వైసీపీ సీనియర్ నాయకుడు మాజీ సింగిల్ విండో అధ్యక్షుడు గోను రసూల్‌రెడ్డి మృతి పార్టీకి తీరనిలోటని వైసీపీ కనిగిరి నియోజక వర్గ ఇన్‌ఛార్జ్ దద్దాలనారాయణయాదవ్ అన్నారు. గోను రసూల్‌రెడ్డి నిస్వార్ధ రాజకీయాలు చేస్తూ కనిగిరి తాలూకా ప్రజలందరికి సుపరిచితుడు. గోను రసూల్ రెడ్డి సోమవారం మధ్యాహ్నం అనారోగ్యంతో మృతి చెందడం జరిగింది. ఈ నేపథ్యంలో గోను రసూల్‌రెడ్డి మృతదేహానికి దద్దాల నారాయణయాదవ్ నివాళులర్పించి కుటుంబ సభ్యులకు సంతాపం తెలియజేశారు. మృతునికి నివాళులర్పించిన వారిలో వైసీపీ మండల అధ్యక్షుడు భువనగిరి వెంకటయ్య, వైసీపీ నాయకులు షేక్ బుజ్జి, మిరియం వెంకటేశ్వర్లు, ఏడుకొండలురెడ్డి తదితరులు ఉన్నారు.

## రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలి

**కొనకనమిట్ల, నవంబర్ 4, ప్రభాతవార్త**



రైతులకు పెట్టుబడి సాయం రూ.20వేలు అందించాలని వెలుగొండ ప్రాజెక్టు పనులు పూర్తి చేయాలని కోరుతూ కొనకనమిట్ల సచివాలయంలో పంచాయతీ కార్యదర్శి శ్రీనివాసరావుకు సోమవారం ఏపీ రైతు సంఘంఆధ్వర్యంలో వినతిపత్రం అంద జేశారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, ఫసల్ భీమా ప్రీమియం సొమ్మును ప్రభుత్వమే చెల్లించాలని పేర్కొన్నారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో ఏపీ రైతు సంఘం కార్యదర్శి పీవీ కొండయ్య, ఎస్.వెంకటేశ్వర్లు, సీపీఐ కార్యదర్శి కే.కోటేశ్వరరావు, నాయకులు సీహెచ్ సిద్దయ్య, వెంకట్‌రెడ్డి, బి.మాలకొండయ్య, కిష్టయ్య, బి.గురవయ్య, ఎస్.వెలుగొండరెడ్డి పాల్గొన్నారు.

# స్వర్గీయ కోడెల శివప్రసాదరావు విగ్రహ ప్రతిష్ట

**– పల్నాడు జిల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్**

**– పార్టీకి నష్టం కలిగించేలా వ్యవహరించేవారిపై చర్యలు తప్పవని హెచ్చరిక**

**అద్దంకి రూరల్ ,నవంబరు 4, ప్రభాతవార్త**



పల్నాడు జిల్లా కేంద్రమైన నరసరావుపేట లో స్వర్గీయ మాజీ సభాపతి డాక్టర్ కోడెల శివప్రసాదరావు విగ్రహ ఆవిష్కరణ ను టీడీపీ ప్రతిష్మాకంగా అధికారికంగా అన్ని లనుమతులతో జరుగుతుందని రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి మరియు పల్నాడు జల్లా ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ అన్నారు. నరసరావుపేటలో కోడెల విగ్రహ ఆవిష్కరణపై జరుగుతున్న వివాదాస్పద చర్యలపై ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి రవికుమార్ తీవ్రంగా స్పందించారు.కోడెల విగ్రహ ఆవిష్కరణ విషయంలో ఎటువంటి రాజకీయాలకూ తావులేదన్నారు. పార్టీలోని కొందరు పార్టీకి నష్టం కలిగించే చర్యలకు పాల్పడుతున్నట్లు తన దృష్టికి వచ్చిందని అలాంటి వారిని ఉపేక్షించే ప్రసక్తేలేదన్నారు. పార్టీకి నష్టం కలిగించేవారు ఎవరైనా క్రమశిక్షణా చర్యలు తప్పవన్నారు. స్వర్గీయ కోడెల టీడీపీకి చేసిన సేవలు అమూల్యమన్నారు. అటువంటి కోడెల అంటే పార్టీకి అపారమైన గౌరవం ఉందన్నారు. అటువంటి కోడెల విగ్రహ ఆవిష్కరణ దొంగచాటుగా జరపాల్సి న అంవసరం లేదన్నారు. ఈ విషయంలో కోడెలవిగ్రహన్ని పార్టీ అధికారికంగా అన్ని అనుమతులతో పార్టీ పెద్దలసమక్షంలో జరుగుతుందన్నారు. దీనిపై కోడెల అభిమానులు సంయమనంపాటించిపార్టీప్రతిష్టకు నష్టంవాటవిల్లకుండా ఐఖ్యతగామొలగాలనిరవికుమార్ సూచించారు.,

## ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలి

**– రాష్ట్ర విద్యుత్ శాఖా మంత్రి గొట్టిపాటి**

**– పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లా టీడీపీ నేతలతో టెలీకాన్ఫరెన్స్‌లో రెండుజిల్లాల ఇన్‌చార్జి మంత్రి గొట్టిపాటి పిలుపు**

**అద్దంకి రూరల్, నవంబరు 4, ప్రభాతవార్త**



త్వరలో జరుగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులైన ఆలపాటి రాజేంద్రప్రసాద్, పేరాబత్తుల రాజశేఖర్‌ల విజయానికి కూటమి పార్టీల క్యాడర్ సమిష్టి కృషిచేయాలని పల్నాడు, పశ్చిమగోదావరి జిల్లాల ఇన్‌చార్జి మంత్రి మరియు రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ పిలుపునిచ్చారు. రెండు జిల్లాల టీడపీ, జనసేన బీజేపీ కూటమి నేతలు, కార్యకర్తలతో సోమవారం టెలీకాన్ఫరెన్స్ నిర్వహించిన గొట్టిపాటి వారికి పలు సూచనలు చేశారు. పట్టభద్రుల ఓటునమోదుకు ఈనెల 6వ తేదీతో గడువు ముగుస్తున్నందున నూరుశాతం కూటమి అభిమానుల ఓట్లు నమోదు చేసుకునే విధంగా కార్యకర్తలు నేతలు చర్యలు తీసుకోవాలన్నారు., ఓటు నమోదులో ఏమైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని గొట్టిపాటి పిలపునిచ్చారు. ఎన్నికల విషయంలో ప్రతి నేత, కార్యకర్తా అప్రమత్తంగా వ్యవహరించాలని గొట్టిపాటి రవికుమార్ సూచించారు.

# శివాలయాల్లో పోటెత్తిన భక్తజనం

**– కార్తీక మాస పూజల్లో మహిళలు**

**కొనకనమిట్ల, నవంబర్ 4, ప్రభాతవార్త**

మండలంలోని ఎదురాళ్లపాడు సంగమేశ్వర, కొనకనమిట్ల రామలింగేశ్వర పెద్దారికట్ల రాజ నగరేశ్వరస్వామి ఆలయాల్లో కార్తీక మాసం సందర్భంగా సోమవారం తెల్లవారుజాము నుంచి భక్తులతో ఆలయాలు కిటకిటలాడాయి. అయ్యప్ప దీక్ష పరులతో పాటు, మహిళలు పెద్ద సంఖ్యలో స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్తీక దీపాలు వెలిగించి ప్రత్యేక పూజలు చేశారు. విశేషంగా స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. భక్తులు స్వామివారికి ఉదయం నుంచి ప్రత్యేక అభిషేకాలతో పాటు విశేష పూజలు అర్చకులు నిర్వహించారు.

# కార్తీకమాస తొలి సోమవారం

**– భక్త జనసంద్రంగా బాలకోటేశ్వరాలయం**

**చిన్నగంజాం, నవంబర్ 4, ప్రభాతవార్త**



భక్తులు పరమపవిత్రంగా భావించే కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా మండలంలోని కొత్తపాలెం నందు వేంచేసిన శ్రీ బాలకోటేశ్వరాలయంకి భక్తులు పోటెత్తారు. కార్తీక మాసం తొలి సోమవారంను పురష్కరించుకుని వేలాది మంది భక్తులు, మహిళలు తెల్లవాఉజాము నుంచే పార్వతి సమేత శ్రీ బాలకోటేశ్వర స్వామిని దర్శించుకుని రుద్రాభిషేకాలు, మహా రుద్రాభిషేకాలు,బిల్వార్చనలు,ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నారు .అలాగే తెల్లవారుజాము, సాయం సమయంలో మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని ఆలయ ప్రాంగణంలో ఉసిరిచెట్టు వద్ద మహిళలు పెద్ద ఎత్తున కార్తీక దీపారాధనలు చేశారు. దీపాలను వెలిగించిన తర్వాత మహిళలు, భక్తులు బాలకోటేశ్వర స్వామిని, 101 శివలింగాలను దర్శించుకున్నారు. శ్రీ బాలకోటేశ్వర ఆలయ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో ఆలయాన్ని ప్రత్యేక పూలతో రంగు రంగుల విద్యుత్ దీపాలతో అందంగా అలంకరించారు.కార్తీక మాసం తొలిసోమవారం కావడంతో ఆలయానికి అధిక సంఖ్యలో భక్తులు, మహిళలు, అయ్యప్పలు రావడంతో ఆలయ పరిసరాలు భక్తుల శివనామస్మరణతో మార్మోగాయి.ఆలయ కమిటీ భక్తులకుఎలాంటి ఇబ్బందులు లేకుండాఏర్పాట్లు చేసింది.

# గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలి

**– ఈవోఆర్డీ శ్రీదేవి**

**కొనకనమిట్ల, నవంబర్ 4, ప్రభాతవార్త**



గ్రామాల్లో పారిశుధ్య కార్యక్రమాలు చేపట్టాలని, క్లాప్ మిత్రాలకు జీతాలు చెల్లించాలని ఈవోఆర్డి శ్రీదేవి కోరారు. సోమవారం స్థానిక మండల పరిషత్ హాల్‌లో పంచాయతీ సర్పంచ్‌లు, కార్యదర్శులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లా పంచాయతీ అధికారి ఆదేశాల మేరకు సమావేశం నిర్వహించడం జరిగిందన్నారు. సీసీ చార్జెస్, గ్రామంలో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాలని, పనులు చేసిన వాటికి పేమెంట్స్ చేయాలని ఆదేశించారు. ఈ సమావేశంలో సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

## బైరవకోనలో పూజలు చేసిన దద్దాల నారాయణ దంపతులు

**సీఎస్‌పురం, నవంబర్ 4, ప్రభాతవార్త**



కార్తీక మాసం తొలి సోమవారం సందర్భంగా ప్రముఖ పర్యాటక శైవ క్షేత్రమైన బైరవకోనలో కనిగిరి వైసీపీ ఇన్‌ఛార్జ్ దద్దాల నారాయణ యాదవ్–దద్దాల మంజుభార్గవి దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. జలపాతం వీక్షించిన అనంతరం శ్రీత్రిముఖ దుర్గాంబ అమ్మవారు, కాలబైరవేశ్వర స్వామి, నగరేశ్వరస్వామిలను దర్శించుకుని పూజలు చేశారు. కనిగిరి నియోజకవర్గం ప్రజలు సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో ఉండాలని అభిషేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు వేద ఆశీర్వచనం చేసి తీర్ధ ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సింగిల్ విండో డైరక్టర్ పోలు జయరామిరెడ్డి, నాగిరెడ్డిపల్లి సర్పంచ్ సైకం స్వర్ణ ఏడుకొండలురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బైరవకోనలో మొదలైన కార్తీకమాసం సందడి





**సీఎస్‌పురం, నవంబర్ 4, ప్రభాతవార్త**

ప్రముఖ పర్యాటక శైవక్షేత్రం బైరవకోనలో కార్తీక మాసం సందడి మొదలైంది. కార్తీక మాసం సందర్భంగా నెల రోజుల పాటు భక్తులు అధిక సంఖ్యలో బైరవకోనలో భక్తులు పూజలు చేస్తుంటారు. కార్తీక మాసంలోని మొదటి సోమవారం కావడంతో ప్రకాశం, నెల్లూరు జిల్లాలకు చెందిన పలువురు భక్తులు బైరవకోనను సందర్శించి, తెలపాతం వద్ద స్నానాలు చేసి, ఆలయ ప్రాంగణంలో కార్తీక దీపాలు వెలిగించి త్రిముఖ దుర్గాదేవి, భర్గులేశ్వర, నగరేశ్వర, కాలబైరవ ఆలయాల్లో పూజలు చేశారు. బైరవకోనలో కార్తీక దీపం బైరవకోనలో కార్తీక దీపాలు బైరవకోనలో పూజలు చేసిన నారాయణరెడ్డి సోదరులు, వైసీపీ నాయకులు ముత్యాల నారాయణరెడ్డి, ముత్యాల రమణారెడ్డి సోదరులు సోమవారం బైరవకోనలో పూజలలో పాల్గొన్నారు. ఆలయ కార్యనిర్వహణాధికారి వంశీకృష్ణారెడ్డి, ఆలయ బాధ్యతలను పర్యవేక్షిస్తున్న టీడీపీ నాయకులు ముప్పాళ్ల శ్యామ్ సుందర్‌రాజులు భక్తులకు వసతి సౌకర్యాలను కల్పించార. ఆలయ పూజారులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## ప్రత్యామ్నాయ పంటల సాగుపై అవగాహన కార్యక్రమం

**కొండపి, నవంబర్ 4, ప్రభాతవార్త**



కొండపి మండలంలోని మూగచింతల, నెన్నూరుపాడు, పెరిదేపి గ్రామాల్లో పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటల సాగు చేయుటపై అవగాహన కార్యక్రమంను కొండపి మండల వ్యవసాయాధికారి డి.విజయ్ కుమార్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వ్యవసాయాధికారి మాట్లాడుతూ పొగాకు పంటను కొండపి మండలం నందు ఎక్కువ మొత్తంలో అధిక పెట్టుబడితో సాగు చేస్తున్నారన్నారు. పొగాకు కొనుగోలు సమయంలో ధరలు తగ్గిన రైతులకు నష్టం వాటిల్లుతుందని, తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయం వచ్చే ప్రత్యామ్నాయ పంటలు అయిన శనగ, మినుము, కంది, బొబ్బర్లు లాంటి పంటలు సాగు చేసుకోవాలని తెలియజేశారు. ప్రస్తుతం శనగ పంట వేసే రైతులు తప్పనిసరిగా విత్తన శుద్ధి చేసుకోవాలని, ప్రతి కిలో విత్తనానికి శిలీంద్ర నాశిని టేబ్యుకొనజోల్(రేగ్జిల్) 1.5 గ్రాములు విత్తనాన్నికి పట్టించి విత్తుకోవడం వలన వేరుకుళ్ళు, ఎండు తెగులు ఆశించకుండా చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు కే.వెంకటరావు, హెచ్.జోష్ణ, కే.శ్రీకాంత్, అన్ని గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## స్పెషల్ క్యాంపెయిన్‌డేకి ప్రతి బీఎల్‌ఓ ఉండాలి

**కొండపి, నవంబర్ 4, ప్రభాతవార్త**



కొండపి మండలంలోని ఈనెల 9,10,23,24వ తేదీల్లో నిర్వహించే ఓటర్ స్పెషల్ క్యాంపెయిన్‌డే లో ప్రతి బీఎల్‌ఓ పాల్గొనాలని తహశీల్దార్ పి.మురళి బీఎల్‌ఓలకు తెలిపారు. ఈ స్పెషల్ క్యాంపెయిన్ డేకి సంబంధించిన క్లైమ్స్ పత్రాలను బీఎల్‌ఓలకు అందించడం జరిగిందని అన్నారు. ఈ క్యాంపెయిన్ డే ప్రతి పోలింగ్ స్టేషన్ నందు నిర్వహించి అందులో అర్హులైన కొత్త ఓటర్లను, ఓటరు కార్డులో ఎటువంటి తప్పులు ఉన్న సవరణ చేయించుకోవడానికి, మరణాలు ఉంటే వాటిని తొలగించుకోవడానికి తదితర అంశాలపై క్యాంపెయిన్ డే నిర్వహించడం జరుగుతుందన్నారు. ముందుగా గ్రామాల్లో స్పెషల్ క్యాంపెయిన్ డే గురించి ప్రజలకు తెలియజేయడం కోసం దండోర వేయించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, బీఎల్‌ఓలు పాల్గొన్నారు.

## నేడు నటరత్న బండారు రామారావు 47వ వర్ధంతి వేడుకలు

**కొండపి, నవంబర్ 4, ప్రభాతవార్త**



ప్రముఖ రంగ స్థల నటుడు సత్యహరిశ్చంద్ర పాత్రదారి బండారు రామారావు 47వ వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించనునట్లు కొండపి ప్రభుత్వ జూనియర్ కళాశాల అధ్యాపకులు బండారు ఆనందరావు తెలిపారు. బండారు రామారావు నటకు ప్రాధాన్యత ఇచ్చి, సత్యహరిశ్చంద్ర పాత్రకు ప్రాణం పోసి ఎంతో మంది కళాకారులకు ఆదర్శంగా నిలిచాడన్నారు. రామారావు టీచర్ వృత్తినే వదులుకొని ప్రజలు చేత జేజేలు పలికించుకుని కవులు చేత సభాష్ అనిపించుకున్న ఏకైక నటుడు బండారు రామారావు అన్నారు. వీరు పేరు మీద అద్దంకి ఆణిముత్యాలు బండారు బ్రదర్స్ అనే పుస్తకావిష్కరణ జరగాలని కొన్ని అనివార్యకారణాల వలన బండారు రామారావు కుమార్తె పద్మావతి చనిపోవడంతో పుస్తక ఆవిష్కరణ ఆగిపోయిందని తెలిపారు. త్వరలో ఈ పుస్తక ఆవిష్కరణ జరుగుతుందని తెలిపారు.

## గ్రామ వ్యవసాయ సహాయకులు జిల్లా సంఘం ఏకగ్రీవ ఎన్నిక

**కనిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



అగ్రికల్చర్ డిప్లమో గ్రామ వ్యవసాయ సహాయకుల జిల్లా సంఘం ఎన్నిక సోమవారం పొదిలి వీరిశెట్టి జూనియర్ మహిళా కాలేజీలో జరిగింది. జిల్లా అధ్యక్షులుగా బత్తుల వెంకట సుబ్బయ్య(కనిగిరి), అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీరామ ఏడుకొండలు(ఉలవపాడు), గౌరవ జిల్లా అధ్యక్షులుగా జక్కి గణేష్ సాగర్(మార్కాపురం), ఉపాధ్యక్షులుగా ఎం.గౌస్ లాజం(సంతమాగులూరు), ఎస్కే మస్తాన్(వై.పాలెం), వి.సుమంత్(రాచర్ల), జి.రమేష్‌బాబు(చీమకుర్తి), ప్రధాన కార్యదర్శిగా సీహెచ్ వెంకటేష్(చీమకుర్తి), ట్రెజరర్ కే.సుభాషిణి(ఒంగోలు),జాయింట్ సెక్రటరీ రాణా ప్రతాప్ నాయక్(గిద్దలూరు), బి.నవ్యభారతి (మార్కాపురం), మృదులత, ఎస్కే అజారుద్దీన్(వెలిగండ్ల), ఆర్గనైజింగ్ సెక్రటరీ టి.వినోద్‌కుమార్ (చీరాల), పబ్లిసిటి సెక్రటరీ ఎస్కే అబీద్, మహిళా సెక్రటరీ వాణిరెడ్డి, ఈసీ మెంబర్స్ జీవీ సుబ్బారావు(కనిగిరి), పూసల సుధాకర్(దర్శి), జీ.గంగయ్య(కేకేమిట్ల), టి.చిరంజీవి(ఎస్ఎన్‌పాడు), టి.బొర్రయ్య (మార్కాపురం), ఆర్.వంశీకృష్ణ(ఉలవపాడు), పి.సురేష్(ఎస్.కొండ), ఐ.ప్రావీణ్య(టంగుటూరు), కే.విష్ణువర్ధన్‌రెడ్డి(దర్శి), కే.శ్రీకాంత్(కొండపి), సీహెచ్ రవిచంద్ర(గిద్దలూరు) ఎంపిక కావడం జరిగింది. ఎంపికైన పాలకవర్గ సభ్యులు మాట్లాడుతూ ఉద్యోగుల సంక్షేమానికి అహర్నిశలు కృషి చేస్తామని తెలిపారు.

## దిగుంటూరు కోఆపరేటివ్ అర్బన్ బ్యాంకు ప్రారంభోత్సవంలో పాల్గొన్న ఎమ్మెల్యే ఉగ్ర

**కనిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



మార్కాపురంపట్టణంలో సోమవారం నూతన బ్రాంచ్ ది గుంటూరు కోఆపరేటీవ్ అర్బన్ బ్యాంకు ప్రారంభోత్సవంలో కనిగిరి ఎమ్మెల్యే డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం ఎమ్మెల్యేలు కందుల నారాయణరెడ్డి, కందుల రామిరెడ్డి,బ్యాంకు చైర్మన్ బోనబోయిన శ్రీనివాస్ యాదవ్,అధికారులతో పాటు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## రైతులు అంతర్గత పంటల సాగుపై శ్రద్ధ చూపాలి

**కనిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



రైతులు అంతర్గత పంటల సాగుపై శ్రద్ధ చూపి అధిక దిగుబడులు సాధించాలని కనిగిరి వ్యవసాయ ఉపసంచాలకులు ఈవీ రమణ సోమవారం కనిగిరి మండలంలోని తాళ్లూరులో రైతులకు ప్రత్యామ్నాయ పంటలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పొగాకు ధర ఆశాజనకంగా ఉందని రైతులు ఇబ్బడిముబ్బడిగా సాగు చేస్తున్నారని, రాబోయే రోజుల్లో పొగాకు ధర పతనమయ్యే అవకాశాలు ఉన్నాయని వివరించారు. పొగాకు పంట ఎక్కువగా సాగు చేయడం వలన భూమిలోని పోషకాలు తగ్గుతాయని పొగాకు పంటకు ప్రత్యామ్నాయంగా మినుము లేదా శనగ పంటను సాగు చేయాలని సూచించారు. ఈ పంటల్లో పెట్టుబడి తక్కువగా ఉండి తక్కువ శ్రమతో ఎక్కువ ఆదాయం పొందడానికి ఆస్కారం ఉందని తెలిపారు. మండల వ్యవసాయాధికారి పి.జోష్నదేవి మాట్లాడుతూ రబి పంటల భీమా ప్రధాన మంత్రి ఫసల్ భీమా యోజన గురించి తెలిపారు. ప్రీమియంను డిసెంబర్ 15 లోపు చెల్లించాలని మీసేవ ద్వారా లేదా సచివాలయంలోని డిజిటల్ అసిస్టెంట్ ద్వారా గాని చెల్లించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో పొగాకు బోర్డు సిబ్బంది, గ్రామ వ్యవసాయ సహాయకులు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజనులకు ఇంటి పట్టాలు ఇవ్వాలి

**కనిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**




గిరిజనులకు ఇంటి పట్టాలు మంజూరు చేయాలని సోమవారం ఆర్డీఓ కార్యాలయం ముందు భారత కమ్యూనిస్టు పార్టీ సీపీఐ ఆధ్వర్యంలో ధర్నా జరిగింది. ఈ సందర్భంగా నియోజకవర్గ కార్యదర్శి సయ్యద్ యాసిన్ మాట్లాడుతూ ఎంతో కాలంగా తల దాచుకోవడానికి ఇల్లు లేక అద్దె నివాసాల్లో ఉంటున్న గిరిజనులు 100 కుటుంబాలకు పైబడి పొగాకు బోర్డు వెనుక వైపు సర్వే నెంబర్ 19లో నివాసం ఏర్పాటు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. వారందరికి ఇంటి నివేశన స్థలాలు ఇవ్వాలని కోరారు. ఒక్కొక్క ఇంటిలో రెండు మూడు కుటుంబాల వారు నివాసముంటున్నారని, వారందరిని గుర్తించి నివాసాలు ఉంటే చోట అర్హులైన ప్రతి ఒక్కరికి పట్టాలు మంజూరు చేయాలని ఆయన కోరారు. సీపీఐ మండల కార్యదర్శి జీవి రామారావు మాట్లాడుతూ కనిగిరి మున్సిపాలిటీ పరిధిలో నివాసాలు ఉంటున్న కాశిరెడ్డి కాలనీ బొగ్గులగొంది వివిధ ప్రాంతాల్లో నివాసాలు ఉంటున్న ఎస్టీ కుటుంబాల వారికి ఇంటి పట్టాలు ఇచ్చి ఇళ్లు నిర్మించి ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ నాయకులు కాశీంవలి, వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు జి.రమణయ్య, జయంపు కోటయ్య, అంకమ్మ, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## కార్తీక మాసంలో శైవ క్షేత్రాలకు ప్రత్యేక బస్సులు


**కనిగిరి, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఏపీఎస్ఆర్టీసీ పవిత్ర కార్తీక మాసంలో ప్రసిద్ధ శైవ క్షేత్రాలకు భక్తుల సౌకర్యార్థం కనిగిరి ప్రాంత ప్రజలకు కనిగిరి డిపో నుండి ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేస్తున్నట్లు కనిగిరి డిపో మేనేజర్ మహమ్మద్ సయానా బేగం తెలిపారు. సోమవారం కనిగిరి డిపో నందు కార్తీక మాసాన్ని పురస్కరించుకుని భక్తుల కొరకు పంచారామాలకు, అరుణాచలంకు కనిగిరి ఆర్టీసీ డిపో నుండి ప్రత్యేక బస్సులు నడుపుతున్న సందర్భాన్ని బట్టి వాటి వివరాలను పై అవగాహన కొరకు కరపత్రాలు విడుదల చేయడం జరిగింది. అనంతరం ప్రయాణికుల అవగాహన కార్యక్రమంలో ఆమె మాట్లాడుతూ కార్తీక మాసంలో కనిగిరి డిపో నుండి ప్రతి శనివారం అరుణాచలంకు ప్రతి ఆదివారం పంచారామాలకు ప్రత్యేక లగ్జరీ బస్సులు బయలుదేరును తెలిపారు. అరుణాచలం రూ.2200, పంచారామాలకు రూ.2వేలు ఛార్జీలు నిర్ణయించబడినవన్నారు. ఆన్‌లైన్ సౌకర్యం కూడా కలదని తెలిపారు. సర్వీస్ నెంబరు అరుణాచలం 48957, పంచారామాలకు 95910 బుక్ చేసుకోవలెను సూచించారు. ప్రయాణికులకు ఆర్టీసీ చేసిన అవకాశాన్ని కనిగిరి ప్రాంత ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో డిపో అసిస్టెంట్ మేనేజర్లు ఏవి రమణమ్మ, ఝాన్సీ రాణి, ప్రసాద్, డిపో సిబ్బంది పాల్గొన్నారు.

## రోడ్లు మరమ్మతుల కోసం, సీసీ రోడ్ల కోసం భూమి పూజ

**టంగుటూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



మండల కేంద్రమైన టంగుటూరులోని రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు మరమ్మత్తుల కోసం గ్రాంట్లు చేయటంతో టంగుటూరులోని పలు చోట్ల భూమి పూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల పార్టీ అధ్యక్షులు చలువాది చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంతిబాబు శివాలయం దగ్గరలో ఉన్న రోడ్డుకు భూమి పూజ చేశారు. సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గతంలో రోడ్ల గురించి పట్టించుకోలేదని ఇప్పుడు మన ప్రభుత్వంలో రోడ్లు మరమ్మత్తుల కోసం, సీసీ రోడ్ల కోసం రాష్ట్ర ప్రభుత్వం నిధులు మంజూరు చేయడంతో వాహనదారులు, ప్రజలు ప్రమాదాల భారిన పడకుండా ఉంటారని, అవసరమేన మేరకు డ్రైనేజీ సమస్య కాలువలు కూడా శుభ్రం చేసుకునే విధంగా ప్రణాళిక చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మద్దిరాల మమత, టీడీపీ మండల పార్టీ అధ్యక్షులు కామిన విజయ్‌కుమార్, సీనియర్ నాయకులు బెజవాడ వెంకటేశ్వర్లు, తోకల భారతి, పంచాయతీ కార్యదర్శి హరిబాబు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## మోటారు సైకిల్ అదుపు తప్పి యువకునికి గాయాలు

**మద్దిపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**

మోటారు సైకిల్ అదుపు తప్పి యువకునికి గాయాలయ్యాయి. ఈ సంఘటన ఏడుగుండ్లపాడు వద్ద జరిగింది. స్థానికులు సమాచారం మేరకు వివరాల్లోకి వెళ్తే.. ఒంగోలు వైపు నుంచి మేదరమెట్ల వైపు ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సడన్‌గా లారీ రావడంతో మోటారు సైకిల్ అదుపు తప్పి డీవైడర్‌ను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఒంగోలు గోపాల్‌నగర్‌కు చెందిన ఆర్.మురళీమోహన్‌కు గాయాలయ్యాయి. క్షతగాత్రుని చికిత్స నిమిత్తం ఒంగోలు రిమ్స్ వైద్యశాలకు తరలించారు.

## ప్రజలను మోసం చేస్తున్న కూటమి ప్రభుత్వం - కైపు

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



3 సిలిండర్లు ఉచితంగా ఇస్తూ పేదల కుటుంబాల్లో దీపం పెట్టామని గొప్పలు కొట్టుకుంటున్న కూటమి సర్కార్, విద్యుత్ సర్దుబాటు ఛార్జీలతో మరో వైపు వాతలు పెడుతుందని ఏఐయుడబ్ల్యూసీ రాష్ట్ర అధ్యక్షులు దర్శి నియోజకవర్గ ఇన్‌ఛార్జీ అన్నారు. ఒక చేత్తో ఇచ్చి మరో చేత్తో లాక్కోవడం అంటే ఇది మరి అన్నారు. ఉచిత సిలిండర్ల పథకం కింద ఏడాదికి ఇచ్చేది రూ.2685 కోట్లు, ప్రజల దగ్గర నుంచి కరెంటు బిల్లుల రూపంలో ముక్కు పిండి అదనంగా వసూళ్లు చేసేది రూ.6వేలు కోట్లు, ఇంకా 3 వేల కోట్లు ప్రజలపైనే అధనంగా భారం పడుతుందన్నారు. దీపం-2 కింద వెలుగులు పక్కన పెడితే కరెంటు బిల్లుల రూపంలో కుటుంబాల్లో కూటమి ప్రభుత్వం నింపేది కారు చీకట్లు అని అన్నారు.

## 11న జరిగే ధర్నాను నియోజకవర్గ ఇన్‌ఛార్జీ

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



ఎల్ఐసీ ఏవోఐ ఆధ్వర్యంలో ఈనెల 11వ తేదీన నెల్లూరు డివిజన్‌కార్యాలయం వద్ద జరిగే ధర్నాను జయప్రదం చేయాలని ఎల్ఐసీ ఆల్ ఇండియా ఏజెంట్స్ ఆర్గనైజేషన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు, జిల్లా అధ్యక్షుడు ఆర్.రామకోటిరెడ్డి అన్నారు. స్థానిక ఎల్ఐసీ కార్యాలయం వద్ద సోమవారం ఎల్ఐసీ ఏవోఐ ఆధ్వర్యంలో నెల్లూరు డివిజన్ కార్యాలయం వద్ద జరిగే ధర్నా సంబంధించిన కరపత్రాలను సందర్భంగా ఆవిష్కరించారు. ఆర్.రామకోటిరెడ్డి మాట్లాడుతూ పాత విధానాన్ని కొనసాగించి ఏజెంట్లు కమీషన్ పెంచాలని జీఎస్టీ రద్దు చేయాలని, గ్రూప్ ఇన్సూరెన్స్ కవరేజ్ ఏజెంట్లకు రూ.50లక్షలకు పెంచాలని , 10 సంవత్సరాలు సర్వీస్ పూర్తయిన ప్రతి ఏజెంట్‌ను లైఫ్ మెంబర్‌గా పరిగణించాలని పెరిగిన ధనలకు అనుగుణంగా ఏజెంట్ల కమీషన్ పెంచాలన్నారు. ఎల్ఐసీలో తీసుకుని వస్తున్న హానికరమైన మార్పు వ్యతిరేకిస్తూ దేశవ్యాప్తంగా అన్ని డివిజనల్ ఆఫీసుల వద్ద ధర్నా నిర్వహించాలని ఆల్ ఇండియా పిలుపు మేరకు ఈ ధర్నా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో అద్దంకి బ్రాంచ్ గౌరవ అధ్యక్షులు బోడపాటి హనుమంతరావు, బ్రాంచ్ కార్యదర్శి ఎస్కే కాలేభాషా, సీఐటీయు నాయకులు సందు వెంకటేశ్వరరావు, అభివృద్ధి అధికారి అమ్రూ నాయక్, ఏజెంట్లు పాల్గొన్నారు.

## నీటి గల్లంతు ప్రమాదాలను నివారించండి

### - ప్రజల్లో చైతన్యం కలిగించండి - డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



దర్శి నియోజకవర్గంలో గత కొన్ని నెలలుగా కాలువల్లో, చెరువుల్లో యువకులు గల్లంతు తనకెంతో ఆవేదన కలిగిస్తుందని దర్శి నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జీ గొట్టిపాటి లక్ష్మీ అన్నారు. నేడు దర్శి మండలం చింతలపాలెం చెరువులో పట్టణానికి చెందిన హరిజన వారిపాలెం యువకుడు గల్లంతవ్వడం జరిగిందన్నారు. గతంలో కూడా దర్శి పట్టణంలో కురిచేడు రోడ్డులో ఉన్న సాగర్ కాలువలో భీమవరంలో గణేష్ నిమజ్జనం సందర్భంగా ఈతకు వెళ్లిన యువకులు గల్లంతవడం మనకు ఎంతో బాధ కలిగించిందన్నారు. ఇప్పటికైనా పోలీసు శాఖ అప్రమత్తమై తిరిగి ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని దర్శి నియోజకవర్గంలోని సీఐలకు, ఎస్సైలకు ఆమె విజ్ఞప్తి చేశారు. దర్శి పట్టణంలో, గ్రామాల్లో ఉన్న కాలువలు, చెరువులు, వాగులు వద్ద హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేసి గ్రామాల్లో ఉన్న వీఆర్వోలకు, వీఓలకు సచివాలయ సిబ్బందికి ఈ మేరకు సూచనలు ఇవ్వాలని గ్రామ పోలీసుల ద్వారా ప్రమాదాలను నివారించాలని ఆమె విజ్ఞప్తి చేశారు. అవసరమైన చోట్ల సీసీ కెమెరాలు కూడా ఏర్పాటు చేయాల్సిందిగా కోరారు. అవసరమైతే స్వచ్ఛంద సేవ సంస్థల సహకారాన్ని కూడా తీసుకుని నియోజకవర్గంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు చేపట్టాలని డాక్టర్ గొట్టిపాటి లక్ష్మీ పోలీసు శాఖకు సూచించారు.

## నిరుద్యోగుల జాబితా సేకరించండి - ఎంపీడీఓ జనార్ధన్

**ముండ్లమూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని గ్రామాల్లో 18 సంవత్సరాలు నిండిన చదువుకొని ఖాళీగా ఉంటున్న నిరుద్యోగుల జాబితాను సేకరించాలని ఎంపీడీఓ ఆర్.జనార్ధన్ అన్నారు. ఈ సందర్భంగా సోమవారం ఎంపీడీఓ కార్యాలయంలో మండలంలోని అన్ని సచివాలయ సిబ్బందితో సమావేశంఏర్పాటు చేసి ఆయన మాట్లాడుతూ స్కిల్ డవలప్‌మెంట్ కార్పొరేషన్ కింద గ్రామాల్లో చదువుకొని ఖాళీగా ఉన్న నిరుద్యోగుల జాబితాను సేకరించి ప్రభుత్వానికిపంపితే భవిష్యత్తులో వారికి ఉద్యోగ అవకాశాలు ప్రభుత్వం కల్పిస్తుందని ఆ నిర్ధారి జాబితాను సచివాలయ సిబ్బంది ప్రతి గ్రామంలో ఇంటింటికి తిరిగి నమోదు చేయాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మండలంలోని సచివాలయ సిబ్బంది, ఎంపీడీఓ ఆఫీసు సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు చెరువులో పడి చనిపోయిన యువకుడు

**దర్శి, నవంబర్ 4, ప్రభాతవార్త**



దర్శి పట్టణంలోని చౌటపాలెం రోడ్డులో నివాసముంటున్న తలపాటి చంద్రశేఖర్ కుమారుడు శ్రీరామ్(18) ఆదివారం చింతలపాలెం సమీపంలో చెరువులో చేపలు పట్టేందుకు వెళ్లి ప్రమాదవశాత్తు నీట మునిగి గల్లంతైన సంఘటన చోటు చేసుకుంది. ఈ సమాచారం తెలుసుకున్న తల్లిదండ్రులు బంధువులు శ్రీరామ్ ఆచూకీ కోసం వెతకడం మొదలు పెట్టారు. వీరితో పాటు అగ్నిమాపక సిబ్బంది కూడా వెతకటం ప్రారంభించారు. సోమవారం సాయంత్రంకి మృతదేహం లభ్యమైంది. దీంతో కుటుంబ సభ్యులు బంధుమిత్రులు బోరున విలపించారు.

## నైపుణ్య గణన శిక్షణ కార్యక్రమం

**పొన్నలూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



పొన్నలూరు మండల పరిషత్‌కార్యాల యంలో ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత ఆధ్వ ర్యంలో నైపుణ్య గణన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపీడీఓ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దేశంలోనే మొట్టమొదటి సారిగా ప్రవేశపెట్టిన ఈ కార్యక్రమం నిరుద్యోగ యువతీ యువకులకు ఉద్యోగ కల్పన కోసం వారికి అవసరమైన నైపుణ్యాలను మెరుగుపరుచు కునేందుకు కావాల్సిన అంశాలను గుర్తించడానికి ఎంతో ఉపయోగపడుతుందని, సచివాలయ సిబ్బంది ప్రజల వద్దకు వెళ్లిన సమయంలో 15 సంవత్సరాలు నుండి 59 సంవత్సరాలు వారి వద్ద నుంచి సరైన విద్యా అర్హతలు, ఉద్యోగి అనుభవం, మెరుగైన ఉద్యోగి ఆసక్తులు తదితర సమాచారం సేకరించి ప్రభుత్వానికి అందజేసి నిర్మాణ రంగం, ఉత్పత్తి రంగం, సేవా రంగంలో 20లక్షల ఉద్యోగాలు కల్పించాలన్న ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించడానికి సహకరించాలని తెలిపారు. ఏపీఎస్ఎస్‌డీసీ ఆధ్వర్యంలో మండలం తరుపున శిక్షణ పొందిన పంచాయతీ కార్యదర్శులు అంబటి నితిన్, డి.రవికుమార్ మండల పరిధిలోని సచివాలయ సిబ్బందికి నైపుణ్య గణన సర్వే చేయాల్సిన విధానాన్ని చాలా చక్కగా పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ డాక్టర్ పి.సుజాత, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది హాజరయ్యారు.

## ప్రత్యామ్నాయ పంటలపై శిక్షణా కార్యక్రమం

**ముండ్లమూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**

ముండ్లమూరు మండలంలోని నూజెళ్ళపల్లి, మారెళ్ళ గ్రామాల్లో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొగాకు బదులు ప్రత్యామ్నాయ పంటలు సాగు చేయటపై గ్రామ స్థాయిలో శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి దర్శి ఏడీఏ కే.బాలాజీనాయక్, మండల వ్యవసాయాధికారి ఎండీ ఫారూక్ పాల్గొన్నారు. మండల వ్యవసాయ అధికారి ఎండీ ఫారుక్ మాట్లాడుతూ అధికంగా పొగాకు పంట సాగు చేయుటకు ఆసక్తి చూపుతున్నారని, దాని వలన రాబోయే రోజులలో పంట అమ్మకాలపై ప్రభావం పెరుగుతుందని తెలిపారు. ఏడీఏ మాట్లాడుతూ పొగాకు పంటకు ప్రత్యామ్నాయ పంటలుగా ప్రభుత్వం వారు మొక్కజొన్న, మినుము, పెసర, శనగ పంటలు సాగు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో వీఏఏలు కే.ఆనంద్ కుమార్, టి.బాలి వెంటయ్య, ఆదర్శ రైతులు పాల్గొన్నారు.



## కూటమి ప్రభుత్వంలో గ్రామ సీమలు అభివృద్ధి

### - రూ.50లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభించిన పువ్వాడి

**పామూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



కూటమి ప్రభుత్వంలోనే గ్రామ సీమలకు మోక్షం లభించి అభివృద్ధి బాటలో పయనిస్తున్నాయని తెలుగుదేశం మండల పార్టీ అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు అన్నారు. పంచాయతీ పరిధిలోని విరాట్ నగర్ కాలనీలో రూ.50లక్షలతో మంజూరైన రోడ్ల నిర్మాణానికి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత వైసీపీ ప్రభుత్వంలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోక ప్రజలు అనేక సమస్యలపై అల్లాడిపోయారని అన్నారు. విరాట్ నగర్ ఏర్పడి దశాబ్ద కాలం అయిన ఆ ప్రాంతాన్ని స్థానికులు విస్మరించడంతో అధికంగా నివసించే బీసీలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారని, కూటమి ప్రభుత్వం రాగానే శాసనసభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ప్రత్యేక చొరవ తీసుకుని పట్టణానికి మంజూరైన రూ.5కోట్ల నిధులలో రూ.50లక్షలు విరాట్ నగర్‌కే కేటాయించడం శుభపరిణామమన్నారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్ కళ్యాణ్ రహదారుల మరమ్మత్తులకు రూ.875 కోట్లు మంజూరు చేయడం విశేషంగా పేర్కొన్నారు. పంచాయతీ పరిధిలో 23 రోడ్లకు పనులు శరవేగంగా జరుగుతున్నాయని పువ్వాడి తెలిపారు. నియోజకవర్గం అభివృద్ధి పథంలో దూసుకుపోయ్యేందుకు శాసనసభ్యులు ఉగ్ర నరసింహారెడ్డి చేస్తున్న కృషి అభినందనీయమని అన్నారు. వైసీపీ ప్రభుత్వంలో పామూరులో తట్ట మట్టి పోసిన పాపాన పోలేదని, నాయకులు కోట్లాది రూపాయలు స్వాహా చేశారని అన్నారు. భవన నిర్మాణ కార్మికులు పడుతున్న కష్టాలను నివారించేందుకు ఇసుకను ఉచితంగా ట్రాక్టర్ల ద్వారా తెచ్చుకునేందుకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అవకాశం కల్పించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఫోర్‌మెన్ కమిటీ మెంబరు, మాజీ ఎంపీటీసీ ఇర్రి కోటిరెడ్డి, మైనార్టీ సెల్ జిల్లా నాయకులు సయ్యద్ అమీర్ బాబు, నాగేంద్ర చారి, పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ ఖాజా రహంతుల్లా తదితరులు పాల్గొన్నారు.

## బాల్య వివాహాలు నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవు

### - తహశీల్దార్ రమణారావు, సీడీపీఓ సరోజిని, ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ కరుణకుమారి

**పామూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



బాల్య వివాహాలు నిర్వహించినా, అందుకు ప్రోత్సహించిన కఠిన చర్యలు తప్పవని తహశీల్దార్ రమణారావు హెచ్చరించారు. సోమవారం స్వయం కృషి సేవా సంస్థ అధ్యక్షులు డాక్టర్ షేక్ నాయబ్ రసూల్ ఆధ్వర్యంలో బాల్య వివాహాలపై ఎంపీడీఓ కార్యాలయంలో వీఆర్ఓలు, పంచాయతీ కార్యదర్శులు, అంగన్‌వాడీ కార్యకర్తలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీడీపీఓ సరోజిని, తహశీల్దార్ రమణారావు, ఎంపీడీఓ సురేష్, ఎంఈఓ కరుణకుమారిలు ప్రభుత్వాలు బాల్యవివాహాలపై కఠిన చట్టాలు తీసుకు వచ్చాయని, అందుకు పాల్పడేవారు ఎంతటి వారైనా శిక్షకు గురికాక తప్పదని హెచ్చరించారు. అమ్మాయి కనీస వయస్సు 18 ఏళ్లు, అబ్బాయికి 21 ఏళ్లు నిండిన తర్వాతనే వివాహం జరిపించాలని లేనిచో కఠిన నిబంధన ఉందని దానిని అతిక్రమించి తెలిసి తెలియని వయసులో పిల్లలకు వివాహాలు జరిపి వారి జీవితాలు నాశనం చేయవద్దని చెప్పారు. మండలంలో ఎక్కడైనా బాల్యవివాహాలు నిర్వహిస్తున్నట్లు తమ దృష్టికి వస్తే పోలీసులకు గాని, ఐసీడీఎస్ వారికి గాని, స్వచ్ఛంద సంస్థలకు గాని, 1098 హెల్ప్‌లైన్‌కి తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ గోళ్ల పద్మజ, పార్వతి, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు, అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అమరావతి పనులు ప్రారంభం కావడం అభినందనీయం

**చీరాల, నవంబర్ 4, ప్రభాతవార్త**



రాష్ట్ర విభజన జరిగి పదేళ్లు ఆనాటి విభజన చట్టం ప్రకారం అన్ని హామీలను అమలు జరపాలని ఊరూరా జనవిజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి అన్నారు. చీరాల ఘంటసాల విగ్రహ సాదన కమిటీ తదితర సంఘాలతో చీరాలలో జరిగిన సన్నాహక సమావేశానికి ఘంటసాల విగ్రహ సాధన కమిటీ చైర్మన్ గజవల్లి శ్రీనివాసరావు అధ్యక్షత వహించి అమరావతి రాజధానిలో 25 అడుగుల ఘంటసాల విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సందర్భంగా ఊరూరా జన విజ్ఞానం రాష్ట్ర అధ్యక్షులు కోట వెంకటేశ్వరరెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర విభజన జరిగి ఈ పది ఏళ్లలో నామ మాత్రం గానే రాజధాని పనులు జరిగాయి. పదేళ్లు తర్వాత నూతన కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత నవ్యాంధ్ర రాజధాని పునర్నిర్మాణ పనులు ప్రారంభ కావడం ఎంతో కొనియాడదగినదని ఆయన అన్నారు. అదే విధంగా ఆనాటి రాష్ట్ర విభజన హామీలైన జాతీయ ప్రాజెక్టు పోలవరం పూర్తి చేయాలని, విశాఖలో ఉక్కు ఫ్యాక్టరీని ప్రైవేటీకరించవద్దని, వెనుకబడిన ప్రాంతాలైన ఉత్తరాంధ్ర, రాయలసీమలను ప్రత్యేక దినోత్సవం అభివృద్ధి చేయాలని, విశాఖ రైల్వే జోన్ ఏర్పాటు చేయాలని, కోస్టల్ కారిడార్, కడప స్టీల్ ప్లాంట్ రాష్ట్ర తీరం వెంబడి రేవు పట్టణాల అభివృద్ధి చేయాలని, రాజధానిలో నిరుద్యోగ యువతి, యువకులకు ఉపాధి, ఉద్యోగాలు కల్పించాలని కోరారు. కార్యక్రమంలో మిటరీ శ్రీను, గోలి వీరస్వామి, పరహాన, మొహిద్దిన్ పాల్గొన్నారు.

## రామాపురం బీచ్‌లో పారిశుధ్య చర్యలు

**వేటపాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త**



వేటపాలెం మండలం అక్కయ్యపాలెం గ్రామ పంచాయతీ నందు గల రామాపురం బీచ్‌ను కార్తీక మాసం వచ్చు భక్తులకు ఆటంకం కలగకుండా ఉండుటకు రోడ్డుకి ఇరువైపులా గల ముళ్లపొదలను పరిశుభ్రం చేయడం జరిగింది. అదే విధంగా గ్రామ పంచాయతీ సిబ్బందితో పరిసరాలను పరిశుభ్రం చేయడం జరిగింది. రామాపురం బీచ్ నందు ఏర్పాటు చేసిన ఫెసిలిటీ సెంటర్ పరిశీలించి స్నానం చేయు భక్తులు సేఫ్టిని పాటించాలని, పోలీసు వారు ఏర్పాటు చేసిన సముద్ర పరిధిని దాటకుండా స్నానం చేయాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, వీఆర్వోలు పాల్గొన్నారు.

## ఎస్‌హెచ్‌జీ మహిళలే లక్ష్యంగా వాలంటీర్ టీచర్ శిక్షణ కార్యక్రమం

**వేటపాలెం, నవంబర్ 4, ప్రభాతవార్త**



వేటపాలెం మండల కార్యాలయం ఆవరణలో వాలంటీర్స్ టీచర్ శిక్షణ కార్యక్రమం మండల ఏపీఎం అంజిబాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎంపీడీఓ రాజేష్ బాబు వ్యవహరించారు. ఈ శిక్షణ యొక్క ముఖ్య ఉద్దేశం స్వయం సహాయక సంఘ మహిళలలో ఎవరైనా నిరక్షరాస్యులు ఉంటే వారిని గుర్తించి మూడు నెలల పాటు వారికి శిక్షణ ఇచ్చి వారిని అక్షరాస్యులుగా తీర్చిదిద్దుతారు. ఈ వాలంటీర్ స్వచ్ఛందంగా పని చేస్తారు. ప్రతి పది మంది నిరక్షరాస్యులకు ఒక వాలంటీర్ టీచర్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. కార్యక్రమంలో ట్రైనింగ్ అడల్ట్ ఎడ్యుకేషన్ సూపర్‌వైజర్ మనోరంజని, ఎంఈఓ సుబ్బయ్య,ఈవో శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## కార్యకర్త భారతి మృతికి నివాళులర్పించిన ఎమ్మెల్యే బీఎన్

**మద్దిపాడు, నవంబర్ 4, ప్రభాతవార్త**



తెలుగుదేశం పార్టీ ప్రతి కార్యకర్తకు అండగా ఉంటుందని సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్ పేర్కొన్నారు. సోమవారం నాడు మండల పరిధిలోని ఏడుగుండ్లపాడు గ్రామంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ కార్యకర్త కసుకుర్తి భారతి గత కొంతకాలం నుంచి అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం నాడు మృతి చెందారు. ఆమె భౌతికకాయాన్ని బీఎన్ విజయ్‌కుమార్ సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వీరి వెంట తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మండవ వెంకటస్వామి, దాసరి సుధాకర్, దాసరి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉద్యోగం రాలేదని ఉరేసుకుని యువకుడు ఆత్మహత్య

**ముండ్లమూరు, నవంబర్ 4, ప్రభాతవార్త**



ముండ్లమూరు మండలంలోని మారెళ్ళ గ్రామంలో డిగ్రీ పూర్తి చేసుకున్న ఎల్లంపల్లి యలమంద కుమారుడు వెల్లంపల్లి సురేష్(23) యువకుడు ఉద్యోగం రాలేదని బాధతో టెన్షన్‌కి గురై ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్న సంఘటన సోమవారం చోటు చేసుకుంది. సురేష్ అనే యువకుడికి అమ్మానాన్న అన్న, చెల్లెలు కలరు. కేవలం ఉద్యోగం రాలేదని కారణంతో మనస్థాపానికి గురై ఆత్మహత్య చేసుకున్నాడు. ఎస్సై వై.నాగరాజుకి సమాచారం తెలియడంతో ఎస్సై మృతదేహాన్ని పరిశీలించి కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

5-11Pg5.qxd:5-11Pg5.qxd 01/01/01 8:11 AM Page 1



# యుఎస్ ఎన్నికల్లో ముగిసిన 'ఈక్వల్ టైమ్' వివాదం!



**వాషింగ్టన్, నవంబరు 4:** అమెరికా ఎన్నికల్లో పోలింగ్ తేదీ సమీపిస్తున్న వేళ కమలా హారిస్‌ను ఎస్ఎన్ఎల్‌లో చూపించడంపై వివాదం రాజుకొంది. అభ్యర్థుల ఈక్వల్ టైమ్ నిబంధనను ఇది ఉల్లంఘించిందని విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు.. హారిస్ విషయంలో ఎన్‌బిసి పక్షపాత వైఖరితో వ్యవహరించిందని ట్రంప్ వర్గీయులు దుమ్మెత్తి పోశారు. చివరికి ట్రంప్‌నకు కూడా అవకాశంఇవ్వడంతో వివాదం ముగిసింది.

**అసలేమిటీ నిబంధన..**

అమెరికా చట్టాల్లోని కమ్యూనికేషన్ యాక్ట్-1934 ప్రకారం ఏదైనా బ్రాడ్‌కాస్ట్ స్టేషన్ ఒక అధ్యక్ష అభ్యర్థికి సంబంధించిన ప్రసారానికి ఎంత సమయం కేటాయిస్తుందో.. ప్రత్యర్థి కోరితే అంతే సమయం ఇవ్వాలి. పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను ఒక అభ్యర్థికి అనుకూలంగా దుర్వినియోగం కానీయకుండా వీటిని ఏర్పాటు చేశారు. న్యూస్ ప్రోగ్రామ్‌లు, ఇంటర్వ్యూలు, టాక్‌షోల వంటి వాటికి మినహాయింపులు ఉన్నాయి.

**ఏం జరిగింది?**

నవంబరు 2న అమెరికాలోని ఎన్‌బిసిలో ఎస్ఎన్ఎల్ కార్యక్రమాన్ని ప్రసారం చేశారు. దీనిలో కమెడియన్ మాయా రూడాల్ఫ్ అచ్చం కమలాహారిస్ వలే మేకప్ వేసుకొని వచ్చారు. ఇదే కార్యక్రమానికి కమల కూడా హాజరయ్యారు. దీనిపై ఫెడరల్ కమ్యూనికేషన్ కమిషన్ (ఎఫ్‌సిసి) కమిషనర్ బ్రాండన్ కార్ తీవ్రంగా స్పందించారు.

ఇది ఈక్వల్ టైమ్ నిబంధనను ఉల్లంఘించడమేనని పేర్కొన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో బ్రాడ్‌కాస్టర్లు పబ్లిక్ ఎయిర్‌వేవ్స్‌ను పక్షపాతంగా ఉపయోగించకుండా ఈ నిబంధనలు ఏర్పాటు చేశారన్నారు. ప్రత్యర్థి అభ్యర్థికికూడా తగిన సమయాన్ని ఇవ్వనంత వరకు ఇది ఉల్లంఘనే అని పేర్కొన్నారు. జరిగిన లోపాన్ని ఎస్ఎన్ఎల్ ప్రొడ్యూసర్ లోరెన్ మిషెల్ కూడా అంగీకరించారు. అసలైన అభ్యర్థులను షోలోకి తీసుకురాకూడదన్నారు. అలా చేస్తే ఈక్వల్‌టైమ్ నిబంధనలు పాటించడం కష్టమై పోతుందని పేర్కొన్నారు.

**తాజాగా ట్రంప్‌నకు అవకాశం**

ఎఫ్‌సిసి నిబంధనల ఉల్లంఘనలకు సరిదిద్దేందుకు ఎట్టకేలకు ఎన్‌బిసి ఛానల్ ట్రంప్‌నకు కూడా అవకాశం కల్పించింది. దీంతో ఆయనకు 90 సెకన్ల ప్రసార సమయం లభించింది. ఆ ఛానల్‌లో నాస్కార్ ఎక్స్‌ఫినిటీ 500, వైకింగ్స్-కోల్ట్స్ గేమ్ సమయంలో రిపబ్లికన్ల యాడ్‌ను ప్రసారం చేసింది. దీనిలో ట్రంప్ మేక్ అమెరికా గ్రేట్ ఎగైన్ అని రాసివున్న టోపీని ధరించి తన అభిమానులకు సందేశం ఇచ్చారు. దీంతో ఎన్నికల చివరిదశలో వివాదానికి ముగింపు పలికినట్టయింది.



సోమవారం న్యూఢిల్లీలో యమునానది ఒడ్డున ఛాత్‌పూజ ఏర్పాట్లను పరిశీలిస్తున్న సిఎం ఆతిశీ

## ఆర్టికల్ 370 రద్దుపై జమ్మూకాశ్మీర్ అసెంబ్లీలో గందరగోళం!



**శ్రీనగర్, నవంబరు 4:** ఆరేళ్ల తర్వాత ప్రారంభమైన జమ్మూకశ్మీర్ అసెంబ్లీ సమావేశాల్లో రసాభాసచోటుచేసుకుంది. సోమవారం జరిగిన తొలి అసెంబ్లీ సమావేశంలో పీపుల్స్ డెమొక్రటిక్ పార్టీ ఎమ్మెల్యే వహీద్ పర్రా ఆర్టికల్ 370 రద్దును వ్యతిరేకిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెట్టారు. ఆ తీర్మానంపై అభ్యంతరం చెబుతూ బిజెపి సభ్యులు ఆందోళన తెలిపారు. కాగా అధికారిక నేషనల్ కాన్ఫరెన్స్ పార్టీకి చెందిన స్పీకర్ రహీమ్ రాథర్ మాట్లాడుతూ అటువంటి తీర్మానాన్ని తాను ఇంకా అంగీకరించలేదని చెప్పారు. దీంతో అసెంబ్లీలో గందరగోళం నెలకొంది. 2019లో జమ్మూకశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కల్పించే ఆర్టికల్ 370ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసిన విషయం తెలిసిందే. జమ్మూకశ్మీర్‌లో ఆర్టికల్ 370ని రద్దు చేయడంతో 2019లో ప్రత్యేక ప్రతిపత్తి హోదాను కోల్పోయింది. దీంతో పాటు ఆ రాష్ట్రం రెండు కేంద్ర పాలిత ప్రాంతాలుగా విడిపోయింది. జమ్మూకశ్మీర్‌కు తిరిగి రాష్ట్ర హోదా కల్పించాలని ఫరూక్ అబ్దుల్లా నేతృత్వంలోని నేషనల్ కాన్ఫరెన్స్ డిమాండ్ చేస్తోంది. ఒమర్ అబ్దుల్లాకూడా గత అయిదేళ్లుగా అందుకోసమే తీవ్రంగా శ్రమిస్తున్నారు. ఇటీవల జరిగిన ఎన్నికల్లో ఎన్‌సి, కాంగ్రెస్ 6 స్థానాల్లో నెగ్గింది. నేషనల్ కాన్ఫరెన్స్ నేత ఒమర్ అబ్దుల్లా ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. జమ్మూకశ్మీర్‌కు రాష్ట్ర హోదాను పునరుద్ధరించాలని కేంద్రాన్ని కోరుతూ ఇటీవల ఒమర్ మంత్రివర్గం తీర్మానం చేసిన సంగతి తెలిసిందే. దానికి లెఫ్టినెంట్ గవర్నర్ మనోజ్ సిన్హా ఆమోదం కూడా తెలిపారు. ఈ పునరుద్ధరణ ప్రక్రియను ప్రారంభించే యోచనలో కేంద్రం ఉందని, ఈ మేరకు హామీ లభించిందని మీడియా కథనాలు వెలువడ్డాయి.

## కెనడాలో హిందూ ఆలయాలపై దాడిని తీవ్రంగా ఖండించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ, నవంబరు 4:** కెనడాలోని హిందూ ఆలయం లక్ష్యంగా జరిగిన దాడి ఘటనపై ప్రధాని నరేంద్రమోడీ స్పందించారు. ఉద్దేశపూర్వకంగా చేసిన ఈ విధ్వంసక ఘటనను తీవ్రంగా ఖండిస్తూ ఎక్స్‌లో పోస్టు పెట్టారు. కెనడాలో భారత దౌత్యవేత్తలను బెదిరింపులకు గురి చేసే పిరికిపంద యత్నాలు మరింత భయంకరమైనవిగా పేర్కొన్నారు. ఇలాంటి హింసాత్మక చర్యలు భారత్ స్థైర్యాన్ని ఏ మాత్రం బలహీనపరచలేవన్నారు. కెనడా ప్రభుత్వం చట్టపరంగా వ్యవహరిస్తుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నట్లు మోడీ పేర్కొన్నారు. కెనడాలో మరోసారి రెచ్చిపోయిన ఖలిస్థానీలు అక్కడి బ్రాంప్టన్‌లోని హిందూ ఆలయాన్ని లక్ష్యంగా చేసుకుని దాడులకు తెగబడటం తీవ్ర ఆందోళన కలిగించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో అక్కడి భారతీయుల భద్రతపై కేంద్ర విదేశాంగ శాఖ ఆందోళన వ్యక్తం చేసింది.

ఉగ్రవాదులు, వేర్పాటువాదుల హింసాత్మక చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నాం. ఈ తరహా దాడుల నుంచి అన్ని ప్రార్థనాస్థలాలను సంరక్షించాలని మేం కెనడా ప్రభుత్వాన్ని కోరుతున్నాం. హింసకు కారకులైన వారిని శిక్షిస్తారని మేం ఆశిస్తున్నాం. కెనడాలో మా దేశీయుల భద్రత గురించి భారత ప్రభుత్వం తీవ్ర ఆందోళన చెందుతోంది. భారతీయులకు కాన్సులర్ సేవలు అందించే దౌత్యవేత్తలు ఈ తరహా బెదిరింపులకు తలొగ్గరు అని జైస్వాల్ అన్నారు.

బ్రాంప్టన్‌లోని ఆలయ కాంప్లెక్స్‌లో కొందరు ఖలిస్తానీలు భక్తులపై దాడులు చేస్తున్న వీడియో వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలో ఆలయం వద్ద భారీగా భద్రతా దళాలను మోహరించారు. దీనిని ఆ దేశ ప్రధాని జస్టిన్ ట్రూడో సైతం తీవ్రంగా పరిగణించారు. అక్కడి ప్రజలు అన్ని మతాలను పాటించే హక్కును కాపాడతామని ఆయన పేర్కొన్నారు.

## మహారాష్ట్ర ఎన్నికల నేపథ్యంలో డిజిపిని బదలీ చేసిన ఇసి!




**ముంబయి, నవంబరు 4:** మరికొన్ని రోజుల్లో మహారాష్ట్రలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్రంలో కీలక పరిణామం చోటుచేసుకుంది. డిజిపిపై ఎన్నికల సంఘం బదలీ వేటు వేసింది. గత ప్రభుత్వ హయాంలో తమ ఫోన్లను ఆమె ట్యాప్ చేసి సమాచారాన్ని బిజెపికి చేరవేశారంటూ ప్రతిపక్షాలు ఇసికి ఫిర్యాదు చేయడమే అందుకు కారణం. ఈ మేరకు సంబంధిత వర్గాలు సమాచారం వెల్లడించాయి. మహాయతి కూటమి, మహా వికాస్ అఘాడీలపై డిజిపి రష్మీ శుక్లా పక్షపాతం వహిస్తున్నారని ప్రతిపక్షాలు తీవ్ర వ్యాఖ్యలు చేశాయి. గత ప్రభుత్వ హయాంలో నేతల ఫోన్లను ట్యాప్ చేశారని నేతలు ఏం చేయబోతున్నారనేది తెలుసుకొని ఆ సమాచారాన్ని ప్రస్తుత డిప్యూటీ సిఎం దేవేంద్ర ఫడ్నవీస్‌కు చేరవేశారంటూ శివసేన నేత సంజయ్‌రౌత్ తీవ్ర ఆరోపణలు చేశారు. ఆమెను బిజెపి డిజిపిగా పేర్కొన్నారు. ఆమె కాషాయ పార్టీతో కలిసి పని చేస్తున్నారని ఇలాంటి పోలీసులు ఉంటే త్వరలో రాష్ట్రంలో జరగనున్న అసెంబ్లీ ఎన్నికలు సరిగ్గా నిర్వహించలేమని ఆరోపించారు. ఈ విషయంపై ఎంవిఎలోని పార్టీలు ఇసికి ఫిర్యాదు చేశాయి. గత కొన్ని రోజులుగా రాష్ట్రంలో ప్రతిపక్షాలపై రాజకీయ హింస పెరిగిందని, రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయని ఆరోపించాయి. ఆమెను తొలగించాలని లేఖలో కోరాయి. దీనిపై ఇసి స్పందించింది. అసెంబ్లీ ఎన్నికల్లో అధికారులు నిష్పక్షపాతంగా, న్యాయంగా వ్యవహరించాలని ఎన్నికల ప్రధాన కమిషనర్ రాజీవ్‌కుమార్ సూచించారు. తమ విధులను నిర్వహించడంలో పార్టీలకతీతంగా భావించేలా చూడాలన్నారు. కాంగ్రెస్, ఇతర పార్టీల నుంచి ఫిర్యాదుల మేరకు డిజిపిని తొలగిస్తూ ఆదేశాలుజారీ చేశారు. ఆమె తదుపరి అర్హత కలిగిన ముగ్గురు ఐపిఎస్ అధికారుల పేర్లను పంపించాలని సిఎస్‌ను ఆదేశించినట్లు తెలుస్తోంది. కాగా 288 అసెంబ్లీ స్థానాలున్న మహారాష్ట్రలో నవంబరు 20న ఓటింగ్ జరగనుంది. 23నఫలితాలు వెలువడనున్నాయి. ఈ క్రమంలోనే రాష్ట్ర డిజిపిపై ఇసి బదలీ వేటు వేయడం చర్చనీయాంశంగా మారింది.

## జార్ఖండ్‌లో విజయంపై రెండో ర్యాలీకే నమ్మకం

### ఎన్నికల ప్రచారంలో ప్రధాని మోడీ ఆసక్తికర వ్యాఖ్యలు



**ఛాయ్‌బస, జార్ఖండ్, నవంబరు 4:** జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల పోలింగ్‌కు సమయం దగ్గర పడుతుండడంతో ప్రచారం మరింత జోరందుకుంది. ప్రధాని పార్టీలన్నీ ఉధృతంగా ప్రచారం చేస్తున్నాయి. ఇక ఎన్డీయే కూటమి ప్రచారంలో భాగంగా ప్రధాని నరేంద్రమోడీ సోమవారం రాష్ట్రంలోని ఛాయ్‌బస పట్టణంలో ఎన్నికల ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి జార్ఖండ్ అసెంబ్లీ ఎన్నికల్లో తప్పకుండా విజయం సాధిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. రాష్ట్రంలో తనకు ఇది రెండో ర్యాలీయే అయిన ప్పటికీ గెలుపుపై ఇప్పటికే నమ్మకం కుదిరిందని ఆయన వ్యాఖ్యానించారు.

'ఎన్నికల ప్రచారంకోసం తొలిసారి ఇక్కడి వచ్చాను. ఇది నాకు రెండో ఎన్నికల ర్యాలీ. ఈ రెండుర్యాలీలు చూసిన తర్వాత.. చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా సగానికంటే ఎక్కువ సీట్లను బిజెపి సారథ్యంలోని ఎన్డీయే కూటమి గెలుచుకుంటుందని నేను నమ్మకంతో చెప్పగలను' అని ప్రధాని మోడీ వ్యాఖ్యానించారు. గిరిజన సోదర, సోదరీమణుల ఆకాంక్షలకు అనుగుణంగా బిజెపి ఏవిధంగా పనిచేస్తోందో మోడీ ప్రత్యేకంగా ప్రస్తావించారు. గిరిజన అక్కచెల్లెళ్లు, అన్నదమ్ముళ్ల ఆత్మగౌరవమే బిజెపికి అత్యంత ముఖ్యమైందని మోడీ అన్నారు. అందుకే తొలిసారి కేంద్రంలో బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసినప్పుడు గిరిజనుల కోసం రాష్ట్రాన్ని ఇచ్చామని అన్నారు. ఢిల్లీ నుంచి పనిచేసే అవకాశం అటల్ బిహారీ వాజ్‌పేయికి దక్కిందని, ఆయన హయాంలోనే గిరిజన రాష్ట్రాలు ఏర్పడ్డాయని మోడీ గుర్తు చేశారు. ఛత్తీస్‌గఢ్, జార్ఖండ్ రాష్ట్రాలు వాజ్‌పేయి హయాంలోనే ఏర్పాటు అయ్యాయని మోడీ చెప్పారు. ఇక రాష్ట్రంలో ఎన్డీయే ప్రభుత్వం ఏర్పడిన వెంటనే సమస్యల పరిష్కారంపై దృష్టి సారిస్తామని మోడీ హామీ ఇచ్చారు. ధరలు తగ్గించేందుకు కృషి చేస్తామని హామీ ఇచ్చారు. ఇక చట్టవిరుద్ధంగా గిరిజన కూతుళ్ల నుంచి గుంజుకున్న భూములను వెనక్కి ఇప్పిస్తామని మోడీ హామీ ఇచ్చారు. జార్ఖండ్ రాష్ట్ర గుర్తింపును మసకబార్చుతున్నారని జెఎంఎం-కాంగ్రెస్-ఆర్‌జెడికూటమిపై మోడీ తీవ్రవిమర్శలు చేశారు.

## వాయు కాలుష్యాన్ని నివారించలేరా?

### ఢిల్లీ ప్రభుత్వాన్ని మందలించిన సుప్రీం కోర్టు

### బాణాసంచా నిషేధం అమలుకు తీసుకొన్న చర్యలు చెప్పాలని ఆదేశం



**న్యూఢిల్లీ, నవంబరు 4:** దీపావళి తర్వాత ఢిల్లీలో కాలుష్యం పెరగడంపై సుప్రీంకోర్టు తీవ్రంగా స్పందించింది. దేశ రాజధానిలో బాణసంచా కాల్చడంపై ఉన్న నిషేధం అమలు కావడం లేదని అసహనం వ్యక్తం చేసింది. ఈ యేడాది నిషేధాన్ని అమలు చేయడానికి ఎలాంటి చర్యలు తీసుకున్నారో తెలియజేస్తూ అఫిడవిట్ దాఖలు చేయాలని ఢిల్లీ ప్రభుత్వం పోలీస్ కమిషనర్‌కు అత్యున్నత న్యాయస్థానం నోటీసులు ఇచ్చింది. అలాగే వచ్చే ఏడాది నిషేధం అమలు కోసం ప్రతిపాదిత చర్యలు అందులో పొందుపరచాలని ఆదేశించింది. టపాసులపై నిషేధం అమలు చేయలేదని వార్తలు వస్తున్నాయి. కాలుష్యాన్ని నివారించడానికి ఇదొక ముఖ్యమైన చర్యగా భావించాం. బాణసంచా అమ్మకాలు, తయారీ, వాటిని కాల్చడంపై ఉన్న నిషేధానికి సంబంధించి ఇచ్చిన ఆదేశాల వివరాలు అఫిడవిట్‌లో వెల్లడించింది. నిషేధాన్ని ఉల్లంఘించిన వారిపై తీసుకున్న చర్యలు, కోర్టు ఆదేశాలు అమలు చేయడానికి తీసుకున్న చర్యల వివరాలను ఢిల్లీ పోలీసులు కోర్టుకు సమర్పించాలి అంటూ నోటీసులు ఇచ్చింది. వాటికి వారం రోజుల్లోగా సమాధానం ఇవ్వాలని ఆదేశించింది. నిషేధాన్ని ఉల్లంఘించే వారి స్థలాలను సీల్ చేయడం వంటి కఠిన చర్యలు అవసరమని వ్యాఖ్యానించింది. 2025 నాటి దీపావళికానై ఇలాంటి పరిస్థితి ఉత్పన్నం కాకుండా చర్యలు ఉండాలని సూచించింది. ఈ సందర్భంగా సెంటర్ ఫర్ సైన్స్ అండ్ ఎన్విరాన్‌మెంట్ రిపోర్టును ప్రస్తావించింది. గత రెండు సంవత్సరాలతో పోలిస్తే 2024 దీపావళికి వాతావరణంలో వేడి శాతం ఎక్కువగా ఉందని చెప్పింది. పంట వ్యర్థాల కాల్చివేత ఘటనపై పంజాబ్, హర్యానా ప్రభుత్వాలు నవంబర్ 14లోగా తమ సమాధానాలను కోర్టు ముందు ఉంచాలని ఆదేశించింది.

## జాతీయ రహదారులు రక్తసిక్తం

### ప్రాణాలు హరిస్తున్న తెల్లవారుజాము ప్రయాణాలు

### యమపాశాలవుతున్న ఆగిఉన్న వాహనాలు

### పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాల వల్లే ప్రమాదాలు




**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్రంలో జాతీయ రహదారులు వరుస రోడ్డు ప్రమాదాలతో నెత్తురోడుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు చర్యలు తీసుకుంటున్నామని కేంద్ర, రాష్ట్ర విభాగాలు పదే పదే చెబుతున్నా వాస్తవంలో జరుగుతున్నదీ దీనికి భిన్నంగా వుండడం గమనార్హం. సూర్యాపేట జిల్లా కట్టకొమ్ముగూడెం వద్ద శనివారం తెల్లవారుజామున రోడ్డు పక్కన ఆగివున్న ప్రైవేటు ట్రావెల్స్ బస్సును వెనకాల నుంచి వేగంగా వచ్చిన ఆర్టీసీ బస్సు ఢీకొన్న ఘటనలో రెండు బస్సుల్లో వున్న 30 మంది ప్రయాణీకులు గాయపడ్డారు. ఇందులో ఆరుగురి పరిస్థితి విషమంగా వుంది. ఈ ఘటనకు ప్రైవేటు ట్రావెల్స్ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యం ఎంత వుందో. ..ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంకూడా అంతే వుంది. ఇదే సమయంలో పోలీసు, రవాణా, రహదారి భద్రతా విభాగాల వైఫల్యాలకు ఈ ఘటన ఉదాహరణగా చెప్పాలి. సూర్యాపేట్ దుర్ఘటనకు తెల్లవారు జామున ప్రయాణాలు సాగించే వారు జాగ్రత్తగా వ్యవహరించాల్సిన అంశాన్ని మరోసారి ఎత్తిచూపింది.

ఒక్క సూర్యాపేట దుర్ఘటనే కాదు తెలుగు రాష్ట్రాల్లో ఇంతకు ముందు తెల్లవారు జామున జరిగిన అనేక ప్రమాదాలకు నిద్రమత్తు, అతి వేగం కారణమని పోలీసుల విచారణలో వెలుగు చూడడం గమనార్హం. ఇక ప్రతీ యేట ఫిబ్రవరి, మార్చి నెలలో దేశవ్యాప్తంగాజరిగే రోడ్డు భద్రతా వారోత్సవాలు తూతూ మంత్రంగా, అలంకార ప్రాయంగా మారుతున్నాయి. రోడ్డు ప్రమాదాల నివారణకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేకచర్యలు తీసుకుంటూనే వున్నా ఇవేవి క్షేత్ర స్థాయిలో అమలవడం లేదు. రోడ్డు ప్రమాదాలకు అనేక కార ణాలు వున్నా ఇందులో 90 శాతం మానవ తప్పిదాలే కారణమని అనేకమార్లు వెల్లడైనా వీటిలో 50 శాతం తప్పిదాలను కూడా ఇప్పటివరకు సరిచేయలేక పోవడం సర్కారీ విభాగాల వైఫల్యంగా చెప్పాలి. రోడ్డు ప్రమాదాలకు ముఖ్యకారణం అతి వేగం, డ్రైవర్ల నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ముఖ్య మైనవి. దీంతో పాటు మద్యం మత్తులో వాహనాలను నడపడం. పోలీసుల తనిఖీలు పెరగడంతో ఇటీవల మద్యం మత్తులో వాహనాలను నడిపే వారి సంఖ్య చాలావరకు తగ్గినా అతి వేగం, నిర్లక్ష్యం డ్రైవింగ్, నిద్రమత్తులో వాహనాలు నడపడం ఇంకా కొనసాగుతూనే వున్నాయని పోలీసు గణాంకాలు చెబుతున్నాయి. ఈవిషయంలో వాహనదారులు జాగ్రత్తగావుంటే చాలావరకు ప్రమాదాలను నివారించవచ్చని రవాణారంగ నిపుణులు చెబుతున్నారు.

ఇక రోడ్డు ప్రమాదాలకు మరో ముఖ్యమైన కారణం తెల్లవారుజాము ప్రయాణాలు. తెల్లవారుజామున కుటుంబాలతో సహా వాహనాలలో ప్రయాణాలు సాగించే వారు అంతకు ముందు కచ్చితంగా ఆరు గంటల పాటు నిద్ర పోయి వుండాలి. ఇదే సమయంలో వాహనం నడిపే సమయంలో 60 నుంచి 70 కిలోమీటర్ల వేగాన్ని మించకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి కూడా నిద్రపోకూడదు. డ్రైవర్ పక్కన వుండే వ్యక్తి నిద్రపోతే దాని ప్రభావం డ్రైవర్‌పైనా పడి అతను కూడా నిద్రలో జారుకునే ప్రమాదం వుంది. దీనివల్ల కూడా ప్రమాదాలు జరిగే ఆస్కారం వుంది.

ఇక సుదూర ప్రయాణాలు సాగించే వారు రోడ్లపై వెళ్లే వాహనాలను గమనిస్తూ వుండాలి. ముఖ్యంగా రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను గమనించాలి. ఇదే సమయంలో ఓవర్‌టేకింగ్ సమయంలో రోడ్డుకు ఇరువైపులా ఏమైనా వాహనాలు వుంటే వాటిని కూడా గమనించాలి. మానవ తప్పిదాలుగా రవాణారంగ నిపుణులు చెబుతున్న ఈ అంశాలు రోడ్డు ప్రమాదాల నివారణకు చాలావరకు ఉపయోగ పడతాయనడంలో సందేహం లేదు. ఈ విషయాలను వాహనదారులకు వివరించడంలో పోలీసులతో పాటు రవాణా శాఖ, రహదారి భద్రతా విభాగం విజయవంతం కాలేక పోవడం గమనార్హం.

**రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలను తొలగించడంలో సర్కారీ విభాగాల విఫలం**

ఇక జాతీయ రహదారులపై ప్రమాదాలు పెరగడానికి రోడ్డు పక్కన ఆగివున్న వాహనాలు కూడా కారణంగా చెప్పాలి. రోడ్డు పక్కన వాహనాలు ఆపుతున్న కొందరు బస్సులు, లారీలు, ఇతర వాహనాల డ్రైవర్లు టీ తాగేందుకు, భోజనం చేసేందుకు పక్కనే వున్న హోటళ్లకు వెళుతున్నారు. సరిగ్గా ఇదే సమయంలోనే వెనకాల నుంచి వస్తున్న వాహనాలు వీటిని ఢీకొంటున్నాయి. ఈ కారణంగా ప్రమాదాలు జరుగుతూ పలువురు మరణిస్తున్నారు. నిబంధనల ప్రకారం రోడ్డు పక్కన ఎలాంటి వాహనాలు ఆగేందుకు వీల్లేదు. ఒకవేళ వాహనం చెడిపోతే దాని డ్రైవర్ వెంటనే దీనిపై పోలీసులకు సమాచారం అందించి, వాహనాన్ని మరోచోటుకు తరలించాలి.

కానీ జాతీయ రహదారులతో పాటు అవుటర్ రింగు రోడ్డుపైనా ఇది జరగడం లేదు. ఎక్కడ చూసినా ఆగివున్న వాహనాలు ముఖ్యంగా లారీలు పెద్ద సంఖ్యలో కనిపిస్తున్నా పోలీసులతో పాటు తనిఖీల పేరిట జరిమానాలు విధించే రవాణా శాఖ, హైవే పెట్రోలింగ్ బృందం ఏమీచేయక పోవడం విశేషం. ఇక రహదారి భద్రతా విభాగం నాంకేవాస్తేగా మారింది. ఈ విభాగానికి డిజి స్థాయి అధికారి బాస్‌గా వున్నా పెద్దగా మౌలిక వసతులు లేక పోవడంతో ఏమీ చేయలేక పోతోంది.

## వాస్తవాధీన రేఖ వెంబడి భారత్, చైనా బలగాల ఉపసంహరణలో పురోగతి

### విదేశీ వ్యవహారాల మంత్రి జైశంకర్

**కాన్‌బెర్రా, నవంబర్ 4:** వాస్తవాధీన రేఖ వెంబడి బలగాల ఉపసంహరణలో భారత్, చైనాలు కొంత పురోగతి సాధించాయని విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జైశంకర్ పేర్కొన్నారు. ఇది స్వాగతించదగ్గ పరిణామం అని తెలిపారు. ఆయన ఆస్ట్రేలియాలో ప్రవాస భారతీయుల సదస్సులో మాట్లాడుతూ ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. వివిధ కారణాలతో మా మధ్య సంబంధాలు తీవ్రంగా దెబ్బతిన్నాయని మీకు తెలుసు. బలగాల ఉపసంహరణలో కొంత పురోగతి సాధించాం. 2020కు ముందు లేని స్థాయిలో వాస్తవాధీన రేఖ వెంబడి భారీగా చైనా తన బలగాలను మోహరించింది. దానికి ప్రతిగా మేమూ మోహరించాం. ఈ సమయంలో ఇతర అంశాల్లోనూ మామధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. బలగాల ఉపసంహరణ తర్వాత మా సంబంధాలు ఏ దిశలో వెళతాయో చూడాలి. ఉపసంహరణ స్వాగతించదగ్గ పరిణామం. ఇది ఇతర అవకాశాలకు ద్వారాలు తెరుస్తుంది అని మంత్రి పేర్కొన్నారు. పశ్చిమాసియా సంక్షోభంపైనా జైశంకర్ స్పందించారు. ప్రస్తుత సమయంలో సంఘర్షణ విస్తరించకుండా ఉండేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇరాన్, ఇజ్రాయెల్ నేరుగా మాట్లాడుకోకపోవడం ఓ పెద్ద అంతరం. దీన్ని తగ్గించేందుకు వివిధ దేశాలు ప్రయత్నిస్తున్నాయి. అందులో మేం కూడా ఉన్నాం అని చెప్పారు. ఉక్రెయిన్, రష్యా యుద్ధంపై జైశంకర్ మాట్లాడుతూ ఇరు దేశాల నేతలతో ప్రధాని మోడీ వ్యక్తిగతంగా మాట్లాడుతున్నారని తెలిపారు.

## 'ప్రధాని మోడీ మా ఇంటికి రావడంలో తప్పులేదు': సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**న్యూఢిల్లీ, నవంబర్ 4:** గణపతి పూజ సందర్భంగా తమ ఇంటికి ప్రధాని మోడీ రావడంపై భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డివై చంద్రచూడ్ స్పందించారు. ప్రధాని రావడంలో తప్పులేదన్న ఆయన అది బహిరంగ భేటీయేనని, వ్యక్తిగత సమావేశం కాదన్నారు. అధికార విభజన అంటే న్యాయ వ్యవస్థ, కార్యనిర్వాహక వ్యవస్థల సమావేశం కావద్దని, చర్చించవద్దని అర్థం కాదన్నారు. ఇండియన్ ఎక్స్‌ప్రెస్ ఏర్పాటుచేసిన కార్యక్రమంలో చీఫ్ జస్టిస్ డివై చంద్రచూడ్ వివిధ అంశాలపై మాట్లాడారు. అయోధ్య తీర్పునకు ముందు దేవుడిని ప్రార్థించడంపై సిజెఐ స్పందిస్తూ తాను అన్ని మతాలపై గౌరవం, విశ్వాసం ఉన్న వ్యక్తినని చెప్పారు. రాజకీయాల్లో పరిణితి అవసరమని న్యాయమూర్తులపై దుష్ప్రచారం చేయడమంటే వ్యవస్థను కించపరచడమేనన్నారు. ఇదిలాఉంటే జస్టిస్ చంద్రచూడ్ నివాసంలో నిర్వహించిన గణపతి పూజలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ పాల్గొన్న విషయం తెలిసిందే. మహారాష్ట్ర సంప్రదాయ టోపీ ధరించి పూజలో పాల్గొన్న ఫొటోలను ప్రధాని సామాజిక మాధ్యమ ఖాతాలో అప్పట్లో పోస్ట్ చేయడంపై విపక్షాలు పలు విమర్శలు గుప్పించిన నేపథ్యంలో సిజెఐ తాజాగా స్పందించారు.

5-11Pg6exHMNWJQE.qxd:5-11Pg6exHMNWJQE.qxd 01/01/01 9:14 AM Page 1




ఆలయం వద్ద దీపాలు వెలిగిస్తున్న మహిళలు

# కార్తీక మాసం.. భక్తులతో ఆలయం కిటకిట

**శివరాత్రిని మరపించిన భక్తజనం**


**శ్రీకాళహస్తి, నవంబరు 4 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తీశ్వ రాలయంలో కార్తీక మాసం మొదటి సోమవారం భక్త జనంతో కిట కిట లాడింది. ఆలయం తరఫున దీపాలు వెలిగించుకునేందుకు మహిళా భక్తులు విశేష సంఖ్యలో హాజరయ్యారు. ఈ ఏడాది మహిళలు దీపాలు వెలిగించుకునే ప్రత్యేక షెడ్లను ఏర్పాటు చేసారు. అలాగే ప్రతినిత్యం సాంప్రదాయ కార్తీక మాల నిర్వహణకు షెడ్లను ఏర్పాటు చేసారు. కార్తీక మాసం మొదటి సోమవారం శ్రీకాళహస్తీశ్వరాలయం ఆవరణ శివనామస్మరణతో దద్దరిల్లింది. ఆలయం శివరాత్రిని మరపించింది. దీపాల వెలిగింపుతో పునీతమైంది. సోమవారం ఆకాశం మేఘావృతం అయినా సన్నగా వర్షం కురుస్తున్నా శ్రీకాళహస్తి పట్టణం, ఆలయ పరిసరాల్లోని నాలుగుమాడవీధులు, సన్నిధివీధి, సువర్ణముఖి నది పరిసరాలు ఓంకార నాదం, శివనామస్మరణతో దద్దరిల్లాయి. వేకువ జాము నుంచి కర్నాటక, తమిళనాడు నుంచి తరలి వచ్చిన భక్తజనం సువర్ణముఖిలో స్నానమాచ రించి స్వామి అమ్మవార్లను దర్శించుకున్నారు. గోపూజ అనంతరం భక్తుల్ని సర్వదర్శనానికి అను మతించారు. కాగా ఐదుగంటల నుంచి స్వామి అమ్మవార్లకు ఆలయం తరఫున అభిషేకాలు ప్రారంభించారు. ఇఒ టి.బాపిరెడ్డి ప్రతి గంటకు ఆలయంలోని తిష్టవేసి భక్తులకు ఎలాంటి ఇబ్బం దులు కల్గకుండా పర్యవేక్షించారు. ఇక ప్రసాదాల తయారీ కేంద్రంలో సిబ్బందికి ముప్పేటలు పట్టాయి. అందనంత మించి భక్తులు రావటంతో భారీ ఎత్తున ప్రసాదాల అమ్మకాలు జరిగాయి.

# సమస్యల పరిష్కారమే అజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్

## కష్టాల్లో ఉన్నవారి కన్నీరు తుడుస్తున్న మంత్రి లోకేష్

## కూటమి ప్రభుత్వంలో ఇప్పటివరకు 45 ప్రజా దర్బార్‌ల నిర్వహణ

## ప్రజల నుండి 4,753 విజ్ఞప్తులు స్వీకరణ



**మంగళగిరి,నవంబరు 4,ప్రభాతవార్త :** రాష్ట్రంలో ఎవరికి ఏ కష్టం వచ్చినా...అనుకోని ఆపద ఎదురైనా మొదటగా గుర్తుకువచ్చేది విద్య,ఐటి శాఖల మంత్రి నారా లోకేష్. నేతృత్వంలో చేపడుతున్న ప్రజాదర్బార్ ఉక్కడకు వస్తేనేలు తమ సమస్యలకు కన్నీళ్ళకు పరిష్కారం లభించినట్లేనని ప్రజలు విశ్వసిస్తున్నారు.మంత్రి లోకేష్‌కు తమ గోడు వినిపిస్తే...ఆలకించి అండగా నిలుస్తారని గట్టిగా నమ్ముతున్నారు.దీంతో ప్రజా సమస్యల పరిష్కారమే ఏకైక ఎజెండాగా సాగుతున్న ప్రజాదర్బార్ కు ప్రజల నుంచి అనూహ్య స్పందన లభిస్తుంది.

**ఇప్పటివరకు 2,219సమస్యలకు పరిష్కారం:** ప్రజా దర్బార్ ద్వారా ఇప్పటివరకు 4,753విజ్ఞప్తులు స్వీకరించారు. 2,219సమస్యలను మంత్రి లోకేష్ ప్రజాదరా ్బర్ పరిష్కారం చూపింది. విజ్ఞప్తుల్లో సగానికి పైగా భూవివాదాలు,హోంశాఖకు సంబంధించిన సమస్యలే ఉన్నాయి.తర్వాత మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ పాఠశాల విద్య,ఇళ్ల నిర్మాణం,పంచాయతీ రాజ్ శాఖకు సంబంధించిన విజ్ఞప్తులు ఉన్నాయి. గతంలో కష్టా ్లలు చెప్పుకుందామని తాడేపల్లి ప్యాలెస్‌కు చేరుకున్న బాధితులను నిర్దాక్షిణ్యంగా బయటకు గెంటేసిన పరిస్థితి గేటుకూడా తాకనివ్వలేదు.ఐదేళ్లలో ఏనాడు ప్రజలు తాడేపల్లి ప్యాలెస్‌లోకి రానివ్వలేదు. దారాపు ఒకటిన్నర కిలోమీటర్ల రోడ్డును బ్లాక్ చేశారు.బారికేడ్లు వరదాలతో ప్రజలను నిలువరించారు.దీంతో ప్రజాగ్రహానికి గురై వైసీపీ భారీ ఓటమిని చవిచూసింది.ఈ ఐదేళ్లలో తాముపడిన బాధలు చెప్పుకునేందుకు ఉండవల్లిలోని మంత్రి లోకేష్ నివాసానికి ఉద యం నుంచే బారులు తీరుతు న్నారు. వారిపట్ల ఎలాంటి ఆంక్షలు,సెక్యూరిటీ నిబంధనలు లేవు.

**ప్రజలను స్వయంగా కలుసుకొని విజ్ఞప్తుల స్వీకరణ**

తుఫాన్లను సైతం లెక్కచేయకుండా సమస్యల పరిష్కారం కోసం బాధితులు ప్రజాదర్బార్ కు తరలివస్తున్నారు.ప్రజలకోసం తమ ఇంటి ద్వారాలు ఎప్పుడూ తెరిచే ఉంటాయని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని మంత్రి లోకేష్ నిలబెట్టుకున్నారు.ప్రజాదర్బార్‌కు ఉదయం 8నుంచి 10గంటల వరకు అందుబాటులో ఉంటూ ప్రజలకు అండగా నిలుస్తున్నారు. ఉండవల్లి నివాసంలోనే కాకుండా జిల్లాల పర్యటనలోనూ ప్రజాదర్బార్ నిర్వహించి అక్కడి ప్రజలకు భరోసా కల్పిస్తున్నారు.ప్రజా దర్బార్ సిబ్బందితో ప్రతి 15రోజులకు ఒకసారి సమీక్ష నిర్వహిస్తున్నారు.వివిధ శాఖల వారీగా వచ్చిన సమస్యలు ఎన్ని పరిష్కారం చేయగలిగాం అనే వివరాలు అడిగి తెలుసుకుంటున్నారు.స్వయంగా తానేమంత్రులతో మాట్లాడి సంబంధిత శాఖల సమస్యలు త్వరితగతిన పరిష్కరింపచాలని కోరుతున్నారు.ప్రతి కేబినెట్ సమావేశంలో అప్ప టివరకు తాముస్వీకరించిన విజ ప్తులను మంత్రు లకు అందజేస్తున్నారు. సమస్యలు పరిష్కారం అయ్యేంత వరకు సిబ్బంది సంబంధిత శాఖలతో నిరంతరం సం ప్రదింపులు జరుపుతున్నారు.

# నలుగురిని బలి తీసుకున్న 'ఫ్లెక్సీ' వివాదం

## వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు


మృతులు బొల్లా వీర్రాజు, మారిశెట్టి మణికంఠ, పామర్తి నాగేంద్ర, కాసగాని కృష్ణ (ఫైల్)

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, నవంబరు 4, ప్రభాతవార్త:** రెండు సామాజిక వర్గాలు ఏర్పాటు చేసుకున్న ఫ్లెక్సీల కారణంగా, ఒక వర్గం వారు ఫ్లెక్సీ ఏర్పాటు చేసే సమయంలో విద్యుత్ షాక్‌కు గురై నలుగురు యువకులు మృతి చెందిన సంఘటన తూర్పుగోదావరి జిల్లా ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సోమవారం తెల్ల ్లవారుజామున చోటు చేసుకుంది. తాడిపర్రు గ్రామంలో గత 19 నెలలుగా సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహావిష్కరణ వివాదం రెండు సామాజిక వర్గాల మధ్య ఆరని చిచ్చుగా మారింది. గత వారం క్రితం కొవ్వూరు రెవెన్యూ డివిజనల్ అధికారి సమస్యను చక్కదిద్ది ్ద ఒక పరిష్కారం చూపించారు. సదరు పాపన్న గౌడ్ విగ్రహం ప్రస్తుతం ఉన్న చోటు నుండి వేరొక చోటకి తరలించి నిర్మాణం చేసుకోవాలని సూచించారు. ఆర్డీఓ సూచనల మేరకు సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ విగ్రహాన్ని అక్కడి నుంచి తొలగించి మరొక ప్రదేశంలో నిర్మాణానికి ఏర్పాట్లు చేసుకున్నారు. సోమవారం అట్టహాసంగా విగ్రహ ప్రారంభోత్సవ కార్యక్రమం ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఇందులో భాగంగా రెండు తెలుగు రాష్ట్రాల నుండి గౌడ సామాజిక వర్గానికి చెందిన నేతలు, ప్రముఖ సినీ నటుడు సుమన్ కార్యక్రమానికి హాజరవు తున్నారు.

విగ్రహ ఏర్పాటు సందర్భంగా చేసిన ఫ్లెక్సీలను, కార్యక్రమం అయిన వెంటనే తొలగి స్తామనే షరతుతో ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. ఇదిలా ఉండగా మరో సామాజిక వర్గానికి చెందిన యువకులు ఆ సందర్భంగా గ్రామంలో ఆంక్షలు ఉన్నప్పటికీ వారి నేతకు సంబంధించిన 25 అడుగుల భారీ ఫ్లెక్సీ ఏర్పాటు చేశారు. 'ఎవడ్రా మనల్ని ఆపేది' అనే శీర్షికను ప్రత్యర్థులు రెచ్చగొట్టే విధంగా ఫ్లెక్సీపై ముద్రించారు. ఇది చూసి గౌడ సామాజిక వర్గానికి చెందిన యువకులు కౌంటర్‌గా 25 అడుగుల సరా ్ద ర్ సర్వాయి పాపన్న గౌడ్ కటౌట్ ఏర్పాటు చేసి 'మేమేరా మిమ్మల్ని ఆపేదంటూ' టాగ్ లేని ఇచ్చారు. ఈ ఫ్లెక్సీ ఏర్పాటు చేసే క్రమంలో 11 కెవి కరెంట్ లైన్ కటౌట్‌కు తగిలి విద్యుత్ షాక్‌కు గురవ్వడంతో నలుగురు యువకులు అక్కడికక్కడే మృతి చెం దారు. మరో ఇద్దరికి గాయాలు అయ్యాయి. మృతి చెందిన వారిలో బొల్లా వీర్రాజు (26), మారిశెట్టి మణికంఠ (28), పామర్తి నాగేంద్ర (23),కాసగాని కృష్ణ (20) మృతి చెందగా కోమటి అనంతరావు (38), తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతున్నాడు.

**వివాదాస్పదంగా మారిన కలెక్టర్ వ్యాఖ్యలు:** జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంఘటన స్థలాన్ని పరిశీలించేందుకు తాడిపర్రు వచ్చారు. గ్రామంలో విచ్చలవిడిగా ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు చూసి ఆమె సీరియస్ అయ్యారు. ఫ్లెక్సీలను వెంటనే తొలగించి అరగంటలో తనకు రిపోర్ట్ చేయాలని అధికారులు ఆదేశించారు. చనిపోయిన వ్యక్తులకు ఒక్కొక్కరికి ఐదు లక్షలు ఎక్స్‌గ్రేషియో ప్రభుత్వం ప్రకటించినట్లు తెలియజేశారు.

ఇంతలో గ్రామస్థులు ఒకరు సంఘటన జరగడానికి గల కారణాన్ని వివరించే క్రమంలో ఉద్దేశపూర్వకంగా అవతలి వర్గం వారు ఎటువంటి సందర్భం లేకుండా ఎవడ్రా మమ్మల్ని ఆపేదని విధంగా 25 అడుగుల ఎత్తున భారీ కటౌట్ ఏర్పాటు చేశారని, అదిచూసి ఆవేశపడిన తమ కుర్రాళ్ళు తమకు తెలియకుండా కౌంటర్‌గా మరో కౌటౌట్ ఏర్పాటు చేసే ప్రయత్నంలో మృత్యువాత పడా ్డరని చెప్పే ప్రయత్నం చేస్తుండగా, కలెక్టర్ కలుగజేసుకుని వాళ్ల ఫ్లెక్సీల మీకు సమస్య ఏంటి, మీరెందుకు ఏర్పాటు చేశారని ప్రశ్నించడంతో గ్రామస్థులు ఒక్కసారిగా వాళ్ళ ఫ్లెక్సీ పెడితే సమస్య కాదు, మేము పెడితే సమస్య అంటూ కలెక్టర్‌ని నిర్భం దించే ప్రయత్నం చేశారు.

ఇంతలో పోలీసులు కలుగజేసుకుని గ్రామస్థుల్ని అడ్డు తొలగించడంతో కలెక్టర్ అక్కడ నుంచి వెళ్లిపోయారు. మృతుల కుటుంబ సభ్యులు తీవ్ర ఆగ్రహంతో ఆ ఫ్లెక్సీ పెట్ట ్డం వల్లనే తమ వారు మృతి చెందారని, ఫ్లెక్సీ పెట్టి ్న వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పాపన్న గౌడ్ విగ్రహం వద్ద దీక్షకు దిగారు.

**సమస్యను చక్కదిద్దిన మాజీ ఎమ్మెల్యే శేషారావు..**

ఆవేశంతో యువకులు గ్రామంలో ఉన్న ఫ్లెక్సీలు చింపేయడంతో యువకులను నచ్చ జెప్పడానికి మాజీ ఎమ్మెల్యే బూరుగుపల్లి శేషారావు శతవిధాల ప్రయత్నం చేసి, యువకులను శాంతింపజేశారు. ప్రస్తుతానికి సమస్య సద్దుమణిగినా గ్రామంలో శాంతియుత వాతావరణం ఎప్పటికీ వస్తుందో అంటూ గ్రామస్థులు ఆవేదన చెందుతున్నారు.


ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం పలుకుతున్న అక్కడి తెలుగువారు.

# సిడ్నీలో స్పీకరు అయ్యన్నపాత్రుడుకి ఘనస్వాగతం

**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** ఆస్ట్రేలియాలోని సిడ్నీ నగరంలో ఆంధ్రప్రదేశ్ శాసనసభ స్పీకర్ చింతకాయల అయ్యన్న పాత్రుడు కి ఘనస్వాగతం లభించింది. ఆదివారం అర్థరాత్రి ఆయన సిడ్నీ నగరానికి చేరుకున్నారు. న్యూ సౌత్ వేల్స్ పార్లమెంట్ అతిథ్యంగా ఏర్పాటుచేసిన 67వ కామన్వెల్త్ పార్లమెంటరీ కాన్ఫరెన్స్ 3వ తేదీ నుంచి 8వ తేదీ వరకు ఐదు రోజులు జరుగనుంది. ఈ కాన్ఫరెపన్స్‌లో పాల్గొ నడానికి ఆయన అక్కడికి వెళ్లారు. స్పీకర్ అయ్య న్నపాత్రుడు తో పాటు ఆయన కుమారుడు చింత కాయల రాజేష్, ఆంధ్రప్రదేశ్ శాసనసభ కార్య దర్శిప్రసన్నకుమార్ సూర్యదేవర కూడా ఉన్నారు. ఆయన సీడ్నీ అందర్జాతీయ విమానాశ్రయానికి చేరుకున్నప్పుడు, అక్కడ నివసిస్తున్న తెలుగు ప్రజలు ఆయనకు ఘనస్వాగతం పలికారు. స్పీకర్ అర్థరాత్రి వచ్చినప్పటికి , పెద్ద సంఖ్యలో తెలుగు ప్రజలు హాజరై ఘన స్వాగతం పలికారు.

# రేపు దుర్గమ్మ ఆలయ హుండీ లెక్కింపులు

## శ్రీమల్లేశ్వరస్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ


పొన్నం ప్రభాకర్‌కు దుర్గమ్మ చిత్రపటం అందజేస్తున్న కెఎస్.రామారావు,భవానీ దీక్షల కరపత్రం ఆవిష్కరిస్తున్న కమిషనర్ సత్యనారాయణ తదితరులు

**ఇంద్రకీలాద్రి, నవంబరు 4, ప్రభాతవార్త :** ఈనెల 6వ తేదీ దుర్గమ్మకు భక్తులు హుండీల ద్వారా సమ ర్పించిన కానుకలను లెక్కిస్తామని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.

**శ్రీమల్లేశ్వరునికి కార్తీకమాస పూజలు:** దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీకమాస పూజలు సోమ వారం ఆగమోక్తంగా నిర్వహించారు. ఈ సం దర్భంగా ప్రదోషకాలంలో ఆకాశదీపాన్ని ఎండో మెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ. ఇఓ కెఎస్ రామారావు కార్యక్రమంలో ఎండోమెంట్ కమీషనర్ ఎస్ సత్యనారాయణ, ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇఓ కెఎస్ రామారావు మాట్లాడుతూ ఈనెల 5న నాగుల చవితి సందర్భంగా శ్రీ వల్లీదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ స్వామివార్లకు పం చామృతాభిషేకం, భక్తులచే ప్రతిరోజూ సాయం త్రం 6.30గంలకు ఆర్జితసేవగా దీపోత్సవం, ఈనెల 15న కార్తీకపూర్ణిమ పర్వదినాన కోటి దీపోత్సవం, జ్వాలాతోరణం, పూర్ణిమసందర్భంగా గిరిప్రదక్షణ, శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని ఆలయంలో కృత్తికా దీపోత్సవం నిర్వహిస్తామని తెలిపారు. ఈనెల 11, 12, 15, 18, 25, 26, 29 తేదీల్లో బిల్వార్చన నిర్వహిస్తామన్నారు. సహస్ర లింగార్చన రు.500 టికెట్టు, రుద్రహోమం రు.1వెయ్యి, ఊంజల్‌సేవ రు.500 టికెట్టు ఒకరోజుకు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చున్నారు. అలాగే నెలరోజులకు గాను సహస్రలింగార్చనకు రు,5,116లు, ప్రత్యేక బిల్వార్చనకు రు.2వేలు, ఊంజల్‌సేవ దీపారాధనకు రు.50 (ఒక టికెట్టు)కు భక్తులు చెల్లించి పాల్గొనవచ్చు అని ఇఓ కెఎస్ రామారావు ప్రకటించారు.


**దుర్గమ్మవారి సేవలో తెలంగాణ మంత్రి పొన్నం ప్రభాకర్ :** దుర్గమ్మను సోమవారం దుర్గమ్మను దర్శించుకున్నారు. ఆయనకు దుర్గమ్మవారి చిత్రపటం, ప్రసాదం, శేషవస్త్రం ఇఓ కెఎస్ రామారావు అందజేశారు. వేదపండితులు వేదాశీర్వ చనాలు పలికారు.

**దుర్గమ్మకు గాన నీరాజనం:** దుర్గమ్మ ఆలయంలో సోమవారం సాయంత్రం కళావేదికపై శ్రీ వీణాధరి సంగీత శిక్షణాలయం వారిచే కర్నాటక సంగీతం వీనుల విందుగా అందించారు. శిక్షణాలయంకు చెందిన గురువులు సుసర్ల నందిని శ్రీనివాస్, నేతృత్వంలో శిష్యులు జిరాజేశ్వరి, ఎస్ తరుణిలు తమ గాన నీరాజనం సమర్పించారు.

విశ్వనాథ శరవణ్ సహా ముగ్గురు ఈ గానామృ తఝరికి మృదంగ సహకారం అందించారు. ఇఓ కెఎస్ రామారావు, డిప్యూటి ఇఓ రత్నరాజుకళాకారులకు దుర్గమ్మ వారి ప్రసాదాలు, మెమొంటో అందించారు.

**శ్రీమల్లేశ్వర స్వామివారి ఆలయంలో అన్నప్రసాద వితరణ:**

దుర్గమ్మవారి ఆలయంలో పవిత్ర కార్తీక మాసం మొదటి సోమవారం సందర్భంగా స్వామి వార్ల ఆలయ ప్రాంగణంలో 2,500 మం దికి అన్నప్రసాద వితరణను దేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహించారు. కార్యక్రమంలో ఇఓ కెఎస్ రామారావు పాల్గొన్నారు.


ఆప్కాబ్ ఉద్యోగుల తరపున సీఎం చంద్రబాబుకు విరాళం అందిస్తున్న అచ్చెన్ననాయుడు

# వరద బాధితులకు రూ.1.16కోట్లు విరాళం అందించిన ఆప్కాబ్

**విజయవాడ,నవంబరు4,ప్రభాతవార్తప్రతినిధి:** వరద బాధితుల కోసం ఆప్కాబ్ రూ.1.16కోట్లు విరాళాన్ని అందించింది. వ్యవసాయశాఖామంత్రి కింజరపు అచ్చెన్న నాయుడు ఆ మొత్తానికి చెక్కును సీఎం చంద్రబాబు నాయుడికి స్వయంగా అందించారు. దీంతోపాటు ఆప్కాబ్ ఉద్యోగులు రూ. 8,06, 597లు విరాళాన్ని సమకూర్చారు.

ఈ మొత్తాన్ని అచ్చెన్ననాయుడు సీఎం చంద్రబాబుకు అందించారు.సహకారశాఖ ముఖ్య కార్యదర్శి అహ్మద్ బాబు,ఆప్కాబ్ ఎండీ డాక్టర్ పీఎస్ రెడ్డి,సీజీఎం లు ఎన్,వెంకటరత్నం, రామచంద్రయ్య, ఉద్యోగులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# మంత్రి మండిపల్లి రూ.10 లక్షల విరాళం




**విజయవాడ, నవంబరు 4 ప్రభాతవార్త ప్రతినిధి:** రాజధాని నిర్మాణానికి, అన్న క్యాంటీన్ నిర్వహణకు రాయచోటి నియోజకవర్గానికి చెందిని వ్యాపారస్తులు వర్తకులు సంఘాలవారు 10 లక్షల రూపాయల విరాళాన్ని అందజేశారు. సంబంధిత చెక్‌లను అమరావతి సచివాలయంలో సీఎం చంద్రబాబు నాయుడుకి రాష్ట్ర రవానా, యువజన క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రామ్ ప్రసాద్ రెడ్డి అందజేశారు.

**సీఎం చంద్రబాబు కి చెక్ అందజేసిన రాష్ట్ర రవాణా యువజన శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి**

# కర్నూలులో ఎఎన్‌యు పరీక్షా కేంద్రం రద్దు

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,నవంబర్ 4,ప్రభాతవార్త :** వర్సిటీ పరిధిలో కర్నూలు జిల్లాలో జరుగుతున్న దూరవిద్య పరీక్షా కేంద్రా లను ప్రత్యేక పరిశీలక బృందం సోమవారం విస్తృతంగా తనిఖీలు చేపట్టారు.ఈ తనిఖీల్లో భాగంగా ఉమ్మడి కర్నూలు జిల్లాలోని గూడూరు పట్టణంలో ఉన శ్రీ శ్రీనివాస జూనియర్ కళాశాల్లో యూనివర్సిటీ నిబం ధనలకు విరు ద్ధంగా పరీక్షలు నిర్వహిస్తున్నట్లు గుర్తించడం జరి గింది.పరీక్ష నిర్వాహకులు పలు అవకతవకలకు పాల్పడినట్లు గుర్తించడం జరి గింది.ఇదే అంశాన్ని వర్సిటీ దూరవిద్య పరీక్షల కోఆర్డినేటర్ ఆచార్య డి.రామచంద్రన్ దృష్టికి తీసుకెళ ్లగా అవకతవలకు పాల్పడిన సెంటర్‌ను దగ్గరలో ఉన ్న మరోక సెంటర్‌కు మార్చాలని ఆదేశించడం జరిగింది. ఆయన ఆదేశాలతో గూడూరు శ్రీశ్రీనివాస్ జూనియర్ కళాశాల పరీక్షా కేంద్రాన్ని రద్దు చేయడం జరిగింది. ఆ కేంద్రం పరీక్షలకు హాజ రవుతున్న విద్యార్థలకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా వర్సిటీ పరిధిలో 7వ తేది నుంచి జరిగే యూజి,పిజీ పరీక్షలను గూడూరు శ్రీశ్రీనివాస జూని యర్ కాలేజీ పరీక్షా కేంద్రాన్ని కర్నూలు పట్టణంలోని బి తాం డ్రపాడు ఎస్ఎల్ఎస్ కళాశాలలో పరీక్ష కేంద్రాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమగ్ర మైన నివేదికను వర్సిటీ అధి కారులకు సమర్పించినట్లు పరీ శీలక బృందం సభ్యులు తెలిపారు.



# వైఎస్సార్సీలో దిద్దుబాటు చర్యలు మొదలైందా?!

**ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులు జరగబోతున్నాయా!**

**నేడే వైఎస్సార్సీ ఇన్‌ఛార్జీల సమావేశం**

**ఒంగోలు, ప్రభాతవార్త:** అనుభవం అయితే కానీ తత్వంబోధపడదని పెద్దలు అంటారు. వైసీపీలో ప్రస్తుతం అలాంటి పరిస్థితి ఉందని అంటున్నారు. ఎందుకంటే వైసీపీ ఇప్పుడు తప్పు ఎక్కడ జరి గిందో తెలుసుకుంటుంది. పూర్తిగా పోస్టుమార్టం చేస్తుంది. ఒక విధంగా చూస్తూ దిద్దుబాటు చర్యలకు దిగుతుంది. గతంలో చేసిన తప్పుడు ప్రయోగాలకు స్వస్తి అంటుంది. ఇంతకి వైసీపీ చేసింది ఏంటీ, ఏమి చేయబోతుంది అనేది ఇప్పుడు ప్రశ్నార్థకం. వైసీపీ 2019లో అధికారంలోకి వచ్చింది. ఏకంగా 151 సీట్ల భారీ మెజార్టీతో ప్రభుత్వం ఏర్పాటు చేసింది. ఐదేళ్లు వైసీపీ అనుకున్నది అనుకున్నట్లే అయింది. దాంతో 2024 లో ఒక పెద్ద ప్రయోగం చేసింది. అది ఏంటంటే మొత్తం 80కి పైగా అసెంబ్లీ సీట్లలో కొత్త వాళ్ళని దించడం. ఆ కొత్త వారు ఎవరో కాదు వేరే నియోజకవర్గం నుంచి తెచ్చి అక్కడ వారిని పోటీకి పెట్టారు. అలా చూస్తే వారు పాత నియోజకవర్గం వదిలి ఎక్కడో విసిరిపారేసినట్లు ఉన్న కొత్త సీట్లోకి బదిలీ అయ్యారు. ఎన్నికల ముందు ఈ బదిలీలు అన్ని బెడిసికొట్టాయి. ఎవరికి పట్టు లేకుండా పోయింది. చివరికి ఘోరంగా ఓటమి పాలయ్యారు. 11సీట్లకే పరిమితం అయ్యారు. దీంతో వైసీపీ అధినాయకత్వం ఇప్పుడు మనసు మార్చుకుంది. పాత వారిని వారి సొంత నియోజకవర్గాలకు పంపిస్తుంది. 2019లో భారీ మెజార్టీతో గెలిచిన వారిని తిరిగి ఆయా సీట్లకు కట్టబెడుతుంది. వారు ఐదేళ్లుగా పాతుకుపోయారు. కేడర్‌తో వారికి మంచి అనుభవం ఉంది. అందువల్ల వారికే మళ్లీ బాధ్యతలు అప్పగిస్తే వారు చక్కగా పని చేసుకోగలుగుతారని అది అంతిమంగా వైసీపీకి ఉపయోగపడుతుందని ఆలోచిస్తుంది. దాంతో పాత వారంతా చాలా సంతోషంగా ఉంటున్నారు. నిజానికి వైసీపీ అటు నుంచి ఇటు అంటూ టో టల్‌గా మార్చేసిన ఎవరు కూడా ఎన్నికల్లో ఓడిన తరువాత తమను బదిలీ చేసిన సీట్లల్లోకి వెళ్ళలేదు. దాంతో అక్కడ పార్టీ యాక్టివ్ పూర్తిగా ఆగిపోయింది. వైసీపీ జిల్లాలోని కొన్ని చోట్ల అధ్యక్షులను పెండింగ్‌లో పెట్టింది. ఇప్పుడు వారి పనితీరు బేరీజు వేసుకుని ఎన్నికల వేళ ఏవైనా మార్పులు చేయాల్సి వస్తే అప్పుడు చూసుకో వచ్చున్నది హైకమాండ్ ఆలోచనగా ఉందంట. దీంతో ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసీపీలో భారీ మార్పులే జరగబోతున్నాయా ఆ దిశగా పార్టీ కసరత్తు జరుగుతుందా, ఎన్నికల టైంలో నియోజకవర్గం మారిన నేతలు కొత్త స్థానాలు మాకొద్దు బాబోయ్ అని మొత్తుకుంటున్నారని సమాచారం. జిల్లాలో ఎలాంటి మార్పులకు అవకాశం ఉంది. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో ఒక ఒంగోలు అసెంబ్లీ నియోజకవర్గం మినహా మిగతా 12 చోట్ల 2024 ఎన్నికల్లో కొత్త అభ్యర్థులనే బరిలోకి దించింది వైసీపీ. కేవలం యర్రగొం డపాలెం, దర్శి మాత్రమే గెలవగలిగింది. పార్టీ అధిష్టానం వ్యూహాలు వర్కౌట్ కాకపోవడంతో 2019 ఎన్నికల్లో భారీ మెజార్టీతో గెలిచిన నియో జకవర్గాల్లో సైతం ఈసారి దారుణ పరాజయాన్ని చవిచూడాల్సి వచ్చింది. ఈ ఎన్నికల తరువాత జరిగిన పోస్టుమార్టంలో తప్పు తెలుసుకున్న అధిష్టానం దిద్దుబాటు చర్యలు మొదలు పెట్టినట్లు తెలిసింది. ఇప్పటికే జిల్లా అధ్యక్షుడిని మార్చిన అధిష్టానం ఇక నియోజకవర్గ ఇన్‌ఛార్జీలను మార్చాలనకుంటున్నట్లు సమాచారం. వికటించిన ప్రయోగాలన్నింటికి స్వస్తి చెప్పి తిరిగి నాయకులందరిని ఎవరి నియోజకవర్గాలకు వారిని పంపాలని అనుకుంటున్నారంటా పార్టీ పెద్దలు. ఈ క్రమంలోని ప్రకాశం జిల్లాలోని సంతనూతల పాడు, గిద్దలూరు, మార్కాపురం ఇన్‌ఛార్జీల మార్పు ఉండవచ్చని చెప్పుకుంటున్నారు. గత ఎన్నికల్లో సంతనూతలపాడు నుంచి పోటీ చేసి ఓడిన మాజీ మంత్రి మేరుగ నాగార్జునకు ఇటీవల బాపట్ల జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్ష బాధ్యతలు అప్పగించారు. దీంతో ఆయన సొంత నియోజకవర్గం వేమూరుకు బదిలీ అవ్వవచ్చని భావిస్తున్నారు. ఇప్పటికే అక్కడ ఆయన అనుచరులు బాస్ ఇజ్ బ్యాక్ అంటూ వాట్సప్ పోస్టింగ్‌లు చేస్తుండటంతో వివాదస్పందంగా మారింది. బాధ్యతలు ఇవ్వకముందే అలా ఎలా చేస్తారంటూ వేమూరు వైసీపీ ఇన్‌ఛార్జీ వరికూటి అశోక్‌బాబు తీవ్ర అభ్యంతరం చేస్తున్నట్లు సమాచారం. బాపట్ల జిల్లా వైసీపీ అధ్యక్షుడిగా మేరుగ నాగార్జున బాధ్యతలు స్వీకార కార్యక్ర మంలోనే ఈ విషయాన్ని నేరుగా ప్రస్తావించినట్లు సమాచారం. గత ఎన్నికల్లో మార్కాపురం నుంచి పోటీ చేసిన అన్నా రాంబాబు, గిద్దలూరు నుంచి పోటీ చేసిన కుందురు నాగార్జునరెడ్డి కూడా 2019 ఎన్నికల్లో పోటీ చేసి గెలిచిన స్థానాలకే రీబ్యాక్ అవ్వాలని చూస్తున్నట్లు సమాచారం. మార్కాపురం నుంచి 2019 ఎన్నికల్లో గెలిచిన నాగార్జునరెడ్డి గత ఎన్నికల్లో గిద్దలూరు నుంచి బరిలోకి దిగి స్వల్ప తేడాతో ఓడారు. ఫలితాల తరువాత అడపా దడపా గిద్దలూరు వెళ్తున్నా ఆయన మనసంతా మార్కాపురం నియోజకవర్గం మీదనే ఉంది. తాను తిరిగి మార్కాపురం వెళ్తానని పార్టీ అధినేతకు చెప్పినట్లు సమాచారం. అందుకు జగన్ కూడా త్వరలోనే అంతా సర్దుబాటు చేస్తానని మాట ఇచ్చినట్లు విశ్వసనీయ సమాచారం. స్థానిక పార్టీ వర్గాలు దీంతో ఇప్పటికే కొందరి ద్వితీయ శ్రేణి నేతలు, ప్రస్తుత ఇన్‌ఛార్జీఅన్నా రాంబాబును వదిలేసి కుందురు నాగార్జునరెడ్డికి టచ్‌లోకి వెళ్ళినట్లు సమాచారం. ఇక గిద్దలూరు విషయానికి వస్తే 2019 ఎన్నికల్లో 80వేలకు పైగా మెజార్టీతో గెలిచిన అన్నా రాంబాబును మార్కాపురంలో పోటీ చేయించింది అధిష్టానం. ఓటమి తరువాత అన్నా రాంబాబు కూడా గిద్దలూరు వెళ్ళడానికే మొగ్గు చూపుతున్నట్లు తెలిసింది. 2009 నుంచి గిద్దలూరులో రాజకీయాలు చేసిన అనుభవంతో ఇక అక్కడే ఉండాలనుకుంటున్నట్లు రాంబాబు తన అనుచరుల వద్ద ప్రస్తావించినట్లు సమాచారం. అయితే ఆయన రీఎంట్రీని కొందరు స్థానిక నేతలు వ్యతిరేకిస్తున్నట్లు తెలుస్తోంది. ఒక వేళ ఇన్‌ఛార్జీని మారిస్తే తమకు అవకాశం ఇవ్వాలని కొందరు అడుగుతున్నట్లు తెలిసింది. గత ఎన్నికల్లో టికెట్ ఆశించిన వైసీపీ నేత కారుమూడి రమణారెడ్డి మెజార్టీ నేతలు గిద్దలూరు నియోజకవర్గం నేతలకే ఇన్‌ఛార్జీ అవకాశం కోసం చూస్తున్నారని సమాచారం. ఈ పరిస్థితుల్లో జిల్లాలో ఇవేనా లేక ఇంకేమైనా నియోజకవర్గాల ఇన్‌ఛార్జీలు మారతారన్న చర్చ జరుగుతుంది రాజకీయ వర్గాల్లో. దీంతో జరగబోయే మార్పులు కోసం ఉత్కంఠగా ఎదురుచూస్తున్నాయి. మంగళవారం నాడు వైఎస్సార్‌సీపీ జిల్లా ఇన్‌ఛార్జీల సమావేశానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ కారుమూరి నాగేశ్వరరావు, ఒంగోలు పార్లమెంటు పరిశీలకుడు చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, ప్రకాశం జిల్లా వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే డాక్టర్ బూచేపల్లి శివప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లా పార్టీ కార్యాలయంలో సమావేశం నిర్వహించనున్నారు. ఈ సమావేశంలో పార్టీ అనుబంధ సంస్థల నియామకం గురించి పార్టీకి జవసత్వాలు కలిగేలా చర్యలు తీసుకోవడం, ఇన్‌ఛార్జీల మార్పు వంటి తదితర అంశాలపై చర్చించనున్నట్లు విశ్వసనీయ వర్గాల సమాచారం.

5-11P□g7exHMNWJQE.qxd:5-11P□g7exHMNWJQE.qxd 01/01/01 9:12 AM Page 1



# అధికారులు ఆలయాల బాట

## ప్రజలు, పర్యాటకుల ఆకర్షణతో ఆదాయం పెంపు లక్ష్యం

## క్యూఆర్ కోడ్ సిస్టంతో పూజలు, అన్నదానానికి విరాళాల సేకరణ

## అన్ని దేవాలయాల వెబ్‌సైట్లు ఒకే గొడుగు కిందకు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** రాష్ట్ర దేవాదాయ, ధర్మాదాయ శాఖ మరో వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టింది. పవిత్ర కార్తీక మాసాన్ని దృష్టిలో ఉంచుకుని అధికారుల ఆలయాల బాటను ప్రారంభించింది. ఇందులో భాగంగా దేవాదాయ శాఖకు చెందిన ప్రతీ అధికారి ఆలయాన్ని సందర్శించడంతోపాటు ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు. కార్తీక మాసం, ధనుర్మాసంలో భాగంగా విధిగా ఉన్నతాధికారులు, ఈవోలు ఆలయాలకు వెళ్లేలా ఇప్పటికే దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ స్పష్టమైన ఆదేశాలు ఇచ్చారు. ప్రజలు, పర్యాటకులను దేవాలయాలకు ఆకర్షించడం లక్ష్యంగా ఈ కొత్త కార్యక్రమాన్ని దేవాదాయ శాఖ ప్రారంభించింది. తద్వారా దేవాలయాలకు ఆదాయం కూడా భారీ స్థాయిలో పెరుగుతుందని దేవాదాయ శాఖ భావిస్తున్నది. కాగా, రాష్ట్రంలో మొత్తం 704 ఆలయాలు దేవాదాయ శాఖ పరిధిలో ఉన్నాయి. రెండు మూడు మండలాల్లోని ఆలయాలకు కలిపి ఒక ఈవో ఉండగా, పెద్ద ఆలయాలకు ప్రత్యేకంగా ఒక ఈవో ఉన్నారు. అయితే, వారు ఆలయాల అభివృద్ధిపైనే ఎక్కువగా దృష్టి సారిస్తున్నారు. కానీ, ప్రజలు, భక్తులు, పర్యాటకులతో ఇంటరాక్ట్ కావడం లేదనీ, దీంతో కొంత గ్యాప్ ఉన్నదని ప్రభుత్వం భావిస్తున్నది. దీంతో వారికి దగ్గర చేయడంలో పాటు పర్యాటలకు ఆకర్షించే అంశంపై కసరత్తు ప్రారంభించింది. దేవాలయాలకు వచ్చే భక్తుల సంఖ్య పెరిగితేనే ఎక్కువ ఆదాయం సమకూరుతుందనీ, ఆలయాలను సైతం అదే స్థాయిలో అభివృద్ధి చేయవచ్చని ప్రభుత్వం భావిస్తున్నది. మరోవైపు, ఆలయాల అభివృద్ధికి సేకరించే విరాళాలు సైతం పకడ్బందీగా ఖర్చు పెట్టేందుకు ప్రణాళికలు రూపొందిస్తున్నారు. క్యూఆర్ కోడ్ సిస్టంతో పూజలు, ఆలయాల్లో అన్నదానం కార్యక్రమాలకు విరాళాలు సైతం సేకరించేందుకు కసరత్తు చేస్తున్నారు. అన్ని దేవాలయాల వెబ్‌సైట్లను ఒకే గొడుకు కిందకు తీసుకురావడంతోపాటు త్వరలోనే యాప్‌ను దేవాదాయ శాఖకే ప్రత్యేకంగా తయారు చేయబోతున్నారు.



# ఘనంగా చినజీయర్‌స్వామి తిరునక్షత్ర మహోత్సవాలు

**శంషాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** శ్రీమన్నారాయణ చిన జీయర్ స్వామి తిరునక్షత్ర మహోత్సవ వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. తిరునక్షత్రం వేడుకల్లో భాగంగా సోమవారం పలు కార్యక్రమాలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. సోమవారం ఉదయం వికాస తరంగిణి ద్వారా వివిధ రాంగాల్లో సేవలు అందిస్తున్న కార్యకర్తలకు చిన్న జీయర్‌స్వామి ఆశీస్సులు అందించారు. అలాగే సాయంకాలం 31వ సహస్ర కలశాభిషేక మహోత్సవానికి అంకురార్పణ జరిగింది. మంగళవారం ఉదయం తొమ్మిది గంటలకు శ్రీరామచంద్రునికి 1,000 కళశాలతో అభిషేక కార్యక్రమం జరుగనుంది.



# డెడికేషన్ కమిషన్ ఏర్పాటుపై బిసి నేతల హర్షం

## సిఎం రేవంత్‌రెడ్డితో ఆర్. కృష్ణయ్య సమావేశం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్లకు సంబంధించి డెడికేషన్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయంపై బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం జూబ్లీహిల్స్ నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిసిన మాజీ ఎంపీ ఆర్.కృష్ణయ్య,ఎమ్మెల్యే దానం నాగేందర్, ఫిషర్ మెన్ కార్పొరేషన్ ఛైర్మన్ మెట్టు సాయి కుమార్, బీసీ సంఘం నేతలు కలిశారు.డెడికేటెడ్ కమిషన్ ఏర్పాటు చేయాలన్న ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తూ ఆర్.కృష్ణయ్య, బీసీ సంఘం నేతలు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఆర్.కృష్ణయ్య, బీసీసంఘం నేతలు కృతజ్ఞతలు తెలిపారు. బీసీ రిజర్వేషన్ల విషయంలో ప్రత్యేక కమిషన్ ఏర్పాటు చేయాలన్న హైకోర్టు ఆదేశాలు ఇచ్చిన నేపథ్యంలో ఆదివారం సాయంత్రం మంత్రులు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, శ్రీధర్‌బాబు,దామోదర రాజనర్సింహ,పిసిసి అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్,సిఎం ముఖ్యకార్యదర్శి శేషాద్రి,బీసీ సంక్షేమ శాఖ ముఖ్యకార్యదర్శి బుర్రా వెంకటేశం తదితరులు కలిసి సిఎం రేవంత్‌రెడ్డితో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా డెడికేషన్ కమిషన్ ఏర్పాటుకు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.

# టికెట్ చార్జీలు పెరిగాయనే ప్రచారంలో వాస్తవం లేదు

## టీజీ ఆర్టీసీ ఎండి సజ్జనార్

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త :** టీజీ ఆర్టీసీ బస్సు టికెట్ ధరలను పెంచిందని జరుగుతున్న ప్రచారంలో నిజం లేదని సంస్థ ఎండి విసి సజ్జన్నార్ స్పష్టం చేశారు. రెగ్యులర్ సర్వీసులకు సాధారణ చార్జీలే అమల్లో ఉన్నాయి. దీపావళి తిరుగు ప్రయాణ రద్దీ నేపథ్యంలో ఏర్పాటు చేసిన స్పెషల్ బస్సుల్లో మాత్రమే రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం చార్జీలను సంస్థ సవరించిందని వెల్లడించారు. ఈమేరకు సోమవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో ప్రధాన పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో ప్రజలకు రవాణాపరంగా ఇబ్బందులు తలెత్తకుండా వారిని క్షేమంగా గమ్యస్థానాలకు చేరవేసేందుకు స్పెషల్ సర్వీసులను ఆర్టీసీ యాజమాన్యం నడుపుతోందన్నారు. తిరుగు ప్రయాణంలో ప్రయాణికుల రద్దీ ఉండకపోవడంతో ఆ బస్సులు ఖాళీగా వెళుతుంటాయనీ, ఆ స్పెషల్ బస్సులకు అయ్యే కనీస డీజిల్ ఖర్చుల మేరకు టికెట్ ధరను సవరించుకోవాలని 2003లో జీవో నం.16ను రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిందన్నారు. పండుగలు, ప్రత్యేక సందర్భాల్లో నడిచే స్పెషల్ బస్సుల్లో మాత్రమే రూ.1.50 వరకు టికెట్ ధరలను సవరించుకునే వెసులుబాటు సంస్థకు ఇచ్చిందనీ, గత 21 ఏళ్లుగా ఆనవాయితీగా వస్తున్న ప్రక్రియ ఇది అని పేర్కొన్నారు. దీపావళి పండుగ సమయంలో రెగ్యులర్ సర్వీసుల ద్వారానే ప్రయాణికులను సొంతూళ్లకు చేర్చడం జరిగిందనీ, కానీ తిరుగు ప్రయాణంలో కరీంనగర్, వరంగల్, ఖమ్మం తదితర ప్రాంతాల నుంచి హైదరాబాద్‌కు రద్దీ ఎక్కువగా ఉందన్నారు. స్పెషల్ సర్వీసుల్లో రాష్ట్ర ప్రభుత్వ జీవో ప్రకారం టికెట్ ధరలను సవరించడం జరుగుతుందనీ, సాధారణ రోజుల్లో యధావిధిగా సాధారణ టికెట్ దరలే ఉంటాయనీ, స్పెషల్ సర్వీసులకు టికెట్ ధరలను సవరించడం సంస్థలో ఆనవాయితీగా వస్తోందని ఈ సందర్భంగా సజ్జన్నార్ ఆ ప్రకటనలో స్పష్టం చేశారు.



ప్రమాదస్థలంలో కూలిన గేటును పరిశీలిస్తున్న పోలీసులు

# పాఠశాల గేటు మీదపడి విద్యార్థి దుర్మరణం

**హైదరాబాద్ (హయత్‌నగర్), నవంబరు 4, ప్రభాతవార్త:** పాఠశాల గేటు మీదపడి ఒకటవ తరగతి విద్యార్థి దుర్మరణం పాలైన సంఘటన హయత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో జరిగింది. పోలీసుల కథనం ప్రకారం వివరాలు... హయత్‌నగర్ డివిజన్ ముదిరాజ్ కాలనీకి చెందిన చందు కుమారుడు అలకంటి అజయ్(6) హయత్‌నగర్ జడ్పీహెచ్ఎస్ ఆవరణలో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో ఒకటవ తరగతి చదువుతన్నాడు. సోమవారం సాయంత్రం 4 గంటల సమయంలో పాఠశల పూర్తయిన తరువాత తోటి విద్యార్థులతో కలిసి ప్రధాన గేటును పట్టుకుని ఆడుతున్నారు. గేటుకు సంబంధించిన వెల్డింగ్ బలహీనంగా ఉండడంతో గేటు ఊడిపోయి అజయ్‌పై పడింది. ప్రమాదంలో తలకు తీవ్రంగా గాయం కావడంతో వెంటనే అతన్ని స్థానికంగా ప్రైవేటు ఆసుపత్రికి తరలించి అక్కడినుంచి వనస్థలిపురం ఏరియా ఆసుపత్రికి తరలించారు. బాలుడుని పరీక్షించిన వైద్యులు అప్పటికే మృతి చెందినట్లుగా నిర్ధారించారు. బాలుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

### విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం

విద్యార్థి మృతికి విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యమే కారణమని కార్పొరేటర్ కళ్లెం నవజీవన్‌రెడ్డి ఆరోపించారు. విద్యార్థి మృతిచెందిన విషయాన్ని తెలుసుకున్న కార్పొరేటర్ అక్కడకు చేరుకుని వివరాలను తెలుసుకున్నారు. పాఠశాలలో కనీస మౌళిక సదుపాయాల కల్పనలో విద్యాశాఖ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తోందన్నారు. వెంటనే సరైన సదుపాయాలు కల్పించి ఇలాంటి ప్రమాదాలు పునరావృతం కాకుండ చర్యలు తీసుకోవాలన్నారు.

# అంగన్‌వాడీ సమస్యలన్నింటికి పరిష్కారం చూపిస్తాం

## రిటైర్మెంట్ బెనిఫిట్స్‌పై సర్కారు సానుకూలం

## పది రోజుల్లో రానున్న ఉత్తర్వులు : మంత్రి సీతక్క

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీలు ఎదుర్కొంటున్న సమస్యలకు త్వరలో పరిష్కారం చూపించనున్నట్లు మంత్రి సీతక్క తెలిపారు. సోమవారం సచివాలయంలో అంగన్వాడి టీచర్లు, హెల్పర్లతో మహిళా శిశు సంక్షేమ మంత్రి సీతక్క భేటీ అయ్యారు. అంగన్‌వాడి సిబ్బందికి ఇచ్చే చీరల ఎంపిక కోసం అంగన్‌వాడి టీచర్లు, హెల్పర్ల అభిప్రాయాలను తెలుసుకున్నారు. గతంతో పోలిస్తే నాణ్యమైన చీరలు ఇవ్వాలని వారు మంత్రికి విజ్ఞప్తి చేశారు. పలు రకాల డిజైన్ చీరలను చూపించి, నచ్చిన చీరలను ఎంపిక చేసుకోవాలని అంగన్‌వాడి టీచర్లను మంత్రి కోరారు. డిజైన్, రంగుల్లో మార్పులు చేయాలని సూచించారు. వారి సూచనలకు అనుగుణంగా మార్పులు చేసి త్వరలో చీరలు పంపిణీ చేస్తామని మంత్రి తెలిపారు. అమ్మలాగా చిన్నారుల భవిష్యత్తును తీర్చి దిద్దుతున్న అంగన్వాడి టీచర్లకు ధన్యవాదాలు తెలిపారు. మంచి నాణ్యమైన చీరలు ఇవ్వాలని సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారని మంత్రి తెలిపారు. ఆర్థిక సమస్యలతో కొన్ని ఇబ్బందులు ఎదురవుతున్నాయన్నారు.

అయినప్పటికీ అంగన్‌వాడి సమస్యలన్నిటికీ పరిష్కారం చూపిస్తామని, రిటర్మెంట్ బెనిఫిట్స్ సాంకేతిక సమస్యలు ఆలస్యం అవుతుందన్నారు. ఈ విషయంలో ఆర్థిక మంత్రి బట్టి విక్రమార్కతో చర్చించామని, రిటైర్మెంట్ బెనిఫిట్స్ పట్ల ప్రభుత్వం సానుకూలంగా ఉందన్నారు. రిటైర్మెంట్ బెనిఫిట్స్‌కి సంబంధించి పది రోజుల్లో ఉత్తర్వులు వస్తాయని తెలిపారు. అంగన్‌వాడి సమస్యలను ప్రయారిటీగా పరిష్కరిస్తున్నామన్నారు. అద్దె భవనాల్లో కొనసాగుతున్న అంగన్‌వాడి కేంద్రాలకు భవనాలు నిర్మిస్తామని, ఉచిత విద్యుత్ అందిస్తామన్నారు. మహిళలు స్వేచ్ఛగా పనులకు వెళ్లిందుకే క్రష్ లు సహాయపడతాయి, క్రష్‌లతో మహిళలకు ఉపాధి అవకాశాలు పెరుగుతాయన్నారు.

కాగా మంత్రి హామీతో క్రష్ లను స్వాగతిస్తున్నామని చెప్పిన అంగన్వాడీ టీచర్లు తెలిపారు. త్వరలో చీరేలు ఫైనల్ చేసి సంక్రాంతికి అంగన్వాడి టీచర్లకు, హెల్పర్ల కి చీరేలు పంపిణీ చేసేలా చర్యలు చేపట్టాలని మంత్రి సీతక్క ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా 35,700 అంగన్వాడి కేంద్రాలలో సంక్రాంతికి ఒక్కో టీచర్ కు రెండు చీరెలు, ఒక్క హెల్పర్ కు రెండు చీరెలు పంపిణీ చేయనున్నట్లు తెలిపారు.

# రోడ్డు నిర్మాణంలో నాణ్యతా ప్రమాణాలు పాటించాలి

## వ్యవసాయ మార్కెటింగ్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

## సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

**ఖమ్మం, నవంబరు 4, ప్రభాతవార్త:** సిసి రోడ్డు నిర్మాణ పనుల్లో నాణ్యత ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళిశాఖ మాత్యులు తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. సోమవారం ఖమ్మం నగర పాలక సంస్థ పరిధిలోని 18వ డివిజన్ శ్రీరామ్‌నగర్ నెంబర్ 10 నందు టియుఎఫ్ఐడిసి నిధులు ఒక కోటి 75లక్షలతో చేపట్టిన సిసిరోడ్డు నిర్మాణ పనులకు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మాట్లాడుతూ రోడ్డు నిర్మాణ పనులు నాణ్యతతో ఉండాలని, పద్ధతి ప్రకారం లైన్, లెవెల్, అందంగా, నీరు ఎక్కడికి వెళ్లాలో అక్కడికి వెళ్లేలా సరిగ్గా ఉండాలన్నారు. రోడ్డు వెడల్పు వర్క్ ఆర్డర్ ప్రకారం చేపట్టాలని పనుల నాణ్యతతో ఎక్కడా రాజీపడవద్దన్నారు. డ్రైయిన్లపై షాపులు, ఆక్రమణలు చేపట్టవద్దని ప్రజలకు ఇబ్బందులు కలుగుతాయన్నారు. నదుల్లో ఇండ్ల నిర్మాణాలు, కాల్వల ఆక్రమణ, చెరువు అలుగుల ఆక్రమణలతో ప్రజలకు కష్టాలు వచ్చాయని మున్నేరు వరదలకు కారణం ఇదేనన్నారు. చేసే పని పది తికాలాలపాటు అందరికి ఉపయోగపడేలా ఉండాలని మంత్రి అన్నారు. ఖాళీ ప్లాట్ల పరిశుభ్రత వుండేలా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. పరిశుభ్రత ఉంటే రోగాల బారినపడరని ఆరోగ్యంగా ఉంటే పిల్లలు బాగా చదివి అభివృద్ధి చెందుతారని, పరిశుభ్రత పాటించడం ప్రజలు బాధ్యతగా తీసుకోవాలని మంత్రి అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, నగర మేయర్ పునుకొల్లు నీరజ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ ఇంచార్జ్ నగరపాలక సంస్థ కమీషనర్ డా.పి.శ్రీజ, 18వ డివిజన్ కార్పొరేటర్ మందడపు లక్ష్మి, మనోహర్, కార్పొరేటర్లు కమర్తపు మురళి, మేడారపు వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఇఇ రంజిత్, మున్సిపల్ ఈఈ కృష్ణలాల్, అధికారులు తదితరులు పాల్గొన్నారు.



సిసిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేస్తున్న రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

# కిషన్‌రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదు

## దేశం కోసం ప్రాణాలిచ్చేది కాంగ్రెస్ పార్టీ..

## శవాలపై పేలాలు ఏరుకొనేది బిఆర్ఎస్

## మార్చిలోగా మాజీ సర్పంచ్‌లకు బకాయిలు

## బిసి సంక్షేమం, రవాణా మంత్రి పొన్నం

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** కిషన్‌రెడ్డి రక్తంలో తెలంగాణ డిఎన్ఏ లేదని అది ఉంటే తెలంగాణ అభివృద్ధికోసం పనిచేసేవారని పొన్నంప్రభాకర్ ఆరోపించారు. మార్చిలోగా పెండింగ్ బకాయిలు చెల్లిస్తామని ట్రాన్స్‌పోర్టు, బిసి సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. గాంధీభవన్‌లో సోమవారం హైదరాబాద్ కాంగ్రెస్ నేతలతో సన్నాహక సమావేశం ఇన్‌చార్జీ మంత్రి పొన్నం ప్రభాకర్‌అధ్యక్షతన జరిగింది. కులగణన రాహుల్‌గాంధీ పర్యటన స్వాగత ఏర్పట్లు తదితర అంశాలపై చర్చించారు ఈ సమావేశంకు పిసిసి చీప్ మహేష్‌కుమార్‌గౌడ్ వివిధ కొర్పొరేషన్ చైర్మన్లు హైదరాబాద్ జిల్లా కాంగ్రెస్ నేతలు పాల్గొన్నారు. అనంతరం పొన్నం ప్రభాకర్ చిట్‌చాట్ చేస్తూ మాజీ సర్పంచ్‌లు ఆందోళన చేయవద్దని ఓపిక పట్టాలని కోరారు.రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికి తెలుసుని గత బిఆర్ఎస్ చేసిన పాపం నేడు సర్పంచులకు బిల్లులు రావడంలేదని అన్నారు. సర్పంచ్‌ల ఆత్మహత్యలకు కారణం వారేనని ధ్వజమెతారు. సర్పంచ్‌లకు మద్ధతుగా నేడు గత ప్రభుత్వపార్టీ నేతలు ధర్నాలుచేయడం విడ్డూరం అని ఆయన విమర్శించారు. రాజకీయపార్టీల ఉచ్చులో సర్పంచులు పడొద్దని ఆయన అన్నారు. కెసిఆర్ సలహాతో కిషన్‌రెడ్డి బిజెపి అధ్యక్షుడైనాడని కిషన్‌రెడ్డి విమర్శలు చేస్తే ఊరుకోవాలా అని ప్రశ్నించారు. మా ప్రభుత్వంను ప్రశ్నించే ముందు కేంద్రం ఏం తెలంగాణకు ప్రయోజనం కలిగించిందో చెప్పాలని ఆయన నిలదీశారు. గత పదేళ్ళుగా తెలంగాణకు బండిసంజయ్, కిషన్‌రెడ్డి ఏంచేశారో చెప్పాలని ఆయన అమరవీరుల స్థూపం వద్దకు చర్చకు రావాలని సవాల్ విసిరారు. కిషన్‌రెడ్డి రక్తంలో డిఎన్ఏ లేదని ఆయన విమర్శించారు .వరదలలో తెలంగాణ నష్టపోతే ఆయన కనీసం పదివేల నష్టపరిహారం ఇప్పించలేకపోయారని అన్నారు. కేంద్ర మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్ కేవలం 400కోట్లు మాత్రమే ఇచ్చారని మూసి పరివాహక ప్రాంత ప్రజలను రెచ్చగొడుతున్నారని ఈ రెచ్చగొట్టే కార్యక్రమం ముగిశాక న్యాయం చేయడానికి మేం వెళుతామని ఆయనతెలిపారు. దేశం కోసం ప్రాణాలు అర్పించిన పార్టీ కాంగ్రెస్ శవాలపై పేలాలు ఏరుకొనే పార్టీ బిఆర్ఎస్ అని ఆయన ఎద్దేవా చేశారు.

# మూసీ బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన

## ఆప్ రౌండ్‌టేబుల్ సమావేశంలో అఖిలపక్ష నేతలు





సమావేశంలో అభివాదం చేస్తున్న దిడ్డి సుధాకర్, దాసోజు శ్రవణ్, రాగిడి లక్ష్మారెడ్డి తదితరులు

**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** మూసీ నది ప్రక్షాళన, సుందరీకరణ పేరుతో మూసి బాధితులను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని అఖిల పక్ష పార్టీల నేతలు ప్రభుత్వాన్ని హెచ్చరించారు. మూసి నది బాధితుల సమస్యల శాశ్వత పరిష్కారానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కమిటీ హైదరాబాద్, సోమాజిగూడ ప్రెస్ క్లబ్ లో సోమవారం అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించింది. ఈ సమావేశానికి ఆమ్ ఆద్మీ పార్టీ తెలంగాణ రాష్ట్ర కన్వీనర్ డాక్టర్ దిడ్డి సుధాకర్ అధ్యక్షత వహించగా దాసోజు శ్రవణ్, రాగిడి లక్ష్మారెడ్డి (బిఆర్ఎస్), కె. గోవర్ధన్ (సిపిఐ, ఎంఎల్, న్యూ డెమో క్రసీ), కావ్య (జనసేన), కృష్ణ యాదవ్ (ఫార్వర్డ్ బ్లాక్), సయ్యిద్ మతీన్ అహ్మద్ (టిడిపి), సంజ య (మూసీ జన్ ఆందో ళన్), ఆఫస సలాం (మూసి విక్టిమ్ రైట్స్), సిల్వేరి శ్రీశైలం, వర్గీస్ (సంఘ సేవకులు) లతోపాటు పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావులు, స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు పాల్గొ న్నారు. ఈ సందర్భంగా డాక్టర్ దిడ్డి సుధాకర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభు త్వం హైడ్రా పేరుతో అందరికి దడ పుట్టించి, మూసీ సుందరీకరణ పేం చడీచప్పుడు లేకుండా పరీవాహక ప్రాంతంలో దశాబ్దాలుగా నివసిస్తున్న 300 పేదల ఇళ్లను కూల్చి, వాళ్ల ఇళ్లకు ఎరుపు రంగుగుర్తులు వేసి బాధిత కుటుంబాలకు తీవ్ర ఆందోళనకు గురి చేస్తుందని మండిపడ్డారు. మూసి నది ప్రక్షాళన, సుదరీకరణకు ఎవరు వ్యతరేకం కాదని, ఈ ప్రాజెక్టు చేపట్టేముందు అన్ని రాజకీయ పార్టీలతో, అఖిలపక్ష కమిటీ ఏర్పాటు, పర్యావరణ శాస్త్రవేత్తలు, మేధావుల సలహాలు, సూచనల తోపాటు సమగ్ర ప్రాజెక్టు నివేదిక (డీపీఆర్) ప్రకటన, అనుమతులు, పునరావాస విధానం రాష్ట్ర ప్రభుత్వం తెలియజేయాలన్నారు. మూసీ బాధిత కుటుంబాలను రోడ్డున పడేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదన్నారు. దాసోజు శ్రవణ్ మాట్లాడుతూ మూసీ ప్రాజెక్టు పేరుతో పేదల ఇండ్లు కూల్చుతామంటే ఊరుకునేది లేదని హెచ్చరించారు. పేదల ఇళ్లపై బుల్‌డోజర్ల ఉపయోగాన్ని రాహుల్ గాంధీ వ్యతరేకిస్తే, తెలంగాణ లోముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పేదల ఇళ్లను లక్ష్యంగా చేసుకొని కూల్చడం దారుణ మన్నారు. సమావేశంలో ఆప్ తెలంగాణ రాష్ట్ర కోర్ కమిటీ సభ్యులు బుర్ర రాము గౌడ్, డా. అన్సారీ, ఎంఏ. మజీద్, మహిళా విభాగం అధ్యక్షులు హేమ జిల్లోజు, ప్రధాన కార్యదర్శి నర్సింగ్ యమునా గౌడ్, అధికార ప్రతినిధులు జావీద్ షరీఫ్, ఖలీమ్ బాబా తదితరులు పాల్గొన్నారు.

# ప్రపంచ రికార్డుకు సన్నద్ధమవుతున్న శ్రీచైతన్య పాఠశాలలు

## బాల మేధావుల ప్రపంచ రికార్డుల వేదిక

## 10వేల విద్యార్థులు 600 మ్యాథ్స్ ఫార్ములాలు ఏకకాలంలో పఠనం

**ప్రభాతవార్త ప్రధాన ప్రతినిధి, హైదరాబాద్, నవంబరు 4:** 39 ఏళ్ల క్రితం ప్రారంభమైన శ్రీచైతన్య ప్రస్థానం సామాన్య విద్యార్థులను సైతం విశ్వ విజేతలుగా తీర్చిదిద్దింది. ఐఐటీ–జెఈఈ, ఎఐఈఈఈ, నీట్, ఒలింపియాడ్ వంటి జాతీయ,అంతర్జాతీయ పోటీ పరీక్షలలో నెం.1 ర్యాంకులు సాధిస్తూ... విద్యారంగంలో అగ్రగామిగా ప్రపంచ రికార్డులను సైతం సాధించింది. ఇప్పుడు ఒక సరికొత్తత ప్రపంచ రికార్డ్ సాధించేందుకు సమాయత్తమవుతున్నది. ఉన్నత ప్రమాణాలతో విద్యనందిస్తూ, అనేక రికార్డులను సాధించి, ఎన్నో మైలురాళ్లలను అధిగమించింది. ఇప్పుడు గణితంలో బాల మేధావుల ప్రతిభా పాట వాలను విశ్వవ్యాప్తం చేసేందుకు సంకల్పించి ఓ ప్రత్యేక కార్యక్రమాన్ని నిర్వహించడానికి సన్నాహాలు చేసింది. అందుకుగాను ఈ ప్రత్యేకకార్య క్రమాన్ని విజయవంతంగా నిర్వహించేందుకు వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్,యుకెతో కలిసి పనిచేస్తున్నారు.ఈ భాగస్వామ్యం ద్వారా శ్రీచైతన్య భారీస్థాయి విజయాలను అందించడానికి ప్రయత్నిస్తున్నారు. విద్యార్థులకు ఉత్తమమైన విద్యను అందించడం మాత్రమే కాకుండా, శ్రీచైతన్య సాదించబోయే రికార్డులతో విద్యార్థులకు ప్రేరణ కల్పించాలనే లక్ష్యాన్ని కూడా పెట్టుకుంది. అంతర్జాతీయ గుర్తింపునకు ప్రసిద్ధ వేదిక వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యుకె విద్యార్థుల్లోదాగి ఉన్న ప్రత్యేక ప్రతిభను, వివిధ రంగాల్లో సాధించిన అద్భుత విజయాలను డాక్యుమెంట్ చేయడంలో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందిన వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్, యుకె సంస్థ అసాధారణ మానవ సామర్థ్యాలను గుర్తించి, శ్రేష్ఠత వైపు ప్రయాణించాలనే ఉద్దేశ్యంతో ఇతరులు స్ఫూర్తి పొందేందుకు వేదికగా పనిచేస్తుంది. శ్రీచైతన్య విద్యా సంస్థలు మూడు ప్రపంచ రికార్డుల ఘనత శ్రీచైతన్య విద్యా సంస్థలు విద్యార్థుల అసాధారణ సామర్థ్యాలను వినూత్న అభ్యాస విధానాలను ప్రదర్శిస్తూ మూడు ప్రత్యేక ప్రపంచ రికార్డులను నెలకొల్పాయి.2018లో, 2.5-5 సంవత్సరాల వయస్సు గల 100 మంది విద్యార్థులు 100 దేశాల మ్యాప్‌లను పఠించి, భౌగోళిక అవగాహనలో అద్భుతమైన ఫీట్ సాధించారు.2022లో, 601 మంంది విద్యార్థులు 118 అంశాలను పఠించి, 10 రాష్ట్రాలలో పరమాణు చిహ్నాలతో కూడిన ఆవర్తతన పట్టికను ప్రదర్శించారు. 2023లో, 2,033 మంది విద్యార్థులు 100 నిమిషాల్లో 1 నుండి 100 మాత్స్ టేబుల్స్ పఠించారు, ఇది శ్రీచైతన్య 100 రోజుల అంకితభావంతో కూడిన శిక్షణకు నిదర్శనం. ఈ రికార్డులు శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రతిభను శ్రేష్ఠతను నిరూపిస్తాయి, విద్యారంగంలో వినూత్న మార్గదర్శకత్వాన్నిపొందగలుగుతాయి. ధ్రువీకరణ, ప్రమాణీకరణ ప్రక్రియ ప్రతినిధులు ఈ ఈవెంట్‌కు గిరీలోని వరల్డ్ బుక్ ఆఫ్ రికార్డ్స్ అధికారులు ప్రత్యక్ష సాక్షిగాఉంటారు. వారు ప్రదర్శనలను ఏకకాలంలో పర్యవేక్షించడమే కాకుండా రికార్డ్ చేసి అంచనా వేస్తారు.ఈ ప్రక్రియ రియల్ టైమ్‌లో జరుగుతుంది.ఫైనల్ జడ్జిమెంట్ నవంబర్ 6, 2024 సాయంత్రం 5:30 గంటలకు తుది తీర్పు వెలువడే అవకాశం ఉంది, ఇది ప్రపంచ రికార్డును తక్షణంగా ప్రామాణీకరిస్తుంది. ఈవెంట్ వేదిక శ్రీ చైతన్య విద్యాసంస్థల అకడమిక్ ఎక్సలెన్స్‌ను మాత్రమే కాకుండా, విద్యా సాధనలో కొత్త ప్రమాణాలను ఏర్పాటు చేయడంలో సంస్థ నిబద్ధతను ప్రతిబింబిస్తుంది.శ్రీ చైతన్య యాజమాన్యం, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు,శ్రేయోభిలాషులు 10,000 మంది విద్యార్థులకు తమ హృదయపూర్వక మద్దతు, శుభాకాంక్షలు తెలియజేస్తున్నారు.

# అంధ క్రీడాకారులకు సర్వదా పూర్తి సహాయం

## తెలంగాణ బ్లైండ్ ఛాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను ప్రారంభించిన డిజిపి జితేందర్




**హైదరాబాద్, నవంబరు 4, ప్రభాతవార్త:** తెలంగాణ బ్లైండ్ ఛాలెంజర్స్ క్రికెట్ టోర్నమెంట్‌ను రాష్ట్ర డిజిపి జితేందర్ సోమవారం ప్రారంభించారు. తెలంగాణ డెవలప్‌మెంట్ అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్, తెలంగాణ జిల్లాల క్రికెట్ సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్ అంబర్‌పేట్‌లోని వాటర్ వర్క్స్ స్టేడియంలో సోమవారం జరిగింది. అంధుల క్రికెట్‌ను ప్రోత్సహించేందుకు ఈ టోర్నమెంట్‌ను ఏర్పాటు చేసినట్లు డిజిపి జితేందర్ తెలిపారు. అంధుల క్రికెట్ టోర్నమెంట్‌కు ముఖ్య అతిథిగా రావడం సంతోషకరమని, పోలీసు విభాగం తరపున అంధ క్రీడాకారులకు ఎల్లప్పుడూ పూర్తి సహాయం అందిస్తామని ఆయన తెలిపారు. అనంతరం క్రికెట్ క్రీడాకారులను పరిచయం చేసుకుని, టాస్ నిర్వహించి, మొదటి మ్యాచ్ ప్రారంభించడమే కాక, కాసేపు క్రికెట్ ఆడుతూ క్రీడాకారులకు డిజిపి స్ఫూర్తిని అందించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ డిస్ట్రిక్ట్స్ క్రికెట్ అసోసియేషన్ (టీడీసీఏ) ఫౌండర్ ప్రెసిడెంట్ మరియు మాజీ తెలంగాణ స్పోర్ట్స్ అథారిటీ ఛైర్మన్ శ్రీ అల్లీపురం వేంకటేశ్వర రెడ్డి, ఇన్‌క్రెడిబుల్ ఇండియా ప్రాజెక్ట్స్ సీఓఓ మరియు ఎండి ప్రవీణ్ కుమార్, డైరెక్టర్ సరిడేన రాహుల్ రావు, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల శాఖ డైరెక్టర్ మరియు కమిషనర్ బి. శైలజ, అసోసియేషన్ ఆఫ్ బ్లైండ్ తెలంగాణ ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, సీనియర్ క్రికెట్ క్రీడాకారులు సురేందర్ రెడ్డి, హెలెన్ కెల్లర్ రీసెర్చ్ ఇనిస్టిట్యూట్ రీహబిలిటేషన్ డిసేబుల్డ్ చిల్డ్రన్ ఛైర్మన్ ఉమర్ ఖాన్, ఖమ్మం టీడీఎస్ఏ సభ్యులు మతీన్, సాట్స్ క్రికెట్ కోచ్ రాజశేఖర్ తదితరులు పాల్గొన్నారు. సోమవారం మొదలైన ఈ టోర్నమెంట్ ఈ నెల ఏడవ తేదీ వరకు జరుగుతాయి. ఇందులో పురుషుల జట్లు ఆరు పాల్గొంటుండగా మహిళల తరపున రెండు జట్లు పాల్గొంటున్నాయి.

5-11pg10.qxd:5-11pg10.qxd 01/01/01 7:26 AM Page 1





## బ్యాడ్మింటన్ టోర్నీలో
# రన్నరప్‌గా మాళవిక

**ఢిల్లీ:** హైలో ఓపెన్‌వరల్డ్ టూర్ సూపర్- 300 టోర్నీలో భారత బ్యాడ్మింటన్ రైజింగ్ స్టార్ మాళవిక బన్సోద్ రన్నరప్‌గా నిలిచింది. జర్మనీలోని సార్‌బ్రుస్‌కెన్‌లో జరిగిన మహిళల సింగిల్స్ ఫైనల్లో ప్రపంచ 34వ ర్యాంకర్ మాళవిక 10-21,15-21తో ప్రపంచ 36వ ర్యాంకర్, డెన్మార్క్‌కు చెందిన మియా బ్లిచ్‌ఫెల్ట్ చేతిలో ఓటమి చవి చూసింది. మహారాష్ట్రకు చెందిన 23ఏళ్ల మాళవికకు 7,980 డాలర్లు (భారత్ కరెన్సీలో 6లక్షల70 వేల రూపాయలు) ప్రైజ్ మనీతో పాటు, 5950 ర్యాంకింగ్ పాయింట్లు లభించాయి. వరల్డ్ టూర్‌సూపర్-300 టోర్నమెంట్‌లో రన్నరప్‌గా నిలువడం మాళవికకు ఇదిరెండోసారి. 2022లో జరిగిన సయ్యద్ మోదీసూపర్-300 టోర్నమెంట్ ఫైనల్లో సింధుచేతిలో ఓడిపోయి రన్నరప్‌గా నిలిచింది.

## మహిళల గ్రాండ్‌ప్రీ చెస్ టోర్నీలో..
# హంపి ఓటమి.. దివ్య గెలుపు



**ఢిల్లీ:** అంతర్జాతీయ చెస్ సమాఖ్య (ఫిడే) మహిళళ గ్రాండ్ ప్రి టోర్నమెంట్‌లో భారత్ నంబర్ వన్ క్రీడాకారిణి కోనేరు హంపికి తొలి పరాజయం ఎదురైంది. కజకిస్థాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో ప్రపంచ 5వ ర్యాంకర్ హంపి 34 ఎత్తులోలన కజకిస్థాన్‌కు చెందిన అసబయేబా బీబీసారా చేతిలో ఓటమిపాలైంది. 10 మంది క్రీడాకారిణుల మధ్య తొమ్మిది రౌండ్ల పాటు ఈ టోర్నీ జరుగుతోంది. భారతకే చెందిన జూనియర్, ప్రపంచ ఛాంపియన్ దివ్యవ దేశ్‌ముఖ్‌తో జరిగిన తొలి గేమ్‌ను 41 ఎత్తోల్లో డ్రా చేసుకున్న హంపి, చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన రెండో గేమ్‌ను 70 ఎత్తుల్లో డ్రాగా ముగించింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన మూడో గేమ్‌లో హంపి 45 ఎత్తుల్లో గెలిచింది. బల్గేరియాకు చెందిన సలీమోవాతో జరిగిన నాలుగో గేమ్‌లో హంపి 64వ ఎత్తుల్లో నెగ్గింది. ఐదో రౌండ్ తార్వాత హంపి 3 పాయింట్లతో మరో ఇద్దరితో కలిసి సంయుక్తంగా 3వ స్థానంలో ఉంది. కాగా భారత్ స్టార్ దివ్య దేశ్‌ముఖ్ ఐదో రౌండ్‌లో గెలుపు బోణీ కొట్టింది. మంగోలియాకు చెందిన మున్‌గున్‌తుల్‌తో జరిగిన ఐదో రౌండ్ గేమ్‌లో దివ్య 45 ఎత్తులో నెగ్గింది. హంపితో తొలి రౌండ్ గేమ్‌ను డ్రాగా ముగించిన దివ్య కాటరీనా లాగ్నోతో జరిగిన రెండో గేమ్‌ను కూడా డ్రా చేసుకుంది. రష్యాకు చెందిన అలెగ్జాండ్రా గొర్యాక్‌చినాతో జరిగిన మూడో గేమ్‌లో దివ్య 40 ఎత్తుల్లో ఓడిపోయింది. చైనాకు చెందిన టాన్ జోంగితో జరిగిన నాలుగో రౌండ్ గేమ్‌ను దివ్య 41 ఎత్తుల్లో డ్రాగా ముగించింది.

## టీమిండియా సీనియర్లపై
# వేటు!
## టెస్టు ఫార్మాట్ నుండి ఔట్
### కివీస్‌తో వైట్ వాష్‌పై బిసిసిఐ సీరియస్

**ఢిల్లీ:** న్యూజిలాండ్‌తో స్వదేశంలో జరిగిన టెస్ట్ సిరీస్‌లో ఘోర పరాజయం చెందడంపై భారత్ క్రికెట్ కంట్రోల్ బోర్డు (బిసిసిఐ) సీరియస్‌గా ఉంది. మూడు టెస్టుల్లోనూ పూర్తిగా వైట్ వాష్ కావడంతో అందుకు పేలవ ప్రదర్శనతో వైఫల్యం చెందిన ప్లేయర్లపై ఆగ్రహంగా ఉంది. వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా ప్రస్తుతం టీమిండియాలోని పలువురు సీనియర్ ఆటగాళ్లను టెస్టు ఫార్మాట్ నుండి తప్పించే అవకాశాలను పరిశీలిస్తోంది. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత సీనియర్ ప్లేయర్లను జట్టు నుండి తప్పించి టెస్టు ఫార్మాట్ నుంచి పక్కనపెట్టనుంది. ఆస్ట్రేలియా పర్యటన తర్వాత కొంత మంది వెటరన్ ఆటగాళ్ల కెరీర్ ఈ ఫార్మాట్‌లో ముగియవచ్చు. ప్రపంచ టెస్టు ఛాంపియన్‌షిప్ తదపరి సైకిల్ ప్రారంభానికి ముందే జట్టులోని అనుభవజ్ఞులైన ఆటగాళ్లను తప్పించాలని బిసిసిఐ యోచిస్తోంది. ప్రధానంగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవీంద్ర జడేజా, రవిచంద్రన్ అశ్విన్‌లలో కనీసం ఇద్దరికి ఆస్ట్రేలియాతో జరిగే 5 మ్యాచ్‌ల టెస్టు సిరీస్ చివరది అయ్యే అవకాశం ఎక్కువగా ఉంది. ఈ నలుగురు స్టార్ ఆటగాళ్ల అంతర్జాతీయ కెరీర్ చివరి దశలో ఉంది. రోహిత్, కోహ్లీ, జడేజా కూడా టీ20 ఫార్మాట్ నుండి ఇప్పటికే రిటైర్ అయ్యారు. మరోపక్క సీనియర్ ఆటగాళ్లతో జట్టు పురోగతిపై భారత్ క్రికెట్ బోర్డు ప్రముఖులు, సెలక్షన్ కమిటీ ఛైర్మన్ అజిత్ అగార్కర్, జట్టు చీఫ్ హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, కెప్టెన్ రోహిత్ శర్మ మధ్య అనధికారిక చర్చలు జరగనున్నాయి. అయితే ఆస్ట్రేలియా సిరీస్ దగ్గర పడింది. టీమిండియా ఈ నెల 10న ఆస్ట్రేలియాకు బయలుదేరుతుంది. దీనికి సంబంధించి ఇప్పటికే భారత్ జట్టును ప్రకటించారు. ఈ సీరిస్ తదుపరి చర్యలు ఉండనున్నట్లు బిసిసిఐ అధికారి ఒకరు వెల్లడించారు. కాగా రోహిత్ శర్మ, విరాట్ కోహ్లీ, రవిచంద్రన్ అశ్విన్‌ల ఆట గణనీయంగా తగ్గింది. అలాగే న్యూజిలాండ్ సిరీస్‌లో వీరంతా పూర్తిగా ఫ్లాప్ అయ్యారు. ఇక వాషింగ్టన్ సుందర్ ఈ సిరీస్‌లో అద్భుతంగా రాణించాడు. అతడు జట్టుకు ఎక్కువ కాలం ఆడగలడు. ఇక మెరుగైన ఫిట్‌నెస్‌తో పాటు, విదేశీ పిచ్‌లపై బాగా బ్యాటింగ్ చేసే జడేజా మరి కొంత కాలం టెస్టు జట్టులో కొనసాగే వీలుందని. అటువంటి పరిస్థితుల్లో బిసిసిఐ యువ ఆటగాళ్లను పరిగణలోకి తీసుకునే అవకాశం ఉంది.




# టి20లో దక్షిణాఫ్రికాతో సూర్య టీమ్ ఢీ

**ఢిల్లీ:** టీమిండియా ముందు మరో కఠిన పరీక్ష ఎదురైంది. న్యూజిలాండ్‌తో టెస్టు సిరీస్‌ను కోల్పోయిన టీమిండియా ఇప్పుడు దక్షిణాఫ్రికాతో తలపడేందుకు సిద్ధిమైంది. ఈ క్రమంలో సూర్యకుమార్ యాదవ కెప్టెన్సీలోని భారత్ జట్టు సోమవారం సఫారీ గడ్డపై అడుగు పెట్టింది. దర్బన్‌కు చేరుకున్న భారత్ జట్టుకు దక్షిణాఫ్రికా క్రికెట్ అధికారులు ఘన స్వాగతం పలికారు. దర్బన్ వేదికగా జరగనున్న తొలి టీ20 సిరీస్ ఈ నెల 8వ తేదీ నుండి ప్రారంభం కానుంది. కాగా ఈ ఏడాదిలో టీ20ల్లో భారత్ క్రికెట్ జట్టు అదరగొడతోంది. ఈ ఏడాదిలో 22 టీ20ల్లో కొత్త కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ నేతృత్వంలోని టీమిండియా దూసుకుపోతోంది. ఈ సంవత్సరం 22 టీ20లో ఆడిన టీమిండియా కేవలం ఒక్క మ్యాచ్‌లో మాత్రమే ఓటమిని చవిచూసింది. మిగిలిన 21 మ్యాచ్‌ల్లోనూ విజయం సాధించింది. ఇప్పుడు దక్షిణాఫ్రికాపై కూడా అదే జోరును కనపరచాలని టీమిండియా ఉవ్విళూరుతోంది. కాగా భారత్ జట్టులో సూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), అభిషేక్ శర్మ, సంజు శాంసన్ (వికెట్ కీపర్), రింకు సింగ్, తిలక్ వర్మ, జితేష్ శర్మ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రమణదీప్ సింగ్, వరుణ్ చక్రవర్తి, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, విజయకుమార్ వ్యాషాక్, ఆవేష్ ఖాన్, యశ్ దయాల్ ఉన్నారు. అలాగే దక్షిణాఫ్రికా టీమ్‌లో ఐడెన్ మార్క్‌రామ్ (కెప్టెన్), ఒట్నీల్ బార్ట్‌మన్, గెరాల్డ్ కోయెట్జీ, డోనోవన్ ఫెర్రీరా, రీజా హెండ్రిక్స్, మార్కో జాన్సెన్, హెన్రిచ్ క్లాసెస్, పాట్రిక్ క్రూగర్, కేశవ్ మహారాజ్, డేవిడ్ మిల్లర్, మిహ్లలీ మ్పొంగ్వానా, న్కాబా పీటర్, ర్యాస్ సిమిప్లాస్, ర్యాస్ సిమిప్లామ్‌టన్, ట్రిస్టబ్ స్టబ్స్ ఉన్నారు.

## ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో..
# భారత్‌కు 4 స్వర్ణాలు సహా 17 పతకాలు

**ఢిల్లీ:** ప్రపంచ బాక్సింగ్ ఛాంపియన్‌షిప్‌లో అండర్-19 విభాగంలో భారత్ బాక్సర్లు ఏకంగా 17 పతకాలు కొల్లగొట్టారు. ఇందులో 4 స్వర్ణ పతకాలు, 8 రజత పతకాలు ఉండగా, మిగిలిన 5 కాంస్య పతకాలు ఉన్నాయి. ముఖ్యంగా టీనేజ్ మహిళా బాక్సర్లు పార్థవి, వన్షిక, క్రిషా వర్మ స్వర్ణ పతకాలు సాధించారు. అలాగే పురుషుల విభాగంలో హేమంత్ స్వర్ణ పతకాన్ని దక్కించుకున్నాడు. మహిళల 65 కేజీల ఫైనల్లో పార్థవి 5-0తో నెదర్లాండ్స్‌కు చెందిన అలియా హోపెమాను కంగుతినిపించింది. అలాగే ప్లస్-80 కేజీల కేటగిరీలో వన్షిక గోస్వామి ముష్టి ఘాతాలకు జర్మనీ బాక్సర్ విక్టోరియా గాట్ విలవిల్లాడింది. దీంతో రిఫరీ నిముషం 37 సెకన్లకుముందే బౌట్‌ను నిలిపేసి వన్షికను విజేతగా ప్రకటించాడు. 75 కేజీల విభాగంలో క్రిషా వర్మ స్వర్ణ పతకాన్ని జేజిక్కించుకుంది. ఫలితంగా బాక్సింగ్‌లో ఈముగ్గురు యువతులు స్వర్ణపతకాలను దక్కించుకున్నారు. ఇకమిగిలిన బాక్సర్లలో మహిళల 51కేజీల విభాగంలో నిషా, 54 కేజీల విభాగంలో సుప్రియా, 80 కేజీల విభాగంలో కృతిక, 48 కేజీల విభాగంలో చంచల్, 57కేజీల విభాగంలో అంజలి, 60 కేజీల విభాగంలో వినీ, 70కేజీల విభాగంలో ఆకాంక్షలకు రజత పతకాలులభించాయి. పురుషుల బాక్సింగ్ కేటగిరీలో పసిడి పతకాన్ని హేమంత్ తెచ్చిపెట్టాడు. పురుషుల 75కేజీల విభాగంలోరాహుల్‌రజత పకతకం, 50 కేజీలవిభాగంలో రిషీసింగ్, 55కేజీల విభాగంలో క్రిష్ పాల్, 70 కేజీల విభాగంలో సుమిత్, 85 కేజీల విభాగంలో ఆర్యన్, ప్లస్ 90 కిలోల విభాగంలో లక్షయ్ రాఠి కాంస్య పతకాలు సాధించారు.






# ఉత్కంఠ పోరులో పాక్ ఓటమి
## 2 వికెట్ల తేడాతో ఆస్ట్రేలియా గెలుపు

**ఢిల్లీ:** పాకిస్థాన్‌తో వన్డే సిరీస్‌ను ఆస్ట్రేలియా విజయంతో ఆరంభించింది. మూడు వన్డే, మూడు టీ20 మ్యాచ్‌ల సిరీస్‌లో భాగంగా మెల్‌బోర్న్ వేదికగా సోమవారం జరిగిన తొలి మ్యాచ్‌లో 2 వికెట్ల తేడాతో గెలిచింది. పాకిస్థాన్‌ను తక్కువ స్కోరుకే పరిమితం చేసినా, గెలుపు కోసం స్వదేశంలో ఆస్ట్రేలియా కష్టపడాల్సి వచ్చింది. పాక్ విధించిన 204 స్వల్ప లక్ష్యాన్ని ఛద్రించే క్రమంలో 167 పరుగలకే 7 వికెట్లు కోల్పోయిన దశలో ప్యాట్ కమిన్స్ కెప్టెన్ ఇన్నింగ్స్‌తో జట్టును ఆదుకున్నాడు. ఓవర్ ఓవర్‌కు ఉత్కంఠ రేపిన ఈ మ్యాచ్‌లో ఆఖరు వరకూ అజేయంగా జట్టును విజయ తీరాలకు చేర్చాడు. టాస్ గెలిచిన ఆసిస్ తొలుత బౌలింగ్ చేసింది. మిచెల్ స్టార్క్ 3 వికెట్లతో రాణించగా, కమిన్స్ 2 వికెట్లు, ఆడం జంపా 2 వికెట్లు, లబుషేన్, సీన్ అబాట్ ఒక్కో వికెట్ తీశారు ఈ క్రమంలో పాకిస్థాన్ 46.4 ఓవర్లలో కేవలం 203 పరుగులే చేసింది. పాక్ ఇన్నింగ్స్‌లో రిజ్వాన్ 44 పరుగులతో టాప్ స్కోరర్‌గా నిలువగా, టెయిలెండర్ నసీం షా 40 పరుగులతో రాణించాడు. ఇక లక్ష్య ఛేదనలో ఆరంభం నుండి తడపడ్డ ఆతిధ్య ఆస్ట్రేలియా కమిన్స్ ఆఖరి వరకూ పట్టుదలగా నిలబడడంతో 33.3 ఓవర్లలో పని పూర్తి చేసింది. పాక్‌పై రెండు వికెట్ల తేడాతో గెలుపొందింది. ఓపెనర్లు షఫీక్ 12 పరుగులు, నయీమ్ ఆయుబ్ 1 పరుగులతో సహా 19 బంతుల్లోనే 24 పరుగులు చేసిన షాహీన్ ఆఫ్రిదిని ఔట్ చేసి పాక్ బ్యాటింగ్ ఆర్డరును అతడు దెబ్బ కొట్టాడు.

# వాణిజ్యం


# జిఎస్‌టి వసూళ్లు రూ.1.87 లక్షల కోట్లు

**న్యూఢిల్లీ, నవంబరు 4:** ఆర్థిక మంత్రి త్వ శాఖ విడుదల చేసిన గణాంకాల ప్రకారం అక్టోబర్ నెలలో జీఎస్టీ వసూళ్లు గణనీ యంగా పెరిగాయి. అక్టోబర్ మాసంలో వస్తు, సేవల పన్ను వసూళ్లు వార్షి కంగా 8.9 శాతం పెరిగి రూ.1.87 లక్షల కోట్లకు చేరుకున్నాయి. గత యేడాది ఇదే మాసం (2023 అక్టోబర్)లో జీఎస్టీ మొత్తం వసూళ్లు రూ.1.72లక్షల కోట్లు గా ఉన్నాయి. గత మాసం (సెప్టెంబర్ 2024)లో జీఎస్టీ వసూళ్లు 1.73 లక్షల కోట్లుగా నమోదయ్యింది. జీఎస్టీవసూళ్లలో ఇది రెండోఅత్యధిక రికార్డు కావడం విశేషం. ఇప్పటివరకు అత్యధికంగా జీఎస్టీ వసూళ్లు ఏప్రిల్ 2024లో నమోదయ్యాయి. ఆ నెలలో రూ.2.10 లక్షల కోట్ల జీఎస్టీ వసూలయింది. గతేడాది (ఏప్రిల్ నుంచి అక్టోబర్ వరకు) వసూలు చేసిన రూ. 11.64 లక్షల కోట్లతో పోలిస్తే ఇప్పటివరకు 2024లో, మొత్తం జిఎస్‌టి వసూళ్లు 9.4 శాతం పెరిగి రూ. 12.74 లక్షల కోట్లకు చేరాయి. ఈ సంవత్సరం ఏప్రిల్లో గరిష్టంగా రూ.2.10 లక్షల కోట్లతో రికార్డు నమోదయింది. 202324 ఆర్థిక సంవత్సరంలో, మొత్తం స్థూల జిఎస్‌టి వసూళ్లు గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే 11.7 శాతం పెరుగుదలతో రూ. 20.18 లక్షల కోట్లుగా నమోదయ్యాయి. ఇక గతనెల జీఎస్టీవసూళ్లలో సెంట్రల్ జీఎస్టీ రూ.33,821 కోట్లు, రాష్ట్ర జీఎస్టీ రూ.41,864 కోట్లు, ఇంటిగ్రేటెడ్ ఐజీఎస్టీ రూ.99,111 కోట్లు, సెస్ రూ.12,550 కోట్లు వసూళ్లయ్యాయి. దేశీయ లావాదేవీల ద్వారా జీఎస్టీ వసూళ్లు 10.6శాతం వృద్ధితో రూ.1.42 లక్షల కోట్లు, విదేశాలనుంచి వస్తువులదిగుమతిద్వారా రూ.45,096 కోట్లు వసూలయ్యాయి. 2023-24తో పోలిస్తే గత నెలలో రీఫండ్స్ 18.2 శాతం పెరిగి రూ.19,306 కోట్లకు చేరాయి. రీఫండ్స్ సర్దుబాట్లతో నికర జీఎస్టీ వసూళ్లు 8 శాతం వృద్ధితో రూ.1.68 లక్షల కోట్లకు చేరాయి. అక్టోబర్ 2024లో దిగుమతులపై పన్ను దాదాపు 4 శాతం పెరిగి రూ.45,096 కోట్లకు చేరుకుంది. పెరిగిన జీఎస్టీ వసూళ్లు దేశ ఆర్థిక వ్యవస్థ పురోగతిని ప్రతిబింబిస్తుంది. దేశీయ వినియోగ పెరుగుదలను మరియు సానుకూల దిగుమతి కార్యకలాపాలను ఇది సూచిస్తుంది. ఈ గణాంకాలు దేశ ఆర్థిక పురోగతికి ఆర్థిక పునర్నిర్మాణానికి సూచన. జిఎస్‌టి చట్టం 2017లోని నిబంధనల ప్రకారం, జిఎస్‌టి అమలు కారణంగా 5 సంవత్సరాలలో ఉత్పన్నమయ్యే ఏదైనా ఆదాయ నష్టాలను చవిచూసినట్లయితే ఆయా రాష్ట్రాలకు పరిహారం అందజేస్తుంది కేంద్రం.




# రూ.6 లక్షల కోట్ల ఇన్వెస్టర్ల సంపద ఆవిరి

**ముంబై, నవంబరు 4:** దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు (స్టాక్ మార్కెట్) మరోసారి భారీ నష్టాల్లో ముగిశాయి. బ్యాంకింగ్, ఫైనాన్షియల్, ఐటీ స్టాక్స్ అమ్మకాల ఒత్తిడి సూచీలను పడేశాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఒక్కో శాతం మేర నష్ట పోయాయి. అమెరికా ఎన్నికలు, వడ్డీ రేట్లపై త్వరలో ఫెడ్ తన నిర్ణయాలను ప్రకటించనుండడంతో ఇన్వెస్టర్లు అప్రమత్తంగా వ్యవహరించారు. ఇంట్రాడే లో సెన్సెక్స్ దాదాపు 1500 పాయింట్ల మేర నష్టపోగా, ఆ తర్వాత కాస్త కోలుకుంది. నిఫ్టీ 24 వేల మార్కును కోల్పోయింది. ఇన్వెస్టర్ల సంపదగా భావించే బీఎస్‌ఈ నమోదిత కంపెనీల మొత్తం విలువ రూ.6 లక్షల కోట్లు క్షీణించి రూ.448 లక్షల కోట్ల నుంచి రూ.442 లక్షల కోట్లకు చేరడం విశేషం. సెన్సెక్స్ ఉదయం 73,712,14 పాయింట్ల స్వల్ప నష్టాల్లో ప్రారంభమై, క్రమంగా భారీ నష్టాల్లోకి జారుకుంది. ఇంట్రాడే లో 78,232 60 వద్ద కనిష్ఠానికి చేరి చివరికి 341.88 పాయింట్ల నష్టపోయి78,782.24 పాయింట్ల వద్ద ముగిసింది. నిఫ్టీ కూడా 300 పాయింట్ల నష్టంతో 23,965.35 పాయింట్ల వద్ద స్థిరపడింది. డాలరుతో రూపాయి మారకం విలువ జీవన కాల కనిష్టమైన రూ.84.11స్థాయికి చేరింది. మహీంద్రా అండ్‌మహీంద్రా, టెక్‌మహీంద్రా, ఎస్బీఐ, హెచ్‌సీఎల్‌టెక్నాలజీస్, ఇన్ఫోసిస్, ఇండస్ ఇండ్‌బ్యాంక్ షేర్లు మినహా అన్ని షేర్లూ నష్టాల్లో ముగిశాయి. అదానీ పోర్ట్స్, రిలయన్స్ ఇండస్ట్రీస్, సన్ ఫార్మా, ఎన్టీపీసీ, బజాజ్ ఫిన్ సర్వ్ నష్టపోయాయి. అంతర్జాతీయ అమెరికా అధ్యక్ష ఎన్నికలు నవంబర్ 5న జరగనున్న నేపథ్యంలో కొత్త ఇన్వెస్టర్లు అప్రమత్తంగా ఉన్నారు.






# రీట్స్, ఇన్‌విట్స్‌తో రిస్క్ హెడ్జింగ్

**ముంబై, నవంబరు 4:** రియల్టీ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(రీట్స్), చిన్న, మధ్యతరహా (ఎస్‌ఎం) రీట్స్, ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్టులు(ఇన్‌విట్స్)లను ఇంటరెస్ట్ రేట్ డెరివేటివ్స్ వినియోగించుకునేందుకు కేపిటల్ మార్కెట్ నియంత్రణ సంస్థ సెబి తాజాగా ప్రతిపాదించింది. రిస్క్ హెడ్డింగ్‌కు వీలుగా వీటి వినియోగానికి అనుమతించాలని భావిస్తున్నాను. వీటికి తోడు లిస్టెడ్ కంపెనీల ప్రమోటర్లకు వర్తించే నిబంధనలు బాటలో స్పాన్సర్లతోపాటు, తమకు లాక్డన్ రీట్స్, ఇన్విట్స్ యూనిట్ల బదిలీకి కూడా గ్రీన్ సిగ్నల్ ఇవ్వనుంది. ఆయా సంస్థలు తమ ఆర్థిక లక్ష్యాలను వీడకుండా సొంత హోల్డింగ్స్ నిర్వహణకు వీలు చిక్కనుంది. రీట్స్, ఇన్విట్స్ లెవరేజ్ మదింపులో ఫిక్స్డ్ డిపాజిట్లను నగదుకు సమానంగా ఇవ్వడానికి వీలు కల్పించనుంది. ఈ బాటలో రీట్, ఇన్విట్ సమీకరణకు క్రెడిట్ రేటింగ్ అవసరాలు, ఆయా సంస్థల బోర్డులలో ఖాళీలకు సభ్యుల ఎంపిక అనుమతి, ఆస్తుల మూలాల విస్తరణ వంటి ప్రతిపాదనలకు తెరతీయాలని ప్రతిపాదించింది. ఇకపై రీటర్స్ను లిక్విడ్ మ్యూచువల్ ఫండ్స్ ఇన్వెస్ట్ చేయడానికి అనుమతించేలా ప్రతిపాదించింది. ఇన్వెస్టర్ల పరిరక్షణతో పాటు రిట్స్, ఇన్వట్స్ సులభతర వ్యాపార నిర్వహణకు వీలైన చర్యలకు తెరతీయాలని సెబి తాజా ప్రతిపాదనలలో అభిప్రాయపడింది.

# త్వరలోనే నిత్యావసరాల ధరల పెంపు!

**ముంబై, నవంబరు 4:** ఎఫ్‌ఎంసిజి కంపెనీలు మరోసారి బిస్కెట్లు, నూనె, షాంపులు, సబ్బులు వంటి ధరలను పెంచేందుకు సిద్ధంగా ఉన్నాయి. ముడిపదార్థాల ఖర్చులు పెరగడం, ఆహార ద్రవ్యోల్బణం కారణంగా జూలై-సెప్టెంబర్ త్రైమాసికంలో ఎఫ్‌ఎంసిజి కంపెనీల లాభాలు తగ్గాయి. దీనితో పాటు పామాయిల్, కాఫీ వంటి ధరలు పెరగడంతో తమ ప్రొడక్ట్స్ రేట్లు (ఉత్పత్తుల ధరలు)ను త్వరలోనే పెంచుతామని కొన్ని ఎఫ్‌ఎంసిజిలు తెలిపాయి. పట్టణ ప్రాంతాల హిందుస్థాన్ యూనివర్ లిమిటెడ్, గోద్రెజ్ , మారికో, ఐటీసీ, టాటా కన్స్యూమర్ ప్రొడక్ట్స్ లిమిటెడ్ వంటి దిగ్గజ కంపెనీల వస్తువుల వినియోగం తగ్గడంపై పరిశ్రమ ఆందోళన వ్యక్తం చేస్తోంది. కాగా ప్రముఖ కంపెనీల విక్రయాల్లో పట్టణాల వాటాయే 6568శాతం ఉంటోంది. అలాగే సెప్టెంబరు త్రైమాసికంలో పట్టణ ప్రాంతాల కంటే గ్రామీణ ప్రాంతాల్లో ఎఫ్‌ఎంసిజి సంస్థల విక్రయాలు గణనీయంగా పెరిగాయి. రెండో త్రైమాసికంలో ఎఫ్‌ఎంసిజి కంపెనీలు స్వల్ప నష్టాలను చవిచూశాయని, ఉత్పత్తుల ధరలను పెంచి ఖర్చులను తగ్గించుకోవడం ద్వారా లాభాలను పెంచుకుంటామని గోద్రెజ్ మేనేజింగ్ డైరెక్టర్ తెలిపారు.




# టాప్‌గేర్‌లో మారుతి విక్రయాలు

**ముంబై, నవంబరు 4:** దేశంలోని అతిపెద్ద కార్ల తయారీ సంస్థ మారుతీ సుజుకీ అక్టోబర్‌లో నెలలో 2,02,402 యూనిట్ల రికార్డు రిటైల్ అమ్మకాలను సాధించింది. ఇక నవంబర్ నెలలో దేశవ్యాప్తంగా భారీ సంఖ్యలో వివాహాలు జరగనుండటంతో ఈ వృద్ధి మరింత పెరగడం ఖాయంగా ఆ కంపెనీ ఆశాభావం వ్యక్తం చేసింది. మ్యారేజ్ సీజన్ విక్రయాల జోరుతో ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి 4-5వృద్ధిని ఆ సంస్థ అంచనా వేస్తోంది. పండుగ సీజన్ డిమాండ్ కారణంగా ఇప్పటి వరకు అత్యధిక అమ్మకాలను అక్టోబర్ మాసంలో నమోదు చేసింది. అక్టోబర్ 2020 లో నెలకొల్పిన 191,476 యూనిట్ల మునుపటి రికార్డును అధిగమించింది. ఇక గత యేడాది ఇదే నెలలో ఆటో మేజర్ సంస్థ మొత్తం 1,99,217 యూనిట్లను విక్రయించినట్లు మారుతీ సుజుకీ ఇండియా (ఎంఎస్‌ఐ) ఒక ప్రకటనలో తెలిపింది. ఈ ఆర్థిక సంవత్సరం ఏప్రిల్ మాసం నుంచి అక్టోబర్ మాసం వరకు కార్ల విక్రయాల్లో 4 శాతం వృద్ధిని నమోదు చేసుకుంది. నవంబర్ మాసంలో లక్షలాది పెళ్లిళ్లు జరగనున్నాయి.. పెళ్లి సీజన్ కారణంగా తమ కార్ల విక్రయాలు కూడా భారీగా పెరిగే అవకాశమున్నట్లు ఆ సంస్థ ప్రతినిధి తెలిపారు. అక్టోబర్ నెలలో పండుగ విక్రయాల సందర్భంగా కొనసాగిన అమ్మకాల జోరను నవంబర్‌లో పెళ్లిళ్ల సీజన్ వేళ మరింత ముందుకు తీసుకువెళ్లేందుకు ప్రణాళిక సిద్ధంగా ఉందని, కంపెనీ రిటైల్ అమ్మకాల పరంగా కూడా ఇది మాకు మంచి ట్రాక్షన్ ఇస్తుందని మేము చాలా ఆశాభావంతో ఉన్నామని మారుతీ సుజుకి ఇండియా లిమిటెడ్ మార్కెటింగ్ మరియు సేల్స్ సీనియర్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ పార్థో బెనర్జీ తెలిపారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో 45 శాతం వృద్ధి అంచనాతో మారుతి సుజుకి ఇండియా ట్రాక్‌లో కొనసాగుతుందని నమ్మకంగా ఉంది. దీపావళి ముగియడంతో ఇప్పుడు వ్యాపారులు, రిటైల్ సంస్థలు మ్యారేజ్ సీజన్‌ను సద్వినియోగం చేసుకోవడంపై దృష్టిసారించాయి. లక్షలాది పెళ్లిళ్లు జరగనుండటంతో తమ వ్యాపారం మూడు పువ్వులు ఆరు కాయలుగా సాగిపోతుందని ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. మ్యారేజ్ సీజన్‌లో ఇతర కంపెనీల నుంచి పోటీ నెలకొనడంతో దీపావళి తర్వాత కూడా ప్రత్యేక ఆఫర్స్‌ను కొనసాగించే యోచనలో ఉన్నాయి కంపెనీలు.




# వచ్చే యేడాదే జియో ఐపిఒ!

**ముంబై, నవంబరు 4:** రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన టెలికాం విభాగం జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వచ్చే అవకాశాలు కనిపిస్తున్నాయి. 100 బిలియన్ డాలర్ల విలువతో మార్కెట్లోకి అడుగు పెట్టేందుకు సిద్ధమవుతున్నట్లు సమాచారం. రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు చెందిన రిటైల్ విభాగం ఐపిఒ ఇంకాస్త సమయం పట్టే అవకాశం ఉందని సంబంధిత వర్గాలు ఒక కథనంలో ప్రదర్శించబడింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ నుంచి జియో రిటైల్ విభాగాలను ఐపీఒకు తీసుకొస్తున్నట్లు ముఖేష్ అంబానీ 2019లోనే ప్రకటించారు. ఈ తర్వాత దాని గురించి ఎక్కడా ప్రస్తావించలేదు. ఇటీవల కాలంలో కేకేఆర్, జనరల్ అట్లాంటి అబుదాబి ఇన్వెస్ట్‌మెంట్ అథారిటీ నుంచి డిజిటల్, టెలికాం, రిటైల్ వ్యాపారాల కోసం 100 బిలియన్ డాలర్ల విలువ వద్ద 25 బిలియన్ డాలర్లను రిలయన్స్ సమీకరించింది. ఈ మేరకు వచ్చే యేడాది జియోను ఐపీఒకు తీసుకురావడానికి రిలయన్స్ ఏర్పాటు చేసేందుకు సంబంధించిన సంస్థలు తెలిపాయి ప్రీకమైన వ్యాపారం, ఆదాయంతో 17 కోట్ల మంది చందాదారులతో పెద్ద టెలికాం కంపెనీగా జియో కొనసాగుతుండడంతో దీన్ని తొలుత ఏపీకి తీసుకురావాలని రిలయన్స్ సన్నాహాలు చేస్తున్నట్లు సంబంధిత వర్గాలు తెలిపాయి. రిటైల్ వ్యాపారంలో మాత్రం ఇప్పుడు ఐపీఒకు వచ్చే సూచనలు కనిపించడం లేదు. ఈ కొన్ని అంతర్గత సమస్యల నిర్వహణలో ఎదురవుతున్న సూళ్ల జాప్యానికి కారణమని సంబంధిత వర్గాలు తెలిపాయి. ఒప్పందం రిలయన్స్ అధికారికంగా స్పందించలేదు. ఒకవేళ జియో వచ్చే యేడాది పబ్లిక్ ఇష్యూకు వస్తే అతిపెద్ద ఐపిఒ అయ్యే అవకాశం ఉంది. ఐపీఒ, టైమ్‌లైన్ మారే అవకాశమూ లేకపోలేదని సంబంధిత వర్గాలు తెలిపాయి.




Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd, at Plot Nos. 56&58, 9th line, Ramnagar, Ongole - 523001, ph: 2312451, Fax: 08592-236879, RNI No, 64847/96, Editor.Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act, Regd. No.H/SD/337/12-14 Air Surcharge:Delhi:40 Ps